సాహితి గత వారసత్వంపై విహంగ వీక్షణం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం f: fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

16-12-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 316, పేజీలు : 16 వెల : 6.50

ప్రధాని మోడీకి 14 దేశాల అత్యున్నత పురస్కారాలు
ఇజ్రాయెల్‌కు మొదలైన కౌంట్ డౌన్: బైడెన్
5లో



## భారీ ఎన్‌కౌంటర్

## మావోయిస్టు టాప్ కమాండర్ హిడ్మా హతం

**భోపాల్, డిసెంబరు 15:** కరుడుగట్టిన మావోయిస్టు నాయకుడు టాప్ కమాండర్ మడ్కమ్ హిడ్మా అలియాస్ చైతును మధ్యప్రదేశ్ పోలీసులు ఎన్‌కౌంటర్‌లో మట్టుపెట్టారు. బాలాఘాట్ జిల్లాలో హిడ్మా ఉన్నట్లు సమాచారం అందడంతో అటుగా వెళ్లారు. 30 ఏళ్ల హిడ్మా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌జిల్లా మీర్తూర్ ప్రాంతానికి చెందినవాడు. ఆతనిపై 14 లక్షల రివార్డుకూడా ఉంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ పోలీసుల హిట్‌లిస్ట్‌లో ఉన్నాడు. రాష్ట్ర పోలీస్ హాక్‌ఫోర్స్ హిడ్మాను గాంధీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఖాంకోదాదర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హతమయినట్లు ప్రకటించారు. సెక్యూరిటీ దళాలపై అటవీప్రాంతాల్లో అనేకసార్లు ఈ మావోయిస్టు నాయకుడు దాడులకు పాల్పడ్డాడు. మరికొన్నిసార్లు పేల్చివేతలకు పథకరచన చేసినట్లు పోలీస్‌రికార్డుల్లో ఉన్నాయి. మూడు రాష్ట్రాల్లో సంయుక్తంగా 14 లక్షల ≫2

# పెన్షన్ ఇక 3వేలు

### ఆరోగ్యశ్రీ రూ.25లక్షలకు పెంపు

### కేబినెట్ భేటీలో 45 అంశాలకు ఆమోదం

### 11 వైద్యకళాశాలల్లో నెఫ్రాలజీ, న్యూరాలజీ

### ఖాళీ వైద్యపోస్టుల భర్తీకి ఆమోదం

### 7 మెడికల్ కాలేజీల్లో కేన్సర్ విభాగాలు

### ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతికి సంతాపం తెలిపిన సీఎం, మంత్రులు

**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి ఒక్కరు బాగుండాలనే లక్ష్యంతోనే పాదయాత్ర,ఎన్నికల ప్రణాళికలో పలు వాగ్దానాలను చేసామని సీఎం జగన్ వెల్లడించారు. చేసిన ప్రతి వాగ్దానాన్ని నాలుగన్నర ఏళ్ళ తమ పాలనలో అమలు చేసామన్నారు.వైఎస్సాఆర్ ఫించను కానుక పరిధిలో అన్ని వృద్ధాప్య,తదితర పెన్షన్లను గరిష్టంగా పెంచామన్నారు.ఇప్పుడు రూ.2750 ఉన్న పెన్షన్ ఇకపై నెలకు రూ. 3000లభిస్తోందన్నారు. ఏపీ మంత్రి మండలి సమావేశం సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధ్యక్షతన సచివాలయంలోని కార్యనిర్వాహక సమావేశ ప్రాంగణంలో జరిగింది. సీఎం జగన్ ప్రతిపాదన మేరకు రాష్ట్రంలో వైఎస్సాఆర్ పెన్షన్ కానుక మొత్తాన్ని రూ.3వేలకు పెంపు ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.మొత్తం 45అంశాల అజెండా సాగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకున్న పంట నష్టం గురించి చర్చించింది. భారీ వర్షాలతో దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం చెల్లింపు,వారికి అవసరమైన అన్ని సహాయకచర్యలపై మంత్రివర్గం చర్చించింది.ఈ సందర్భంలో సీఎం మాట్లాడుతూ మన రాష్ట్ర కీలక ఆదాయ వనరు వ్యవసాయం అన్నారు. మిచౌంగ్ తుఫాను కారణంగా పంటలు దెబ్బతిని రైతులు భారీగా నష్టపోయారన్నారు.వారిని ప్రభుత్వం సకాలంలో పంటనష్ట పరిహారాన్ని అందిస్తుందన్నారు. వచ్చే సంక్రాంతి నాటికి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తామని తెలిపారు. రాష్ట్రంలో దెబ్బతిన్న పంటల ఎన్యూమరేషన్ ఈ నెల18 వరకు జరుగుతుందన్నారు.ఈ నెల19నుంచి 22 వరకు సామాజిక తనిఖీ కోసం రైతుభరోసా కేంద్రాల్లో జాబితాలు ఉంచనున్నట్లు తెలిపారు. ఈ నెల 23 నుంచి 25 వరకు రైతులు జాబితాలను పరిశీలించి సవరణలను,అభ్యంతరాలను అధికారులకు తెలియజేయాలన్నారు.ఈ నెల 26వ తేదీన అవి పరిశీలించి జిల్లా కలెక్టర్లు తుది జాబితా ప్రకటిస్తారని సీఎం తెలిపారు. మిచౌంగ్ తుఫాను బాధితులకు నష్టపరిహారం చెల్లింపు అంశంపై చేసిన ప్రతిపాదనలన్నింటిని మంత్రి మండలి ఆమోదించింది.ఆరోగ్యశ్రీ పరిధిలో ఉచిత వైద్యసేవల పరిమితిని రూ.25లక్షల వరకు పెంచుతూ సీఎం స్వయంగా ప్రతి పాదించిన తీర్మానాన్ని మంత్రిమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. ఎట్టి పరిస్థితుల్లో రాష్ట్రంలో వైద్యంఅందక ఒక పేదవాడు మరణించాడనే వ్యాఖ్యను ఎవ్వరు చేయకూడదన్నారు. ఈ కార్యక్రమ పరిధిలో నూతన ఆరోగ్యశ్రీ ≫2

# ముందే ఎన్నికలు!

### నిర్దేశిత షెడ్యూల్ కంటే కొంత ముందుగానే ఎన్నికలు జరిగే అవకాశం ఉందన్న సీఎం జగన్

### మళ్లీ అధిక సీట్లతో గెలుస్తాం

### మంత్రులతో భేటీలో ముఖ్యమంత్రి



**విజయవాడ,డిసెంబర్15,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో నిర్దేశిత షెడ్యూల్ కన్నా కొద్ది రోజులు ముందుగానే ఎన్నికలు జరిగే అవకాశం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అభిప్రాయపడ్డారు.దేశ వ్యాప్తంగా పార్లమెంటు ఎన్నికలతో పాటుగా,మన రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయన్నారు.ఈ ఎన్నికలు దశలు వారీగా జరిగే క్రమంలో మన ఎన్నికలు ఒక 20రోజులు ముందుగా జరిగే అవకాశం ఉండవచ్చునన్నారు. తెలంగాణ వచ్చినట్లు ఏపీలో ముందుగా నోటిఫికేషన్‌కు అవకాశాలున్నాయన్నారు. శుక్రవారం సచివాలయంలో మంత్రిమండలి భేటీ అనంతరం ఆయన అందుబాటులో ఉన్న మంత్రులు, శాసన సభ్యులతో మాట్లాడారు.మనం ఎన్నికలకు పూర్తి సన్నద్ధంగా ఉన్నామన్నారు. అయినప్పటికి క్షేత్ర స్దాయిలో మరింత సమర్ధవంతంగా పనిచేయాలన్నారు.గతంలో కంటే ముందుగా ఎన్నికలు షెడ్యూల్ విడుదల కావొచ్చు అన్నారు. మార్చిలో,ఏప్రిల్ నెలల్లో కరెంట్ కోతలు ఉండే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఫిబ్రవరిలో షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందన్నారు. మనం గతంలో కన్నా ఎక్కువ సీట్లు ఈ పర్యాయం ఎన్నికల్లో గెలుస్తామన్నారు.ఆయా నియోజక వర్గాల పరిస్దితులను అంచనా వేసి, అభ్యర్ధులను మారుస్తున్నామన్నారు. ఇది లక్ష్యసాధనలో భాగంగా జరుగుతుందన్నారు.అభ్యర్థిని మార్చామంటే ఉన్నవారు అసమర్దులు కాదన్నారు.వారి సేవలను మనం అన్ని విధాలుగా ఉపయో గించుకుంటామన్నారు.వారికి మంచి స్దాయిలో పదవులుంటాయన్నారు.ఈ అంశంలో ఎవ్వరు మరో ఆలోచన చేయవద్దన్నారు.ఏపీలో మళ్ళీ తమ ప్రభుత్వమే వస్తుందని, ప్రజలను నమ్ముకున్నాం, వారికిచ్చిన వాగ్దానాలన్నింటిని నేరవేర్చాం కాబట్టే ఇంత నిర్భయంగా,దీమా ఈ విషయం చెబుతున్నానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.వైఎస్సార్పీ తప్ప ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్న పార్టీ దేశంలోనే లేదన్నారు.2018లో ప్రజలు మనపై ఎంతో నమ్మకంతో అధికారం ఇచ్చారన్నారు.వారి ఆశల మేరకు పాలన అందించామన్నారు.ప్రజలు మనలను ఈ సారి ఎన్నికల్లో గతంలో కన్నా ఘన విజయం అందిస్తారని తెలిపారు.56 నెలలుగా ప్రజలకు తొలి సేవకుడిగా బాధ్యతగా వ్యవహరించానన్నారు. అధికారం బాధ్యతను ఇచ్చిందన్నారు. మన ప్రభుత్వం సువర్ణాక్షాలతో ≫2

## యలమంచిలిలో 'యువగళం'

**యలమంచిలి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** అనకాపల్లి జిల్లాలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు విశేష స్పందన 22వ రోజు పాదయాత్రకు దారి పొడవున మహిళలు, యువ కులు హర్షధ్వానాలతో హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. యలమంచిలి నియోజక వర్గం మూడవరోజు పాదయాత్ర రాంబిల్లి మండలం పంచదారులలో రాత్రి బస అనం తరం శుక్రవారం ఉదయం 9.45ని.కు పాద యాత్రలో స్తానిక గ్రామాల ప్రజలు పరిష్కరిం చాలని తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పత్రాలను లోకేష్‌కు టీడీపీ జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని లోకేష్ భరోసా ఇచ్చారు. నారా లోకేష్‌తో పాటు యలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు జనసేన యలమంచిలి నియోజకవర్గం ఇన్‌చార్జి సుందరపు విజయ్‌కుమార్‌లు లోకేష్‌తో పాటు పాదయాత్రలో పాల్గొన్నారు.

## జగన్ పాలనలో 1.47 కోట్ల కుటుంబాలకు సంక్షేమం: సజ్జల



**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్త ప్రతినిధి:** సీఎం జగన్ ప్రభుత్వ పాలనలో 1.47కోట్ల కుటుంబాలకు నేరుగా సంక్షేమం అందుతుందని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 31లక్షల మంది కి ఇంటిస్థలాలు ఇచ్చామన్నారు. నాడు,నేడు కింద స్కూళ్ళ రూపు రేఖలు మార్చామన్నారు, సంక్షేమ పథకాలను ప్రజలు తమ హక్కుగా వినియోగించుకుంటున్నారన్నారు. వైకాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని ప్రజలు తమ హక్కుగా పొందుతున్నారన్నారు.2014-19 మధ్య సీఎం జగన్ ఉన్న చంద్రబాబు ఉద్దానానికి ఏం చేసాడు. ఉద్దానం కోసం పవన్ కల్యాణ్ ఏం చేసాడు. చంద్రబాబు ఎవరికి కథలు చెబుతాడన్నారు, తుఫాన్లు సంభవించినప్పుడు ఫలానా తక్షణ సాయం చేసానని చంద్రబాబు లెక్కలు చెప్పగలరా? అని ప్రశ్నించారు.తుఫాన్ విషయంలో రూ.22లక్షల 10వేల కోట్లు నష్టం వాటిల్లిందని కేంద్రానికి ≫2

# టిడిపిలోకి ఇద్దరు వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు

### మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఉండవల్లి శ్రీదేవిని పార్టీలోకి స్వాగతించిన చంద్రబాబు, ఇవి రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకొనే ఎన్నికలు: టిడిపి అధినేత





శుక్రవారం చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన ఉండవల్లి శ్రీదేవి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి

**అమరావతి, డిసెంబర్ 15,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇపుడు డిసెంబర్..జనవరిలో సైకిల్ స్పీడు పెరుగుతుందని, ఫిబ్రవరి నాటికి సైకిల్‌స్పీడ్‌కు ఫ్యాన్ ముక్కలు ముక్కలవుతుందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. కుల, మత,ప్రాంతాలకు అతీతంగా ప్రజలంతా తమ భవిష్యత్, తమ పిల్లల భవిష్యత్ బాగుండాలని కోరుకుంటున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం టిడిపి జాతీయ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉదయగిరి వైకాపా ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖరెడ్డి, తాడికొండ వైకాపా ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవితో సహా రామచంద్రాపురం, తంబళ్లపల్లి, మంత్రాలయం, కోవూరు, ఉదయగిరి, తాడికొండ నియోజకవర్గాల నుంచి భారీ సంఖ్యలో వైకాపా, ఇతర పార్టీల నేతలు, కార్యకర్తలు టిడిపిలో చేరారు. ఈసందర్భంగా చంద్రబాబు అందరికీ పేరుపేరునా స్వాగతం పలుకుతూ మనస్ఫూర్తిగా తెలుగుదేశంపార్టీలోకి ఆహ్వానిస్తున్నామని తెలిపారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు. వైకాపాలో ఇప్పటికే ప్రకంపనలు మొదలయ్యాయని అన్నారు. వైకాపా నావకు చిల్లుపడిందని, ఒకసారి చిల్లుపడితే ఎవరూ బయటపడే పరిస్థితి ఉండదన్నారు. దూకేసిన వారుప్రాణాలు కాపాడుకుంటారని చెప్పారు. దానిలోనే ఉన్నవారు మునిగిపోతారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో నాయకులు, ఎవరైనా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రజల సొమ్ముకు ట్రస్టీలుగా ఉండాలన్నారు. హుందాతనంతో కూడిన రాజకీయాలు చేయాలన్నారు. ఈ ప్రభుత్వం వచ్చి నాలుగేళ్ల 9 నెలలు అయ్యిందని, 3 నెలల తర్వాత జగన్ ఎక్కడికి పోతారో కూడ తెలియదన్నారు. ఇన్నేళ్లలో జగన్ ఎపుడైనా ప్రజల్ని కలిశారా? అని అన్నారు. వారి దగ్గరగా చేరి వారి కష్టసుఖాలు తెలుసుకున్నారా ? అని ప్రశ్నించారు. ఆయన అపరిచితుడు అని, సొంతపార్టీ ఎమ్మెల్యేలకు అపాయింట్‌మెంట్ ఇవ్వడని అన్నారు. అమ్మకు, చెల్లికి కూడ అపాయింట్‌మెంట్ ఇవ్వడన్నారు. బాబాయ్‌ను ఏంచేశాడో అందరికీ తెలుసన్నారు. ఆత్మగౌరవం ఉన్నవారు ఎవరూ జగన్ వద్దకు వెళ్లరన్నారు. ఈ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంపైకి ఒక అరాచక సైన్యాన్ని వదిలిపెట్టారని, వైకాపా ఎమ్మెల్యేలు కూడా సిఎం బాటలోనే నియంతలుగా మారారన్నారు. సొంతపార్టీ ఎంపి రఘురామరాజుని పోలీసు కస్టడీలో వేధించారని, ఎవరైనా ఇలా చేస్తారా అని అన్నారు. తనపార్టీ ఎమ్మెల్యేలను ఇష్టమొచ్చినట్టు మార్చేస్తున్నారని, ఎమ్మెల్యేని ప్రజలు ఎన్నుకుంటారని, అలాంటి వారి గౌరవాన్ని కపాడటం అంటే ప్రజల గౌరవాన్నికాపాడటమే అన్నారు. గెలిచినప్పటి నుంచి తన పార్టీ ≫2

# సిఎం జగన్‌తో కేంద్రబృందం భేటీ

### వర్షాభావం, తుఫాను అనంతర పరిస్థితిపై సమీక్ష

**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వర్షాభావం, తుఫాను అనంతర పరిస్థితులపై కేంద్ర పరిశీలనా బృందంతో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్, రాష్ట్రప్రభుత్వ ఉన్నతాధికారులు భేటీ అయ్యారు.రాష్ట్రంలో తుఫాను, కరువు పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన రెండు అధికారుల బృందాలు సీఎం జగన్‌తో జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్నారు.క్షేత్ర స్థాయిలో తాము గుర్తించిన అంశాలను చర్చించిన కేంద్ర బృందం. తుఫాను బాధిల ప్రాంతాల్లో విస్తారంగా పర్యటిందామంటూ తాము చూసిన పరిస్థితులను కేంద్ర బృందం వివరించింది.ముందస్తుగానే రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం కావడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించగలిగారని కేంద్రబృందం సీఎం జగన్‌తో వ్యాఖ్యానించారు.సచివాలయాల ద్వారా గ్రామ స్థాయిలో బలమైన వ్యవస్థ ఉందన్న కేంద్ర బృందం. విపత్తు వచ్చిన సందర్భాల్లో క్షేత్ర స్థాయిలో అనుసరిస్తున్న మార్గాలు చూపుతాయన్నారు.కేంద్రం బృందం ఇ-క్రాపింగ్ లాంటి విధానం దేశంలో ఎక్కడా లేదని తెలిపిన కేంద్ర బృందం. ఇవి ఇతర రాష్ట్రాలూ అనుసరించదగ్గవని, ఆయా ప్రభుత్వాలకు తెలియజేస్తామని కేంద్రబృందం తెలిపింది.తుఫాను కారణంగా జరిగిన పంటనష్టం, మౌలిక సదుపాయాలకు ఏర్పడ్డ నష్టాలపై సమగ్ర నివేదిక కేంద్రానికి సమర్పిస్తామని వెల్లడి. రాష్ట్రంలో కరువు పరిస్థితులపై ఈ సమావేశంలో చర్చించిన కేంద్రకమిటీ. తాము పరిశీలించిన అంశాలను వివరించిన కేంద్ర బృందం అధికారులు, అనంతరపురం జిల్లా నుంచి పర్యటన ప్రారంభమై మొత్తంగా ఏడు జిల్లాలో తిరిగామని వెల్లడిచేసారు. మూడు బృందాలుగా జిల్లాల్లో పర్యటించి వర్షాభావ పరిస్థితులపై పరిశీలన చేశామన్న కేంద్రబృందం. అనంతపురం, కర్నూలు, నంద్యాల, సత్యసాయి, చిత్తూరు, అన్నమయ్య, ఎన్టీఆర్ జిల్లాల్లో పర్యటించామని సభ్యులు తెలిపారు. వర్షాభావం కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలిందామనీ, స్థానిక రైతులతో మాట్లాడి వారి కష్టసుఖాలు తెలుసుకున్నామన్న కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం వ్యవసాయం, ఉద్యానవన పంటలు, పశువులు,తాగునీరు తదితర అంశాలపై చర్చ, జలవనరులు పరిస్థితి, రిజర్వాయర్లలో నీటిమట్టాల పరిస్థితిని ≫2

# ఆ అమాత్యులకు అగ్నిపరీక్ష!

### వైఎస్సార్సీ 'సీట్ల మార్పు' వ్యూహం ఫలించేనా?, దిద్దుబాటులో నిమగ్నమైన అధికారపార్టీ







మంత్రులు ఆదిమూలపు సురేష్ విడదల రజని మేరుగ నాగార్జున

**ఎం.అల్లూరి రెడ్డి/ ఒంగోలు**

రానున్న సార్వత్రిక ఎన్నికలు అధికార పార్టీకి అగ్నిపరీక్షగా మారనున్నాయి. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే పట్ల వ్యక్తమవుతున్న వ్యతిరేకతను చక్కదిద్దేందుకు అధికార వైకాపా శ్రీకారం చుట్టింది.ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గాలతో పాటు జనరల్ నియోజకవర్గాల్లో కూడా పెద్దఎత్తున మార్పులతో దిద్దుబాటులో అధికార పార్టీ నిమగ్నమైంది. తొలి విడతలో ప్రకటించిన 11 నియోజకవర్గాలకు సంబంధించి నియోజకవర్గాల మార్పుల్లో ఆ ముగ్గురు అమాత్యులకు రానున్న ఎన్నికలు సవాళ్లుగా మారనున్నాయి. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయ లోపం, ఎమ్మెల్యేల పనితీరు పట్ల అసంతృప్తి తోడవడంతో అధికారపార్టీ అభ్యర్థుల విజయాలు కష్టసాధ్యంగా మారనున్నాయి. తొలివిడత దిద్దుబాటులోని ఆ ముగ్గురు అమాత్యులకు గడ్డు పరిస్థితులు ఎదురు కానున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని చిలకలూరిపేట, వేమూరు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని సంతనూతలపాడు, యర్రగొండపాలెం, అద్దంకి నియోజకవర్గాలకు కొత్త అభ్యర్థులను ఖరారు చేస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకోవడం జరిగింది. రాష్ట్ర మంత్రులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న విడుదల రజని చిలకలూరిపేట నుండి గుంటూరు పట్టణానికి, వేమూరు నియోజకవర్గం నుంచి ప్రాతినిద్యం వహిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున సంతనూతలపాడుకు, యర్రగొండ పాలెం నియోజకవర్గం నుంచి ప్రాతినిద్యం వహిస్తున్న రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను కొండపికి, అద్దంకి జనరల్ నియోజకవర్గానికి హనిమిరెడ్డిని వైకాపా అధిష్టానం నియమించడం జరిగింది. మంత్రుల నియోజకవర్గాల్లో ఒక్క యర్రగొండపాలెం నియోజకవర్గం మినహా మిగిలిన నాలుగు నియోజకవర్గాల్లో అధికార పార్టీకి ప్రతికూల పరిస్థితులు ఎదురుకానున్నాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ విడదల రజని చిలకలూరిపేట నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకోవడంలో విఫలం కావడమే కాకుండా నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నియోజకవర్గానికి చుట్టపు చూపుగా రావడం మినహా ప్రజా సమస్యలు పరిష్కారంలో నిర్లక్ష్యంచేశారంటూ ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయని ప్రజలు వాపోతున్నారు. నియోజకవర్గంలో నెలకొన్న పరిణామాల నేప ≫2

# ఎమ్మెల్సీ షేక్ సాబ్జి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం



ఎమ్మెల్సీ షేక్ సాబ్జి(ఫైల్)

### స్కూలు టీచర్‌గా ప్రారంభించి ఉద్యమనేతగా ప్రస్థానం

### నివాళులర్పించిన నేతలు, అధికారులు

### గాయపడిన గన్‌మన్‌కు చికిత్స



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ఎమ్మెల్సీ కారు

**ఉండి,ప్రభాతవార్త:** రాష్ట్ర శాసన మండలి సభ్యులు ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ ఎం.ఎల్.సి షేక్ సాబ్జి శుక్రవారం రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండలం చెరుకువాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన అక్కడకక్కడే చనిపోగా గన్‌మెన్ తీవ్ర గాయాలకు గురికావడంతో ఆయనను భీమవరం ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులు హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరారు.ఆయన పిఎను, గన్‌మెన్‌ను మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రికి ≫2




శుక్రవారం జైపూర్‌లో రాజస్థాన్ కొత్త సిఎం భజన్‌లాల్ ప్రమాణ స్వీకారానికి హాజరైన ప్రధాని మోడీ

# ముందే ఎన్నికలు!

≫లిఖించేలా పాలన అందించామన్నారు. పేద రికంలో ఉన్నవారు ఉన్నత స్థానానికి వచ్చే ్చలా చర్యలు తీసుకున్నామన్నారు.పేదవాడి గురించి ఆలోచించే ప్రభుత్వం మనదన్నారు, కేబినె ట్‌లోను సామాజిక న్యాయం పాటించామన్నారు. అవినీతికి తావులేకుండా పాలన అందించా మన్నారు. ఫిబ్ర వరిలో ఎన్నికల ప్రణాళిక వస్తుందన్నారు. బహుశా మార్చి,ఏప్రిల్ నెలల్లో రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతాయన్నారు.మనం ఘన విజయం సాధిస్తామన్నారు.చంద్రబాబు అతని దత్తపుత్రుడు ఎన్నో కట్టుకథలు అల్లు తారు. వాటిని వాళ్ళ అనుకూల మీడియాలు నిజం అని నమ్మించాలని చూస్తారు.అయితే ప్రజల్లో మనం ఏమిటనే అంశంపై స్పష్టత ఉంది. మనం అందరికి సంక్షేమాన్ని అందిస్తు న్నామన్నారు. అందువలన ప్రజలు మనం మాట ఇస్తే చేస్తామనే నమ్మకంతో ఉంటారన్నారు.వారి పట్ల మనం విశ్వసనీయతో ఉన్నంత కాలం మనతోనే వారుం టున్నారు.చంద్రబాబు మన వాళ్ళని ఆకట్టుకో వడానికి ఈ నాలుగున్నర ఏళ్ళగా ఎన్నో ఆటలు ఆడుతున్నారు.ప్రజలు ఛీత్కరించిన వారు ఒకరో, ఇద్దరిని ఆకట్టు కున్నాడు,ఆ దిశలో వారికి ప్రజలు గుణపాఠం చెబుతారు. బాబు, అతని దత్తపుత్రుడు ఎన్ని కుట్రలు చేసినా, విషప్రచారం చేసినా మన ఘన విజయాన్ని ఆపలేరన్నారు.




శుక్రవారం న్యూఢిల్లీలో 'మంథన్ శిబిర్'ను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి అర్జున్ ముందా

## టిడిపిలోకి ఇద్దరు వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు

≫ ఎమ్మెల్యేలతో తప్పుడు పనులు చేయించి, ఇపుడు వాళ్లను సిఎం మారుస్తున్నారన్నారు.. జగన్ నియోజకవర్గాలు మార్చిన వారిలో అయిదుగురు దళితులే ఉన్నారని తెలిపారు. బిసి ఎమ్మెల్యేలను కూడ బలిచేస్తున్నారన్నారు.. పులివెందుల స్థానం బిసిలకు ఇచ్చి అక్కడ బిసి అభ్యర్థిని గెలిపించాకే, జగన్ ఆదర్శాలు వల్లెవేయాలన్నారు. ఏవో నాలుగు చిల్లర పదవులు దళితులు, బిసిలకు ఇచ్చి, ఉన్నత పదవులు తనవర్గానికి ఇచ్చి, వారిని అక్కున చేర్చుకున్నారన్నారు. ఇదేనా జగన్ సామాజిక న్యాయం? ఆర్థికంగా సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన వర్గాలు, దళితుల్ని బలపరిచినపుడే నిజమైన సామాజిక న్యాయం అమలవుతుందన్నారు.. సొంత పార్టీ ఎమ్మెల్యేలు జగన్‌ముందు మాట్లాడలేరని, మంత్రులు నోరెత్తలేరన్నారు. ఎంపిలు గుమాస్తాల కంటే హీనంగా తయారయ్యారని అన్నారు. ఇవన్నీ చూశాక జగన్‌రెడ్డి 151 మందిని మార్చినా తన ప్రభుత్వం రాదన్నారు..గెలిచే ప్రసక్తే లేదన్నారు. రానున్న ఎన్నికలు నేను ముఖ్యమంత్రిని కావటానికి కాదని, టిడిపి-జనసేన పార్టీలు గెలవటానికి కాదని, రాష్ట్ర భవిష్యత్‌ను కాపాడుకునే ఎన్నికలు అని అన్నారు.. మన భవిష్యత్, మన పిల్లల భవిష్యత్ కాపాడుకునే ఎన్నికల చెప్పారు. ఈ విషయం ప్రతి ఒక్కరూ విజ్ఞతతో ఆలోచించాలని అన్నారు.

## సిఎం జగన్‌తో కేంద్రబృందం భేటీ

≫ చూశామని వెల్లడి. అలాగే ఉపాధిహామీ పథకంపైనా పరిశీలన చేశామన్న కేంద్ర బృందం. ఆర్బీకేలు, ఉచిత పంటల భీమా, డీబీటీ పథకాలు, ఇన్‌పుట్, సబ్సిడీ, కంటిజెన్సీ కింద విత్తనాలు పంపిణీ, అమూల్ పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా మిల్క్ కలెక్షన్ సెంటర్ల ఏర్పాటు, గ్రామ సచివా లయాల వ్యవస్థఇవన్నీ కూడా తాము స్వయంగా చూశామని వివరించారు. ఈ కార్యక్రమాలు చాలా బాగున్నాయని వెల్లడించారు.కౌలు రైతులకు కూడా ఎక్కడా లేని విధంగా రైతు భరోసా అంధించడం అభినందనీయంగా పేర్కొన్న కేంద్ర బృందం. వరి కాకుండా ప్రత్యామ్నాయ పంటలవైపు మళ్లించేలా రైతుల్లో అవగాహన కల్పించాలని కేంద్ర బృందం సూచన చేసింది. ఇదే అంశంపై రాష్ట్రప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను అధికారులు వివరించారు.ఉపాధిహామీ పథకం కింద విస్తారంగా కల్పిస్తున్న పనిదినాలపైనా కేంద్ర బృందానికి వివరాలు తెలిపిన రాష్ట్రాధికారులు. పెండింగులో ఉన్న ఉపాధిహామీ పథకం పనుల బిల్లులను రాష్ట్రానికి వెంటనే వచ్చేలా చూడాలని రాష్ట్రప్రభుత్వ అధికారులు కోరారు.

## 2003లో అలిపిరి దాడిఘటనలో మరో ముగ్గురు నిర్ధోషులు

**తిరుపతి,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినగరంలో తిరుమలకు ప్రధాన ముఖద్వారమైన అలిపిరివద్ద 2003వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై క్లైమోర్‌మైన్స్ పేల్చి దాడికి పాల్పడిన ఘటనలో ముగ్గురిని నిర్ధోషులుగా తిరుపతి కోర్టు ప్రకటించింది. శుక్రవారం తిరుపతి కోర్టులో ఈ కేసు విచారణ జరగడంతో న్యాయమూర్తి ఘటనలో నిందితులుగా శిక్షపడిన రామ్మోహన్‌రెడ్డి, నరసింహారెడ్డి,చంద్రలను నిర్ధోషులుగా న్యాయస్థానం ప్రకటించింది. అప్పట్లో 33మందిపై ఈ ఘటనలో కేసు నమోదు చేసిన పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఇంకా కొందరిపై ట్రయల్ కొనసాగుతోంది. ఇప్పటికే ఈ ఘటనలో నిర్ధోషులుగా కొల్లం గంగిరెడ్డి, మావోయిస్టునేత సాగర్‌తో సహా పలువురు విడుదలయ్యారు.

## పెన్షన్ ఇక 3వేలు

≫ కార్డులను ఈ నెల18వ తేదీ నుంచి లబ్దిదారులకు అందిస్తార న్నారు.జనవరి1 నుంచి జగనన్న సురక్ష-2 కార్యక్రమం మొదలవుతుం దన్నారు. విశాంత్ర ప్రభుత్వ ఉద్యోగుల గురించి కీలకంగా ఆలోచన చేయాలన్నారు.ఆయన ప్రతిపాదనను అనుసరించి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రాష్ట్రంలో పెన్షనర్లుకు, కోర్టు ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా డీఏ,డీఆర్ చెల్లింపులపై మంత్రివ ర్గంలో చర్చించి,అందుకు అనుకూలరీతిలో తీర్మా నం చేసారు. 50 ఎకరాలలోపు ఉన్న 110 భూకే టాయింపులను ఏపీఐఐసీకి కేటాయింపుపై చర్చ జరిగింది.ఏపీ స్టేట్ సీసీ టీవీ సర్వైవలెన్ ్స ప్రాజెక్ట్‌కి రూ.552కోట్లు బ్యాంకు నుంచి రుణంగా తీసుకునే అంశంపై మంత్రివర్గంలో చర్చించారు.వివిధ జిల్లాల్లో రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్లు ఏర్పాటుకు ఈ రుణము త్నాన్ని వినియోగించాలని మంత్రివర్గం నిర్ణయిం చింది. పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లిగూ డెంలో అదనపు జిల్లా సేషన్స్‌కోర్టు ఏర్పాటు ప్రతిపాదనకు మంత్రివర్గంలో ఆమోదం లభించింది. సాధారణ ఎన్నికల నిర్వహణ దృష్ట్యా 982 పోస్టులు అదనంగా క్రియేట్ చేయడంపై మంత్రివర్గంలో చర్చించారు.సీఐడీ ప్రాంతీయ కార్యాలయం నిర్మాణానికి విజయ వాడలోని రాయనపాడులో 20 సెంట్లు కేటా యింపునకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వైఎస్సార్ జగనన్నశాశ్వత భూహక్కు, భూరక్షప థకం కోసం కేబినెట్ ఉపసంఘం,స్టీరింగ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలకు కేబినెట్ అనుమతి నిచ్చింది. యాంటి నక్సల్ ఆపరేషన్‌లో పనిచేసే వారికి 15శాతం అలవెన్స్ పెంపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది.విశాఖలోని నాలుగు కారి డార్లలో లైట్ మెట్రో రైల్ ప్రాజెక్ట్‌కు ఉద్దేశించిన డీపీఆర్‌ను మంత్రి మండలి ఆమోదం తెలిపింది. మధురవాడలో ఓ ప్రైవేటు విద్యాసంస్థకు 11 ఎకరాలు కేటాయింపుకు,11 వైద్యకళాశాలల్లో నెఫ్రాలాజీ,న్యూరాలాజీ విభాగాల్లో 287 పోస్టుల భర్తీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది .శ్రీకాకు ళం, కాకినాడ,విజయవాడ,ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, అనంతపురంలో వైద్యకళాశాలల్లో అంకాలాజీ(క్యాన్సర్) విభాగం ఏర్పాటుకు మంత్రి మండలి నిర ్ణయం తీసుకుంది.కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల మంజూరులో సంస్కరణలకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. వైఎస్సార్ ఆసరా,వైఎస్సార్ చేయూత పథకాల అమలుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.8వ తరగతి విద్యార్థులకు ఇచ్చే బైజూస్ ట్యాబ్‌లు అందజేసేం దుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గ్రామ స్థాయినుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్దేశిత దశలో జరిగే ఈ కార్యక్రమంలో దేశంలోనే అతిపెద్ద క్రీడా టోర్నమెంట్ అని సీఎం జగన్ వ్యాఖ్యా నించారు.దీనిపై మంత్రి మండలి కీలకంగా చర్చించింది.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించే దిశలో ఆమోదం తెలిపింది.ఈ మా సాంతం నుంచి జనవరి నెలలోను నిర్వహించే పలు సంక్షేమ కార్యక్రమాలకు మంత్రిమండలి తీర్మానం చేసింది. పీఎఫ్‌డీ ఎంఎల్‌సీ షేక్‌సాబీ ్జమృతికి మంత్రిమండలి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది పీఎఫ్‌డీ ఎంఎల్‌సీ షేక్‌సాబీ ్జది విలు వలు,నిబద్దతతో కూడిన వ్యక్తిత్వమని సీఎం వ్యాఖ్యానించారు.ఆయన మృతిపట్ల తీ వ్ర విచారాన్ని వ్యక్తం చేసారు.ఆయన ఒక దుర్ఘట నలో మరణించడం అత్యంత బాదాకరమన్నారు. ఆయన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుం టామని స్పష్టం చేసారు.

## ఆ అమాత్యులకు అగ్నిపరీక్ష!

≫ ధ్యంలో విడదల రజనిని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థిగా ఖరారు చేస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే ఈ నియోజకవర్గంలో నాలుగు గ్రూపులు, ఆరు వర్గాలుగా విడిపోయి ఉన్న నాయకులు, కార్యకర్తలను చక్కదిద్దడం, అంత తేలికయ్యే పని కాదనేది పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, ఏసుపాదం, మున్సిపల్ మేయర్ కావేటి మనోహర్‌నాయుడు, టీడీపీ నుండి వైసీపీలోకి వచ్చిన ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాలి గిరి ఇలా ఎవరికి వారు వర్గాలుగా విడిపోవడంతో ఆ నియోజకవర్గంలో వైసీపీ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. నియోజకవర్గ పరిస్థితులపై అధ్యయనం చేసిన విడదల రజిని మరో నియోజకవర్గానికి వెళ్లే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. కాగా వేమూరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జునను సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థిగా ఖరారు చేయడం జరిగింది. సంతనూతలపాడు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సుధాకర్‌బాబు పట్ల వ్యక్తమవుతున్న వ్యతిరేకతను చక్కదిద్దేందుకు మేరుగ నాగార్జునను తీసుకురావడం జరిగింది. అయితే ఈ నియోజకవర్గంలో గ్రూపులతో సతమతమవుతున్న పార్టీని చక్కదిద్దే పనికి ఏనాడు ఎమ్మెల్యే పట్టించుకోలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నియోజకవర్గంలోని పరిస్థితులను చక్కదిద్దేందుకు మూడు జిల్లాల కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి విఫలయత్నం చేశారు. ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రకాశం ఎస్సీ నియోజకవర్గం అయిన యర్రగొండపాలెం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర పట్టణ, పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను కొండపి నియోజకవర్గ అభ్యర్థిగా ఖరారు చేయడం జరిగింది. టీడీపీకి కంచుకోటగా ఉన్న ఆ నియోజకవర్గంలో అధికార పార్టీలో నెలకొన్న గ్రూపుల తగాదాలు సురేష్‌ను అయోమయ్యానికి గురి చేసే పరిస్థితి ఏర్పడింది. గ్రూపులను చక్కదిద్ది బాలినేని ప్రత్యేక చొరువ తీసుకుంటే తప్ప మంత్రి సురేష్ ఈ నియోజకవర్గంలో విజయం సాధించడం అంత తేలికయ్యే పని కాదని పలువురు భావిస్తున్నారు. స్థానభ్రంశ వ్యూహం 90 రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో ఎంత మేరకు సత్ఫలితాలు ఇస్తుందో వేచిచూడాల్సిందే. కొండపి నియోజకవర్గం నుంచి రెండు పర్యాయాలు వరుసగా విజయం సాధించిన బాలవీరాంజనేయస్వామి పట్ల ఎదురవుతున్న వ్యతిరేకతను సొంతం చేసుకుని విజయం సాధించాలన్న ధీమాతో మంత్రి సురేష్ పావులు కదుపుతున్నారు. అద్దంకి నియోజకవర్గం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ఈ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న గొట్టిపాటి రవికుమార్‌ను ఢీకొట్టడం ఏ నేతకు అంత సులువైన పని కాదు. ఆ నియోజకవర్గ సమన్వయకర్త బాచిన కృష్ణచైతన్యను పక్కన పెట్టి హనిమిరెడ్డిని అభ్యర్థిగా ఖరారు చేసింది. మాజీ పార్లమెంటు సభ్యులు వైవీ సుబ్బారెడ్డి సొంత నియోజకవర్గం అయిన అద్దంకి నుంచి వైకాపా జెండా ఎగురవేయాలన్న ఏకైక లక్ష్యంతో హనిమిరెడ్డిని రంగంలోకి దించనున్న వైకాపా అధిష్టానం ఏ మేరకు సత్ఫలితాలు సాధిస్తుందో చూడాల్సిందే. అయితే అసంతృప్తి వ్యక్తం చేసిన ఆ నియోజకవర్గ సమన్వయకర్త కృష్ణచైతన్యను బుజ్జగించడంతో పాటు నియోజకవర్గంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకువచ్చే చర్యలు చేపడితే సమర్థవంతంగా రవికుమార్‌ను ఢీకొట్టవచ్చన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. వేమూరు నియోజకవర్గానికి వైకాపా అభ్యర్థిగా ఖరారు చేసిన వరికూటి అశోక్‌బాబు గడ్డు పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంది. వేమూరు నియోజకవర్గంలో మంత్రి నాగార్జున నాయకులు, కార్యకర్తలను పట్టించుకోలేదని నియోజకవర్గంలో అదికార పార్టీకి తీవ్ర వ్యతిరేకత ఉందని, రానున్న ఎన్నికల్లో ఇక్కడి నుంచి విజయం సాధించడం కష్టసాధ్యమేనని అధికార పార్టీ నాయకులే బహిరంగంగా వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి గుం టూరు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేయడం జరిగింది. ఒక్క యర్రగొండపాలెం నియోజకవర్గం మినహా గుంటూరు పశ్చిమ, కొండపి, సంతనూతలపాడు, వేమూరు నియోజకవర్గాల నుంచి అధికార పార్టీ అభ్యర్థులు పెద్ద సవాల్‌ను ఎదుర్కోనున్నారు. నాలుగున్నారేళ్ల పాటు నియోజకవర్గ పరిస్థితులను పరిణామాలపై ప్రత్యేక దృష్టి సారించని వైకాపా అధిష్టానం మూడు నెలల కాలంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు చేపట్టిన స్థానభ్రంశ వ్యూహం ఏ మేరకు ఫలిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

## ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి టిడిపిలోకి

≫ ట్టుకున్నానని ఉదయగిరి టికెట్టు తనకు ఇవ్వాల్సిందిగా జగన్మోహన్‌రెడ్డిని అభ్యర్థిస్తే నీకు టికెట్టు లేదు వేరే వాళ్లకి ఇచ్చాను అని మోహమాటం లేకండా చెప్పడం చాలా భాధకలిగించిందని ఉదయగిరి నియోజకవర్గంలో వైయస్సార్ సీపీకి నన్ను మించిన క్యాండెట్ లేదని అది ప్రతి ఒక్కరికీ తెలుసని కానీ నాపట్ల జగన్మోహన్‌రెడ్డి మోసం చేసి నన్ను నమ్మించి నట్టేట ముంచాడని తెలిపారు.ఎన్‌టిఆర్ అంటే తనకు యనలేని అభిమానం,గౌరవమని ఆయన ఆశయాలను సిద్ధాంతాలను చంద్రబాబునాయుడు తూచా తప్ప కుండా పటిష్టంగా నిర్వహిస్తున్నాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో నారా లోకేష్‌ను పొగడ్తలతో ముంచెత్తిన ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ లాంటి తెలివిగల యువకుడిని నేను ఇంతవరకు చూడలేదని,ఇప్పుటు పరిపాలిస్తు ముఖ్యమంత్రి, మంత్రుల కంటే నారా లోకేష్ చాలా తెలివైన వాడని,సమర్థుడని కొనియాడారు. రాబోయే రోజుల్లో తండ్రి కొడుకులు ఈ రాష్ట్రాన్ని,పేదలకు రక్షించేది వారేనని వారిని నమ్మి ఓట్లు వేసి గెలిపించుకుంటేనే జగన్మోహన్‌రెడ్డి రాక్షసపాలనకు అంతం వస్తుందని లేకపోతే అందరం అన్యాయమైపోతామని ఆయన తెలిపారు. మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికి తెలుగుదేశం పార్టీ కండుగా కప్పిసాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## జగన్ పాలనలో 1.47కోట్ల కుటుంబాలకు సంక్షేమం: సజ్జల

≫చంద్రబాబు లేఖ రాయడానికి బుద్ధి ఉందా? అని ప్రశ్నించారు,.అసలు చంద్రబాబుకి ఈ రాష్ట ్ంతో సంబంధం ఏంటన్నారు.హైదారాబాద్‌లో కూర్చుని రాష్ట్రానికి గెస్ట్‌లా వస్తాడన్నారు. 2019లోనే చంద్రబాబును జనం తిరస్కరించా రన్నారు. వాలంటీర్లుకు ఎన్నికలకు సంబంధం లేదన్నారు.చీఫ్ సెక్రటరీ చేసిన ఎల్వీ సుబ్రహ్మ ణ్యానికి తెలియదా?, నిమ్మగడ్డ రమేష్ తెలి యదా? సిటిజన్ ఫోరమ్ చం ద్రబాబు చేత చంద్ర బాబు కోసం ఏర్పాటు చేసిందన్నారు.

## టాప్ కమాండర్ హిడ్మా హాతం

≫రివార్డు ఆతనిపై కొనసాగుతోంది. స్పెషల్‌జోన్ కమిటీ సభ్యుడు రాజేశ్ అలియాస్ దామాకు అత్యంత సన్నిహితునిగా మెలిగాడు. మావోయిస్టులు పిలుచుకుని రాజ్‌నందఖ్‌గాంవ్, బాలాఘాట్, గోండియా (జిఆర్‌బి) డివిజన్‌లో కీలక నేతగా ఎదిగాడు. హిడ్మాసోదరుడు సీతు మడ్కమ్ కూడా మావోయిస్టు కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్నాడు. మావోయిస్టు ప్లాటూన్‌కు డిప్యూటి కమాండర్‌గాపనిచేస్తున్నాడు. 2023లో ఇప్పటివరకరూ మావోయిస్టులపై మూడు కఠిన చర్యలు తీసుకున్నారు. వీటిలో నలుగురు కరుడుగట్టిన మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. ఎంపి పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన హిడ్మా కరుడుగు గట్టిన మావోయిస్టు అని తన టార్గెట్‌కోసం పోలీసులను కూడా ప్రలోభాలకు గురిచేస్తాడని అధికారులు వెల్లడించారు. 22 మంది సైనికులు మృతిచెంది, అనేకమంది తీవ్ర గాయాలపాలయిన బీజాపూర్ సుక్మా జిల్లా సరిహద్దుల్లో జరిగిన మందుపాతర పేల్చివేతలో కీలక వ్యక్తి. తప్పుడు సమాచారం ఇచ్చి హిడ్మా పోలీసులను ట్రాప్‌చేస్తుంటాడని కూడా గుర్తించారు. హిడ్మా ప్లాన్లు ముందే పసిగడుతూ వచ్చిన సైనికులు 15రోజులపాటు ఆప్రాంతానికి వెళ్లేవారుకాదని బస్తర్‌నుంచి 300 మంది సాయుధ దళసభునయలను తనవద్దకు పిలిపించుకునేవాడని తేలింది. కాగా హాక్ ఫోర్స్ ఎంపి పోలీసులు ఖాంకోదాదర్ అటవీప్రాంతంలో ఉన్నట్లు సమాచారం రావడంతో ముందు లొంగిపోవాలని హెచ్చరికలుచేసారు. మావోయిస్టులు కాల్పులు ప్రారంభించడంతో తమ బృందాలు కూడా ప్రతిగా కాల్పులుజరిపాయని ఆజిల్లా ఎస్‌పి సమీర్ సౌరభ్ వెల్లడించారు. కాల్పులు ముగిసిన తర్వాత హిడ్మా అలియాస్ చైతు మరణించినట్లు గుర్తించామని ఎస్‌పి తెలిపారు.

## ఎమ్మెల్సీ షేక్ సాబ్జి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం

≫ తరలించారు. 216 జాతీయ రహదారిపై వస్తుండగా చెరుకువాడ వద్ద ఈ ప్రమాదం జరిగింది. భీమవరం నుండి ఆకివీడు వెళ్తున్న కారు పంక్చర్ కావడంతో సాబ్జి కారును ఆ కారు ఢీ కొట్టింది. సాబ్జి వయస్సు 56 సంవత్సరాలు ఆయనకు భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. టీచర్స్ ఉద్యమాల్లో పోరాటయోధునిగా ఆయనకు మంచి పేరుంది. టీచర్స్ ఎమ్.ఎల్.సి.గా ఎంపికైన తరువాత ఆనేక ఉద్యమాల్లో సంఘీభావం వ్యక్తపరుస్తు వారికి అండగా నిలిచారు. సాబ్జి ప్రమాదంలో మరణించినా చివరిగా కూడా ఆయన ఉద్యమంకోసం ప్రాణాలు అర్పించినట్లు అయ్యింది. భీమవరంలో జరుగుచున్న అంగన్‌వాడీ టీచర్ల ఉద్యమానికి సంఘీభావం తెలిపేందుకు ఆయన కారులో బయలుదేరారు. ఈలోగా ప్రమాదానికి బలయ్యారు.స్కూల్ టీచర్‌గా ప్రస్థానం ప్రారంభించిన సాబ్జి ఉపాధ్యాయ సంఘాల్లో ఉద్యమ సూరీడుగా ఎదిగారు.ఆయన మరణవార్త వినగానే జిల్లా కలెక్టర్ పి. ప్రశాంత్, జాయింట్ కలెక్టర్ రామసుందర్‌రెడ్డి, జిల్లా ఎస్పీ. ఉప్పాడ రవిప్రకాశ్ , సిపియం నాయకులు, టీచర్స్ సంఘ నాయ కులు పాల్గొని నివాళులు అర్పించారు.

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:15/12/23

DAY - SINGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 562399
2nd Prize Rs.7000/- 87523
3rd Prize Rs.3500/-
04982 20724 21588 30623 43726
49844 50972 53085 54561 81332
4th Prize Rs.200/-
0618 1905 2109 2528 3211 3592 4820
5016 5497 6363
5th Prize Rs.100/-
0405 0510 2363 4755 5069 6083 6120
7437 9758 9848
6th Prize Rs.50/-
0062 1408 2624 4307 5469 7406 8986
0198 1415 2802 4443 5584 7543 9146
0214 1521 2900 4450 5737 7553 9193
0257 1550 2906 4520 5849 7577 9205
0364 1577 2980 4618 5887 7626 9370
0428 1915 3179 4671 6085 7675 9403
0561 1942 3390 4699 6253 7759 9770
0562 2175 3403 4720 6281 7943 9778
0747 2176 3449 4750 6450 7976 9959
0846 2333 3548 4841 6591 8095 9961
0865 2344 3966 5010 6779 8373
1004 2361 3983 5274 6811 8411
1108 2451 4179 5327 6927 8748
1125 2507 4195 5343 7280 8808
1385 2601 4282 5447 7351 8948

DAY - KUIL SERIES Dr No:217
1st Prize Rs.100000/- 228701
2nd Prize Rs.7000/- 33854
3rd Prize Rs.3500/-
07956 25547 27550 31449 39397
39444 70500 75035 80043 92610
4th Prize Rs.200/-
0468 0849 3114 4075 4290 4670 6999
7753 8946 9580
5th Prize Rs.100/-
0511 2663 3880 4300 6168 7617 7875
7910 7939 9359
6th Prize Rs.50/-
0100 1112 2976 4538 5740 7516 8715
0104 1146 3047 4565 5854 7563 8762
0227 1334 3203 4735 5978 7590 8960
0249 1372 3373 4738 6132 7624 9172
0309 1650 3468 4814 6210 7673 9204
0329 1794 3547 4815 6282 7768 9267
0374 1881 3596 4944 6369 7847 9443
0479 1961 3615 5044 6404 7850 9831
0571 2627 3689 5088 6421 7918 9917
0590 2654 3802 5143 6583 8215 9986
0683 2669 3935 5147 6676 8243
0750 2690 4214 5189 6721 8310
0830 2691 4286 5277 6744 8355
0888 2809 4396 5301 7126 8389
1041 2829 4410 5696 7469 8573

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:15/12/23

DAY - ROSA SERIES Dr No:217
1st Prize Rs.100000/- 354821
2nd Prize Rs.7000/- 16399
3rd Prize Rs.3500/-
04632 13808 38778 39813 41787
78549 81907 84682 84744 95228
4th Prize Rs.200/-
0199 0780 1430 5899 6067 8552 8572
8799 9845 9910
5th Prize Rs.100/-
0653 4451 5559 7674 7851 7957 8464
8576 9299 9701
6th Prize Rs.50/-
0289 1456 2893 4156 5635 6666 8934
0314 1552 2895 4282 5680 6856 8935
0371 1813 2983 4424 5706 6998 9173
0401 2021 3253 4472 5781 7056 9212
0469 2069 3287 4531 5833 7468 9326
0551 2120 3306 4562 5928 7641 9423
0586 2190 3525 4686 5964 7818 9555
0644 2238 3559 4805 5977 8015 9627
0704 2320 3683 4909 6018 8162 9629
1141 2473 3710 4936 6532 8227 9633
1260 2607 3766 5029 6544 8330
1302 2667 3823 5147 6560 8757
1316 2691 3830 5224 6580 8884
1367 2827 3927 5302 6617 8915
1426 2841 4067 5399 6634 8919

DAY - DEAR SERIES Dr No:217
1st Prize Rs.100000/- 144626
2nd Prize Rs.7000/- 74593
3rd Prize Rs.3500/-
01499 28357 29644 43186 48373
63810 67964 68386 75568 80631
4th Prize Rs.200/-
0988 1199 1208 1586 2181 2445 4872
5865 8061 9601
5th Prize Rs.100/-
1109 1852 2538 4156 4447 4625 5210
5470 5696 6963
6th Prize Rs.50/-
0012 1220 3035 4591 6352 8039 9198
0204 1223 3064 4612 6454 8100 9225
0289 1738 3447 4629 6672 8114 9334
0296 1744 3533 4853 6855 8123 9386
0308 1892 3680 5136 6930 8187 9467
0324 1984 4070 5200 6953 8305 9562
0328 1996 4185 5355 6984 8361 9704
0428 2169 4255 5448 7515 8374 9760
0524 2192 4314 5740 7570 8385 9826
0547 2258 4340 5818 7669 8434 9978
1002 2294 4353 5829 7688 8476
1008 2802 4354 5853 7704 8549
1133 2816 4361 6023 7816 8573
1162 2835 4417 6129 7819 8616
1216 2992 4580 6277 8006 8728

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:15/12/23

DAY - THANGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 464278
2nd Prize Rs.7000/- 28952
3rd Prize Rs.3500/-
06967 20649 21455 39573 43190
51663 55370 63809 81064 86112
4th Prize Rs.200/-
0238 0505 2245 2966 3331 3774 4076
5276 6143 9645
5th Prize Rs.100/-
0516 0881 2388 6465 6781 6963 7795
8220 8571 9627
6th Prize Rs.50/-
0049 2084 3831 4615 5529 6535 8996
0106 2097 3879 4721 5576 6855 9020
0122 2141 3919 4746 5709 7016 9038
0212 2165 4159 4760 5729 7071 9226
0326 2178 4178 4913 5825 7174 9301
0344 2473 4330 4947 5839 7583 9309
0517 2484 4352 4988 5843 7697 9332
0656 2628 4354 5080 5893 7718 9423
0708 2674 4392 5166 5936 7787 9634
0877 2783 4400 5311 6137 7817 9696
0949 2864 4467 5379 6199 8009
1747 2937 4495 5401 6273 8811
1785 3603 4525 5407 6305 8845
1813 3718 4549 5493 6375 8876
1854 3808 4553 5513 6491 8914

DAY - VAIRAM SERIES Dr No:76
1st Prize Rs.50000/- 965843
2nd Prize Rs.7000/- 89418
3rd Prize Rs.3500/-
08092 12181 13803 21371 22172
22434 25537 47956 57382 92770
4th Prize Rs.200/-
0750 1110 2191 5530 5666 6286 7683
8051 8182 8243
5th Prize Rs.100/-
0181 0856 3456 5475 5489 5875 6420
8462 9265 9333
6th Prize Rs.50/-
0050 2119 3770 4938 6110 8335 9174
0109 2216 3938 4947 6274 8444 9185
0211 2239 4029 5066 6444 8452 9246
0305 2663 4121 5068 6448 8490 9314
0400 2792 4174 5079 6466 8549 9332
0414 2823 4293 5088 6528 8611 9613
1176 2838 4309 5317 6794 8647 9675
1242 2954 4345 5337 6805 8666 9728
1385 2990 4382 5338 6820 8677 9846
1490 2994 4520 5385 7208 8808 9889
1589 3197 4676 5527 7337 8833
1662 3293 4679 5728 7378 9016
1755 3494 4700 5812 7732 9062
1857 3531 4746 5896 8088 9076
2028 3629 4760 6090 8107 9158

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:15/12/23

DAY - NALLANERAM SERIES Dr No:217
1st Prize Rs.50000/- 618249
2nd Prize Rs.7000/- 17118
3rd Prize Rs.3500/-
03002 22330 28670 33665 46295
55854 56133 57901 66641 87622
4th Prize Rs.200/-
0218 0509 1904 3587 6516 8197 8230
8254 9131 9707
5th Prize Rs.100/-
0364 0622 1120 3822 5824 7337 7617
8483 8500 9640
6th Prize Rs.50/-
0089 1307 2938 4328 5701 7511 8954
0147 1311 3039 4438 5711 7615 9218
0274 1327 3130 4600 5748 7713 9281
0278 1338 3322 4630 5764 8210 9362
0360 1456 3474 4666 5778 8300 9395
0516 1517 3524 4865 6293 8336 9411
0531 1639 3563 4877 6401 8459 9440
0705 1679 3592 4923 6614 8471 9511
0711 1946 3730 5199 6824 8502 9563
0849 1970 3836 5207 6870 8513 9564
0888 1982 3850 5406 7256 8538
0998 2073 3956 5492 7323 8589
1079 2415 4164 5498 7363 8704
1129 2503 4166 5615 7391 8849
1198 2920 4225 5696 7504 8891

DAY - MANI SERIES Dr No:76
1st Prize Rs.50000/- 824330
2nd Prize Rs.7000/- 67648
3rd Prize Rs.3500/-
07405 23612 27432 49787 52380
61665 81115 96985 97462 99281
4th Prize Rs.200/-
2708 2988 4535 5367 5415 5663 6675
7000 7367 8685
5th Prize Rs.100/-
0623 0867 2986 4099 5036 5481 6728
6782 8057 9634
6th Prize Rs.50/-
0032 1134 2885 3826 5636 7129 8723
0163 1367 2941 3921 5820 7183 8799
0292 1405 2944 3991 5939 7550 8813
0327 1515 3009 4113 6249 7727 9339
0540 1642 3157 4114 6277 7826 9402
0592 1804 3238 4332 6445 7860 9464
0729 2032 3326 4364 6482 8059 9577
0762 2279 3339 4396 6568 8100 9708
0767 2347 3352 4484 6596 8151 9739
0777 2474 3379 4858 6792 8335 9810
0857 2478 3524 4989 6800 8368
0925 2684 3538 5050 6923 8397
1086 2740 3644 5075 6960 8402
1087 2793 3666 5151 7065 8540
1092 2859 3698 5278 7126 8574

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:15/12/23

DAY - KUMARAN SERIES Dr No:217
1st Prize Rs.50000/- 443639
2nd Prize Rs.7000/- 33935
3rd Prize Rs.3500/-
29495 44266 44566 54156 65926
68468 69384 73328 79351 90285
4th Prize Rs.200/-
1732 1800 1891 2522 3736 5706 5910
6210 6767 9148
5th Prize Rs.100/-
0004 3887 4090 5018 6255 6984 7338
9626 9742 9813
6th Prize Rs.50/-
0059 1437 3755 5301 6377 7455 8896
0100 1456 3777 5418 6602 7747 8999
0147 1733 3799 5547 6619 7947 9187
0320 1993 3864 5630 6761 8153 9211
0578 2230 4417 5719 6911 8301 9461
0630 2265 4446 5731 7004 8310 9574
0678 2297 4464 5763 7105 8410 9662
0710 2332 4472 5825 7112 8485 9757
0988 2650 4687 5865 7148 8488 9858
1028 2688 4854 6034 7167 8532 9886
1196 2891 4997 6064 7173 8534
1329 3391 5035 6166 7175 8851
1335 3393 5096 6199 7291 8854
1377 3668 5211 6303 7310 8869
1394 3739 5227 6313 7380 8892

DAY - VISHNU SERIES Dr No:217
1st Prize Rs.50000/- 582516
2nd Prize Rs.7000/- 64409
3rd Prize Rs.3500/-
22912 30459 37579 47967 50108
56894 57115 64512 95117 95780
4th Prize Rs.200/-
0135 0778 1872 2038 2907 3104 5185
5523 8962 9605
5th Prize Rs.100/-
1963 3507 5826 6051 6210 7643 8122
8415 9030 9833
6th Prize Rs.50/-
0280 1511 2967 4254 5448 6790 8381
0283 1557 2994 4312 5493 6860 8736
0576 1881 3105 4414 5548 6929 8800
0594 1950 3110 4439 5926 7044 8913
0621 2044 3132 4494 5934 7137 9274
0645 2060 3368 4637 5989 7551 9688
0651 2091 3379 4694 6223 7767 9728
0750 2402 3418 4717 6256 7892 9752
0947 2450 3777 4809 6293 7923 9775
1225 2545 3801 4892 6334 7989 9803
1326 2665 3841 5045 6337 8092
1355 2717 3847 5072 6373 8115
1358 2750 3902 5321 6555 8126
1400 2880 3966 5337 6613 8211
1401 2918 3980 5435 6730 8343

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:15/12/23

SWARNALAXMI SERIES Dr No:217
1st Prize Rs.50000/- 192313
2nd Prize Rs.7000/- 81249
3rd Prize Rs.3500/-
13279 13902 24716 35633 46859
68117 68832 79490 81635 92626
4th Prize Rs.200/-
0549 1901 5185 5186 5197 5441 5761
5903 6521 9864
5th Prize Rs.100/-
0430 1144 1149 1772 2343 3196 4209
5684 7294 9581
6th Prize Rs.50/-
0006 1690 2615 3988 5347 7271 9043
0251 1888 2699 4221 5474 7341 9100
0463 2041 2753 4317 5712 7425 9349
0592 2070 2891 4408 5718 7641 9374
0723 2116 3124 4413 5847 7668 9422
0975 2147 3255 4460 5856 7947 9590
1140 2283 3437 4479 5980 8075 9592
1194 2316 3463 4748 6140 8408 9767
1214 2396 3633 4865 6442 8421 9892
1288 2427 3703 4922 6446 8587 9976
1531 2432 3759 4941 6642 8715
1581 2481 3767 4955 6670 8753
1623 2509 3842 5116 6854 8837
1651 2540 3894 5174 6948 8850
1674 2551 3938 5319 6973 8933

DAY - LION SERIES Dr No:76
1st Prize Rs.50000/- 256979
2nd Prize Rs.7000/- 91463
3rd Prize Rs.3500/-
12470 23710 34795 45527 56110
67102 67952 78379 89756 91963
4th Prize Rs.200/-
0171 0758 1904 2287 3552 4954 5374
5591 7338 8343
5th Prize Rs.100/-
1508 1882 2825 4701 5486 6462 7500
8016 9206 9609
6th Prize Rs.50/-
0172 2142 3449 4297 6492 7734 8959
0256 2199 3556 4548 6722 7758 8999
0547 2206 3577 4730 6784 7771 9041
0554 2328 3639 4943 6809 7828 9116
0751 2364 3688 4986 6984 7878 9371
0914 2468 3692 5110 7019 7907 9459
1162 2589 3697 5119 7020 8067 9556
1369 2644 3738 5253 7047 8245 9625
1415 2672 3877 5283 7109 8319 9749
1537 2875 3895 5347 7247 8340 9795
1736 2938 3939 5405 7270 8506
1826 2949 4096 5429 7324 8582
1834 2983 4101 5539 7633 8610
2002 3275 4188 6361 7635 8682
2139 3415 4265 6416 7693 8885

### వారం - వర్జ్యం

తేది : 16-12-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
చవితి రా.8.00, ఉత్తరాషాఢ ఉ.11.05,
వ.ఉ.10.06-11.35,
దు.ఉ.6.29-7.13
శుభసమయం ఉ.7.50-8.30,మూల కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

### వార్తాఫలం

**మేషం:** ఇతరులు అడిగే ప్రశ్నలకు ఓర్పుగా సమాధానం చెప్పడం మంచిది. గోప్యతకు ప్రాధాన్యతనిస్తారు.

**వృషభం:** ధనమే అన్నింటికీ మూలమనే ఆలోచనలు మీలో బలపడతాయి. దైవదర్శనం.

**మిథునం:** ఆర్థికపురోగతిని సాధించడానికి చేసే శ్రమఫలిస్తుంది. పలుకుబడి హోదా పెంపొందుతాయి.

**కర్కాటకం:** నిష్కారణమైన విమర్శలు,అపవాదులు చోటు చేసుకుంటాయి. దైవదర్శనం.

**సింహం:** నేడు వృత్తి, ఉద్యోగాల పరంగా అధికంగా శ్రమించి సానుకూల ఫలితాలనే సాధిస్తారు.

**కన్య:** ఎంతోకాలంగా కనుమరుగైన ఒకానొక ముఖ్యమైన ఆర్థిక పత్రం నేడు తిరిగి మీకు కనిపిస్తుంది.

**తుల:** విలువైనకాలాన్ని మీకు అనుకూలంగా మలచుకుంటారు. అలవాట్లలో మార్పులు చేస్తారు.

**వృశ్చికం:** క్రమశిక్షణాయుతమైన మీ పద్ధతుల వలన నేడు లాభపడతారు. ధనలాభం.

**ధనుస్సు:** మిత్రులకు మీ వంతు సహాయాన్ని అందజేస్తారు. రాజకీయాలు అమితంగా ఆకర్షిస్తాయి.

**మకరం:** ప్రతిఅధునాతన సాంకేతిక పరికరాలను ఉపయోగించి కొని లబ్ది పొందుతారు. వాహన యోగ సూచన.

**కుంభం:** వ్యాపారాలు మీ ప్రణాళికలు అంచనాల మేరకు అనుకూల దిశలో ఉంటాయి.

**మీనం:** ప్రజా సంబంధాలు అధికంగా కలిగినటువంటి వ్యాపారస్తులకు నేడు అనుకూలంగా ఉంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

16-12Pg3exHMNWJQEBPCKTL:Layout 1 1/1/02 6:48 AM Page 1



# పాండ్రంగి వంతెన కల సాకారం చేసిన ముత్తంశెట్టి శ్రీనివాస్



**విశాఖపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త** భీమిలి నియోజకవర్గంలో పద మ్రనాభం మండలం 16కోట్ల 50లక్షల రూపాయలతో పాండ్రంగి వంతెన నిర్మాణ పనులను ప్రారంభించడానికి విచ్చేసిన ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాషనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముందుగా భీమిలి నియోజకవర్గం మూడు మండలాలు , జివిఎంసీ భీమిలి జోన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహారాజుపేట జంక్షన్ వద్ద నుంచి పాండ్రంగి వరకు 400బైకుల ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శంకుస్థాపన చేసిన పెద్దలు పాండ్రంగి గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో 2009 శాసనసభ్యులు ప్రజారాజ్యం పార్టీ తరుపున శాసనసభ్యులుగా ఎన్నికల్లో గెలిచి ఆ రోజు ప్రాండ్రంగి వంతెన నిర్మాణం కోసం వాగ్ధానం చేయ్యడం జరిగింది. అనివార్య కారణంగా అనకాపల్లి ఎంపీ గా పోటీ చేయ్యడం అనంతరం భీమిలి నియోజకవర్గంలో 2019 శాసనసభు ్యలుగా ఎని ్నకైన వెంటనే ముఖ్యమంత్రి పాండ్రంగి వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిందికాని కరోనా కారణంగా ఎస్టిమేట్ ఖర్చులు అధికంగా పెరగడం మంజూరు అయిన నిధులు వంతెన నిర్మాణానికి సరిపోక టెండర్లు రాకపోవడంతో మళ్ళీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దగ్గరకు వెళ్లి మరలా అదనపు నిధులు మంజూరు చేయాలని చెప్పిన వెంటనే ముఖ్యమంత్రి చేయాలని చెప్పిన వెంటనే ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేసి శుక్రవారం వై వి సుబ్బారెడ్డి చేతుల మీదుగా పనులు శంకుస్థాపన చేసుకున్నాం అని తెలిపారు. ఈసందర్భంగా ముఖ్య అతిధులుగా వచేసిన వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ పాండ్రంగి వంతెన నిర్మాణం కోసం మీ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పట్టు వదలని విక్రమార్కుడిలా కృషి చేసి ముఖ్యమంత్రి తో నిధులు మంజూరు చేయించుకున్నారని పాండ్రంగి తో పాటు భీమిలి నియోజకవర్గం అభివృద్ధికి అవంతి శ్రీనివాస్ పనిచేస్తున్నారని వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో ఉన్న ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ పాండ్రంగి వంతెన నిర్మాణం కోసం వాగ్గానం చేసి తప్పించుకొని తిరిగారు కానీ ఒకే ఒక్కడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు

కృషితో మా గ్రామం కల సాకారం చేసిన ముఖ్యమంత్రి అని గ్రామస్థులందరూ ఋణపడి ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో భీమిలి నియోజవర్గం వైయస్సార్ కా ంగ్రెస్ పార్ీ ్ట నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జ్ఞానప్రసూనాంబ అమ్మవారికి పసిడి పుష్పాలతో అభిషేకం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 15 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి నిత్యపూజలు, అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి 116 బంగారు పుష్పాలతో అభిషేకించారు. అంతేకాక శుక్రవారం అమ్మవారికి బంగారు చీరతో ముస్తాబు చేసి వజ్రకిరీటాన్ని అలంకరించారు. ఇటీవల ఆలయానికి అతిధుల తాకిడి అధికంగా ఉంటుంది. ఆలయ ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ఆలయ సిబ్బంది యుద్ద ప్రాతిపదికపై ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం కార్తీక మాసం చివరి రోజు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబఅమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా ఉంది. ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది.



**నిత్యోత్సవం భక్తులకు సంబరం:** శ్రీకాళహస్తీశ్వ రాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీత మౌతుంది. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది. ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారు పుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు. దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది.

**నిత్యకళ్యాణం భక్తుల సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహత్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు.
ఆద్మాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్య కళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.

# సిఎం జగన్ సమక్షంలో వైకాంగ్రెస్‌లో చేరిన టిడిపి పలమనేరు నేత ఆర్వీ సుభాష్ చంద్రబోస్



**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సమక్షంలో టీడీపీ నేత ఆర్వీ సుభాష్ చంద్రబోస్ వైఎస్సార్సీపీలో చేరారు. చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన ఆర్వీ సుభాష్ చంద్రబోస్ శుక్రవారం సీఎం మజిలీ కార్యాలయంలో సీఎం జగన్ సమక్షంలో వైకాంగ్రెస్ పార్టీలో చేరారు.. ఆయనను వైకాంగ్రెస్ కండువాను కప్పి పార్టీలో సీఎం జగన్ సాదరంగా ఆహ్వానించారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో పలమనేరు నియోజకవర్గం నుంచి ఆర్వీ సుభాష్ చంద్రబోస్ టీడీపీ శాసనసభ అభ్యర్థిగా పోటీ చేసారు. ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్సీ కేఆర్‌కె భరత్, పలమనేరు ఎమ్మెల్యే వెంకట్‌గౌడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్వీసుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ తాను రాజకీయ ప్రయోజనాలు ఆశించి అధికార పార్టీలో చేరలే దన్నారు. సీఎం జగన్ గత నాలుగున్నర ఏళ్ళలో చేపట్టిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడైన పార్టీలో చేరినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు మళ్ళీ సీఎంగా జగన్‌నే చూడాలనుకుంటున్నారని తెలిపారు. జగన్ నాయకత్వంలో తాను పనిచేస్తానన్నారు. పార్టీలో అందరితో కలిసి పనిచేస్తానని ఆయన స్పష్టం చేసారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా జనంలోకి తీసుకుని వెళ్ళాలని సీఎం జగన్ సుభాష్ చంద్రబోస్‌కు సూచించారు.

# 2024 ఎన్నికల్లో రాప్తాడు నుంచే మరోసారి పోటీ చేస్తా!

## - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



**అనంతపురం సిటీ, డిసెంబర్ 15 ప్రభాతవార్త** 2024 ఎన్నికల్లో రాప్తాడు నుంచే మరోసారి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందుతానని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో శుక్రవారం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాప్తాడు నియోజకవర్గ పరిధిలో 33 రోడ్ల నిర్మాణానికి టిడిపి హయాంలో పరిటాల కుటుంబ సన్నిహితులు టెండర్లలో పాల్గొని పనులను ప్రారంభించి అర్థాంతరంగా ఆపేశారన్నారు. ఆ పనులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ఆ పనులు రద్దు చేసే అవకాశం కూడా లేకపోవడంతో వారితోనే చేయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వాటిని మెరుగు పర్చుతూ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నియోజకవర్గంలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రోడ్లు కూడా వేయించలేక పోతున్నారని అసత్య ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. ఆయా రోడ్ల విషయంలో వాస్తవ పరిస్థితిని ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలను ఆయా గ్రామాల పరిధిలో ఇంటింటికీ పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా నియోజకవర్గంలో 100 రోజుల్లో 100 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లను, డ్రైనేజీలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. దీంతోపాటు తోపుదుర్తి రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణకు నిధులు విడుదల కావాల్సి ఉందని ప్రభుత్వం నుంచి నిధుల విడుదల ఆలస్యమైతే నిర్వాసితులకు తమ సొంత నిధులను అందించి అయినా ఎన్నికల్లోపు తోపుదుర్తి రిజర్వాయర్ నిర్మాణపు పనులను ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. పేరూరు డ్యాంకు తమ హయాంలోనే నీళ్లు తీసుకొచ్చామని, లోకేష్ పాదయాత్ర వల్ల ఈ ఏడాది పేరూరు డ్యాంకు నీళ్లు రాలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తాను ఈ ప్రాంతంలోనే జన్మించానని, తాను మరణిస్తే రాప్తాడు నియోజకవర్గంలోనే కణణం చేస్తారని ఆ ప్రాంత ప్రజల కోసం తాను సంపాదించిన ప్రతి రూపాయిని ఖర్చు పెడతానని స్పష్టం చేశారు. 2024 ఎన్నికల్లో తాను రాప్తాడు నుంచి పోటీ చేస్తానని, రాప్తాడు నుంచి గెలుపొంది మరోమారు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తానని స్పష్టం చేశారు. విలేకర్ల సమావేశంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

# రైతుభేరిని అడ్డుకున్న పోలీసులు

## - అనుమతి లేదంటూ రామచంద్రయాదవ్‌ను ఇల్లు కదలనీయని వైనం
## - ఓటమి భయంతోనే ఆపారని యాదవ్ ఆగ్రహం

**పుంగనూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** సదుంలో రైతుభేరీ నిర్వహించడానికి బిసివై అధ్యక్షుడు రామచంద్రయాదవ్ చేసిన ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. గతంలో కూడా సదుం రైతుగర్జన కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు ఆయను వీధినుంచి కదలనీయకుండా చేశారు. శుక్రవారం ఈసీను రిపీట్ అయింది. వివరాలిలా ఉన్నాయి. శు క్రవారం సదుంలో రైతుభేరీ ఖచ్చితంగా నిర్వహిస్తానని ప్రకటించిన ఆయనకు మరోసారి విఘాతం ఎదురైంది. రైతుభేరీ కార ్యక్రమానికి ఉదయం ఇంటి వద్దనుంచి యాదవ్ బయలుదేరాలి ఉండగా, పోలీసులు ఆయనను గృహనిర్బంధం చేశారు. అయితే, ఈకార్యక్రమం నిర్వహణకు రాష్ట్రప్రభుత్వం నుంచి అనుమతి లభించకపోవడంతో, రాష్ట్ర హైకోర్టునుంచి తనకు అనుమతి లభించిందని, అమేరకే రైతుభేరీ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లుచేసుకున్నట్లు రామచంద్రయాదవ్ వెల్లడించారు. సభ నిర్వహణకు పుంగనూరు నుంచి సదుం వరకు జెండాలు, ఫ్లెక్సీల ఏర్పాట్లు కూడా పెద్దఎత్తున నిర్వహించేశారు. అయితే, శుక్రవారం ఉదయం ఇంటి వద్దనుంచి సభకు వెళ్లనీయకుండా పోలీసు అధికారులు రామచంద్రయాదవ్ ఇంటిని చుట్టుముట్టారు. ఎటువంటి పరిస్థితుల్లో ఇంటినుంచి బయటకు వెళ్లేందుకు కూడా అనుమతి లేదంటూ పోలీసులు ఆయనను అడ్డగించారు.
ఈనేపథ్యంలో ఆయన తన ఇంట్లో విలేకరుల సమావేశం నిర్వహించి, మంత్రి పెదిరెడ్డిపై విమర్శలు చేశారు.
ఓటమి భయంతోనే సదుంలోనికి రానివ్వడం లేదనన్నారు. జిల్లా ఎస్పీరిషా ంత్ మంత్రి పెద్దిరెడ్డి వ్యక్తిగత పనులకు అంకితమయ్యారని ఆరోపించారు.



# ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టిశ్రీరాములు త్యాగం చిరస్మరణీయం - రాయలసీమ రంగస్థలి నివాళి

**తిరుపతి,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ఉన్న తెలుగువారికోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని భావించి, 57రోజులపాటు ఆమరణదీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని రాయలసీమరంగస్థలి కళాసంస్థ ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. తెలుగురాష్ట్రం కోసం తన ప్రాణాలను విడిచిన గొప్ప సంఘసంస్కర్త అన్నారు. ఆయన మరణానంతరం కేంద్రం దిగివచ్చి ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిందన్నారు. తెలుగుప్రజల గుండెల్లో చిరస్థాయిగా పొట్టి శ్రీరాములు నిలిచిపోయారని అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా తిరుపతిలోని పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి కళాకారులు గుండాల గోపీనాథరెడ్డి, కెఎన్ రాజ, అక్కిపల్లి మునికృష్ణయ్యయాదవ్, సుబ్రమణ్యంరెడ్డి, శాంబోలు హరినాథ్, జేజిరెడ్డి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల హక్కుల పోరాటయోధుడు

## - ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతికి లోకేష్ సంతాపం

**అమరావతి, డిసెంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతిపట్ల టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ సంతాపం తెలియజేశారు.. ఈమేరకు ఆయన ప్రకటన చేశారు. ఎమ్మెల్యే సాబ్జీ మృతిచెందారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని పేర్కొన్నారు.. శాసన మండలిలో విన్పించే ప్రజల గొంతు మూగ బోయిం దని వ్యాఖ్యానించారు.. ఉపాధ్యాయుల హక్కుల పోరాట యోధుడు షేక్ సాబ్జీ మృతికి నివాళులర్పి స్తున్నానని, ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని లోకేష్ అన్నారు.



# జనసేన ప్రచార విభాగం చైర్మన్‌గా బన్నీ వాస్

**అమరావతి, డిసెంబర్ 15,ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ ప్రచార విభాగం చైర్మన్‌గా బన్నీ వాస్‌ను పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణన నియమించారు.. జాతీయ కేంద్ర కార్యాలయంలో ఈమేరకు నియామక ఉత్తర్వులను ఆయన అందించారు.. ప్రచారం విభాగం పార్టీకి కీలకమైందని, సమన్వయంతో ప్రచార విభాగాన్ని ముందుకు నడిపించాలని పవన్ సూచించారు. పార్టీ ఆశయాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లటంతోపాటు రానున్నఎన్నికల్లో పార్టీ గెలుపునకు వినూత్న కార్యక్రమాలను రూపొందించాలని చెప్పారు. పార్టీ ఉన్నతికి మరింతగా కష్టపడాలని ఈసందర్భంగా బన్నీవాస్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అనంతపురంపై సిపిఐ కన్ను



## - టిడిపి, జనసేన పొత్తుతో బరిలో దిగనున్న కె.రామకృష్ణ
## - అనంతపురం, కళ్యాణదుర్గం స్థానాలపై ప్రయత్నాలు

**అనంతపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రస్థాయిలో టిడిపి, జనసేన పార్టీలతో సిపిఐ పొత్తు పెట్టుకుని అనంతపురం జిల్లా నుంచి సిపిఐ తరపున బరిలో దిగాలని సిపిఐ నేతలు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకప్పుడు కమ్యునిస్టులకు అడ్డాగా గుర్తింపు ఉన్న అనంతపురం జిల్లా నుంచే ప్రస్తుతం కూడా ఆ పార్టీ అభ్యర్థులు ఎన్నికల బరిలో దిగాలని యోచిస్తున్నారు. టిడిపి, జనసేన పొత్తుకుదిరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. టిడిపి నేతలతో సిపిఐ నేతలకు మంచి సంబంధాలు, అవగాహన ఉంది. వైసీపీ ప్రభుత్వ విధానాలను సిపిఐ మొదటి నుంచి వ్యతిరేకిస్తూ, ఉద్యమాలు కూడా చేస్తూ వస్తోంది. అదే సమయంలో టిడిపితో మద్దతుగా పలు కార్యక్రమాలను సిపిఐ నేతలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో సిపిఐ పొత్తుపెట్టుకుని ఎన్నికల బరిలోకి వెళ్లినట్లే రాబోయే ఎన్నికల్లో ఏపిలో కూడా టిడిపితో పొత్తు పెట్టుకుని సిపిఐ ఎన్నికల బరిలోదిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అందులో భాగంగా అనంతపురం జిల్లాలో అనంతపురం లేదా కళ్యాణదుర్గం శాసనసభస్థానం, గుంతకల్లు శాసనసభ స్థానాలను టిడిపి జనసేన పొత్తులో భాగంగా తమకు కేటాయించాలని సిపిఐ అడిగే అవకాశం ఉంది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విజయవాడ కేంద్రంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఇటీవల కాలంలో అనంతపురంపై ఫోకస్ పెట్టారు. ఇటీవల మాజీ ఎస్ఎఫ్ లీడర్లను మాజీ సిపిఐ లీడర్లను కమ్యునిస్టు సానుభూతి పరులతో కూడా సిపిఐ నేతలు ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు తెలియవచ్చింది. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని, పార్టీ బలోపేతం చర్యలు విస్తృతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఇటీవల అనంతపురంలోజరిగిన విస్తృతస్థాయి సమావేశంలో ఆదేశాలు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. అనంతపురం అసెంబ్లీ స్థానం నుంచి గతంలో కె.రామకృష్ణ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ సత్సంభంగాలతో అనంతపురం నగరంలో వివిధ వర్గాలతో పరిచయాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సిపిఐ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తూ వస్తోంది. 1985లో టిడిపితో పొత్తులో భాగంగా సిపిఐ తరుపున కె.రామకృష్ణ పోటీ చేసి అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి బి.నారాయణరెడ్డిపై గెలుపొందారు. ఆ ఎన్నికల్లో రామకృష్ణకు 68,294 ఓట్లు రాగా, బి.నారాయణరెడ్డికి 45,930 ఓట్లు వచ్చాచయి. 1996, 98లో టిడిపి పొత్తులో భాగంగా సిపిఐ అనంతపురం లోక్ సభ నుంచి పోటీ చేసింది. 1996లో అనంతపురంపార్లమెంట్‌కు సిపిఐ అభ్యర్థిగా అడ్వకేట్ రంగప్ప పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన అనంత వెంకటరామిరెడ్డి 78,859 ఓట్లతో గెలుపొందారు. 1998 ఎన్నికల్లో అనంతపురం లోక్ సభ స్థానం నుంచి సిపిఐ అభ్యర్థిగాపోటీ చేసి కె.రామకృష్ణపై కాంగ్రెస్ అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి 82,398 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ విధంగా అనంతపురం అసెంబ్లీలోనూ, అనంతపురం లోక్ సభ స్థానానికి కె.రామకృష్ణ పోటీ చేశారు. కళ్యాణదుర్గం, గుంతకల్లు కొన్ని సందర్భాల్లో సిపిఐ పోటీ చేసి మంచి ఓట్లు తెచ్చుకున్న సందర్భాలు ఉ న్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం టిడిపి, జనసేన కూటమితో ఆంధ్రప్రదేశ్‌లో పొత్తుకుదిరితే అనంతపురం లేదా కళ్యాణదుర్గం స్థానం నుంచి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. గుంతకల్లు శాసనసభ స్థానం నుంచి సిపిఐ తరపున పోటీ చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జగదీష్ ఆశలు పెట్టుకున్నాడు. గుంతకల్లు ప్రాంతానికి చెందిన జగదీష్ గుంతకల్లు ప్రాంతంలో పార్టీ తరుపున వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. గుంతకల్లుప్రాంత నాయకులతో వ్యాపార వర్గాలు, కార్మిక వర్గాలతో సంబంధాలు ఉన్నాయి. ఇందులో భాగంగా రాబోయే రోజుల్లో టిడిపి, జనసేన కూటమితో సిపిఐ పొత్తుకుదిరితే అనంతపురం, కళ్యాణదుర్గం స్థానాన్ని గట్టిగా అడిగే అవకాశం ఉంది. కళ్యాణదుర్గం శాసనసభ స్థానంలో టిడిపిలో రెండు వర్గాలు నువ్వానేనా అని పోటీపడుతున్నాయి. ఒకరికిస్తే ఒకరికి కోపం అన్నరీతలో ఎవరికీ లేకుండా సిపిఐకి కేటాయించినా ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదు. అనంతపురం అర్బన్ స్థానంలో సిపిఐతోపాటు జనసేన పార్టీ కూడా పొత్తులో భాగంగా అడిగే అవకాశం ఉంది. జనసేన పార్టీ నుంచి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి టిసి.వరుణ్ తదితరులు ఆశిస్తున్నారు. జనసేన తరుపున టిడిపి యువనాయకుడు జెసి పవన్‌రెడ్డి కూడా బరిలో దిగాలని ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.


# గుంతల్లో రోడ్డు వెత్తుక్కోవటమే వైఎస్సార్సీ పాలనలో స్పెషల్: లోకేష్

**అమరావతి, డిసెంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** సాధారణంగా దేశంలో ఎక్కడైనా రోడ్లపై గుంతలు సహజమని, అయితే జలగన్న జమానాలో గుంతల్లో అక్కడక్కడ మాత్రమే రోడ్డు కన్పించటం వెరైటీ అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.. ఇది యలమంచిలి నియోజకవర్గం తిమ్మరాజుపేట ప్రధాన రహదారి పొడవునా భారీగోతులలో నిండిపోయి రోడ్డు ఎక్కడుందా? అని వెతుక్కునే పరిస్థితి నెలకొంద న్నారు.. ఇటీవల పొరుగు రాష్ట్ర మాజీ సిఎం కెసిఆర్ ' డబుల్‌రోడ్డు అయితే తెలంగాణ, సింగిల్ రోడ్ అయితే ఎపి' అని ఎగతాళి చేసినా సైకో సిఎం జగన్‌కు పట్టదన్నారు.. అస్తవ్యస్తమైన పాలనతో 12 లక్షల కోట్ల అప్పుతో ఖజానా ఖాళీచేసి రోజువారీ ఖర్చులకు కూడ వెతుక్కునే పరిస్థితి తెచ్చారన్నారు. ఈ దివాళాకోరు సిఎం ముఖం చూసి కాంట్రాక్టర్లు పరారవుతున్నారని పేర్కొన్నారు.

# 20 వేల మంది సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లుకు శిక్షణ

## : రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీశాఖ శిక్షణా డైరక్టర్ జె.మురళి

**రాజవొమ్మంగి, డిసెంబరు 15, ప్రభాతవార్త** రాష్ట్రంలో అల్లూరి, మన్యం జిల్లాలో గల 43 మండలాల్లో



20 వేల మంది సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లకు 500 శిక్షణ పొందిన వారితో సచివాలయ సేవలు మరింత సమర్ధవంతంగా పనిచేస్తూ ప్రజలకు సేవలను అందించడానికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ శిక్షణా డైరక్టర్ జె.మురళి అన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలపరిషత్ వద్ద యంపిపి గోము వెంకటలక్ష్మి అద్యక్షతన జరుగుతున్న శిక్షణా కార్యక్రమానికి ఆయన వచ్చారు. ఈసందర్భంగా ఆయన పాత్రికేయులుతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వారి ప్రత్యేక సూచనలతో మొట్టమొదటిగా అల్లూరి, మన్యం జిల్లాలో శిక్షణ ఇవ్వడం మొట్టమొదటిగా జరుగుతుందన్నారు. సమయపాలన, విధులు, సెలవులకు నిబందనలు, ఒత్తిడిని అధిగమించి విధుల నిర్వహణ పట్ల యోగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 5కోట్లలో 2 కోట్ల మందికి కులధ్రువపత్రాలను ఇవ్వడం జరిగిందన్నారు. సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఒక బృందంగా ఎలా పనిచేయాలనే అంశాలపై ప్రధానంగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో డైరక్టర్ జె.మురళి, యంపిపి గోము వెంకటలక్ష్మి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, శిక్షకులు జె.సుబ్రమణ్యం, యు.దేవప్రియుడు, కె.సుధారాణి, ఎస్,వి.వి.ఎస్.నాగేశ్వరరావు, యు.శ్రీనివాస సుబ్రమణ్యం, చెక్కా రమేష్, అన్వర్, 114 మంది సచివాలయ సిబ్బంది, 254 మంది వలంటీర్లు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల వ్యవస్థఅభివృద్ధి ఘనత చంద్రబాబుదే

**జగ్గయ్యపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో, విభజనానంతరం కూడా అంగన్‌వాడీల వ్యవస్థను అభివృద్ధి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు వహించి ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది వద్దకు వెళ్ళిన రాజగోపాల్ వారికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ కక్షతో అంగన్‌వాడీ కార్యకర్తలను మరొక వైసిపి నేత వేధింపులు తట్టుకోలేక అంగన్‌వాడీ కార్యకర్త ఆత్మహత్యా యత్నం చేయటం వంటి సంఘటనలు జగన్‌రెడ్డి నిరంకుశ పరిపాలనకు ప్రత్యక్ష సాక్ష్యాలన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ

సంఖ్య: 394/2023/ఓ4, **కలప మరియు వెదురు వేలం ప్రకటన** తేది:08.12.2023

పాడేరు అటవీ డివిజన్‌లో 2023-24 సం॥లో కలప మరియు వెదురు వేలం పాటలు బహిరంగ వేలం ద్వారా ఈ దిగువ తెలిపిన తేదీలలో నిర్వహించబడును. తాటిపర్తి డిపోలో వేలం వేయు తేదీలు: 02.01.2024 & 17.01.2024, 02.02.2024 మరియు 16.02.2024, 02.03.2024 & 14.03.2024. ఇతర వివరములకు ఫోన్: 8555995292 & 9032496958లో సంప్రదించగలరు.

సం/-. డివిజినల్ అటవీశాఖాధికారి, పాడేరు.

DIPR.No. 12055/CL/Advt/1/1/2022-23 తేదీ: 15.12.2023



**AMARAVATI SMART AND SUSTAINABLE CITY CORPORATION LIMITED**
**Lenin Center, Governorpet, Vijayawada - 520002 (A.P.)**

**E-PROCUREMENT SHORT TENDER NOTICE**

**NIT No. ASSCCL/CITIIS/Phase-I, Dated: 15-12-2023**

**Name of Work:** Establishment of Anganwadi Center at Uddandarayapalem in Tadikonda Constituency under CITIIS Project (5th Call) - **Estimate Cost Rs.1.44 Crores.**
The bids can be downloaded on AP e-procurement portal from **16.12.2023 to 23.12.2023 up to 15:00 Hrs.** Due date for submission of Bid **23.12.2023 up to 15.30 Hrs,** Technical bid opening **23.12.2023 @16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.asscl.ap.gov.in** or **www.crda.ap.gov.in**

**Sd/- MD & CEO ASSCCL**

వార్త

> ఒక మనిషిని అతని శత్రువులను బట్టి మాత్రమే కాక స్నేహితులను బట్టి కూడా నిర్ణయించాలి.
>
> -జోసెఫ్ కన్రాడ్

# వరదనీటికి దారేది?

దేశంలో నగరాలు,పట్టణాలు సుందరీకరణకోసం యేటా వేలాది కోట్లరూపాయలు వెచ్చిస్తున్నా శక్తివంచన లేకుండా పాలకులు కృషి చేస్తున్నా ప్రకృతి చేస్తున్న బీభత్సంతో ఆశించిన లక్ష్యాలను చేరుకోలేకపోతున్నది.ప్రకృతిసహాయ నిరాకరణ,కొందరు అధికారులు,దళారుల అవినీతి, నిర్లక్ష్యం, ఆశ్రితపక్షపాతంతో నగరాలు, పట్టణాలు చివరకు కొన్ని గ్రామాలకు కూడా ముంపు నుండి కోలుకోలేకపోతున్నాయి.వాతావరణంలో ఇటీవల చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా ఒకేసారి కుండపోతవర్షాలు ఒకే ప్రాంతంలో కురియడంతో పరిస్థితి విషమిస్తున్నది. దేశంలోకానీ ఆ మాటకొస్తే ప్రపంచ వ్యాప్తంగా కూడా కోట్లాది మంది ముంపునకు గురై నిరాశ్రయులవుతున్నారు. ప్రపంచంలో రకరకాల కారణాలతో సొంత ఊరు, ఇళ్లు వాకిళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలిపోయేవారి సంఖ్యరెండుకోట్ల పదిహేను లక్షలకు చేరుకున్నదని ఐక్యరాజ్యసమితి శరణార్థుల సంఘం ఇటీవల అంచనా వేసింది. మరొకపక్క మరో ఆరేళ్లలో నిర్వాసితులసంఖ్య ఇరవైఆరు కోట్లకు చేరుకుంటుందని ప్రపంచబ్యాంకు హెచ్చరిస్తున్నది. ఇక భారత్‌లోఎన్నో నగరాలు ముంపును తప్పించుకోలేకపోతున్నాయి. మొన్న చెన్నై నగరం కూడా మిచౌంగ్ తుఫాన్ సృష్టించిన బీభత్సం నుండి నేటికీ కోలుకోలేకపోతున్నది. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయ్యాయి. రహదారులు కాల్వలను తలపించాయి.పలు చోట్ల ఇళ్లల్లోకి వరదనీరు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చెన్నై నగరంతోపాటు పొరుగునున్న కాంచీపురం, చెంగల్‌పట్టు, తిరువళూర్ సహాఅనేక ప్రాంతాలు వరద తీవ్రతను ఎదుర్కొన్నాయి.ఆంధ్రప్రదేశ్ కూడా ఈ తుఫాన్‌తో అతలాకుతలం అయింది. వరదలు, తుఫాన్‌లు లాంటివి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వ్యవసాయరంగానికి జరుగుతున్న అపారనష్టాన్ని అటుంచి నగరాలు కూడాముంపునకు గురై వణికిపోతున్నాయి. విశ్వనగరంగా తీర్చిదిద్దాలని చేస్తున్న ప్రకటనలకు ఈబీభత్సాలు సవాలుగా మారుతున్నాయి. నగరీకరణ పెరుగుతుండడం, పల్లెల నుంచి పట్టణాలకు, నగరాలకు పెద్దఎత్తున జీవనోపాధి కోసం వలసలు పెరగడంతో ఒకపక్క ప్రణాళిక అంటూ ఏదీ లేకుండా విస్తరించిపోతున్నాయి. 1991లో భారత్‌లో దాదాపు మూడువేల ఏడువందల అరవై పట్టణాలకుపైగా ఉండగా, 2011 నాటికి అవి ఎనిమిదివేలకు చేరుకున్నది. ఇప్పుడది పదివేలకు చేరువలో ఉన్నట్టు చెబుతున్నారు. మరో మూడు దశాబ్దాల్లో దేశజనాభాలో సగానికిపైగా ప్రజలు నగరాలకు, పట్టణాలకు చేరుకుంటారని అంచనా వేస్తున్నారు. ప్రణాళిక అంటూ ఏదీలేకుండా విస్తరించిపోతున్నాయి. అయితే వలసవస్తున్న జనాభాకు అనుగుణంగా అవసరాలకు తగ్గట్టుగా పాలకులు పట్టణాలను విస్తరించలేకపోతున్నారు. మురికివాడల నిర్మూలన కార్యక్రమం పెద్దఎత్తున జరుగుతున్నా అంతకు రెట్టింపుస్థాయిలో మురికివాడలు పుట్టుకొస్తున్నాయి.మొత్తం మీదయేటా సంభవించే రకరకాల విపత్తుల్లో దేశం దాదాపు ఎనభైవేల కోట్ల రూపాయలకుపైగా నష్టాన్ని భరించాల్సి వస్తున్నది. అందులో వరదల వల్ల జరుగుతున్న నష్టమే అరవైవేల కోట్లకుపైగా ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. గత పదిహేనేళ్లుగా పడుతున్న వర్షాలు,వరదలు పరిశీలిస్తేఢిల్లీ, చెన్నై, బెంగళూరు,ముంబయి, హైదరాబాద్‌తోసహా ఎన్నో వందలాది నగరాలు, పట్టణాలు ముంపునకు గురయ్యాయి. జనజీవనం స్తంభించిపోతున్నది. రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా నగరాల్లో, పట్టణాల్లో ఉన్న చిన్ననీటి వనరులన్నీ ఆక్రమణలకు గురై అక్కడ కాలనీలు వెలియడంతో ఇళ్లల్లో వరద నీరు చేరి ప్రజలు తలదాచుకోవడానికి లేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి.దేశవ్యాప్తంగా పరిశీలిస్తే ఇలావేలసంఖ్యలో చిన్ననీటి వనరులు కనుమరుగైపోతున్నాయి. చెరువులు, కుంటలే కాదు అనుబంధంగా ఉన్న నాలాలు దురాక్రమణకు గురికావడం సమస్యను మరింత పెంచుతున్నది. పరిరక్షణకు కమిటీలను నియమించుకున్నా అవి కాగితాలకే పరిమితమైపోతున్నాయి. ఒక్క హైదరాబాద్ నగరంలో నాలుగువందలకుపైగా ఆక్రమణలకు గురయ్యాయని అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి.ముఖ్యంగానాలాలను ఆక్రమించుకొని ఏకంగా భవనాలు నిర్మించుకోవడంతో ఆ కాల్వల ద్వారా వెళ్లాల్సి ననీటికి దారిలేక ఇళ్లల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఆక్రమణలను తొలగించేందుకు తరచుగా ప్రయత్నాలు చేస్తున్నా రాజకీయ ఒత్తిడిలతో అర్థాంతరంగా ఆగిపోతున్నాయి. ఈ నీటిముంపును పరిష్కరించేందుకు కోట్లాది రూపాయల వ్యయంతో ఏనాడో ప్రారంభించిన నిర్మాణాలు ఇప్పటికీ పూర్తి కాలేదు. పట్టణాలు, నగరాలకు పెనుసవాలుగా మారుతున్న ఈ వరద నష్టాలను అరికట్టేందుకు ప్రభుత్వం వద్ద కూడా సమగ్రమైన, స్పష్టమైన ప్రణాళిక లేదని చెప్పొచ్చు. వరదలు వచ్చినప్పుడు ఏదో తాత్కాలిక సహాయ కార్యక్రమాలతో చేతులు దులుపుకుంటున్నారు. అందుకే యేడాదియేడాదికి వరదకష్టాలు పెరిగిపోతున్నాయి. రోడ్లమీదనే కాదు రైళ్లు, రైలుపట్టాలు, విమానాశ్రయాల్లోనూ నీరు నిలిచి రవాణా వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తున్నాయి. విద్యుత్ టెలికామ్ వ్యవస్థలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. నగరాలను ముంపు నుంచి కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం నెలకొల్పిన జాతీయ ప్రకృతి విపత్తుల శీఘ్ర స్పందన సంస్థ (ఎమ్‌డీఆర్‌ఎఫ్) వరద ప్రాంతాల్లో ప్రజలను కాపాడేందుకు కృషి చేస్తున్నది. ప్రాణనష్టాన్ని తగ్గించగలిగినా ఆస్తి నష్టం అపారంగా పెరిగిపోతున్నది. చట్టాలు, నిబంధనలతో సరిపెట్టకుండా ప్రజలు, రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థలు అందరు కలిసి పరిష్కారంవైపు అడుగులువేస్తే వరదనీరు, మురికినీటికి దారి దొరుకుతుంది.

> ప్రపంచంలో రెండు రకాల మనుషులున్నారు. పనిచేసేవాళ్లు, గొప్పలు చెప్పుకునే వాళ్లు. మొదటి తరహాలో ఉండటమే నయం. అక్కడ పోటీ తక్కువ.



మోతీలాల్ నెహ్రూ

> నీ మనస్సును గొప్ప ఆలోచనలతో నింపు. వీరోచితంగా ఆలోచిస్తే వీరుడవవుతావు.



బెంజమిన్ డిజ్రాయలి

# ప్రజావాక్కు

### విద్యాశాఖ తప్పటడుగులు

తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచడానికి ఎఫ్‌ఎల్‌ఎన్, ఉన్నతి, లక్ష్య అనే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీటిఅమలు, పర్యవేక్షణలో పాఠశాలస్థాయిలో ప్రధానోపాధ్యాయులు,మండలస్థాయిలో ఎంఈవో, ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ హెడ్‌మాస్టర్ ముఖ్యపాత్ర వహిస్తారు. వీరిపైన డిప్యూటీ డీఈవో,డీఈవో,ఆర్‌జెడి ఇలా అధికార క్రమం ఉంటుంది. ఇలా పర్యవేక్షక అధికారులను కాదని వేరే పాఠశాలల ఉపాధ్యాయులతో, ఉపాధ్యాయులను పర్యవేక్షించడం వ్యతిరేకం కూడా. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులతో వేసిన పర్యవేక్షక కమిటీలను రద్దు చేసి గెజిటెడ్ హెడ్‌మాస్టర్, ఎంఈవో, డిప్యూటీ డీఈవో లాంటి పోస్టులను భర్తీ చేయాలి. ఖాళీ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీచేస్తేనే విద్యాశాఖ అభివృద్ధి చెందుతుంది. నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుంది.

-విజయ భాస్కర్, కాజీపేట, హన్మకొండ జిల్లా

### ప్రజల సంక్షేమమే ముఖ్యం

ఏ పార్టీ వచ్చినా ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి. పార్టీలు వ్యక్తిగతం వేరు, ప్రజల సంక్షేమం వేరు. చదివేశక్తి ఉన్నా డబ్బు లేక కొందరు చదవలేరు. వ్యాధి ముదురుతున్నా, డబ్బులు లేక చికిత్స లేక మరణిస్తున్నవారెందరో. అలాగే నిరుద్యోగం,పేదరికం,వ్యాధులు, నిరక్షరాస్యత ఇలా సవాలక్ష సమస్యలపై పోరు సాగించాలి. ప్రజలను కులాల వారీగా విభజించి, పాలించడం అన్యాయం. ప్రజలకు ఉన్నవాడు, లేనివాడు పేరున విభజించి, ఉన్నవాడికి సహాయ నిరాకరణ, లేనివాడికి సహాయం ఇలా చేస్తే భారతావని ఇప్పటికే అభివృద్ధి చెందేది. కొత్త పాలకులు అయినా పాత విధానాలు వీడి కొత్త విధానాలతో పాలన చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి.

-వి.కనకమ్మ, విశాఖజిల్లా

### జయ జయహే తెలంగాణ

తెలంగాణ ఉద్యమ సమయంలో ముక్కోటి గొంతుకలు ఒక్కటై పాడిన గీతం జయజయహే తెలంగాణ. అందెశ్రీ గారురాసిన ఈ గీతం రాష్ట్ర గీతం కావాలని తెలంగాణ ప్రజలందరి కోరిక. రాష్ట్ర ప్రభుత్వం ఈ గీతాన్ని రాష్ట్ర గీతంగా అధికారికంగా ప్రకటించాలి.

-రంగు శశిగౌడ్, సిద్ధిపేట

### ఉచితాలతో సోమరిపోతులు

నేటిరాజకీయ నేతలు ఉచితమంత్రం జపిస్తున్నాయి. ప్రజలను బద్ధకస్తులుగా తయారుచేస్తున్నారు.అందరూ ఒకేలాగ ఉండరు. వారికి తెలిసిన విద్యతో బతకాలి. ఉచిత వైద్యం, ఉచిత విద్య, ఉచిత ప్రయాణం, ఉచిత భోజనం ఇలాంటి ఉచితం ఇస్తే ఎవ్వరూ కష్టపడి పనిచేయరు. అలా పనిచేయని దేశాల అభివృద్ధి కుంటుపడుతుంది. బాగా చదువుకున్న యువతీయువకులకు పోటీ పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇవ్వాలి. అలాగే మిగతా వాళ్లకి స్వయం ఉపాధి కల్పించాలి. వారికి ఐదు లక్షల వరకూ వడ్డీలేని రుసుం ఇవ్వాలి. సబ్సిడీ 50శాతం ఇవ్వాలి. అలాగే వ్యవసాయదారులకు పది లక్షల వరకు వడ్డీలేని రుణాలు, 30శాతం సబ్సిడీ ఇవ్వాలి. పేద విద్యార్థులకు ఉచిత విద్య, పేదరోగులకు ఉచిత వైద్యం ఇవ్వాలి.ఆదాయం ఉన్నవాళ్లు ప్రభుత్వ పథకాలు వదులుకోవాలి.

-ఇ.సుందర్‌రావు, విశాఖపట్నం

### పాలకులు గుర్తించాలి

పాలన నచ్చకపోతే పాతవారిని మార్చేయడం,కొత్తవారిని ఎన్నుకోవటం సర్వసాధారణం. ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలే న్యాయనిర్ణేతలు. ఓటుహక్కే వారి చేతిలోని శక్తివంతమైన ఆయుధం. ఈ విషయం పాలకులు గుర్తించాలి.ప్రజలకు మేలు చేసేవిధంగా పాలన చేయాలి.

మా.శ్రీ.రాజు, పాల్వంచ

### చారిత్రక సంబంధాల బలోపేతం

జి20లోకి ఆఫ్రికన్ యూనియన్‌ని ఆహ్వానించి మూడో ప్రపంచ దేశాలపెద్దన్నగా భారత్ అవతరించింది.యాభై ఐదు దేశాల ఈ ఆఫ్రికన్ యూనియన్ చరిత్రలో గొప్ప ముందడుగు పడింది. ఆకలి చావులు కటిక పేదరికం అస్థిర ప్రభుత్వాలు ఉండి నిరంతరం ఏదో ఒక సమస్యతో బాధపడే ఆఫ్రికా జట్టుకు ఇది కొత్త ఊపిరి ఊదింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇటు భారత్ యూరప్ ఆఫ్రికా దేశాలను కలుపుతూ నిర్మించనున్న కారిడార్ ద్వారా ఆఫ్రికాను కూడా అభివృద్ధిలో భాగం చేయొచ్చు.అంతేకాదు అవసరం అయితే నైరోబి చైనా ఉచ్చులో చిక్కుకోకుండా ఇండియా, ఆఫ్రికాకు కూడా ఏకానొమిక్ కారిడార్‌ని నిర్మించి భారత్ ఆఫ్రికా దేశాల మధ్య ఉన్న చారిత్రక సంబంధాలను బలోపేతం చేసుకోవాలి. ఇక్కడ మహాత్మగాంధీ నెల్సన్ మండేలామధ్య ఉన్న అనుబంధం గమనించదగ్గ విషయమే.

-భారత అవినాష్, జనగామ జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# నిద్రావస్థలో భద్రతా వ్యవస్థలు

**నిఘా వ్యవస్థలో రాజకీయ జోక్యం పెరగడం వల్లనే ఇలాంటి దురదృష్ట పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయనే విమర్శలకు ఇది బలం చేకూరుస్తున్నది. ఏదిఏమైనా తీవ్రమైన ఈ భద్రతా వైఫల్యంపై లోతైన దర్యాప్తు చేయించాలి. పాత్రధారులను కాదు వారి వెనుక ఉన్నసూత్రధారులను బయటకు తీయాలి. భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఇందులో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మగా వర్ధిల్లుతున్న పార్లమెంటుకు, ప్రజాప్రతినిధులకు రక్షణ కల్పించలేని వారు ఇంతపెద్ద జనాభాకు భద్రత కల్పించగలరా అనే అనుమానాలు రాకమానవు.**

**దామెర్ల సాయిబాబ**

శాంతిలేనిదే అభివృద్ధి లేదు. ఎంత అభివృద్ధి చేసినా, మరెన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా శాంతి భద్రతలు లోపించిననాడు అవన్నీ బూడిదలో పోసిన పన్నీరే అవుతాయి. పూర్వం ఎందరో రాజులు శాంతిభద్రతలు కాపాడడంలో విఫలమై రాజ్యాలు కోల్పోయిన సంఘటనలు కోకొల్లలు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత శాంతిభద్రతలను కాపాడేందుకు అటు కేంద్రంకానీ, ఇటు రాష్ట్రాల పాలకులు కానీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు, ఇస్తున్నారు. చట్టమన్నా, చట్టాన్ని కాపాడే అధికారులన్నా ప్రజల్లో విశ్వాసమే కాదు భయభక్తులు ఉండాలి. ఆ భయభక్తులే శాంతిభద్రతలను కాపాడడంలో కీలకపాత్ర వహిస్తాయి.అవి సన్నగిల్లితే హత్యలు, దోపిడీలు, అత్యాచారాలు, ఒకటేమిటి అన్నిరకాల నేరాలు పెరిగి అరాచకం ప్రబలిపోతుంది. ఇప్పుడు తాజాగా బుధవారం దేశ అత్యున్నత ప్రజాస్వామ్యానికి ప్రాణప్రదమైన వేదిక పార్లమెంటులో జరిగిన సంఘటన భద్రత డొల్లతనాన్ని బయటపెట్టింది. అత్యంత పటిష్టమైన భద్రతలో ఉన్న పార్లమెంటులోకి ప్రవేశించడమే కాదు ఏకంగా ఇద్దరు అగంతకులు సందర్శకుల గ్యాలరీ నుంచి లోక్‌సభలోకి దూకారు. వెంట తెచ్చుకున్న గ్యాస్ క్యాన్‌ల ద్వారా దట్టమైన పొగను సభలోకి వదలడంతో ఊహించని పరిణామంతో భయాందోళనకు గురైన పార్లమెంటు సభ్యులు బయటకు పరుగులు తీశారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది పలువురు పార్లమెంటు సభ్యులు వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు.కొంతసేపు ఏం జరుగుతున్నదో తెలియని గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో లోక్‌సభ జరుగుతుండగా ఒక అగంతకుడు సందర్శకుల గ్యాలరీ నుంచి సభలోకి దూకి ఎంపిలు కూర్చున్న బల్లలమీదుగా పరుగెడుతూ స్పీకర్ స్థానంవైపు దూసుకువెళ్లేందుకు ప్రయత్నించాడు. మరొకపక్క ఇంకో అగంతకుడు గ్యాలరీ నుంచి సభలోకి దూకడంతో వారిని పట్టుకోవాలంటూ భద్రతా సిబ్బంది గట్టిగా కేకలు పెట్టారు. కొందరు ఎంపిలు, మరికొందరు భద్రతా సిబ్బంది వారిని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ఓ అగంతకుడు తన బూట్లలో ఉంచిన పొగ బాంబులను వదిలాడు. దట్టమైన రంగులపొగ పార్లమెంట్ హాల్‌ను అలుముకున్నది.ఏదిఏమైనా వారు విషవాయువులు తెచ్చివదిలి ఉంటే పరిస్థితి ఎలాఉండేదో, ఎంతటి దారుణం జరిగేదో ఊహించలేం. భారత పార్లమెంటు భవనం శత్రు దుర్భేధ్యంగా పటిష్టమైన అంచెలవారీ భద్రత కలిగి ఉంటుంది. ఈ భవనం ప్రజాస్వామ్య చిహ్నంగానేకాక ఎవరు ఏ పరిస్థితుల్లోనూ చొరబడలేని దుర్భేధ్యమైన కోటగా చెప్పుకుంటారు. రక్షణ ఏర్పాట్లకు సంబంధించి పార్లమెంటు సెక్యూరిటీ సర్వీస్, ఢిల్లీ పోలీసులు పార్లమెంటు డ్యూటీలో సంబంధిత భద్రతా సంస్థల సమన్వయంతో ఎంతో పటిష్టమైన భద్రతా వలయంలోఉంటుంది. అత్యాధునిక సాంకేతిక సంప్రదాయబద్ధమైన చర్యలు బహుముఖ రక్షణ ఉండేలా భద్రతా వ్యవస్థను రూపొందించారు. అసలు ఆ భవనంవైపు ఇతరులు రాకుండా వ్యూహాత్మక ప్రాంతాల్లో టైర్ కిల్లర్ బలగాలు, రోడ్ బ్లాకర్స్ మోహరించి ఉంటారు. చొరబాటుదారులకు అవకాశం లేకుండా విద్యుత్ కంచెలు ఉంటాయి. అడుగడుగునా తనిఖీలు ఉంటాయి.పార్లమెంటు భవనం వెలుపల మరో ఇద్దరు పొగగొట్టాలతో కలకలం రేపారు. మెటల్‌డిటెక్టర్లు, మూడంచెల తనిఖీలను దాటుకొని దుండగులు పార్లమెంటు భవనం లోపలికి రంగుల పొగ గొట్టాలను ఎలాతీసుకువచ్చారనేది చర్చనీయాంశంగా మారింది. పార్లమెంటు భవనంలోకి ప్రవేశించాలంటే ఒకరోజు ముందు అప్లికేషన్ చేసుకోవాల్సిఉంటుంది. ఒక్కో ఎంపికి రోజుకు ఇద్దరికి ఇస్తారు.అదేరోజు చేసుకుంటే ఒక్కరికి మాత్రమే అనుమతి ఇస్తారు.ఈ సందర్శకులు రిసెప్షన్ ద్వారా ప్రవేశించేటప్పుడు మెటల్‌డిటెక్టర్లతో క్షుణ్ణంగా పరిశీలించి సెల్‌ఫోన్‌లు,తాళాలు,పర్సులు చివరకు దువ్వెనలు, చేతి రుమాళ్లు లాంటివి కూడా బయటపెట్టి లోపలికి పోవాల్సి ఉంటుంది.గ్యాలరీలోకి ప్రవేశించేటప్పుడు మళ్లీ తనిఖీలు ఉంటాయి.గ్యాలరీలో ప్రతివరుసకు చివరన భద్రతా సిబ్బంది కూర్చొని నిశ్చితంగా పరిశీలిస్తుంటారు. మొదటివరుసలో భద్రతా సిబ్బంది మాత్రమే కూర్చుంటారు.ఇంత పటిష్టమైన భద్రతా వ్యవస్థ అమలులోఉన్నా అగంతకులు అన్ని సెక్యూరిటీ పాయింట్లను దాటుకొని స్మోక్ కేన్‌లతో ఎంపిలు సమావేశమయ్యే హాలులోకి ఎలా ప్రవేశించగలిగారు?ఏ కోణంలో చూసినా ఇది భద్రతా వైఫల్యానికి పరాకాష్ఠగా చెప్పొచ్చు. అగంతకులు చెప్తున్న మాటలు ఎంతవరకు వాస్తవాలో పోలీసులు ఇంకా తెలుసుకోవడం లేదు. పక్కా ప్రణాళికలతోనే ముందుగా రెక్కీ జరిపి ఈ దారుణానికి ఒడిగట్టినట్టు నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ నిందితులకు నాలుగేళ్లుగా ఒకరికొకరు పరిచయం ఉన్నట్లుగా చెబుతున్నారు. కొన్ని రోజుల ముందే పక్కా ప్రణాళిక రచించి ఇది ఒక వ్యూహం ప్రకారమే ఈ సంఘటనకు పాల్పడ్డారు. పార్లమెంటుపై దాడి జరగడం ఇది మొదటిసారి కాదు. 2001లో డిసెంబరు 13తేదీన పార్లమెంటుపైదాడి జరిగింది. అంతే కాదు 13వ తేదీలోగా పార్లమెంటు పునాదులు కదిలిస్తామని ఖలిస్థాన్ ఉగ్రవాది గురుపట్వాన్‌సింగ్ పన్నూ ఈనెల ఐదున వీడియోరిలీజ్ చేశాడు. 2001లో పార్లమెంటుపై దాడిచేసిన అఫ్జల్‌గురు ఫొటోకూడా ఆ వీడియోలో కన్పిస్తుంది. ముందస్తుగా దాడిచేస్తామని ప్రకటించిన తర్వాత ఈ సంఘటన జరగడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. అంతేకాదు పార్లమెంటుపై 2001లో జరిగిన ఉగ్రదాడిలో అమరులైన వారికి రాష్ట్రపతి,ఉపరాష్ట్రపతి, ప్రధాని మోడీ, పలువురు ప్రముఖులు నివాళులు అర్పించిన కొద్దిసేపటికే ఈ సంఘటన చోటు చేసుకున్నది. ఇప్పుడే కాదు భద్రత విషయంలో డొల్లతనం బయటపడుతూనే ఉన్నది. గత యేడాది జనవరి మొదటి వారంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పంజాబ్ పర్యటనలో భద్రతా వైఫల్యం బయటపడింది. పంజాబ్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రధాని బఠిండా విమానాశ్రయంలో దిగి హెలికాప్టర్‌లో ఫిరోజ్‌పూర్‌లోని హుస్సేనీవాలాకు వెళ్లి ర్యాలీలో పాల్గొని ప్రసంగించాల్సింది. అయితే ఆయన హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం అనుకూలించకపోవడంతో ఇరవైనిమిషాలు విమానాశ్రయంలోనే ప్రధాని వేచిచూశారు. వాతావరణం మెరుగుపడకపోవడంతో రోడ్డు మార్గంలోనే ర్యాలీ జరిగే ప్రాంతానికి వెళ్లాలని భావించారు. ప్రధాని భద్రతా అధికారులు ఈ సమాచారాన్ని పంజాబ్ పోలీసులకు అందించారు.ఆరాష్ట్ర డిజిపినుంచి రోడ్డు మార్గం భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన అనుమతులు రావడంతో ప్రధాని బయలుదేరారు. గమ్యస్థానానికి మరో అరగంటలో చేరుకుంటారనగా ప్రధాని వాహనశ్రేణి ఒక వంతెనపై చేరుకున్న సమయంలో ఆకస్మాత్తుగా వందమంది రైతులు వచ్చి ఆ మార్గాన్ని దిగ్బంధించారు.ఎంతకీ పరిస్థితి మెరుగుపడక వారిని అడ్డుతొలగించే ప్రయత్నం సఫలంకాక ప్రధాని వెనుకకు తిరిగి విమానాశ్రయానికి చేరుకొని ఢిల్లీకి వచ్చేశారు. ఏదిఏమైనా సంఘటనాస్థలం నుంచి బఠింత విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని పంజాబ్ రాష్ట్ర అధికారులతో మాట్లాడు తూ విమానాశ్రయం వరకు ప్రాణాలతో తిరిగి రాగలిగాను. అందుకు ముఖ్యమంత్రికి తన తరపున ధన్యవాదాలు తెల పాలంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఏదిఏమైనా భద్రత విషయంలో అప్పుడప్పుడు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా 22 యేళ్ల నాటి సంఘటన దృష్టిలో ఉంచుకొని లోపాలను సరి దిద్దుకుంటూ భద్రతావ్యవస్థను మరింత పటిష్టం చేసినట్టు చెప్పుకున్నారు. అంతేకాదు అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శత్రుదుర్భేధ్యంగా నిర్మించిన భవనంలో కూడా ఇలాంటి తప్పులు పునరావృతం కావడం దురదృష్టకరం.డిసెంబరు 13వ తేదీన దాడులు చేస్తామని ఎంతో ముందుగా హెచ్చరించినా అప్రమత్తం కాకపోవడం, కనీస భద్రతాచర్యలు తీసుకోకపోవడం భద్రతా వైఫల్యానికి పరాకాష్ఠగాచెప్పొచ్చు. సంఘవ్యతిరేకశక్తులకదలికలను పసిగట్టాల్సిన నిఘా వ్యవస్థలు ఎంతటి నిద్రావస్థలో ఉన్నాయో ఈ సంఘటన తేటతెల్లం చేస్తున్నది. నిఘా వ్యవస్థలో రాజకీయ జోక్యం పెరగడం వల్లనే ఇలాంటి దురదృష్ట పరిస్థితులు చోటుచేసు కుంటున్నాయనే విమర్శలకు ఇది బలం చేకూరుస్తున్నది. ఏదిఏమైనా తీవ్రమైన ఈ భద్రతా వైఫల్యంపై లోతైన దర్యాప్తు చేయించాలి. పాత్రధారులను కాదు వారి వెనుక ఉన్నసూత్రధారులను బయటకు తీయాలి. భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఇందులో ఏ మాత్రం నిర్లక్ష్యంచేసినా ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మగా వర్ధిల్లుతున్న పార్లమెంటుకు, ప్రజా ప్రతినిధులకు రక్షణ కల్పించలేని వారు ఇంతపెద్ద జనాభాకు భద్రత కల్పించగలరా అనేఅనుమానాలు రాక మానవు. ●

### ఒక్క మాట

# సుప్రీం తీర్పుతో జమ్మూకశ్మీర్ ప్రజలకు ఊరట

**బుగ్గన మధుసూదనరెడ్డి**

ఇటీవల ఆర్టికల్ 370పై సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో కాశ్మీర్ ప్రజలకు ఎనలేని స్వేచ్ఛ వాయువులు లభించినట్లయింది. అంతేకాదు నరేంద్రమోడీ ప్రభుత్వం 2019లో తీసుకున్న ఈ అత్యంత సాహసోపేత నిర్ణయానికి డి.వై. చంద్రచూడ్ సారథ్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ముక్తకంఠంతో సమర్థించడంతో న్యాయస్థానం విలువ ఈ ప్రజాస్వామ్యంలో మరింతగా ఇనుమడించినట్లయింది. అంతేకాదు ఇదివరకే 1980ల నుంచి కూడా అక్కడ ప్రభుత్వపరంగా, ఇతరాత్ర జరిగిన మానవ హక్కుల ఉల్లంఘనపై స్వతంత్ర కమిషన్‌ను ఏర్పాటు చేయాలని జస్టిస్ కౌల్ కేంద్రానికి సిఫార్సు చేయడం ఎంతైనా హర్షణీయమైన విషయం. అదేవిధంగా ఇప్పటికే అనేక విధాలుగా జమ్మూకశ్మీర్ ప్రజలు ఎదుర్కొన్న దారుణ పరిస్థితులకు సుప్రీంకోర్టు వారు చలించిపోవడమే కాదు. వేర్పాటువాదం. మతిలేని మతోన్మాదం వల్ల కశ్మీర్ ప్రజల హృదయాలు ఎంతగా గాయపడ్డాయో సుప్రీంకోర్టు వారు అర్థం చేసుకొని మరీ ఎంతో మానవతా దృక్పథంతో ఇచ్చిన ఈ అత్యంత వివేకవంతమైన తీర్పు ఆ రాష్ట్ర ప్రజల పాలిట ఒక వరంగా చెప్పవచ్చు. అదే విధంగా ఈపాటికే కశ్మీర్‌లో జరగరాని నష్టం జరిగిపోయిందని, దేశ సమగ్రత, సార్వభౌమత్వమే ప్రమాదంలో పడి సైన్యాన్ని రంగంలోకి దించాల్సిన పరిస్థితులు తలెత్తాయని, విదేశీ చొరబాట్లను అరికట్టి దేశ సార్వభౌమత్వాన్ని పరిరక్షించుకునేందుకు సైన్యం చేపట్టిన చర్యలతో పరిస్థితులు మరో మలుపు తీసుకున్నాయని, తర్వాత పరిణామాల్లో ఏకంగా ఆడ,మగ, చిన్న, పెద్ద అందరూ భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చిందని, మూడు దశాబ్దాలు దాటినా నాటి అన్యాయాలను సరిదిద్దలేని దయనీయస్థితి కశ్మీర్ ప్రజలది అని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆవేదన వెల్లిబుచ్చిన తీరు ఎంతో ఆలోచించాల్సిన విషయం.




అంతేకాదు అక్కడి ప్రతికూల పరిస్థితులను చక్కదిద్దడంతోపాటు, కశ్మీర్ తాలూకు సామాజిక నిర్మాణానికి పునరుద్ధరించాల్సి ఉందని, తద్వారా కశ్మీరీలు సహనశీలత, పరస్పర గౌరవం, సహజీవనం సాగించేలా చూడాల్సిన బాధ్యత మన కేంద్ర ప్రభుత్వం వారి భుజస్కంధాలపై ఎంతైనా ఉందని డి.వై.చంద్రచూడ్ సారథ్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తమ అత్యంత అమూల్యమైన, వెలకట్టలేని సలహాను ఇవ్వడం అనేది ఎంతైనా అభినందనీయమైన విషయం.ఏదిఏమైన జమ్మూకాశ్మీర్ రాష్ట్ర విషయంలో కేంద్రం తీసుకున్న ఆ అమూల్యమైన నిర్ణయాన్ని సవాలు చేసేహక్కు అధికారం ఎవ్వరికిలేదని, స్వాతంత్య్రానంతరం అది భారతదేశంలో సంపూర్ణంగా విలీనమై అంతర్భాగంగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదని సిజెఐ జస్టిస్ చంద్రచూడ్ స్పష్టం చేయడంతోపాటు ఆర్టికల్ '1' ప్రకారమే గాక, ఆర్టికల్ 370ని చూసిన జమ్మూకాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమే అని దానికి ప్రత్యేక సార్వభౌమాధికారం ఉండబోదని కుండబద్దలు కొట్టి చెప్పడం అనేది కశ్మీర్ ప్రజలకు ఒక గొప్ప ఊరటను కలిగించే శుభపరిణామం. ఏమైనా ఎంతో ముందుచూపుతో ప్రధాని నరేంద్రమోడీ ఐదేళ్ల క్రితం తీసుకున్న ఓ మహోన్నత నిర్ణయంతో జమ్మూకాశ్మీర్‌లో శాంతి నెలకొనడంతో పాటు సాధారణ పరిస్థితులు ఏర్పడ్డాయి.దాంతో ఒకప్పుడు హింసను అనుభవించిన ప్రజలు ఇప్పుడు శాంతియుతంగా జీవిస్తున్నారు. అయితే ఇప్పుడు దానికితోడు ఆ రాష్ట్రానికి సుప్రీంకోర్టు వంటి పెద్దన్న రూపంలో ఒక చట్టబద్ధత ఏర్పడటంతో జమ్మూకాశ్మీర్ ప్రజలకు ఇప్పుడు తమ భూభాగంపై వారికి పూర్తి న్యాయబద్ధమైన హక్కు లభించినట్లయింది అనడటంలో ఎలాంటి సందేహం లేదు.ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాల ప్రజలు ప్రతి ఒక్కరు మానవతావాదులు సైతం జమ్మూకాశ్మీర్ ప్రజల జీవితాలు సుఖ,సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకోవాలి. భారతదేశ పౌరులందరి కర్తవ్యం, గురుతర బాధ్యత కూడా. ●

# ఎన్నెన్నో హామీలు! ఏవీ ఆర్థిక వనరులు?

**గుర్రం రాంమోహన్‌రెడ్డి**

రో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలకు వాగ్దానాలకు ఆర్థిక వనరుల సమీకరణ ఎలా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. పాత పథకాలు అమలు తలనొప్పిగా మారిన క్రమంలో కొత్తగా కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా పలు అమలు చేయాలంటే అదనంగా నిధులు సమకూర్చుకోవల్సిన అవసరం ఉంటుంది. ఇప్పటికే 5.80 లక్షల కోట్ల అప్పులతో తెలంగాణ ఆర్థిక ఇక్కట్లు ఎదుర్కొంటుంది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ 'ఆరు గ్యారంటీలతో పాటు పలు హామీలు ఇచ్చి అధికారం చేపట్టింది.ఆరు గ్యారంటీలో 'మహాలక్ష్మి' రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలు అమలు చేసింది. మరో నాలుగు గ్యారంటీలతోపాటు,ఇచ్చిన హామీల అమలు చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి 50నుంచి 60 వేల కోట్లు అవసరం అవుతోందని అంచనా. ఇన్నివేల కోట్ల నిధుల సమీకరణ ఎలా సాధ్యం అవుతుంది. ప్రత్యామ్నాయ ఆర్థికవనరుల సమీకరణ ఎలా అన్నప్రశ్నలు వెలుగు చూస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా నాలుగు శాఖలు ఎక్సైజ్, వాణిజ్యపన్నులు, రవాణాశాఖ, స్టాప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలనుంచి ఆదాయం వస్తుంది.మిగత శాఖల నుంచి ఆదాయం వచ్చే అవకాశాలు చాలాతక్కువ.హామీలు అమలు చేయాలంటే అప్పులు తప్పవా? అన్న చర్చ సాగుతోంది. తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టి.ఎస్.ఆర్.టి.సి)కి ప్రతిరోజూ రూ.14 కోట్ల ఆదాయం వస్తుంది. ప్రభుత్వం 'మహాలక్ష్మి' పథకం అమలు చేసి ఆర్.టి.సి బస్సుల్లో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడంతో రోజుకు ఆర్‌టిసికి ఏడు కోట్లు నష్టపోవాల్సి వస్తుంది. నెలకు 210 కోట్లు అంటే యేటా 2,500 నుంచి 3000 కోట్లు నష్టపోవలసి వస్తుంది. ఈ లోటును ప్రభుత్వం భర్తీ చేస్తుందా లేదాఅన్న ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. ఆరోగ్యశ్రీ పథకం మంచిదే. అయినప్పటికీ ఐదు లక్షల నుంచి 20లక్షలకు పెంచారు. గృహలక్ష్మి పథకం కింద 2500,పెన్షన్ నాలుగు వేలు,దివ్యాంగులకు ఆరువేలు వంటి గ్యారంటీల అమలుకు అదనపు ఆర్థికభారం పడుతుంది. లక్షలోపు రుణమాఫీ పథకం గతంలో 7800 కోట్లు ఖర్చు కాగా కాంగ్రెస్‌పార్టీ



రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించడంతో 16 వేలకోట్లు అవసరం అవుతోంది.రైతుబంధు పథకం అమలు చేసి ఎకరానికి 15వేలు ఇస్తే దాదాపు 22వేల కోట్లు నిధులు ఖర్చుచేయాల్సి ఉంటుంది. 48లక్షల పెన్షన్లు చెల్లించాలంటే 22వేల కోట్లు ఖర్చు అవుతోంది. 97 లక్షల గ్యాస్ కనెక్షన్స్‌కు రూ.500 సిలెండర్ ఇవ్వాలంటే ఆరువేల కోట్లు, ప్రతి క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వా లంటే మూడువేల కోట్లు ఖర్చు అయ్యే అవకాశం ఉంది. 18 సంవత్సరాలు పై ఉన్న అమ్మాయిలకు ల్యాప్‌టాప్‌లు రెండువేల కోట్లు ప్రతి మహిళలకు రూ.2500 ఇవ్వాలంటే కనీసంగా 20వేల కోట్ల ఖర్చుఅయ్యే అవకాశం ఉంది. ఇంటి స్థలంఉంటే ఐదు లక్షలు, ప్రతిఒక్కరికి రూ.10లక్షల ఇన్సూరెన్స్ అమ్మాయి పెళ్లికితులం బంగారం,వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్, రైతులకు మూడు లక్షలు వడ్డీలేని రుణాలు, వ్యవసాయ కూలీలకు, ఆటో డ్రైవర్లకు యేడాదికి రూ.12వేలు, అంగన్‌వాడీలకు నెలకువేతనం రూ.16వేలకు పెంపు, రేషన్ డీలర్లకు రూ.5వేలు గౌరవ వేతనంతోపాటు చిన్నచితక పథకాలను అమలు చేయాలంటే కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం ఆర్థికవ్యవస్థ గుదిబండగా మారనున్నది. సాగునీటి ప్రాజెక్టులు, నిర్మాణం ప్రభుత్వానికి సవాల్‌గా మారనున్నది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రెండువేల నుంచి రూ.3వేల కోట్లు ఉన్నాయి.రైతుభీమా,గొర్రెల పంపిణీ,రేషన్ బియ్యం పంపిణీవంటి పలు ఉచిత పథకాలు అమలు కావాలంటే భారీగా నిధులుఅన్వేషణ చేసుకోవలసిన అవసరం ఉంటుంది. ప్రతినెల రాష్ట్రప్రభుత్వం నిర్వహించడానికి ఉద్యోగులకు వేతనాలు, పెన్షన్‌దారులకు పెన్షన్ చెల్లించాలంటే కనీసంగా రూ.25వేల కోట్లు అవసరంఅవుతుంది. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను సత్వరమే పూర్తిచేయడం,ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులు చేపట్టాలంటే ఆర్థికంగా ప్రభుత్వానికి భారమే. ఇప్పటివరకు ఉన్న ఐదులక్షల 80వేల కోట్లఅప్పుకు 12వేల కోట్లువడ్డీ చెల్లించాల్సిఉంటుంది.ప్రభుత్వం వేసే ప్రతిఅడుగు ఆర్థిక వనరులతో కూడుకున్నది.వేలకోట్ల రూపాయలు సమీకరించుకొని సర్కారును నడపాలంటే పెద్ద సవాల్.పాత, కొత్త పథకాలు అమలుచేయాలంటే అప్పులు చేయక తప్పే మార్గం ప్రభుత్వానికి కనిపించే పరిస్థితి లేదు. ●

16-12Pg5:Layout 1 1/1/02 5:45 AM Page 1



# గాంధీ విగ్రహం వద్ద 'ఇండియా' కూటమినేతల నిరసన




**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** పార్లమెంటులో విపక్ష కూటమి ఐడియా భాగస్వామ్య పార్టీలనాయకులు పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ముందురోజు 14 మంది ఎంపిలను సస్పెండ్‌చేయడంపై అధికారపక్షం ఏకపక్షంగా వ్యవహారిస్తోందంటూ విపక్ష నేతలు ఆగ్రహం వ్యక్తంచేసారు. రాజ్యసభనుంచి సస్పెండ్ అయిన టిఎంసి ఎంపి డెరెక్ ఒబ్రయిన్ మౌనదీక్ష నిర్వహించారు. లోక్‌సభలో 13 మంది ఎంపిలలో కాంగ్రెస్, డిఎంకె కణిమోజిలు కూడా వారిలో ఉన్నారు. ఒబ్రెయిన్ ఈ నిరసనప్రదర్శనలో తాను మౌనదీక్షలో ఉన్నానన్న ప్రకటన ఉన్న టీషర్టును ధరించి విపక్ష ప్రదర్శనలో పాల్గొన్నారు. ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీసైతం దీక్షకు మద్దతుపలికారు. సస్పెండ్ అయిన ఎంపిలు ప్లకార్డులుధరించి లోక్‌సభలో స్వేచ్ఛగా మాట్లాడుతున్నందుకే తమను సస్పెండ్‌చేసారని, నిందితుడయిన బిజెపి ఎంపి మాత్రం స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నేతలు ఈసందర్భంగా మాట్లాడుతూ బిజెపి ఎంపి ప్రతాప్ సింహాపై కఠిన చర్యలు తీసుకోవాలని, చొరబాటుదారులకు ఆయనే విజిటర్‌పాస్‌లు ఇచ్చారని పేర్కొన్నారు. నిరసన తెలుపుతున్న ఎంపిలు వెంటనే సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేసారు. సస్పెన్షన్,బహిష్కరించడం ఈ ప్రభుత్వానికి కొత్తేమీ కాదని, గతవారంలో మహువా మొయిత్రాను బహిష్కరించారని, ఈ వారంలో బిజెపి ఎంపి జారీచేసిన పాస్‌లతో చొరబాటుదారులు లోక్‌సభలోకి ప్రవేశిస్తే ఆయన్ను స్వేచ్ఛగా వదిలారని, తనతోపాటు తన సహచరులను మాత్రం సస్పెండ్ చేసారని దేశ ప్రజల వాణి వినిపించినందుకే తమను సస్పెండ్ చేసారన్నారు. కేవలం హోం మంత్రి, ప్రధానమంత్రి మాత్రమే లోక్‌సభలో మాట్లాడుతున్నారని ఎంపిల్లో ఒకరయిన హిబి ఏడెన్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎంపిలు టిఎన్ ప్రతాపన్, హిబి ఈడెన్, జ్యోతిమణి రమ్యహరిదాస్, డీన్ కురియకోస్, వికె శ్రీకందన్, బెన్ని బెహనన్, మహమద్ జావైద్, మాణిక్క ఠాగోర్, సిపిఎం ఎంపి పిఆర్‌నటరాజన్, ఎస్ వెంకటేశన్, డిఎంకె కణిమోజి, సిపిఐ కె సుబ్బరాయన్‌లు లోక్‌సభనుంచి సస్పెండ్ అయిన సంగతి తెలిసిందే. రాజ్యసభలో టిఎంసి ఎంపి డెరెక్ ఒబ్రెయిన్ సస్పెండ్ కాగా ఆయనపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం కూడా ప్రతిపాదించారు.

# పారాబోలిక్ డ్రగ్స్‌పై ఇడి దాడులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఢిల్లీ ఎన్సీఆర్, పంజాబ్‌లలోని కనీసం 12కుపైగా ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఛండీఘర్ కేంద్రంగా ఉన్న ఒక ఫార్మా కంపెనీ, ప్రమోటర్లు బ్యాంకును మోసం చేసారన్న అభియోగాలపై ఈ దాడులు సోదాలు నిర్వహించారు. మొదటిసారిగా ఈ మందుల కంపెనీ పారాబోలిక్‌డ్రగ్స్‌పై గత అక్టోబరులో కూడా సోదాలునిర్వహించారు. కేంద్ర ఏజెన్సీ అధికారులు ఈ కంపెనీ ప్రమోటర్లు వినీత్‌గుప్తా, ప్రణవ్ గుప్తాలతోపాటు సహ వ్యవస్థాపకులు సోనేపట్‌కు చెందిన అశోకా యూనివరిసటీ, సిఎ సుర్జీత్‌కుమార్ బన్సాల్‌లను కూడా అవినీతినిరోధక చట్టం పరిధిలో అరెస్టులు చేసారు. గుప్తాలు 2022లోనే అశోక యూనివర్సిటీనుంచి వైదొలిగారు. సిబిఐ అధికారులు గుప్తాలపై కేసునమోదుచేయడంతో వీరు అశోక బోర్డునుంచి వైదొలిగారు. 2021 సంవత్సరంలో ఒక బ్యాంకురుణం ఎగ్గొట్టారన్న అభియోగాలు వారిపై నమోదయ్యాయి. 1626 కోట్లకు సంబంధించి ఈకేసు ఇప్పటికీ నడుస్తోంది. అంతేకాకుండా ఈడీ అధికారులు మనీలాండరింగ్‌కేసును గత ఏడాది జనవరిలోనే నమోదు చేసారు. తీసుకున్న రుణాలను స్థిరాస్తులుగా మార్చారని, అంతేకాకుండా ఇతరప్రయోజనాలకు బదలీచేసారని, గ్రూప్‌కంపెనీలు వేదికగా పలు చోట్లకు బదలాయింపు చేసినట్లు ఈడీ ఆరోపించింది. డొల్లకంపెనీలు సాయంతఎఓ ప్రాథమిక సెక్యూరిటీలను అక్రమపద్ధతుల్లో పెంచి చూపించారని, దీనివల్ల బ్యాంకులను కూడా మోసం చేసారన్నారు. పారాబోలిక్‌డ్రగ్స్ బోగస్, అక్రమ గూడ్స్ ఇన్వాయిస్‌లను రూపొందించి డొల్లకంపెనీలనుంచి ఎంట్రీలు చూపించినట్లు ఏజెన్సీ వివరించింది. వారి అక్రమకార్యకలాపాలు, బోగస్ పద్ధతుల్లో నిధుల బదలాయింపువల్ల సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇతర బానయంకర్ల కూటమికి 1626.7 కోట్ల నష్టం వచ్చిందని సిబిఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కూడా కేసునమోదు చేసింది. ఈ అంశాలను కోర్టుకు తన అభియోగ పత్రంలో కూడా చూపించింది.



# ఇజ్రాయెల్‌కు మొదలైన కౌంట్‌డౌన్

## అమెరికా అధ్యక్షుడు బైడెన్ సంచలన వ్యాఖ్యలు



**వాషింగ్టన్, డిసెంబరు 15:** గాజాలో గత రెండు నెలలుగా ఇజ్రాయెల్ జరుపుతోన్న దాడుల్లో ఇప్పటివరకూ 18 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. బాంబు దాడులతో కూలిన భవనాల శిథిలాల కిందే మరెంతోమంది చిక్కుకుపోయారు. వారి ఆచూకీ తెలియడం లేదు. మొత్తం 23 లక్షల మంది గాజా వాసుల్లో 80 శాతం తాము నివసిస్తున్న నివాసాలను వదిలేసి ప్రాణభయంతో వలస వెళ్లారు. ఇదిలా ఉండగా ఇజ్రాయెల్-హమాస్ మధ్య రెండు నెలలుగా సాగుతోన్న యుద్ధం విషయంలో అమెరికా స్వరం మారింది. ఆ దేశ ప్రధానమంత్రి బెంజిమిన్ నెతన్యాహును అగ్రరాజ్యాధినేత జోబైడెన్ కఠిన పదజాలంతో హెచ్చరించారు. ఇజ్రాయెల్‌కు ప్రస్తుతం అమెరికా, ఐరోపా సమాఖ్యసహా అంతర్జాతీయ మద్దతు ఉందని.. కానీ, క్రమంగా దానిని కోల్పోవడం మొదలైందని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా గాజాలో విచక్షణారహితంగా చేస్తున్న దాడులే దీనికి ప్రధాన కారణమని బైడెన్ పేర్కొన్నారు.

అమెరికా రాజధాని నగరం వాషింగ్టన్ డీసీలో జరిగిన ఓ కార్యక్రమంలో బైడెన్ ఈ వ్యాఖ్యలు చేశారు. దీర్ఘకాలిక పరిష్కారానికి నెతన్యాహు ప్రభుత్వం అడ్డుపుల్ల వేస్తోందని ఆయన విమర్శించారు. గత అక్టోబరు 7వ తేదీ నాటి క్రూరత్వానికి ప్రతిస్పందనగా ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వాల్సిన అవసరాన్ని ఆయన పునరుద్ఘాటించారు. అయినప్పటికీ, అమాయక పాలస్తీనియనన్లను రక్షించే ప్రాముఖ్యతను కూడా బైడెన్ నొక్కి చెప్పారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో మిత్రరాజ్యాల చర్యలతో ప్రస్తుత పరిస్థితిని నెతన్యాహు పోల్చడంపై బైడెన్ కౌంటర్ ఇచ్చారు. అమెరికా అధ్యక్షుడు మాట్లాడుతూ యుద్ధం తర్వాత అంతర్జాతీయ సంస్థలు మళ్లీ అలా జరగకుండా చూసేందుకు ఏర్పాటు చేశాయన్నారు. 9/11 దాడుల తర్వాత అమెరికా గతంలో చేసిన తప్పులను ఽకూడా అతను అంగీకరించారు.

'నెతన్యాహు నాకు మంచి మిత్రుడు..కానీ, ప్రభుత్వంతో సహా ఆయన మారాల్సిన అవసరం ఉంది..ఆయన ఓ నిర్ణయం తీసుకోవడాన్ని అక్కడి ప్రస్తుతం అతివాద సంకీర్ణ ప్రభుత్వం కఠినంగా మార్చేసింది. కొన్ని అంశాలను బిబి (నెతన్యాహు నిక్‌నేమ్) అర్థం చేసుకోడాడని నేను భావిస్తున్నాను. కానీ, ఆయన కేబినెట్, జాతీయ భద్రత మంత్రి బెన్‌గ్విర్ ఎంతవరకు అర్థం చేసుకొంటారో చెప్పలేను..ఆయనతో ఇప్పటికే పలుసార్లు మాట్లాడాను ఇజ్రాయెల్ రక్షణ బాధ్యత అమెరికాతో ముడిపడి ఉంది.. కానీ, గాజాలో విచక్షణారహిత బాంబింగ్ వల్ల ప్రస్తుతం వారు మద్దతు కోల్పోవడం మొదలైంది' అని వ్యాఖ్యానించారు.

అంతేకాదు, 9/11 దాడుల అనంతర పరిణామాల నుంచి ఇజ్రాయెల్ పెద్దగా పాఠాలు నేర్చుకోలేదని బైడెన్ అభిప్రాయపడ్డారు. తాజా వ్యాఖ్యలతో జోబైడెన్, నెతన్యాహు తిరస్కరించారు. ముఖ్యంగా డెమొక్రటిక్ పార్టీకి విరాళాలు ఇచ్చే వారి నుంచి ఒత్తిడి పెరగడం బైడెన్ స్వరంలో మార్పునకు కారణమైంది. మరోవైపు ఎర్రసముద్రంలో హౌతీ రెబల్స్ తరచూ తమదేశ నౌకలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడంపై ఇజ్రాయెల్ ఆగ్రహంగా ఉంది. ఈ క్రమంలో అమెరికా చర్యలు తీసుకోకపోతే తామే రంగలోకి దిగుతామని నెతన్యాహు హెచ్చరించారు. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటి వరకు 18,400 మంది ప్రాణాలు కోల్పోయారని, వీరిలో ఎక్కువ మంది పౌరులే ఉన్నారని హమాస్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

# మోడీకి 14 దేశాల అత్యున్నత జాతీయ పురస్కారాలు



**న్యూఢిల్లీ,డిసెంబరు15:** ప్రధాని మోడీకి 2014 నుంచి ఇప్పటి వరకు 14 దేశాలు అత్యున్నత జాతీయ పురస్కారాలను అందజేశాయని విదేశీ వ్యవహారాల మంత్రి వి. మురళీధరన్ వెల్లడించారు. 2018లో అత్యున్నత పర్యావరణ అవార్డును మోడీకి ఐక్యరాజ్యసమితి ప్రధానం చేసిందని గుర్తు చేశారు. ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి రాజ్యసభకు వీటి వివరాలను తెలిపారు. ప్రపంచ స్థాయి, ద్వైపాక్షిక అంశాల్లో మోడీ చూపిన రాజనీతిజ్ఞత, నాయకత్వ పటిమకు గుర్తింపుకు ఆయా పురస్కారాలు లభించాయన్నారు. ఇజ్రాయెల్‌లో పనిచేస్తున్న పాలస్తీనా కార్మికుల స్థానంలో భారతీయ కార్మికులను నియమించే విషయాన్ని ఆ దేశంతో చర్చించలేదని విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి వి. మురళీధరన్ తెలిపారు. కాంగ్రెస్ ఎంపీ దేశంలో చర్చించలేదని విదేశీవ్యవహారాల సహాయ మంత్రి వి.మురళీధరన్ తెలిపారు. కాంగ్రెస్ ఎంపీ కె.సి. వేణుగోపాల్ అడిగిన ప్రశ్నకు మంత్రి ఈ సమాధానమిచ్చారు. హమాస్‌తో ఘర్షణల నేపథ్యంలో ఇజ్రాయెల్‌లోని నిర్మాణ రంగం దాదాపు లక్ష మంది కార్మికులను నియమించుకోవాలని భావిస్తోందని, దీనికిగాను భారతీయ కార్మికులవైపు ఆ దేశం చూస్తోందని వార్తలు వచ్చాయి. విమానాల్లో రేడియో అల్టీమీటర్లకు 5జీ నెట్‌వర్క్‌తో అంతరాయాలు ఏర్పడే అవకాశముందని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభకు వెల్లడించింది.అయితే, ఈప్రభావం అంచనా వేసేందుకు దేశీయంగా తాము ఎలాంటి అధ్యయనం చేయలేదని స్పష్టం చేసింది. ఇతర దేశాల అధ్యయనాలు, తీసుకొన్న చర్యలను విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) అధ్యయనం చేసినట్లు ఈ శాఖ సహాయ మంత్రి వికేసింగ్ తెలిపారు. అమెరికా అధికారులు గత అయిదేళ్లలో భారత్‌నుంచి 2,00,760 మంది అక్రమ వలసదారులను ఎదుర్కొన్నట్లు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి వి. మురళీధరన్ పార్లమెంటుకు తెలిపారు. అమెరికా ఆర్థిక సంవత్సరం 2022-23లో అత్యధికంగా 96,917 కేసులు ఇలాంటివి నమోదైనట్లు వెల్లడించారు. యూఎస్ సరిహద్దు దాటుతూ ప్రాణాలు కోల్పోయిన భారతీయుల వివరాలు అందుబాటులో లేవన్నారు.

# 'ప్లాన్-బి 'రచించి ఆధారాలు తగలబెట్టి!



**న్యూఢిల్లీ,డిసెంబరు15:** పార్లమెంటు అలజడిలో పాల్గొన వారితో సంబంధమున్న రాజస్థాన్‌కు చెందిన మహేశ్,కైలాశ్ మరో ఇద్దరు అనుమానితులను ఢిల్లీ పోలీసు విభాగానికి చెందిన స్పెషల్ సెల్ అరెస్ట్ చేసింది.పార్లమెంటులో అలజడికి సంబంధించి ఇప్పటికే ఐదుగురుకాగా ..కీలక నిందితుడిగా భావిస్తున్న లలిత్ ఝూ రాత్రి పోలీసులకు లొంగిపోయాడు. ఇదే సమయంలో వీరితో సంబంధమున్న కైలాశ్ అనే రాజస్థాన్‌కు చెందిన మరో ఇద్దరు అనుమానితులను ఢిల్లీ పోలీసుల విభాగానికి చెందిన స్పెషల్ సెల్ అరెస్టు చేశారు.లలిత్ ఝూతోపాటు ఈ ఇద్దరిని వేర్వేరుగా విచారించిన పోలీసులకు ఓ ఆసక్తికరమైన విషయం తెలిసింది. పార్లమెంటులో అలజడి సృష్టించేందుకు తాము పన్నిన ప్లాన్ విఫలమైతే..ప్రత్నామ్నాయ ప్రణాళికను కూడా సిద్ధం చేసుకున్నట్లు వెల్లడైంది. అంతేకాకుండా ఆధారాలను నాశనం చేసేందుకు నలుగురు నిందితుల మొబైల్ ఫోన్లను లలిత్ ఝూ దహనం చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఒరిజనల్ ప్లాన్ ప్రకారం నీలం..అమోల్‌లు పార్లమెంటుకు చేరుకొని నిరసన తెలియజేయాలి. ఒకవేళ ఇది సాధ్యం కాని పక్షంలో ప్లాన్-బి ప్రకారం మహేశ్.కైలాశ్‌లు మరో మార్గంలో అక్కడికి చేరుకొని మీడియా కెమెరాల ముందు రంగు పొగగొట్టాలను తెరచి ఆందోళన చేయాలని భావించారట. అయితే గుర్‌గ్రాంలో వీరంతా తలదాచుకున్న విక్కీ ఇంటికి చివరి నిమిషంలో మహేశ్,కైలశ్‌లు చేరుకోలేదు. దీంతో నీలమ్, అమోల్,శిందేలే ఈ ప్లాన్ అమలు చేయాలని చెప్పేశారు. పార్లమెంటులో అలజడి సంబంధించి ఇప్పటి వరకు ఐదుగురు అరెస్టయ్యారు. వీరితో సంబంధమున్న మహేశ్ కైలశ్ అనే రాజస్థాన్‌కు చెందిన మరో ఇద్దర్ని పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. వీరంతా సోషల్ మీడియాలో ఏర్పాటు చేసుకున్న 'జస్టిస్ ఫర్ అజాద్ భగత్ సింగ్ గ్రూపుకుచెందినవారు కాగా, వీరి నుంచి పోలీసులు కీలక విషయాలు రాబడుతున్నారు.



# ఎంపి ధీరజ్‌సాహు ఇంటిలో ఆభరణాల స్వాధీనంపై ఐటి నజర్

## అధునాతన జియో సర్విలెన్స్ పరికరాల సాయంతో మాళిగల గుర్తింపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** ఒడిశా డిస్టిలరీ కంపెనీల యజమాని ధీరజ్‌సాహు ఆఫీసు,ఇల్లు, ఇతర కార్యాలయాలనుంచి ఇప్పటివరకూ 353.5కోట్లు స్వాధీనంచేసుకున్న ఆదాయపు పన్నుశాఖ అధికారులు ఇపుడు బంగారు ఆభరణాలను గుర్తించేందుకు హైటెక్ ఆధునిక పరికరాలను ఉపయోగిస్తున్నారు. బంగారం ఇతర ఆభరణాలను నేలమాళిగలో ఉంచినట్లు ఐటి అధికారులు అనుమానిస్తున్నారు. ఐటి బృందాలు జియో నిఘా వ్యవస్థను ఉపయోగిస్తున్నారు. సాహు ఇంటిపరిసరాల్లో భూమిలో దాచిన వీటిని గుర్తించేందుకు ఇవి సులువుగా ఉపకరిస్తాయని అధికారుల విశ్వాసం. జార్ఖండ్‌లోని రాంచి, లోహార్‌దాగాల్లో ఐటి అధికారులు ప్రస్తుతం దాడులు చేస్తున్నారు. ఈనెల ఆరవ తేదీ ఐటి అధికారులు సోదాలు ప్రారంభించారు. పన్ను ఎగవేత, రికార్డుల్లోకి లెక్కలు రాకుండా అక్రమపద్ధతులు అవలంభించారని చెపుతున్నారు. బౌద్ డిస్టిలరీలునుంచి భారీ ఎత్తున నగదు నిల్వలు స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ఎంపి కావడంతో బిజెపికి పెద్ద విమర్శనాస్త్రంగా లభించింది. ప్రధానమంత్రి మోడీ స్వయంగా వ్యాఖ్యానిస్తూ ప్రజలను దోపిడీచేసిన ప్రతి పైసా కూడా తిరిగి రాబడతామని లెక్కలు తేలుస్తామని ప్రకటించారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కూడా కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. ధీరజ్ సాహు వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ మాత్రం దూరంగా ఉంది.



# గాజా ఆపరేషన్ తీవ్రత తగ్గించండి..

## ఇజ్రాయెల్‌ను కోరిన అమెరికా

**జెరూసలెం, డిసెంబరు 15:** గాజా ఆపరేషన్ తీవ్రతను తగ్గించాలని ఇజ్రాయెల్‌ను ఇటీవల అమెరికా కోరినట్లు తెలిసింది. అదే సమయంలో పౌరుల భద్రత విషయంలో మరింత శ్రద్ధ చూపాలని సూచించినట్లు తెలిసింది. ఇటీవల అమెరికా జాతీయ భనరదతా సలహాదారు జాక్ సలీవాన్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో భేటీ అయ్యారు. దీనికి సంబంధించిన విషయాలను వివరిస్తూ అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'పౌరుల ప్రాణాలు కాపాడడంపై దృష్టిపెట్టాలని తాను కోరుకుంటున్నట్లు వారికి చెప్పాను' అని బైడెన్ ఇటీవల వాషింగ్టన్‌లో వెల్లడించారు. మరోవైపు శ్వేతసౌధం కూడా ఈ విషయంపై స్పందించింది. 'సమీప భవిష్యత్తులో ఆపరేషన్ తీవ్రతను తగ్గించాలన్న అమెరికా విజ్ఞప్తిపై చర్చించేందుకు సలీవాన్ ఇజ్రాయెల్‌కు వెళ్లారు. దీనికి సంబంధించిన గడువు అయితే ఏమీ లేదు. ఈ అభ్యర్థనకు సంబంధించిన వాషింగ్టన్ ఎలాంటి షరతులను విధించలేదు. కానీ ప్రస్తుత ఆపరేషన్‌పై మాత్రం సలీవాన్ ఇజ్రాయెల్‌ను కఠిన ప్రశ్నలు అడిగారు. ఈ యుద్ధం త్వరగా ఆగిపోవాలని మేము అనుకొంటున్నాం. హమాస్ వెనక్కి తగ్గినా, ఇప్పటికిప్పుడు యుద్ధం ఆగిపోదు. హమాస్‌ను పూర్తిగా నాశనం చేస్తారు' అని శ్వేతసౌధం ప్రతినిధి జాన్ కిర్బీ పేర్కొన్నారు. యూదు సంస్థలపై దాడులకు కుట్రపన్నారన్న అనుమానంతో ఐరోపా దేశాల్లో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొన్నారు. వీరిలో నలుగురికి హమాస్‌తో సంబంధాలున్నట్లు తేలింది. వీరిలో ముగ్గుర్ని బెర్లిన్‌లో, ఒకరిని నెదర్లాండ్స్‌లో అరెస్టు చేశారు.ఇక జర్మనీలో అరెస్టైన వారు ఉగ్రదాడికి ఇప్పటికే సిద్ధమైనట్లు తెలుస్తోంది. వీరిని లెబనాన్‌లోని హమాస్ నాయకులు పంపించినట్లు సమాచారం.

# రాజస్థాన్ సిఎంగా భజన్‌లాల్ శర్మ ప్రమాణం

## పక్కపక్కనే విరోధులు!

**జైపూర్, డిసెంబరు 15:** రాజస్థాన్ నూతన ముఖ్యమంత్రిగా భజన్‌లాల్ శర్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఇక్కడి ఆల్బర్ట్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ కల్‌రాజ్ మిశ్ర ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, సీనియర్ నేత వసుంధర రాజే తదితరులు హాజరయ్యారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో రాజస్థాన్‌లో బిజెపి అధికారంలోకి వచ్చింది. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన భజన్‌లాల్ శర్మ సిఎంగా ఎంపికయ్యారు. ఇక దియా సింగ్ కుమారి, ప్రేమ్ చంద్ బైర్వాలు డిప్యూటీ సిఎంలుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ సిఎం అశోక్ గహ్లోత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.



రాజస్థాన్ రాజకీయాల్లో విరోధులుగా భావించే గహ్లోత్, కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకా వత్‌లు పక్కపక్కనే కూర్చోవడం విశేషం. సంజీవని కుంభకోణంలో షెకావత్ హస్తం ఉందంటూ గహ్లోత్ అనేక సందర్భాల్లో ఆరోపించిన విషయం విదితమే. దీంతో గహ్లోత్‌పై ఢిల్లీ కోర్టులో షెకావత్ పరువు నష్టం దావా కూడా వేశారు. ఈ క్రమంలోనే కొత్త సిఎం ప్రమాణ స్వీకార సమయంలో వీరు మాట్లాడుకొంటూ కనిపించారు.

# బీజింగ్ సబర్బన్‌లో రైళ్లు ఢీ 515 మందికి తీవ్రగాయాలు



**బీజింగ్, డిసెంబరు 15:** చైనారాజధాని బీజింగ్ సబర్బన్‌లో రెండు సబ్‌వే రైళ్లు ఢీకొనడంతో 515 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో 102 మంది పక్కటెముకలు కూడా విరిగిపోయినట్లు అధికారులు తెలిపారు. గురువారం సాయంత్రం బీజింగ్‌లోని పర్వతశ్రేణులప్రాంతంలో పెద్ద ఎత్తునమంచుకురవడంతో అటుగా వస్తున్న సబ్‌వే రైళ్లు వెలుతురులేక ఢీకొన్నట్లు ప్రాతమికంగా తేలింది. సబ్‌వే సిస్టమ్ చాంగ్‌పింగ్‌లైన్‌లో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ముందువెళుతున్న రైలు ట్రాక్‌పైనుంచి స్లిప్ అయి ఆటోమేటిక్ బ్రేకింగ్‌లోకి వెళ్లిపోయింది. అదే దిశగా వెనుక నుంచి వస్తున్న రైలు ఒకటి దిగువప్రాంతానికి వెళ్లేందుకు దూసపుకువచ్చింది. సరైన సమ యంలో బ్రేక్ వేయలేకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని సిటీ రవాణా అధికారిక సంస్థ ప్రకటిం చింది. అత్యవసర వైద్యసిబ్బంది, పోలీసులు, రవాణా అధికారులు వెంటనే ఆప్రాంతానికి చేరు కుని రాత్రి 11 గంటలకల్లా అందరు ప్రయా ణీకు లను తరలించారు. 25 మంది ప్రయాణీ కులను ఇన్‌పేషెంట్లుగా ఉంచారు. మరో 27 మందిని కూడా పరిశీలనలో ఉంచినట్లు తెలు స్తోంది. విపరీతంగా మంచుకురుస్తుండటంతో పాఠశాల లకు సైతం శెలవులు ప్రకటించారు. కొన్ని సబ ర్బన్ రైళ్లను కూడా రద్దుచేసారు. ఐసుతో కూడు కున్న రోడ్లపై ఎక్కువ హెచ్చరికలు చేసారు. భారీ ఎత్తున చలి, మంచుకురుస్తుండటంతో మైనస్ 11 డిగ్రీల సెంటిగ్రేడ్‌లోకి వెళ్లిపోయింది.


# కోర్టు ఆవరణలోనే హత్యకేసు నిందితుడి కాల్చివేత



**పాట్నా, డిసెంబరు 15:** పాట్నాలోని కోర్టు కాంప్లెక్స్‌లో కోర్టుకు హాజరయిన ఒక హత్యకేసులో నిందితుడిని ఇద్దరు ఆగంతకులు కాల్చి హత్య చేసారు. అభిషేక్‌కుమార్ అలియాస్ ఛోటే సర్కార్‌పై కొన్ని హత్యకేసులు నమోదయ్యాయి. వీటితోపాటు మరికొన్ని ఇతర కేసులు కూడా ఉన్నాయి. పాట్నాలోని బేయూర్‌జైలులో ప్రస్తుతం విచారణ ఖైదీగా ఉన్నాడు. ఆతడిని కోర్టుకు తీసుకువచ్చేక్రమంలోనే హత్యకు గురయినట్లు పోలీసులు తెలిపారు. దానాపూర్ కోర్టుకు తీసుకు వచ్చిన సమయంలోనే ఇద్దరు వ్యక్తులు ఆతనిపై దాడిచేసారు. అక్కడికక్కడే నిందితుడు చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. అంతేకాకుండా దాడిచేసిన వారిని కూడా పోలీసులు అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. ఎవరు ఈ హత్యకు ప్రేరేపించారు. ఇద్దరు ఆగంతకులను ఎవరు పంపించారన్న సమాచారం వారినుంచి రాబడుతున్నారు. అంతేకాకుండా ఛోటేసర్కార్ హత్యకు అసలు కారణం కూడా వారినుంచి రాబట్టాలని ఆదేశించినట్లు పాట్నా వెస్ట్ సూపరిటెండెంట్ రాజేష్ కుమార్ తెలిపారు.

కాల్పులకు తెగబడిన ఇద్దరి పైనా పోలీసులు చాకచక్యంగా దాడిచేసి పట్టు కున్నారు. తర్వాత వారిని ఇతర పోలీసు బృందం లాఘవంగా పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించింది. ఆప్రాతంనుంచి నాలుగు బుల్లెట్ డొల్లలను కూడా స్వాధీనంచేసుకున్నారు. దాడి చేసిన వారు ముజఫర్‌పూర్‌కు చెందిన వారని ఎన్ని బుల్లెట్లను వినియోగించింది కూడా ఆరా తీస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

# లైవ్‌లో మరో పుతిన్..రష్యా అధినేత షాక్!



**మాస్కో, డిసెంబరు 15:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఓ అనూహ్య అనుభవం ఎదురైంది. మాస్కోలో వార్షిక విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన్ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, దాని వల్ల వచ్చే ప్రమాదాల గురించి ప్రశ్నించారు. ఆ ప్రశ్న అడిగింది అచ్చం పుతిన్ వలే ఉన్న మరో వ్యక్తి. లైవ్‌లో తన డబుల్‌ను చూడగానే రష్యా అధ్యక్షుడు అవాక్కయ్యారు. ఇంతకీ అదేలా సాధ్యమనుకుంటున్నారా? అదంతా కృత్రిమ మేధ మాయనండి! ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్‌నసతో అచ్చం పుతిన్ పోలిన ఓ కృత్రిమ వ్యక్తిని సృష్టించారు. ఎఐ పుతిన్ విలేకరుల సమావేశంలో రష్యా అధ్యక్షుడితో మాట్లాడారు. 'నేను సెయింట్ పీటర్స్‌బర్గ్ స్టేట్ యూనివర్శిటీ విద్యార్థిని. మి మ్మిల్ని ఓ ప్రశ్న అడగాలనుకుంటున్నా. మిమ్మల్ని పోలిన వ్యక్తులు చాలా మంది ఉన్నారన్నది నిజ మేనా? ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో మన జీవి తాలకు ఎలాంటి ముప్పు ఉందనుకుంటున్నారు?' అని ఆ పుతిన్ డబుల్ ప్రశ్నించారు. ఆ ఏఐ మాయను చూసి ఒకింత ఆశ్చర్యపోయిన పుతిన్, కాసేపు మౌనంగా ఉన్నారు. ఆ తర్వాత రష్యా అధినేత మాట్లాడుతూ,' నన్ను పోలిన తొలి వ్యక్తివి నువ్వే. నువ్వు నాలాగే ఉండొచ్చు. నాలాగే మాటాడొచ్చు. కానీ అచ్చం నాలాగే ఉండే వ్యక్తి నాలాగే మాట్లాడే వ్యక్తి ఒకే ఒక్కరు ఉన్నారు. అది నేనే అని అన్నారు. అయితే అప్పటికే కొన్ని గంటల పాటు విలేకరుల సమావేశంలో ఉన్న పుతిన్, ఈ ప్రశ్నతో ఒకింత అసహనానికి గురైనట్లు తెలుస్తోంది. ఏదేమైనా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. అచ్చం పుతిన్‌ను పోలిన వ్యక్తులు రష్యాలో చాలా మంది ఉన్నారని గత కొన్నేళ్లుగా ప్రచారం జరుగుతోంది. రష్యా అధ్యక్షుడి అనారోగ్యాన్ని దాచిపెట్టేందుకు, చాలా బహిరంగ కార్యక్రమాల్లో ఆ నకిలీ పుతిన్‌లే పాల్గొంటారనే వదంతులున్నాయి. అయితే వీటిని క్రెమ్లిన్ ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉంది. ఇదిలా ఉండగా, గత 24 యేళ్లుగా రష్యాను పాలిస్తూ, మరోమారు అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నారు.

16-12Pg6exHMNWJQETCAK:Layout 1 1/1/02 7:09 AM Page 1



# రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకోవడం ఎవరి తరం కాదు

## ఎపి సమాచార మంత్రి వేణు

**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకోవడం ఎవ్వరి తరం కాదని ఏపీ సమాచార,పౌరసంబంధాల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ(వేణు) స్పష్టం చేసారు.ప్రజల మధ్యకు వెళ్ళి వారి కష్టసుఖాలను తెలుసుకుని,వారి సంక్షేమం కోసం సీఎం జగన్ గత నాలుగన్నర ఏళ్ళుగా చర్యలు తీసుకున్నారన్నారు.ఒక స్థిరమైన కార్యచరణ ఇవి ముందుకు నడుస్తున్నాయన్నారు.ఆ క్రమంలో దేశంలో ఎక్కడా లేని రీతిలో రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం రాష్ట్రంలో అమలవుతుందన్నారు.శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పథకం పరిధిలో ఉచిత వైద్యసేవల పరిమితిని రూ.25లక్షల వరకు పెంచుతూ సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం పేరు మార్చినట్లు జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు.ఈ నెల 18 నుంచి ఆరోగ్యశ్రీకార్డుల పంపిణీ ప్రారంభమవుతుందన్నారు.ఈ నెల 19 నుంచి ప్రతి నియోజకవర్గంలో అయిదు గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు పర్యటించి ఈ కార్డుల గురించి



వివరిస్తారని తెలిపారు.ఆరోగ్యం గురించి పేద వారికి ప్రభుత్వం ఎంతటి వ్యయానికైనా భరించి వైద్యం అందిస్తుందన్నారు.రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల కోసం రూ1897కోట్లుకుపైగా వ్యయం చేయడం జరిగిందన్నారు.ఈ ఏడాది రూ,4400కోట్లుకుపైగా వ్యయం చేసారన్నారు.ఇది వైఎస్సార్ కుటుంబం ప్రవేశపెట్టిన కార్యక్రమం అన్నారు.మధ్యలో చంద్రబాబు ఈ కార్యక్రమాన్ని నిర్వీర్యం చేసారన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు అడ్డంకులు సృష్టించాలని చంద్రబాబు పడరాని పాట్లు పడ్డారన్నారు.తప్పుడు ప్రచారంతో ప్రజలను నమ్మించాలని చూసాడన్నారు.అబద్దానికి నిర్వచనం చంద్రబాబు అన్నారు.ఆరోగ్యశ్రీ అంటే సంజీవిని అన్నారు.దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ఈ పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చారన్నారు.ఈ కార్యక్రమాన్ని మెరుగు పర్చి సీఎం జగన్ అమలు చేస్తున్నారన్నారు.ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచుతూ నేటి మంత్రి మండలి సమావేశంలో తీసుకున్నామన్నారు.రాష్ట్రంలో 51 రోజుల పాటు దేశంలోనే అతిపెద్ద టోర్నమెంట్ "ఆడుదాం,ఆంధ్రా" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.మంచి క్రీడాస్ఫూర్తితో పాటుగా యువతలో మంచి ఆరోగ్యంతో కూడిన శారీర దారుఢ్యం పెరుగుతుందన్నారు.సామాజిక ఆలోచనా విధానంలో సంస్కరణ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు బ్రాండ్ అంబాసిడర్‌ను కుడా బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటారన్నారు.



కానిస్టేబుల్ కుటుంబానికి రూ.30లక్షల ఆర్థిక సాయం అందించిన సీఎం జగన్

## విధి నిర్వహణలో అమరుడైన కానిస్టేబుల్ కుటుంబానికి సీఎం ఆర్థిక సాయం

**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** విధి నిర్వహణలో అమరుడైన కానిస్టేబుల్ సత్యకుమార్ కుటుంబానికి సీఎం జగన్ తన కార్యాలయంలో రూ.30లక్షల ఎక్స్‌గ్రేషియోను అందజేసారు.ఎపీఎస్పీకి చెందిన కానిస్టేబుల్ సత్యకుమార్ కడప నుండి బాకారపేటకు విధి నిర్వహణలో భాగంగా బైక్ వస్తుండగా చెట్టువిరిగిపడి మరణించారు.ఆయన కుటుంబం గురించి డీజీపీ కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఆ కుటుంబ దీనస్థితిని గమనించిన సీఎం జగన్ తన కార్యాలయానికి దివంగత కానిస్టేబుల్ సత్యకుమార్ భార్య, కుమారుడిని తన కార్యాలయానికి పిలిపించి. రూ.30లక్షల చెక్కును డీజీపీ రాజేంద్రనాథ్ సమక్షంలో అందజేసారు.ఆ కుటుంబానికి ప్రభుత్వం అన్ని వేళల్లోను అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు.సత్యకుమార్, భార్య,పిల్లలకు విద్యా,ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.

## చివరి ఘడియల్లో సైతం ప్రజాసేవలోనే గడిపిన షేక్ సాబ్జీ - చంద్రబాబు సంతాపం

**అమరావతి, డిసెంబర్ 15,ప్రభాతవార్త ప్రతినిధి:** పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతిపట్ల తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సంతాపం తెలిపారు.రోడ్డుప్రమాదంలో ఆయన మరణించటం అత్యంత విషాధకరమని పేర్కొన్నారు.. అంగన్‌వాడీల పోరాటానికి మద్దతు తెలిపి అంతలోనే అనంత లోకాలకు వెళ్లిపోవటం విచారకరమని నివాళులర్పించారు.. తన చివరి ఘడియల్లో సైతం ప్రజాసేవలోనే గడిపిన షేక్ సాబ్జీ మృతికి తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తున్నానని, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చంద్రబాబు ట్వీట్ చేశారు.

## పంట కాలువలో గుర్తుతెలియని మహిళ, చిన్నారి మృతదేహాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు పరిధిలోని చినలంక వద్ద ప్రధాన పంట కాలువలో శుక్రవారం మధ్యాహ్నం గుర్తు తెలియని మహిళ, చిన్నారి మృతదేహాలు లభ్యమయ్యాయి. కొత్తపేట - ముక్కామల ప్రధాన పంట కాలువలో సుమారు 35 ఏళ్ళ వయస్సు గల మహిళ ఎరుపు రంగు పంజాబీడ్రస్సు, నలుపురంగు ప్యాంటు, 13 ఏళ్ళ వయస్సు గల చిన్నారి నీలంరంగు గౌను ధరించి ఉన్నారు. జంట మృతదేహాలు కాలువలో కొట్టుకొచ్చినట్లు పోలీసులకు సమాచారం రావడంతో సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను బయటకు తీయించారు.

పంచనామా నిర్వహించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. గుర్తు తెలియని మృతదేహాల వివరాలు తెలిస్తే అంబాజీపేట పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్సీ వీజీఎం ప్రసాద్

## ముంబైలో 'డి' కంపెనీ - విజయనగరంలో 'బి' కంపెనీ!

### టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి

**విజయనగరం, డిసెంబర్ 15 ప్రభాతవార్త ప్రతినిధి** ముంబైని దావూద్ ఇబ్రహీం కంపెనీ ఎలా దోచేసిందో మంత్రి బొత్స సత్యనారాయణ కంపెనీ కూడా విజయనగరం జిల్లాని అలా దోచేసిందని, బొత్స కంపెనీ ఆస్తుల విలువ మూడు వేల కోట్ల రూపాయలకు చేరిపోయిందనితెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి బొత్స సత్యనారాయణ మీదా, ఆయన సన్నిహిత కుటుంబ సభ్యుల మీదా తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. గత ఐదేళ్ళలో విజయనగరం జిల్లా ఎలాంటి అభివృద్ధికీ నోచుకోకపోగా కనీ వినీ రీతిలో దోపిడీకి గురైందన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, నెల్లిమర్ల, గజపతినగరం ఎమ్మెల్యేలు బడుకొండ అప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య పార్ట్‌నర్లుగా ఉన్న బొత్స కంపెనీ ఈ ఐదేళ్ళలోనే విచ్చలవిడి అవినీతితో రెండు వేల కోట్లు దోచేసిందని ఆరోపించారు. భూ కబ్జాలు చేయడంతో పాటు వ్యాపారులను కూడా బెదిరించి సొమ్ము వెనకేసుకున్నారని దుయ్యబట్టారు. మజ్జి శ్రీనివాసరావు చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలో చేస్తున్న భూ దందాలకు అంతే లేదని, గరివిడి ఫెర్రో ఎల్లాయిస్‌కు చెందిన వందలాది ఎకరాలు కబ్జా చేశారని పట్టాభి ఆరోపించారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు చెందిన ఐదు వందల ఎకరాలను కూడా మాయం చేశారని, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడుకొండ అప్పలనాయుడు ఏకంగా భూ నిర్వాసితుల నష్ట పరిహారాన్ని కూడా దిగమింగారని ధ్వజమెత్తారు. ఈ కంపెనీ ఇసుకను దోచేయడంతో పాటు జిల్లాలోని సుమారు 210 రైస్ మిల్లుల నుంచి ఊక కూడా తినేస్తున్నారని ఎద్దేవా చేశారు. మంత్రిగా ఈ ఐదేళ్ళలో జిల్లాకు ఏం చేశారో కనీసం ఒక్కటైనా చెప్పగలరా అని ఈ సందర్భంగా బొత్సను సవాల్ చేశారు. తోటపల్లి కాలువల్లో పూడిక కూడా తీయడం లేదని, కనీసం గేట్లకు గ్రీజు వేయించలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నారని పట్టాభి ఆక్షేపించారు. మరో పాతికేళ్ళు అధికారంలో ఉంటామని బొత్స చేసిన వ్యాఖ్యలను అపహాస్యం చేశారు. అధికారం ఎందుకని బొత్సని అడుగుతూ ఆస్తులు పెంచుకోవడానికా లేక జిల్లాని మరింత దోచుకోవడానికా అని ప్రశ్నించారు. స్వంత సంపద పెరిగిన నేపథ్యంలో ఈ కంపెనీలో వాటాలు పంచుకునేందుకు సంబంధించి బొత్స-మజ్జి శ్రీనివాసరావు మధ్య, బొత్స-బడుకొండ అప్పలనాయుడు మధ్య అంతర్యుద్ధం జరుగుతోందని తీవ్ర ఆరోపణలు చేశారు.ఇవన్నీ వాస్తవాలు కాదని చెప్పే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్రాని సర్వ నాశనం చేసింది వైసీపీయేనని, రుషికొండను బోడి గుండుగా మార్చడం తప్పించి వైసీపీ చేసిందేమీ లేదని ఘాటుగా విమర్శించారు. విశాఖ రైల్వే జోన్ కార్యాలయానికి భూమి ఎందుకివ్వలేదని, విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి ఎందుకు మాట్లాడడం లేదని పట్టాభి ఈ సందర్భంగా సీఎం జగన్‌ను ప్రశ్నించారు. ఎంపీ విజయసాయి రెడ్డి కుటుంబ సభ్యులు విశాఖ పరిసరాల్లో లక్షల గజాలు దోచుకుందని ఆరోపించారు. ఈనెల 20వ తేదీన జరగబోయే నారా లోకేష్ యువగళం ముగింపు సభ ద్వారా జగన్ రాజకీయ పతనానికి పునాది పడబోతోందని, పసుపు సునామీతో వైసీపీ గుండెల్లో రైళ్ళు పరుగెట్టనున్నాయని జోస్యం చెప్పారు. పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు అశోక్ గజపతి రాజు, విజయనగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అదితి గజపతి రాజు, పార్టీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కిమిడి నాగార్జున, ఐవీపీ రాజు తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మహిళలకు రక్షణ ఏదీ?

### వైఎస్సార్సీ 55 నెలల పాలనలో లక్షా 48వేల నేరాలు

### బాధితులకు న్యాయం చేయలేని మహిళా మంత్రులు

### మీడియా సమావేశంలో టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



**అమరావతి, డిసెంబర్ 15,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని పాడుపడ్డ కొంపలా తయారుచేసిన హీనచరిత్ర సిఎం జగన్‌కే దక్కిందని టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ వ్యాఖ్యానించారు. 55నెలల వైకాపా పాలనలో లక్ష 48వేల నేరాలు మహిళలపై జరిగితే ఏం చర్యలు తీసుకున్నారని ఆమె ప్రశ్నించారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో అనురాధ మీడియాతో మాట్లాడారు.. వైకాపా పాలనలో మహిళలపై అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోయాయని అన్నారు. సిఎం, హోంమంత్రి ఎపుడైనా వీటిపై సమీక్ష చేశారా? అంటూనిలదీశారుఏ.. ఎవరికైనా న్యాయం చేశారా? అంటూ నిలదీశారు.. కల్తీమద్యం, ల్యాండ్ కబ్జాలు, అప్పులు, అత్యాచారాల్లో ఎపి నెం1 స్థానంలో ఉంటే, యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించటంలో అథమ స్థానంలో ఉందన్నారు. ఎస్సీ,ఎస్టీ మహిళలపై 223 అత్యాచారాలు జరిగినాఏం చర్యలు తీసుకోలేదని కేంద్రానికి స్వయంగా సాంఘిక సంక్షేమ శాఖ నివేదిక ఇవ్వటం సిగ్గుచేటన్నారు.. సిగ్గు అనే పదం వైకాపా బ్లడ్‌లోనే లేదన్నారు. టిడిపి హయాంలో మహిళలకు ఆస్తిహక్కు, రిజర్వేషన్లు, డ్వాక్రా, విద్య, వైద్య అన్ని రంగాల్లో మహిళలకు పెద్దపీట వేయటం జరిగిందన్నారు. చంద్రబాబు హయాంలో గుంటూరుజిల్లా దాచేపల్లిలోఓ బాలికపై అత్యాచారం చేసిన నిందితుడు భయంతో ఉరివేసుకున్నాడని, లా అండ్ ఆరానడర్ అంటే అలా ఉండాలన్నారు.. వైకాపా ప్రభుత్వం అంటే ఎవరికీ భయం లేదని,నమ్మకం లేదని అన్నారు.. మహిళా సంక్షేమం అనిచెప్పే జగన్‌రెడ్డి మహిళా సంహారం చేస్తున్నారని విమర్శించారు.. రాష్ట్రంలో ప్రతిగంటకు ఒక లైగింక వేధింపు , ప్రతి 3 గంటలకు ఒక హత్య, ప్రతి 8 గంటలకు ఒక అత్యాచారం, ప్రతి 12 గంటలకు ఒక కిడ్నాప్ వంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు.. రోజుకు 9మంది బాలికలు, 20 మంది మహిళల మిస్సింగ్ కేసులు నమోదవుతున్నాయని తెలిపారు.. వీటిపై ఏ సమీక్ష చేశారు, ఏం న్యాయం చేశారని ప్రభుత్వాన్ని ఆమె ప్రశ్నించారు.. 55నెలల వైకాపా పాలనలో 1లక్ష, 48వేల నేరాలు మహిళలపై జరిగితే ఏం చర్యలు తీసుకున్నారని నిలదీశారు.. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో గ్యాంగ్‌రేప్‌నకు గురైన బాధితురాలిని పరామర్శించటానికి తమ పార్టీ అధినేత చంద్రబాబు వెళితే వాసిరెడ్డి పద్మ విమర్శించటం సిగ్గుచేటని అనురాధ అన్నారు ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్న రజనీ జరిగిన సంఘటనపై మౌనంగా ఉన్నారని గుర్తుచేశారు. మంత్రులు పరిపాలనను గాలికొదిలేశారని దుయ్యబట్టారు. బాధితులకు న్యాయంచేయలేని పదవులు ఉంటే ఎంత? లేకుంటే ఎంత? గుంటూరులో రమ్య, నరసరావుపేటలో బిటెక్ విద్యార్థిని అనూష, పులివెందులలో నాగమ్మపై ఇలా ఎన్నో అత్యాచారాలు జరిగాయన్నారు.



## సెన్సార్ బోర్డు సభ్యునిగా 'బ్నిం'

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆత్రేయపురం అగ్రహారానికి చెందిన భమిడిపాటి నరసింహమూర్తి కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యులుగా నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్రప్రభుత్వం నుంచి ఆయనకు ఉత్తర్వులు అందాయి. ఆత్రేయపురంలో ఈయన తండ్రి ఆయుర్వేద వైద్యునిగా సేవలందించి దివంగతులయ్యారు. ఈయన అంగవైకల్యాన్ని జయించి కుంచె పట్టి గొప్ప కళాకారునిగా ఎదిగారు. ఎటువంటి చిత్రాన్నైనా అవలీలగా వేసి మెప్పించగలిగారు. ఈయన ప్రముఖ సినీ దర్శకులు బాపుకు అనుంగు శిష్యుడిగా గుర్తింపు పొందారు. బాపూ రమణలు మృతిచెందిన అనంతరం వారి పేరున అకాడమీని స్థాపించి హైదరాబాదులో పురస్కారాలు అందజేస్తున్నారు. ఈయన ఆత్రేయపురం నుంచి సికింద్రాబాద్‌కు కళాకారుడిగా ఎదిగేందుకు మకాం మార్చారు. ఎన్నో సీరియల్స్‌కు కథ మాటలు సహకారాన్ని అందించారు. ఉత్తమ కళాకారుడుగా పలుమార్లు నంది అవార్డులను సైతం గెలుచుకున్నారు. ఈయనకు చిత్ర పరిశ్రమతో మంచి అనుబంధం కూడా ఉంది. ఆత్రేయపురంలో వేద పండితుల వంశం నుంచి చక్కటి మాట చాతుర్యం, చిత్రాలను వేయడం, ఆయనకు అనేక కథల పుస్తకాలను సైతం వెలువరించి ప్రసిద్ధిగాంచారు. ఈయన తన కథలు, సీరియల్స్, చిత్రాలను వేయడం ద్వారా ఆత్రేయపురంను భారతదేశ చిత్రపటంలో నిలిపారు. సెన్సార్ బోర్డు సభ్యులుగా ఈయనను నియమించడం పట్ల ఈ ప్రాంతంలో పలువురు ప్రముఖులు, కవులు కళాకారులు, చిత్ర దర్శకులు, సాంస్కృతిక సంఘాలు, జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీమహావిష్ణువును ఆరాధించే ధనుర్మాసం

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 15 ప్రభాతవార్త** కాలాన్ని కొలిచేందుకు మనం అనేక కొలమానాల్ని వాడు తాము. వాటిలోచాంద్రమాన, సౌర మానాలు ముఖ్యమైనవి. చంద్రుడు ఏనక్షత్రంలో ఉంటే దానిని బట్టి చంద్రమానం లెక్కిస్తారు. సూర్యుడు ఒక్కోరాశిని దాటడాన్ని బట్టి సౌరమానాన్ని లెక్కిస్తారు. సూర్యుడు ప్రవేశించిన సమయాన్ని సంక్రమణం అంటారు. ఈనెల 16 నుంచి వచ్చేనెల 15వ తేదీ వరకు ధనుర్మాసం ఉంటుంది. సూర్యుడు ధనస్సు రాశిలో ప్రవేశించిన సమయం ధనస్సంక్రమణం. కాగా ధనస్సులో సూర్యుడు ఉండే కాలం ధనుర్మాసం అంటారు. మానవులకు ఒక ఏడాది, దేవతలకు ఒకరోజు అంటారు. ఈలెక్కను ఉత్తరాయణం రాత్రి, దక్షిణాయనం పగలుగా భావించబడుతోంది. సూర్యుడు కర్కాటక రాశిలో ప్రవేశించుట కర్కాటక సంక్రమణం అంటారు. అక్కడ నుంచి దక్షిణాయనం ప్రారంభం. అనగా..ఇది రాత్రి కాలం. మకరరాశిలో ప్రవేశించు సమయం మకర సంక్రమణం. ఇక్కడి నుంచి ఉత్తరాయణం. అనగా..పగలుగా భావన. ఇలా భావించినపుడు..దక్షిణాయణమునకు చివరిది.. ఉత్తరాయణమునకు ముందుది అయిన ధనుర్మాసం ప్రాతఃకాలం వలె పవిత్రమైంది. సాత్వికమైన ఆరాధనలకు ప్రధానమైనది. కనుక సత్వగుణ ప్రధానమైన విష్ణువును ఈనెలలో ఆరాధిస్తారు. ఈనెల విష్ణుమూర్తికి ప్రీతికరమైనది. గోదాదేవి కథ ఈమాసానికి సంబందించిందే. సూర్యుడు ధనూరాశిలో ప్రవేశించడాన్ని పండుగ నెలపెట్టడం అని కూడా అంటారు. ఈనెల రోజులు ఇంటి ముందు పండుగ హడావుడిని గుర్తు చేస్తూ ప్రతిరోజు ఇంటిముందు రంగవల్లులు వేసి మధ్యలో గౌరమ్మను ఏర్పాటు చేయడం ఆనవాయితీ.



తిమూర్తులుగా కొలువబడే ముగ్గురు ప్రధాన దేవుళ్ళలో విష్ణువు ఒకడు.

# తిరుమల సమాచారం

## రేణిగుంట విమానాశ్రయంలో శ్రీవాణి టిక్కెట్లు ఇక తిరుమలలోనే జారీ

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం విమానాల్లో వచ్చే ప్రయాణీకుల సౌకర్యార్థం తిరుపతి విమానాశ్రయంలో ఆఫ్‌లైన్‌లో ప్రతిరోజూ జారీచేస్తున్న శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లు కౌంటర్ మూసివేశారు. ఈ కౌంటర్‌ను తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో పున:ప్రారంభించారు. ప్రతిరోజూ విమానాశ్రయంలో 100 శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లును టిటిడి జారీచేసేలా కౌంటర్‌ను ఏర్పాటుచేసిన విషయం విదితమే. అక్కడ కౌంటర్‌కు అనుమతిలేని కారణంగా శనివారం(నేటినుండి)నుండి ఈ కౌంటర్‌ను తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలోనే నడుపుతారు. విమాన ప్రయాణీకులు బోర్డింగ్ పాస్ సమర్పించిన తరువాత కౌంటర్‌లోని సిబ్బంది భక్తులకు యదావిధిగా శ్రీవాణి దర్శన బ్రేక్ టిక్కెట్లు ఆఫ్‌లైన్‌లో ఇవ్వడం జరుగుతుంది. ఈ కౌంటర్‌ను మార్పుచేయడాన్ని ప్రయాణీకులు గమనించాలని టిటిడి కోరింది.

## నెలరోజులు సుప్రభాతసేవ రద్దు

### - రేపటి నుండి ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రతిరోజూ తెల్లవారుజామున నిద్రనుండి మేల్కొలిపేందుకు నిర్వహించే సుప్రభాతసేవ ధనుర్మాసం ఆరంభంతో రద్దవుతుంది. సుప్రభాతం స్థానంలో పవిత్రమైన ధనుర్మాసంలో గోదాదేవి తిరుప్పావై పాశురాళ్ళ ప్రవచనంతో ఆలయ అర్చకులు ,జీయంగార్లు మేల్కొలపడం ఆనవాయితీ. రేపటి నుండి 2024 జనవరి 14వతేదీ వరకు వెంకన్న ఆలయంలో ధనుర్మాసంతో తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. నెలరోజులపాటు రోజుకో తిరుప్పావై ప్రవచనంతో స్వామివారిని మేల్కొలపనున్నారు. ఉదయం గంటల నుండి 8గంటల వరకు తిరుప్పావై పాశురాలను పారాయణం చేస్తారు. తిరుమల లోని పెద్దజీయంగారి మఠంలో తిరు ప్పావై పాశురాల పారాయణం నిర్వహించి,భక్తులందరూ పఠించేలా ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తారు.

## వైకుంఠ ఏకాదశికి విస్తృత ఏర్పాట్లు

### -23వతేదీ నుండి జనవరి 1వరకు వైకుంఠద్వార దర్శనం

### - ఆ పదిరోజులు సిఫార్సులు స్వీకరించరు

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ ఏడాది కూడా పది రోజుల వైకుంఠద్వార దర్శనాలకు తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లు చేస్తోంది. ధనుర్మాసంలో ఏకాదశిఘడియలు వైకుంఠ ఏకాదశిగా వైష్ణవాలయాలలో అత్యంత పవిత్రంగా భావిస్తారు. ఈఏడాది డిసెంబర్ 23 వతేదీ శనివారం వైకుంఠ ఏకాదశి, 24న ఆదివారం వైకుంఠ ద్వాదశి ఘడియలతో బాటు అదనంగా మరో ఎనిమిదిరోజులు పవిత్రమైన మోక్షమార్గం "వైకుంఠద్వారం"తెరచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. ఇందుకోసం 22వతేదీ శుక్రవారం అర్ధరాత్రి దాటిన తరువాత తిరుమలేశుని ఆలయంలో పవిత్రమైన వైకుంఠ



ద్వారాలను ఆగమోక్తంగా ఆలయ అర్చకులు తెరిచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాజ్యాంగ పరిధిలోని ప్రముఖులను, విఐపిలను అనుమతినిస్తారు. ఉదయం 5గంటల నుండి సామాన్యభక్తులకు మోక్షమార్గంలో మూలవిరాట్టుతో బాటు వైకుంఠద్వారం దర్శనం చేయించేలా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి,ఆలయడిప్యూటీ ఇఒ లోకనాథం కార్యాచరణ రూపొందించారు. పవిత్రమైన దనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన తిరుమలలో ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం ఊరేగుతుంది. శ్రీదేవిభూదేవిసమేతంగా మలయప్పస్వామి వారు విశేష అలంకరణలో స్వర్ణరధాన్ని అధిరోహించి ఆలయ మాఢవీదుల్లో ఊరేగనున్నారు. కాగా 24వతేదీ ద్వాదశిరోజు పవిత్ర పుష్కరిణిలో స్వామివారి చక్రత్తాళ్వార్‌కు చక్రస్నాన మహోత్సవం జరిపిస్తారు.

## వెంకన్నకు మొక్కులు తీర్చుకున్నా

### - శ్రీవారి సేవలో సినీనటి దీపికాపదుకొణే

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నానని బాలీవుడ్ నటి దీపికాపదుకుణే తెలిపారు. దేవుడి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు చెప్పారు. శుక్రవారం ఉదయం ఆమె విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయం వద్దకు చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం



పలికి స్వామివారి దర్శనం చేయించారు. శ్రీవారి తీర్థప్రసాదాలుఅందజేశారు.

## 19న విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

### - ఆలయంలో కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ నెల 23వతేదీ వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు వచ్చే మంగళవారం 19వతేదీ ఆలయంలో ఉదయం మహాయజ్ఞంలా ఆలయ శుద్ధి చేపడతారు. ఉదయం 6గంటల నుండి 10 గంటల వరకు ఆనందనిలయంలోని మూల విరాట్టు సన్నిధి నుండి మహద్వారం వరకు, ఉప ఆలయాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధిచేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు. అనంతరం స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివేదనలు పూర్తయిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు. ఈ సందర్భంగా 19వతేదీ మంగళవారం విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. 18వతేదీ సోమవారం విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు.

## జాతీయ నాయకుల త్యాగాలు మరువలేనివి: పవన్‌కళ్యాణ్



**అమరావతి, డిసెంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ నాయకులు 'ఉక్కు మనిషి' సర్దార్ వల్లబాయ్‌పటేల్, 'అమరజీవి' పొట్టి శ్రీరాములు వర్థంతిని జనసేన కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్, పార్టీ పీఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ తదితరులు పటేల్, పొట్టిశ్రీరాములు చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. జాతీయ నాయకుల త్యాగాలు మరువలేనివని ఈసందర్భంగా పవన్‌కళ్యాణ్ స్మరించుకున్నారు.

## టెక్కలి నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

- హాజరైన నియోజకవర్గ పరిశీలకుడు కాయల వెంకటరెడ్డి



8లో

## అభివృద్ధి పనులకు ఆడారి శంకుస్థాపన



విశాఖపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

జీవీఎంసీ 89వ వార్డులో నాగేంద్ర కాలనీలో రూ. 15 లక్షలతో వార్డు అధ్యక్షులు ఐతం శెట్టి గోపీ, ఆళ్ల పైడిరాజు, గేదెల మురళీకృష్ణ మల్ల శ్రీను, ఆధ్వర్యంలో సిసి రోడ్డు నిర్మాణానికి వైసీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. వార్డులో మిగిలి ఉన్న సమస్యలను కూడా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. స్థానిక వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు గృహ సారథులు, అభిమానులు పాల్గొన్నారు.

### బంగాళదుంప, ఉల్లి గడ్డకు

## తేడా తెలియని జగన్

-ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శ



జగదాంబ, డిసెంబర్ 15, ప్రభాతవార్త

బంగాళదుంప, ఉల్లిగడ్డకు తేడా తెలియని జగనన్న డిపాజిట్లు అంటే ఇవేనా? 2014లో తమరు తెలంగాణలో పోటీచేస్తే తమరికొచ్చిన ఓట్లు కంటే నోటా ఓట్లే ఎక్కువ ఉన్నాయనే సంగతి మరిచితిరా జగనన్నా? ఆనాడు తెలంగాణాలో రాళ్ళతో తరిమికొట్టిన రోజులు మరిచితిరా?అని మాజీ మంత్రివర్యులు, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ట్విట్టర్‌లో పేర్కొన్నారు. దివంగత నేత ముద్దుల బిడ్డవి కాదా, ఆనాడు కొల్లాపూర్‌లో మీకు వచ్చిన ఓట్లు 1204(0. 81శాతం) ...2023లో స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్కకు వచ్చిన ఓట్లు 5,754 (2.99శాతం)...ఇది కదన్న తెలంగాణలో మన చరిత్రత... మళ్ళీ మనమెందుకన్న ఎదుటివాళ్లవైపు వేలు చూపించడం... గురివింద గింజమాటలు చెప్పడం ఇప్పటికైనా మానుకోండన్న జనాలు నవ్వుతున్నారని గంటా ఎద్దేవా చేసారు.

## పాండ్రంగి వంతెన కల సాకారం

భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస్



8లో

# నేనున్నా..

- యలమంచిలి నియోజకవర్గం
- వెంకటాపురం పొగాకు రైతులకు లోకేష్ హామీ
- మూడోరోజూ కొనసాగిన యువగళం పాదయాత్ర
- దారి పొడవునా మంగళహారతులు ... హర్షధ్వానాలు
- రెట్టించిన ఉత్సాహంతో టీడీపీ, జనసేన శ్రేణులు
- వెదురువాడ వద్ద వెలమ, సెజ్ నిర్వాసితులతో ముఖాముఖి









8లో

## యువగళం పాదయాత్ర ముగింపు సభాస్థలం స్టేజీ, పార్కింగ్ పరిశీలన

- మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు





8లో

## నేడు అనకాపల్లిలో యువగళం పాదయాత్ర



విశాఖపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

అనకాపల్లి పట్టణంలో 16 తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువగళం పాదయాత్ర 3100 కిలోమీటర్లు పూర్తి చేస్తున్నారని అనకాపల్లి జిల్లాలో ఉన్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. 16వ తేదీ మధ్యాహ్నం ఎలమంచిలి నియోజకవర్గంలో నుంచి పాదయాత్ర పూర్తి చేసుకుని మధ్యాహ్నం 12గంటలకు నాగులపల్లి జంక్షన్ బైపాస్ వద్ద అనకాపల్లి నియోజకవర్గంలో ప్రవేశిస్తారని నాగజగదీష్ అన్నారు. మధ్యాహ్నం విశాఖ డైరీ వద్ద ప్రేవేటు స్థలంలో లంచ్ చేస్తారని 2గంటలకు ముఖాముఖి కార్యక్రమం ఒక గంట సమయం ఉంటుందని నాలుగు గంటలకు పాదయాత్ర ప్రారంభోమవుతుందని నెహ్రూ చౌక్ జంక్షన్‌కు 5.00వేల్పుల వీధి నందమూరి తారక రామారావు విగ్రహం శ్రీకన్యకాపరమేశ్వరి దేవాలయం జంక్షన్ రింగ్ రోడ్డు జంక్షన్ 6గంటలకు శ్రీ పరమేశ్వరీ పార్క్ జంక్షన్ శ్రీ సంతోషిమాత కోవెల రోడ్డు 6.30గంగిరేమి చెట్టు మీదగా సంతబయలు నూకాలమ్మ ఆర్చి వద్దకు చేరుకుంటారని ఇక్కడతో అనకాపల్లి పట్టణంలో లోకేష్ యువ గళం పాదయాత్ర ముగుస్తుందని పార్టీ శ్రేణులకు భారీ సంఖ్యలో పాల్గొని పాదయాత్ర జయప్రదం చేయాలని కోరారు.

## యువతకు సదావకాశం..

## మెగా జాబ్‌మేళా : ముత్తంశెట్టి



8లో

## అట్టహాసంగా ప్రారంభమైన ఎంపీ పాదయాత్ర

-అడుగడుగునా నీరాజనాలు స్వాగతం హారతులు -మొదటిరోజు ఆరు కిలోమీటర్ల కొనసాగిన పాదయాత్ర





8లో

## 44వ వార్డులో అభివృద్ధి పనులకు కెకె రాజు శంకుస్థాపన



విశాఖపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త:

విశాఖ ఉత్తర నియోజకవర్గం 44వ వార్డు రామచంద్రనగర్ మాదేటి గార్డెన్స్ 39లక్షల రూపాయలతో బీటీ రోడ్లు , పలు అభివృద్ధి పనులు కోసం శంకుస్థాపన కార్యక్రమం రామచంద్రనగర్ వద్ద జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పార్టీ మండల అధ్యక్షులు కటుమూరి సతీష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు 45వ వార్డు అధ్యక్షులు పైడి రమణ, జెసిఎస్ మండల కన్వీనర్ బులుసు జగదీష్ డిఈ భరణి, ఏఈ రమణమ్మ 44వ వార్డు నాయకులు హాబీబ్ తాతరెడ్డి, కృష్ణారావు, శ్రీనివాస్ , ఎం. గోపి, తిరుపతి, ముస్తఫా, బసీర్, ప్రసాద్, గ్రామ పెద్దలు సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు మహిళలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు అక్కర్లేదా!!!

-బీచ్ రోడ్డుకు ఆనుకుని ఇష్టారాజ్యంగా రిసార్టులు
-ప్రాణాలకు పాశం విసురుతున్న ఈతకొలనులు
-మామూళ్ళ మత్తులో అధికారులు
- యథేచ్ఛగా మద్యం, వ్యభిచార కార్యకలాపాలు!

నిబంధనలను తుంగలోకి తొక్కుతున్నారు... సిఆర్‌జెడ్‌కు పాతరేస్తున్నారు... అడ్డగోలు నిర్మాణాలను చేపడుతున్నారు... అనధికార ఈత కొలనులను నిర్మించేస్తూ ప్రాణాలకు పాశమేస్తున్నారు... రిసార్టుల పేరిట అనధికార దందాకు తెరలేపుతున్నారు... అడ్డుకోవాల్సిన అధికారులు "మామూళ్ళ" మత్తులో జోగుతున్నారు... అందిన వాటాను దండుకుని పంచుకుని మొద్దు నిద్ర నటిస్తున్నారు... బీచ్‌రోడ్డును ఆనుకుని ఇబ్బడి ముబ్బడిగా వెలుస్తున్న కొన్ని అనధికార రిసార్టులలో మద్యం, వ్యభిచారం, డ్రగ్స్ రాకెట్ల భాగోతంపై ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనమిది..

8లో





### గుంతల్లో రోడ్డు వెతుక్కోవడమే...

## జలగన్న జమానాలో వెరైటీ



విశాఖసిటీ డిసెంబర్ 15, ప్రభాతవార్త

సాధారణంగా దేశంలో ఎక్కడైనా రోడ్లపై గుంతలు ఉండటం సర్వసాధారణమని, అయితే జలగన్న జమానాలో గుంతల్లో అక్కడక్కడ మాత్రమే రోడ్డు కన్పించడం వెరైటీ. ఇది యలమంచిలి నియోజవర్గం తిమ్మరాజుపేట ప్రధాన రహదారి, రహదారి పొడవునా భారీ గోతులతో నిండిపోయి రోడ్డు ఎక్కడుందా అని వెదుక్కునే పరిస్థితి నెలకొంది. ఇటీవల పొరుగు మాజీ సీఎం కెసిఆర్ డబుల్ రోడ్డు అయితే తెలంగాణ, సింగిల్ రోడ్డు ఉంటే ఎపి అని ఎగతాళి చేసినా ప్రభుత్వం చూడటం లేదు.

# లోకేష్ యువగళం పాదయాత్ర



యలమంచిలి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు విశేష స్పందన లభించింది. 22వ రోజు యాత్రకు దారి పొడవునా మహిళలు, యువకులు హర్షధ్వానాలతో హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. యలమంచిలి నియోజకవర్గం మూడోరోజు పాదయాత్ర రాంబిల్లి మండలం పంచదార్లలో రాత్రి బస అనంతరం ప్రారంభమైంది. శుక్రవారం ఉదయం 9.45ని.కు పాదయాత్రలో స్థానిక గ్రామాల ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పత్రాలను లోకేష్‌కు టీడీపీ జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని వారికి భరోసా ఇచ్చారు. నారా లోకేష్‌తో పాటు యలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు జనసేన యలమంచిలి నియోజకవర్గం ఇన్‌చార్జి సుందరపు విజయ్‌కుమార్ లోకేష్‌తో పాటు పాదయాత్రలో పాల్గొన్నారు. వెంకటాపురం జంక్షన్ జనసేన పార్టీ కార్యాలయం మార్గంలో క్రేన్ సహాయంతో భారీ పూలమాల లోకేష్‌కు వేశారు. మధ్యాహ్నం వెదురువాడ విడిది కేంద్రం వద్ద కొప్పుల వెలమ సామాజిక వర్గం ప్రతినిధులు, ఎస్ఇజెడ్ బాధితులతో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. ఎస్సీ జెడ్ కోసం భూములు ఉపాధి కోల్పోయామని నిర్వాసితులకు ఎటువంటి న్యాయం జరగలేదని ఆర్ అండర్ ప్యాకేజీ అమలు జరగలేదని, మేజర్ సన్స్ మేజర్ డాటర్స్‌కి ప్యాకేజీ ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వలేదని ఆర్ అండ్ అర్ కాలనీలో కనీసం మౌలిక సదుపాయాలు జగన్ ప్రభుత్వం కల్పించడం లేదని ఎస్సీ జెడ్ నుంచి వస్తున్న పొల్యూషన్స్ వాటర్ వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నాం. ఎస్‌విజెడ్ కోసం భూమి ఇచ్చిన వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదని ఎస్సీ జెడ్‌లో ఉన్న కంపెనీల ద్వారా వచ్చే సిఎస్సార్ నిధులు వైసీపీ ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందని నిర్వాసితుల కాలనీ చెందాల్సిన సీఎస్సార్ నిధులు ఇతర గ్రామాలు ఖర్చు చేసి ప్రభుత్వం చేసినట్లు చూపిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా కొప్పల వెలమ సామాజిక వర్గం ప్రతినిధులు ఎస్సీ జెడ్ బాధితులతో లోకేష్ మాట్లాడుతూ కొప్పల వెలమ అంటే గుర్తు వచ్చేది ఆత్మగౌరవం ఇచ్చే గుణమే తప్ప చెయ్యి చాపి అలవాటు కొప్పల వెలమలకు ఉండదని వ్యవసాయం మీద ఎక్కువ కొప్పుల వెలమలు ఆధారపడి ఉన్నారని జగన్ పాలనలో వ్యవసాయాన్ని దెబ్బ తీసి కొప్పుల వెలమలకు తీరని అన్యాయం చేశాడని అన్నారు. ఎస్ఈజెడ్ బాధితుల సమస్యలు తెలుసుకోవడానికి మీ ముందుకు వచ్చానని అభివృద్ధి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే కంపెనీలు రావాలని భూసేకరణ వల్ల ఎవరూ నష్టపోకూడదని ఎస్సీ జెడ్ బాధితులకు న్యాయం చేస్తానని జగన్ మోసం చేశాడని టీడపీఈ హయంలో ఎస్సీజెడ్ బాధితులకు కొంత మేర న్యాయం చేశామని ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అందించామని మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎస్ఈజెడ్ నిర్వాసితులకు న్యాయం చేస్తానని ప్యాకేజీతో పాటు కాలనీలో అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తామని మన ప్రభుత్వం వచ్చిన వెంటనే కల్లుగీత కార్మికులకు ఆదుకుంటామని నీరా కేఫ్ల ఏర్పాటు చేస్తామని పనిలేని సమయంలో సాయి మందిస్తామని లిక్కర్ షాపుల్లో వాటా ఇస్తామని తాటిచెట్టు పెంపకం కోసం న్యాయం చేస్తామని ఆదరణ పథకం ద్వారా పనిముట్లు అందిస్తామని తెలిపారు. తెలుగుదేశం జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎస్సీ జెడ్ కాలనీలో న్యాయమైన ఇల్లు కడతామని గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని ఎస్ఈజెడ్ నుంచి పొల్యూషన్ వాటర్ బయటికి రాకుండా పొల్యూషన్ ట్రీట్‌మెంట్ ప్లాన్స్ ఏర్పాటు చేస్తామని పొల్యూషన్ లేని కంపెనీలు తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. మన ప్రభుత్వం వచ్చిన మొదటి వంద రోజుల్లో భారీ ఎత్తున ఐటీ కంపెనీలు తీసుకొచ్చి స్థానికంగా యువతకు ఉద్యోగాల అవకాశాలు కల్పిస్తామని ఎస్సీ జెడ్‌లో ఉన్న కంపెనీల ద్వారా వచ్చే సీఎస్ఆర్ నిధులు ఎక్కువ శాతం నిర్వాసితులకు కాలనీలో ఉద్యోగాల అవకాశాలు కల్పిస్తామని ఎస్సీజెడ్‌లో ఉన్న కంపెనీల ద్వారా వచ్చే సిఎస్సార్ నిధులు ఎక్కువ శాతం నిర్వాసితులకు కాలనీలో అభివృద్ధికి ఉపయోగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో యలమంచలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు, జనసేన యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జి సుందరపు విజయకుమార్ పాల్గొన్నారు.



## పాదయాత్ర ముగింపు సభాస్థలం స్టేజీ, పార్కింగ్ పరిశీలన

విశాఖపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సభా స్థలం స్టేజీ నిర్మాణం పార్కింగ్ మొదలగు ఏర్పాట్లను పరిశీలన చేసిన మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఈసందర్భంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సభ ఈ నెల 20 వతేదీన నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయడానికి రాష్ట్ర నలుమూలల, ప్రజలు పాల్గొంటారని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరూ సభ విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ముగింపు సందర్భంగా విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం పోలిపల్లి గ్రామంలో గల భూమాత లే అవుట్ లో సభా స్థలం స్టేజ్ నిర్మాణం పార్కింగ్ మొదలగు ఏర్పాట్లను శుక్రవారం గంటా శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల ఇన్చార్జి బంగార్రాజు ఉత్తరాంధ్ర జోన్ ఇన్చార్జి రామదర్శ సత్య, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ, విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, విశాఖ పార్లమెంటరీ పార్టీ ఇన్చార్జి శ్రీభరత్ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇన్చార్జి విజయ్‌బాబు, భీమిలి నియోజకవర్గం ఇన్చార్జి కోరాడ రాజబాబులతో కలిసి పరిశీలించారు.

## పొండ్రంగి వంతెన కల సాకారం

విశాఖపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గంలో పద్మనాభం మండలం 16 కోట్ల 50లక్షల రూపాయలతో పొండ్రంగి వంతెన నిర్మాణ పనులను ప్రారంభించడానికి విచ్చేసిన ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముందుగా భీమిలి నియోజక వర్గం మూడు మండలాలు, జీవీఎంసీ భీమిలి జోన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహా రాజుపేట జంక్షన్ వద్ద నుంచి పొండ్రంగి వరకు 400బైకుల ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. అనం తరం శంకుస్థాపన చేసిన పెద్దలు పొండ్రంగి గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో 2009 శాసనసభ్యులు ప్రజారాజ్యం పార్టీ తరపున శాసనసభ్యులుగా ఎన్నిక్లలో గెలిచి ఆ రోజు పొండ్రంగి వంతెన నిర్మాణం కోసం వాగ్దానం చేయడం జరిగింది. అనివార్య కారణంగా అనకాపల్లి ఎంపీ గా పోటీ చేయడం అనంతరం భీమిలి నియోజకవర్గంలో 2019 శాసనసభ్యు లుగా ఎన్ని కైన వెంటనే ముఖ్యమంత్రి పొండ్రంగి వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసినందుకు కరోనా కారణంగా ఎస్టిమేట్ ఖర్చులు అధికంగా పెరగడం మంజూరు అయిన నిధులు వంతెన నిర్మాణానికి సరిపోక టెండర్లు రాకపోవడంతో మళ్లీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దగ్గరకు వెళ్లి మరలా అదనపు నిధులు మంజూరు చేయాలని చెప్పిన వెంటనే ముఖ్యమంత్రి చేయాలని చెప్పిన వెంటనే ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేసి శుక్రవారం వై వి సుబ్బారెడ్డి చేతుల మీదుగా పనులు శంకుస్థాపన చేసుకున్నాం అని తెలిపారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులుగా వచ్చేసిన వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ పొండ్రంగి వంతెన నిర్మాణం కోసం మీ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పట్టు వదలని విక్రమార్కుడిలా కృషి చేసి ముఖ్యమంత్రి తో నిధులు మంజూరు చేయించుకున్నారని పొండ్రంగి తో పాటు భీమిలి నియోజకవర్గం అభివృద్ధికి అవంతి శ్రీనివాస్ పనిచేస్తున్నారని వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో ఉన్న ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ పొండ్రంగి వంతెన నిర్మాణం కోసం వాగ్దానం చేసి తప్పించుకొని తిరిగారు కానీ ఒకే ఒక్కడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు కృషితో మా గ్రామం కల సాకారం చేసిన ముఖ్యమంత్రి అని గ్రామస్తులందరూ ఋణపడి ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్ల దుస్తులతో అంగన్‌వాడీల నిరసనలు




రాజవొమ్మంగి, డిసెంబరు 15, ప్రభాతవార్త

తమ సమస్యలను పరిష్కరించాలంటూ అంగన్‌వాడీలు తలపెట్టిన నిరవదిక సమ్మె శుక్రవారంతో నాలుగో రోజుకు చేరింది. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ వద్ద అంగన్‌వాడీ యూనియన్ అద్యక్షురాలు చిన్ని కుమారి, కార్యదర్శి కలింకోట వెంకటలక్ష్మి ఆద్వర్యంలో నల్లదుస్తులుతో నిరసన దీక్షల్లో పాల్గొన్నారు. రాజవొమ్మంగి తహాశీల్ధారు కార్యాలయం వద్ద ర్యాలీగా వెళ్ళి తహాశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారికి మండల కార్యదర్శి వెంకటలక్ష్మి వినతిపత్రం ఇచ్చి సమ్మెకు గల కారణాలను వివరించారు. అర్జీని జిల్లాకలెక్టర్ వారికి పంపుతామన్నారు. రాజవొమ్మంగి యంపిడిఓ కార్యాలయం వద్ద నిరసన చేసారు. ఈసందర్భంగా యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు యూనియన్ కార్యదర్శి వెంకటలక్ష్మితో మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహించడానికి ఏర్పాటు చేయాలని జిల్లాకలెక్టర్ ఆదేశించారని, తాళాలను ఇచ్చి సమ్మెలో పాల్గొనాలని యంపిడిఓ అన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులు, ఇతర వస్తువులు పోతే బాధ్యత ఎవరని గిరిజన సంఘ నాయకులు కుంజం జగన్నాధం ప్రశ్నించారు. పంచనామాను నిర్వహించి అంగన్‌వాడీ కేంద్రాలను కొనసాగిస్తామని యంపిడిఓ అన్నారు. సమస్య తేలేవరకూ దీకు కొనసాగుతాయని చిన్ని కుమారి, వెంకటలక్ష్మి అన్నారు. అర్జీని యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావుకు యూనియన్ లీడర్లు ఇవ్వడం జరిగింది. అల్లూరి జంక్షన్ వద్ద మానవ హారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కోండ్ల సూరిబాబు, కుంజం జగన్నాధం, యూనియన్ లీడర్లుకె.వెంకటలక్ష్మి, చిన్ని కుమారి, రమణి, సుందరమ్మ, సత్యవతి, రాజేశ్వరి, మంగ అన్ని కేంద్రాల వర్కర్లు, హెల్పర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన ఎంపీ పాదయాత్ర

విశాఖపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం లో విశాఖ పార్లమెంట్ సభ్యులు వైసీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ అట్టహాసంగా పాదయాత్ర విశాఖ స్ధానిక జీవీఎంసీ 13వ వార్డు కాలనీ, జీవీఎంసీ ఫైనాపిల్ కాలనీ నుంచి రామకృష్ణారావులో శుక్రవారం ఉదయం ప్రారంభించారు ఈమేరకు తోలుతుగా దారపాలెం బంగారమ్మ ఆలయాన్ని సందర్శించి అనంతరం గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు. ఈక్రమంలో ఎంవివికి స్ధానికులు ప్రజలు అడుగడుగునా పూలమమాలలు వేస్తూ హారతులు పట్టారు. అదేవిధంగా వాడావాడలా గడపగడపకు వెళ్లి స్ధానిక మౌలిక వసతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం 7గంటలకు మొదలుకొని సాయంత్రం వరకు నిర్వహించిన మొదటి రోజు పాదయాత్రలో భాగంగా ప్రజలు దారి పోడుగునా నీరాజనాలు పలికారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యలే ధ్యేయంగా వాటిని పరిష్కర దిశగా ముందుకు తీసుకెళ్లే విధంగా ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశం అని రానున్న కాలంలో మరల ఆంధ్ర రాష్ట్రానికి ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి న గెలిపించుకునే విధంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని మళ్లీ ఆయననకు ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని వెల్లడించారు. ప్రతి ప్రాంతంలో ప్రతి వీధి వీధికీ పాదయాత్రగా వెళ్లి వారి సమస్యలను వెని ంటిన సత్ర పరిరక్షణ కోసం ఎల్లవేళాల ప్రజలకు అండగా నిలుస్తానని పేర్కొన్నారు. ఈ పాదయాత్ర సుమారు రెండు నెలలకు పైగా నియోజకవర్గంలో కొనసాగుతునంది తెలిపారు. అయితే ఇప్పటికే ఈ రోజు జరిగిన పాదయాత్రలో భాగంగా ప్రతి ఒక్కరూ ఆప్యాయతగా నేరుగా తమ వద్దకుక వచ్చి సమస్యలను తెలియజేశారని పేర్కొన్నారు. వాటిని పరిష్కర దిశగా చేపడుతున్నానని కూడా ఈసందర్భంగా ఆయన వెల్లడించారు. ఈకార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయచంద్ర తూర్పు ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, నగర సిసి ఎల్ అధ్యక్షుడు బోని శివరామకృష్ణ, స్టేట్ మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి ఫరూఖీ, నగర మహిళా అధ్యక్షురాలు కృపాజ్యోతి, తూర్పు నియోజకవర్గ కార్పొరేటర్ పలు కార్పొరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు అక్కర్లేదా!!!

గోపాలపట్నం, డిసెంబరు 15, ప్రభాతవార్తః

ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచుతోన్న విశాఖలో విష సంస్కృతి పెచ్చురిల్లుతోంది. ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలను తుంగలోకి తొక్కుతూ రిసార్టుల పేరిట వెలుస్తున్న అనధికార వాణిజ్య సముదాయాలు నిషేధిత వ్యాపార కార్యకలాపాలకు కేంద్రమవుతున్నాయి. ముఖ్యంగా బీచ్‌రోడ్డును ఆనుకుని కోకొల్లలుగా వెలుస్తున్న ఈత కొలనులు ప్రజల ప్రాణాలకు పాశమేస్తున్నాయి. ప్రామాణికాలను పాటించకపోవడంతో వారి ఆరోగ్యాలతో ఆటలాడుకుంటున్నాయి.

**సిఆర్‌జెడ్ నిబంధనలకు పాతరః**

వాస్తవానికి బీచ్‌రోడ్డును ఆనుకుని వున్న స్ధలాలలో ఎటువంటి నిర్మాణాలను చేపట్టకూడదన్నది సిఆర్‌జెడ్ నిబంధన. విఎంఆర్డీఎ మాస్టర్ ప్లాన్ ప్రకారం బీచ్ రోడ్డును 200 అడుగుల వెడల్పు మేరకు విస్తరించాల్సి న నేపధ్యంలో బీచ్ రోడ్డును ఆనుకుని ఎటువంటి నిర్మాణాలకు జివిఎంసి కూడా అనుమతి ఇవ్వరాదు. పైగా ఎటువంటి కట్టడాలను ఉపేక్షించరాదు. అయితే ఇందుకు విరుద్ధంగా ఆర్కెబీచ్ మొదలుకుని భీమిలి బీచ్ రోడ్డు వరకు యధేచ్ఛగా నిర్మాణాలను చేపడుతూ వాణిజ్య కార్యకలాపాలను కొనసాగించేస్తున్నారు. అనేక ప్రాంతాలలో ఇలా వెలసిన అనధికార నిర్మాణాలలో జూదం, మద్యం, వ్యభిచారం వంటి కార్యకలాపాలు చేపడుతూ రెండు చేతులా ఆర్జించేస్తున్నారు. ఎటువంటి నిబంధన లను పాటించకుండా దర్జాగా కొనసాగుతున్న ఈ వ్యవహారాలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు.

**ప్రాణాలకు పాశమేస్తున్న ఈతకొలనులుః**

ఎటువంటి నిబంధనలు లేకుండా ప్రామాణికాలు పాటించకుండా నిర్మిస్తున్న రిసార్టులలోని ఈతకొలనులు ప్రజల ప్రాణాలకు పాశమేస్తున్నాయి. వారిని చర్మవ్యాధులకు, అనారోగానికి గురిచేస్తున్నాయి. మద్యం మత్తులో ఈతకొలనులోకి దిగిన మందుబాబులు కొన్ని సంధర్భాలలో నీట మునిగి చనిపోయిన ఘటనలు అనేకం. మారేడుమల్లి, అనకాపల్లి తదితర ప్రాంతాలలో ఇలాంటి దుర్ఘటనలే చోటుచేసుకున్న సంగతి గమనార్హం.

**అసాంఘిక కార్యకలాపాలుః**

సదరు అనధికార రిసార్టులలో అసాంఘిక కార్యకలాపాలు యధచ్ఛగా సాగుతున్నాయన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ముఖ్యంగా మద్యం, వ్యభిచారం, జూదంతో పాటు డ్రగ్స్ వినియోగం వంటివి ప్రోత్సహిస్తూ రిసార్టు నిర్వాహకులు రెండు చేతులా ఆర్జిస్తున్నట్టు ప్రచారం. రిసార్టు నిర్వాహకులు సంబంధిత అధికారులను సైతం నెలవారీ మామూళ్ళతో ప్రసన్నం చేసుకుంటూ తమ అడ్డాకు తిరుగులేదన్న రీతిన వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**జివిఎంసి అధికారులు, సచివాలయ సిబ్బంది చేయూతః**

ఇటీవల జివిఎంసి పరిదిలోకి తిమ్మాపురం, మంగమారిపేట, కాపులుప్పాడ, భీమిలి వంటి ప్రాంతాలు చేరిపోయిన విషయం విధితమె. నగరంతో పాటు ఆయా ప్రాంతాలలో ఎటువంటి నిర్మాణాలను చేప ట్టాలన్నా జివిఎంసి అనుమతులు తప్పనిసరి. నిబంధనలు అమలయ్యేలా చూడాల్సి న భాధ్యత జివిఎం సి శాఖ అధికారులతో పాటు స్ధానిక సచివాలయాల ప్లానింగ్ కార్యదర్శులపై కూడా వుంది. అయితే వీరు ఇదే అంశాన్ని తమకనుకూలంగా మలుచుకుంటూ దొడ్డి దారిన సొమ్ములు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. యధేచ్ఛగా బీచ్‌రోడ్డును ఆనుకుని చేపడుతున్న నిర్మాణాలు వీరి పూర్తి సహకారంతోనే కొనసాగుతున్నాయని స్ధానికులు విమర్శిస్తున్నారు. తక్షణమే వీటిపై దృష్టి సారించి తగిన చర్యలు చేపట్టకపోతే విపరీత పరిణామాలు సంభవించే ప్రమాదముందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. బీచ్‌రోడ్డును ఆనుకుని అనధికార నిర్మాణాలను నియంత్రించాలని, అనుమతులు లేని రిసార్టులను మూసివేయాలని, అనుమతులు వున్న రిసార్టుల కార్యకలాపాలపై నిఘా వుంచాలని ప్రశాంత విశాఖ వాసులు కోరుతున్నారు.

## యువతకు సదావకాశం.. మెగా జాబ్‌మేళా

విశాఖపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఈనెల 28,29 తారీఖులలో ఏపిఎస్ఎస్‌డిసి ఆద్వర్యంలో అవంతి ఇంజనీరింగ్ కాలేజీ తగరపువలస భీమిలి వేదికగా నిర్వహించబడుతున్న మెగా జాబ్ మేళా కార్యక్రమానికి సాదరంగా ఆహ్వానిస్తున్నామని సోషల్ మీడియా సామాజిక మాధ్యమాల వేదికగా అభ్యర్ధులకు తెలియజేస్తూ సుమారుగా 25 బహుళ జాతీ కంపెనీ లు పాల్గొంటున్న ఈ జాబ్ మేళ కు 10వ తరగతి నుంచి పీజీ వరకు విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకుని ఉద్యాగ ఉపాధి అవకాశాల కోసం ఎదురు చేస్తున్న 18సంవత్సరాలు వయసు గల యువతీ యువకులకు ఈ జాబ్ మేళా గొప్ప సదావకాశం అని ఆసక్తి గలవారు గురువారం అవంతి ఇంజనీరింగ్ కాలేజీ తగరపు వలస లోజరగబోవు జాబ్ మేళాను హాజరు కావలసిందిగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాజీమంత్రి శాసనసభ్యులు భీమిలి నియోజకవర్గం కోరుతున్నారు. జాబ్ మేళాకు విచ్చేయుచున్న యువతీ యవకులు తమ విద్యార్హతలకు సంబందించిన సర్టిఫికేట్ల సకలను జిరాక్స్ కాపీలు. బయోడేటాను తమతోపాటు తీసుకుని రావలసిందిగా కోరుతున్నామని అన్నారు. సందేహాల నివృత్తికై అభ్యర్ధులు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9948768778, 8555868681, 9963000511, రిజిస్ట్రేషన్ లింక్ ఏపిఎస్ఎస్‌డిసి.ఇన్ చూడొచ్చు.

## టెక్కలి నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

విశాఖపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా టెక్కలి ఆదిత్య కళ్యాణ మండపంలో ఆ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నియోజకవర్గ పరిశీలకులు, ఏపీ మారిటైమ్ బోర్డు కాయల వెంకటరెడ్డి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, కేంద్ర మాజీమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, కలింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ హాజరయ్యారు. నాలుగు మండలాలైన టెక్కలి సంత బొమ్మాళి, నందిగాం, పిఎసిఎస్ అధ్యక్షులు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు మండల జెసిఎస్ కన్వీనర్లు , వివిధహోదాల గల డైరెక్టర్లు గృహ సారధులు వైసిపి కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల డిమాండ్ల సాధనకు పోరాటం ఉధృతం



మాకవరపాలెం, డిసెంబరు 15, ప్రభాతవార్త :

అంగనవాడీ కార్యకర్తలు న్యాయమైన కోర్కెల సాధనలో ప్రభుత్వ బెదిరింపులకు బయపడేది లేదని మండల అంగనవాడి కార్యకర్తల సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం స్థానిక రెవిన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహాశీల్ధార్‌కు శంకరరావుకు మత డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేసారు. ఈసందర్భంగా యూనియన్ నాయకులు ధనమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు సమస్యల సాధనకు న్యాయం పోరాటం చేస్తుంటే ప్రభుత్వం బెదిరింపు చర్యలు చేపట్టం ఏమిటని ప్రశ్నించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రకటన చేస్తూ అంగనవాడి కార్యకర్తలు నిరసన విరమించాలని లేకుంటే విధుల నుంచి తిలగిస్తామని హెచ్చరిక చేయడం హేయమైన చర్యగా ధనమ్మ తెలిపారు. అంగనవాడి కార్యకర్తలకు జీతాలు పెంచడం వంటి ఇతర అంశాలు పట్ల ప్రభుత్వం స్పంధించి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించే ప్రయత్నం చేయాలని లేకుంటే పోరాటం ఉధృతం చేస్తామన్నారు. ఈమేరకు పలు డిమాండ్లతో కూడిన వినత పత్రం అందజేసారు. కార్యక్రమంలో అంగనవాడి యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## 'అంగనవాడీ'లు తెరిచిన సచివాలయ సిబ్బంది..!

**- ప్రభుత్వ తీరును నిరశిస్తూ 'అంగనవాడీ'ల నినాదాలు**



కొయ్యూరు, డిసెంబర్15, ప్రభాతవార్త

గత కొన్నిరోజులు అంగనవాడికార్యకర్తల సమ్మెతో మూతపడిన అంగనవాడికేంద్రాలను జిల్లాకలెక్టర్ ఆదేశాలమేరకు స్థానిక సచివాలయసిబ్బంది, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ల సమక్షంలో తెరిచారు. శుక్రవారం మండలకేంద్రంలోని రాజేంద్రపాలెం, సూరేంద్రపాలెం అంగనవాడికేంద్రాలను స్థానిక సచివాలయ సిబ్బంది వెల్ఫేర్అసిస్టెంటు రాజుబాబు, డిఎ కుమార్, ఇంజనీరింగ్అసిస్టెంటు రాగసుధ తదితరులు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కొండమ్మ సమక్షంలో నోటీసులు అంటించి, తలుపులు తెరిచేప్రయత్నంచేసారు. అయితే సంభంధిత అంగనవాడికార్యకర్తలు తాళాలు ఇచ్చేందుకు నిరాకరించినట్లయితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాళం కప్పలు ధ్వంసంచేయకతప్పదని సచివాలయ సిబ్బంది హెచ్చరించగా, తమ అంగనవాడికేంద్రాల తాళాలు పగలుగొడితే తాము పోలీసులకు ఫిర్యాదుచేస్తామంటూ అంగనవాడి యూనియన్‌నేతలు ప్రతిహెచ్చరికలు చేయడంతో కొంతసేపు అసక్తికర వాతావరణం నెలకొంది. అయితే ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు సచివాలయ సిబ్బంది తమ విధులను నిర్వహిస్తుండగా, అంగనవాడియూనియన్ సభ్యులు ప్రభుత్వతీరుకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేయడం స్థానికంగా కొంతసేపు ఉద్రిక్తపరిస్థితి చోటుచేసుకుంది. కాగా న్యాయమైప తమ కోర్కెలను తీర్చాలంటూ శాంతియుతంగా సమ్మెచేస్తున్న తమను ప్రభుత్వం అనవసరంగా రెచ్చగొడుతోందంటూ అంగనవాడియూనియన్‌నేతలు ముత్యాలమ్మ, అచ్చియమ్మ, సిఐటియునేతలు అప్పలనాయుడు, ఎస్.సూరిబాబు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## మేలుజాతి పశువుల పెంపకంతో ఆర్థికంగా పరిపుష్టి

నక్కపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త



ఉమ్మడి విశాఖ జిల్లా పశుగణాభివృద్ధి లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నక్కపల్లి మండలం ఒడ్డిమెట్ట గ్రామంలో జరిగింది. ముఖ్యఅతిధిగా డిఎల్డీఎ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మోహన్‌రావు డిఎల్‌డిఎ డైరెక్టర్ నల్లల రామకృష్ణ, నక్కపల్లి మండల వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ వీర్రాజు, గొడ్డిచెర్ల పశువైద్యాధికారి దీప్తి పాల్గొన్నారు. గ్రామసర్పంచ్ గొర్ల నరసింహమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏవో మోహన్‌రావు మాట్లాడుతూ పశువులు మేలుజాతి రకాల పశువులను పెంచడం వల్ల పాల ఉత్పత్తి పెరగడమే కాకుండా మేలుజాతి సంతానం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. దీనివల్ల రైతులు ఆర్థికంగా స్వావలంబన పొందుతారన్నారు. డిఎల్డీఎ రామకృష్ణ మాట్లాడుతూ రైతులు పశువుల పట్లశ్రద్ధ వహించి మేలుజాతి పశువులను పెంచుకోవడం వల్ల రైతులు ఆర్థికంగా పరిపుష్టి పొందుతారన్నారు. రైతులు పైలా సూరిబాబు, కోన అప్పారావు, గ్రామప్రజలు రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ షేక్‌సాబ్జి మృతికి నివాళులు

కశింకోట, డిసెంబరు 15 ప్రభాతవార్త




అంగన్వాడి వర్కర్లు డ్యూటీని ఇతర ఉద్యోగులతో చేయిస్తే సమ్మె ఉధృతం చేస్తాం ఏఐటీయూసీ ఉమ్మడిజిల్లాలు కార్యదర్శి కోన లక్ష్మణ శుక్రవారం పశ్చిమ గోదావరి జిల్లా, ఉండి మండలం, చెరుకు వాడ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పీ.డీ.ఎఫ్, ఎమ్ఎల్‌సీ షేక్ సాబ్జి మృతికి ఏఐటీయూసీ తరువున నివాళులు అర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లు సమస్యలు పరిష్కారం చేయాలని శాంతియుతంగా సమ్మె చేసే ఆ డ్యూటీని ఇతర ఉద్యోగులతో చేయిస్తే సమ్మె ఉధృతం చేస్తాం అని ఉమ్మడి విశాఖ జిల్లాకార్యదర్శి కోన లక్ష్మణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం మండలం లో జరుగుతున్న అంగన్వాడీ వర్కర్స్ చేస్తున్న సమ్మెకు ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా సమితి తరుపున మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో అంగన్వాడి వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం చర్చించాలని డిమాండ్ చేశారు. అంగన్ వాడి వర్కర్స్ సిబ్బందికిపై రాజకీయ జోక్యం అపి వారికి ఉద్యోగ భద్రత కల్పించి, కనీసవేతనం 26 వేలు రూపాయలు యివ్వాలని కోరారు, అలాగే అంగన్వాడీలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసి, వేతనం తో కూడిన మెడికల్ లీవ్ సాకర్యం కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న టిఏ అంగన్వాడీ సెంటర్ అద్దెలు చెల్లించాలని, డిమాండ్ చేశారు, కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వాయిబోయిన.శేఖర్, ఆడారి.వెంకటరమణ, బంగారి.రవి కుమార్, పంజీవ్ అంగన్వాడీ యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఐఆర్-ఐఐసిటితో గీతం అవగాహన ఒప్పందం



విశాఖపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

దేశంలోని ప్రఖ్యాత పరిశోధన సంస్థలలో ఒకటైన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (సిఎస్ఐఆర్–ఐఐసిటి) తో సంయుక్త పరిశోధనలు జరపడానికి పరస్పర సహకారానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శుక్రవారం అవగాహన ఒప ్పందం కుదుర్చుకుంది. గీతం వైస్ ఛాన్ ్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం సమక్షంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ , సిఎస్ఐఆర్ శాస్త్రవేత్త డి. జగదీష్ అవగాహన ఒప ్పంద పత్రాలను మార్చుకున్నారు. రెండు సంస్థల మధ్య కుదుర్చుకున్న ఒప ్పందంలో భాగంగా సంయుక్త పరిశోధన ప్రాజెక్టులను నిర్వహించడం విశ్వవిద్యాలయంలో పరిశోధకులకు ఐఐసిటీ శాస్త్రవేత్తల మార్గదర్శకం వహించడం గీతం అధ్యాపకులకు వర్క్‌షాప్‌లు సదస్సుల నిర్వహణలో సహకరించడం నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఎమ్మెస్సీ బిటెక్ మరియు ఎమ్‌టెక్ విద్యార్ధులు శిక్షణ కార్యక్రమాలతో పాటు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించడం చేయనున్నారు. కాగా ఈసందర్భంగాగీతం వైస్ ఛాన్ ్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం గీతం పరిశోధన ప్రగతిని వివరించారు. ఈకార్యక్రమంలో ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై గౌతమ్‌రావు, గీతం అకడమిక్ అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ రాధిక , రీసెర్చి డవలప్‌మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు పాల్గొన్నారు.

# చంద్రబాబును సీఎంని చేద్దాం

- నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో దొన్నుదొర పిలుపు




**అరకులోయ, డిసెంబర్ 15, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కొద్ది నెలలో జరగన్ను ఎన్ని కల్లో టిడిపిని గెలిపిం చుకుని, చంద్రబాబు నాయుడుని ముఖ్య మంత్రి ని చేద్దామని ఆ పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇంచార్జి సివేరి దొన్నుదొర కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. శుక్రవారం మండలంలోని పద్మాపు రం గ్రామంలోని ఓ ప్రయివేటు అతిది గృహంలో అరకులోయ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు సభాధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దొన్నుదొర పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయంకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్యాడర్ మొత్తం కలిసి మెలసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించు కుందామని, అలాగే అరకులోయలో టిడిపి జెండా ఎగురవేసేలా ప్రతి కార్యకర్తల పనిచేయాలన్నారు. పార్టీ బలోపేతం కొరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలన్నారు. వైసిపి ప్రజా వ్యతిరేక పాలనను ప్రజల వద్దకు తీసుకువెళ్ళాలన్నారు. పార్టీ తనపై నమ్మకం ఉంచి, నియోజకవర్గం ఇంచార్జిగా నియ మించిందని, దానికి వమ్ము చేయకుండా టిడిపి విజయంకు పాటుపడతానని చెప్పారు. పార్టీ ఎజెండా ప్రకారం ముందుకు వెళతామన్నారు. టిపిడి పుట్టిన నుండి తన కుటుంబం కూడా తెలుగుదేశం పార్టీ తోనే పయనించిందని తెలిపారు. అయితే కొంత మంది మాయమాటలు వల్ల తాను కొంతకాలం పాటు తెలుగుదేశం పార్టీకి దూరమైనట్లు చెప్పారు. టిడిపి విజయం భవిష్యత్‌కు గ్యారంటీ అని అన్నారు. పార్టీ విజయమే తన ముందున్న లక్ష్యమన్నారు. పార్టీ అరకులోయ నియోజకవర్గం నాయకులు శెట్టి లక్ష్మణులు, వంతల నాగేశ్వరరావు, భూర్జ లక్ష్మి, కిల్లో శ్యాం, బాబురావు, శ్రీనివాసరావు, కె అప్పారావు, పొద్దు అమ్మన్న, సుబ్బారావు, రమేష్, నాగరాజు, స్వామి, సాయిరాం, బి బి లక్ష్మి, కళావతి, నీరజ, తదితరులు పాల్గొన్నారు.

## రవిరెడ్డి కుమార్తె పెళ్లికి సీఎంకి పిలుపు

**విశాఖసిటీ, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి గుడిమెట్ల రవిరెడ్డి తమ కుమార్తె వివాహాపెండ్లి కి రావాలని పిలుపు చేశారు. శుక్రవారం ఈ మేరకు ఆయన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ని కలసి ఈ నెల 20 వ తేదీన జరిగే కుమార్తె వివాహానికి హాజరు కావసినదిగా కోరుతూ పెండ్లి కార్డును జగన్‌కు అందజేశారు.


ఇండియన్ బ్యాంక్ — సరస్వతీ పార్క్ శాఖ
డి.నెం.30-15-176, సరస్వతీ పార్క్ జంక్షన్, దాబా గార్డెన్స్, విశాఖపట్నం. ఫోన్: 0891-2567933

**బంగారు నగల వేలము నోటీసు**

ఈ దిగువ ఉదహరించిన వ్యక్తులు బంగారు నగల హామీపై మా బ్యాంకు శాలాక దిగువ దాఖలా నందు అప్పు తీసుకుని బ్యాంకు నిబంధనల ప్రకారం అప్పు తీర్చనందున, వారి బకాయి చెల్లించి వారి యొక్క నగలు విడిపించుకోవలసిందిగా కోరుచూ నోటీసు ద్వారా తెలియజేసినప్పటికీని వారు ప్రతిస్పందించనందున, సదరు బంగారు నగలు **ది.27-12-2023, బుధవారం సాయంత్రం గం॥ 4-00 లకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు **ది.27-12-2023 మధ్యాహ్నం 3 గం॥లలోపు రూ.10,000/-లు** ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయిలు రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చుల కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

| క్రమ సంఖ్య | ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | నిలువు తూకం మొత్తం గ్రాములలో |
|---|---|---|---|
| 1. | 7041039053 | ముదునూరి సత్యనారాయణ రాజు, ఫ్లాట్ నెం.301, 2వ ఫ్లోర్, సాయిశ్రీ నిలయం, ఎన్‌జిఓస్ కాలనీ, శాంతిపురం, అక్కయపాలెం, విశాఖపట్నం. | 119.700 |

ప్రదేశం : సరస్వతీ పార్క్
తేది : 15-12-2023
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, సరస్వతీ పార్క్ శాఖ



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
గవరపాలెం బ్రాంచ్, అనకాపల్లి (కోడ్ - 11112), అనకాపల్లి జిల్లా

**సంక్షిప్త డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీతల పేరు మరియు చిరునామా: 1. శ్రీమతి దేబిస్మిత దాస్, లేటు మానస్ కుమార్ పట్నాయక్ గారి భార్య మరియు చట్టరీత్యా వారసురాలు, బారో తిహిది, బారో పోస్ట్ ఆఫీస్, భద్రక్, ఒరిస్సా - 756130. 2. శ్రీ వెంకట రమణ పట్నాయక్, లేటు మానస్ కుమార్ పట్నాయక్ గారి తండ్రి మరియు చట్టరీత్యావారసులు, ఫ్లాట్ నెం.53, శ్రీ శ్రీనివాసం అపార్ట్‌మెంట్, సైమన్ నగర్, రోహిత్ జీమింటి ఎస్సార్ పెట్రోల్ బంక్ దగ్గర, కూర్మన్నపాలెం, విశాఖపట్నం - 530046. 3. శ్రీమతి సుసుమ పట్నాయక్, లేటు మానస్ కుమార్ పట్నాయక్ గారి తల్లి మరియు చట్టరీత్యా వారసురాలు, ఫ్లాట్ నెం.4, 1వ ఫ్లోర్, వెంకట సాయి నివాస్, దువ్వాడ గ్రామం, గాజువాక మండలం, విశాఖపట్నం - 530046. 4. శ్రీమతి దేబిస్మిత దాస్, లేటు మానస్ కుమార్ పట్నాయక్, తండ్రి : వెంకట రమణ పట్నాయక్, గారి భార్య మరియు చట్టరీత్యా వారసురాలు, పర్చేస్ ఆఫీసర్, కోరే ఆర్గానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నెం.35, రోడ్డు నెం.1, జె.ఎన్. ఫార్మాసిటీ, ఐఒసి గ్యాస్ కంపెనీ దగ్గర, పరవాడ, విశాఖపట్నం - 531021. 5. శ్రీమతి దేబిస్మిత దాస్, లేటు మానస్ కుమార్ పట్నాయక్ గారి భార్య మరియు చట్టరీత్యా వారసురాలు, డి.నెం.1-46/3, సెక్టార్-2, దువ్వాడ గ్రామం, గాజువాక మండలం, విశాఖపట్నం - 530046. 6. శ్రీ వెంకట రమణ పట్నాయక్, లేటు మానస్ కుమార్ పట్నాయక్ గారి తండ్రి మరియు చట్టరీత్యా వారసులు, డి.నెం.1-46/3, సెక్టార్-2, దువ్వాడ గ్రామం, గాజువాక మండలం, విశాఖపట్నం - 530046. 7. శ్రీమతి సుసుమ పట్నాయక్, లేటు మానస్ కుమార్ పట్నాయక్ గారి తల్లి మరియు చట్టరీత్యా వారసురాలు, డి.నెం.1-46/3, సెక్టార్-2, దువ్వాడ గ్రామం, గాజువాక మండలం, విశాఖపట్నం - 530046. 8. శ్రీమతి దేబిస్మిత దాస్, లేటు మానస్ కుమార్ పట్నాయక్ గారి భార్య మరియు చట్టరీత్యా వారసురాలు, ఫ్లాట్ నెం.4, 1వ ఫ్లోర్, వెంకట సాయి నివాస్, దువ్వాడ గ్రామం, గాజువాక మండలం, విశాఖపట్నం - 530046. 9. శ్రీ వెంకట రమణ పట్నాయక్, లేటు మానస్ కుమార్ పట్నాయక్ గారి తండ్రి మరియు చట్టరీత్యా వారసులు, ఫ్లాట్ నెం.4, 1వ ఫ్లోర్, వెంకట సాయి నివాస్, దువ్వాడ గ్రామం, గాజువాక మండలం, విశాఖపట్నం - 530046.
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: HL - 40474353695; Suraksha - 40585508735
III) చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.27-11-2023 నాటికి రూ.15,94,906/- (అక్షరాల పదిహేను లక్షల తొంభై నాలుగు వేల తొమ్మిది వందల ఆరు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు మొదలైనవి.
IV) డిమాండ్ నోటీసు తేది : 28-11-2023, ఎన్‌పిఏ తేది: 27-11-2023
V) ఆస్తి వివరములు: విశాఖపట్నం, జివిఎంసి పరిధిలో, సబ్బవరం ఎస్ఆర్ఓ, గాజువాక మండలం, దువ్వాడ గ్రామం వద్ద ఎస్.నెం.28/1, పట్టా నెం.215, ఫ్లాట్ నెం.4 పడమర భాగంలో 145.12 చ॥గ॥ల మొత్తంలో సగం 72.56 చ॥గ॥లు లేదా 60.66 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు ½ వాటాతో వెంకట సాయి నివాస్ మొదటి అంతస్తు నందు మొత్తం 1300 చ॥అ॥లు మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 650 చ॥అ॥లతో గల ఆస్తి పార్టీషన్ డీడ్ నెం.5851/2021, తేది.09.08.2021 ప్రకారం లేటు మానస్ కుమార్ పట్నాయక్, తండ్రి : వెంకట రమణ పట్నాయక్ గారి పేరున కలదు. స్థలం హద్దులు : తూర్పు : నందివెలుగు అనిల్ కుమార్ గారికి చెందిన ప్లాట్ నెం.4లోని మిగిలిన స్థలం, దక్షిణం : 20 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : శ్రీ అమృత లింగేశ్వర నిలయం యొక్క గ్రూప్ హౌస్, ఉత్తరం : కర్రి విశ్వనాథం గారు వెన్నెల లక్ష్మీ కుమారి గారికి అమ్మిన ఖాళీ స్థలం. మొత్తం మొదటి అంతస్తుకు హద్దులు : తూర్పు : నందివెలుగు అనిల్ కుమార్ గారికి ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశం, దక్షిణం : ప్రవేశం మరియు మెట్లు, పడమర : శ్రీ అమృత లింగేశ్వర నిలయంకు ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశం, ఉత్తరం : లిఫ్ట్ మరియు బాల్కనీ.

పైన చెప్పబడిన ఋణగ్రహీత'లు/హామీదారు'లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవరపాలెం బ్రాంచ్, అనకాపల్లి (11112), అనకాపల్లి జిల్లా వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనల ననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసు తిరిగి వచ్చినందున / ఋణగ్రహీత సంతకములు సరిగా లేనందున పత్రికా ముఖముగా మీకు మరల ఈ నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీతలు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 15-12-2023
ప్రదేశం : అనకాపల్లి
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవరపాలెం బ్రాంచ్


# గవర కులస్తులను బిసి డి నుంచి బిసి ఏలోకి చేర్చాలి

**జగదాంబ, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



టిడిపి జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ఉవగళం పాదయాత్రలో భాగంగా యలమంచిలిలో జరిగిన గవర బిసి సదస్సుకు విశాఖ టిడిపి పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్‌చక్రవర్తి, 33వ వార్డక్లస్టర్ ఇన్చఆర్జ్ టిడిపి రాష్ట్ర బిసి గవర సామాజిక వర్గం సాధికారిక సమితి సభ్యురాలు తిరులదేవిచక్రవర్తి పాల్గొని లోకేష్ యువగళం పాదయాత్ర 3060 కిలోమీటర్ల మైలురాయిని దాటినసందర్భంగా శభాకాంక్షలు తెఇయచేస్తుగతంలో ఎపి ఇసి కమిసన్ చైర్మన్‌జస్టిస్ కెఎల మంజునాథం 2016లోవిశాఖపట్నంలో ఉన్న జిల్లాపిసత్ గెస్ట్‌హౌస్‌లో విశాఖ పార్లమెంటు పరిధిలో ఉన్న గవర కులసంఘ పెద్దలు, నేను కలిసి బిసిడిఓ ఉన్న మమ్మల్ని బిసిఎలో చేర్చాలని మెమోరాండం అందచేసామన్నారు. ఇపపటివరకు మా కులం గురించి ఆయన ఇచ్చిన నివేదికను ఏ ప్రభుత్వం పరిశీలనలోనికి తీసుకోలేదని, ఇప్పటికైనా 2024లో మన ప్రభుత్వం వచ్చిన తర్వాత గవరకులస్తులను బిసి డి నుంచి బిసి ఎలోకిచేర్చాలని విజ్ఞాపన పత్రం ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం కక్షపూరితంగా చంద్రబాబునాయుడిని జైల్లో పెట్టినప్పటి నుంచి నేటి వరకు తాము చేసిన నిరసన కార్యక్రమాల ఫోటోలు, వివిధ దినపత్రికల్లో వచ్చి వార్తా విశేషాలను తెలిపారు. ఈ సందర్భంగా నారాలోకేష్ మాట్లాడుతూ గవర కులస్తులను బిసిడి నుంచి బిసి ఎలోనికి తీసుకొచ్చేలాగా కృషి చేస్తానని హామి ఇచ్చి పార్టీ తరుపున చేసు న్న కార్యక్రమాలను బట్టి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో తమాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దాసు వర్పసాద్, సింగంపల్లి మాధవి, పొట్నూరు మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాస్టర్స్ అసోసియేషన్ క్రిస్మస్ వేడుకలు



**జగదాంబ, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

ఉంగుటూరు మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యానంద్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌చైర్మన్ డా. బొల్లవరపు జాన్‌వెస్లీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రా ష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్రంలో కులాలకు, మతాలకు అతీతంగా ప్రజలకు సేవచేస్తున్న విషయాన్ని అందరికి తెలియచేసారు. క్రైస్తవులకు ఎక్కడా ఇవ్వని విధంగా పాస్టర్లకు గౌరవ వేతనంను ఇవ్వడం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి క్రైస్తవులపట్ల ఉన్న గౌరవం, అభిమానంను తెలుస్తుందన్నారు. ఈ సందర్భంగా ముందుగా జాన్‌వెస్లీని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు శాలువతో సత్కరించారు. అనంతరం క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి అందరికి పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో అన్ని భాషలవారు జరుపుకొనే పండుగ క్రిస్మస్‌గా తన అభిప్రాయాన్ని తెలియచేసారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు జననంను వివరించారు. యేసు చెప్పిన నిన్ను వలే నీ పొరుగువారిని ప్రేమించమనిచెప్పిన ఆయన చెప్పిన మాటలుఈ ప్రపంచాన్ని ప్రభావితంచేసాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ క్రైస్తవ్యం అంటేనే లోకానికి ఎదురీత అని, క్రైస్తవులు లోకానికి మార్గదర్శకులుగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో సంఘ కాపరులకు నూతన వస్త్రాలు మహుమతిగా అందచేసారు. ఉత్తరాంధ్ర పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు కార్యవర్గ సభ్యులు, అధిక సంఖ్యలో క్రైస్తవ మత పెద్దలు క్రైస్తవ కుటుంబాలు పాల్గొన్నారు.

## ఆగ్నేయాసియా మార్కెట్లోకి ప్రవేశించిన అపర్ణ ఎంటర్‌ప్రైజెస్

**జగదాంబ, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నిర్మాణ సామగ్రితయారీతదారు అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ దాని యుపివిసి డోర్స్, విండోస్‌బ్రాండ్ ఒకోటెక్‌తో వ్యూహాత్మకంగా ఆగ్నేయాసియా మార్కెట్లోకి ప్రవేశించింది. ఉత్తర భారత మార్కెట్, భూటాన్‌లోకి ప్రవేశించింది. అనంతరం వియత్నాం, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్‌లోకి ప్రవేశించటంతో భవిష్యత్‌లో ఒకోటెక్ యొక్క మొత్తం ఆదాయానికి 20 శాతం సహకరించవ్చు. ప్రపంచస్తాయిలో యుపివిసితలుపులు, కిటికీల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చాలనే ఒక వ్యూ హాత్మక లక్ష్యంతో ఈ విభిన్న మార్కెట్లోలోకి కంపెనీ ప్రవేశించింది. యుపివిసి విభాగం విస్తరణను సులభతరం చేయడానికి ,అపర్ణ ఎంటర్‌ప్రైజెస 50కోట్లరూపాయలను కేటాయించింది. ఒకోటెక్ యొక్క వ్యూహాత్మక అంతర్జాతీయ విర్తరనపై సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్నరెడ్డి, యుపివిసి డివిజన్ ప్రెసిడెంట్ , సిఇఒ మహేష్ చౌదరి విస్తరణ వివరాలు వెల్లడించారు.

## అగనంపూడి రైతు బజారుకి కేటాయించిన స్థలం పరిశీలన

**అగనంపూడి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

అగనంపూడి రైతు బజార్ నిర్మాణానికి సన్నాహాలు చేయడానికి స్థలం పరిశీలనకు కె మన్మధరావు హార్టికల్చర్, అగ్రికల్చర్‌ల అధికారులు సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ రాష్ట్రానికే ఆదర్శంగా అగనంపూడి రైతు బజార్ జాతీయ రహదారి పక్కన రైతులకి అందుబాటులో అత్యధిక జనాభాకి అందుబాటులో అగనంపూడికి నడిబొడ్డున రైతు బజారు జాతీయ రహదారి పక్కన రైతులకి అందుబాటులో అగనంపూడి నడిబొడ్డున రైతు బజారు ఏర్పాటు అవుతుందని కోల్డ్ స్టోరేజ్ చేసుకొవచ్చని స్థానిక పుర ప్రజలకు ఇది శుభ పరిణామం అని అన్నారు. రాష్ట్ర బ్రమ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జేసీయస్ జిల్లా కోఆర్డినేటర్ గున్నంటి పూర్ణనందా శర్మ మాట్లాడుతూ రైతు బజారు అగనంపూడి పురప్రజలు చిరకాల వాంఛ అని అత్యదిక జనాభా ఉన్నా ఈ ప్రాంతంలో బుధవారం సంత ఒక్క రోజే ఉండటం వల్లనా చాలా ఇబ్బందులు కి గురి అవుతున్నారని ఈ ప్రాంతంలో రైతు బజారు ఏర్పాటు చేయ్యాలని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ఆయన సిపార్ మేరకు నేను కలెక్టర్ రెవెన్యూ అధికారులను సమన్వయం చేసుకొని అగనంపూడి పుర ప్రజల ఆకాంక్షలు మేరకు రైతు బజారు ఏర్పాటు కు ఒక రూపకల్పన వచ్చిందని కావున త్వరతగతిగా రైతు బజారు నిర్మాణానికి తగు చర్యలును తీసుకోవాలని అధికారులను కొరడం జరిగింది. ఈకార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి స్వాతి గాజువాక మండల అగ్రికల్చర్ అధికారి సి రమా పద్మలత, ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, హార్టికల్చర్ సూపరెంటెంట్ మల్లేశ్వరరావు, విస్తరణ అధికారి పి. త్రినాథ్, అగనంపూడి సొసైటీ కార్యదర్శి విందల కార్యదర్శి యలమంచిలి అప్పారావు, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు పట్టా రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## ఫణిభూషణ్‌కు గానంలో ద్వితీయస్థానం

**జగదాంబ, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

ఇటీవల పరదీప్‌పోర్టులో జరిగిన ఆలిండియా మేజర్‌పోర్టు కల్చరల్ మీట్‌లో సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగి బంకపల్లి ఫణిభూషణ్ పాల్గొని అరుదైన స్తానం పొందారు. పది మేజర్‌పోర్ట్సు పాల్గొన్న సాంస్కృతిక పోటీల్లో శాస్త్రీయ సంగీతంలోను, లలిత సంగీతంలోను ద్వితీయస్థానాలు కైవవం చేసుకున్నారు. కాగా సిఎంఇ విభాగ ఉద్యోగి ఎం.చంద్రరావుకు నాటక రంగ విభాగంలో ఉత్తమ సపోర్టింగ్ ఆర్టిస్ట్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా విశాఖ పోర్టు డిప్యూటీ చైర్మన్‌దుర్గేష్ కుమార్ శుక్రవారం ఫణిభూషణ్, చంద్రరావులను అభినందించారు. కార్యక్రమంలో పోర్టుకార్యదర్శి వేణుగోపాలరావు, పోర్టు సాగరిక కార్యదర్శిధర్మారావు పాల్గొన్నారు.

## తిరిగి వచ్చిన సోచ్‌రెడ్ డాట్ సేల్

**జగదాంబ, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

మునుపెన్నడూ లేనంత మెరుగ్గా సోచ్‌రెడ్ డాట్ సేల్ తిరిగి వచ్చింది. వివిధ రకాల ఎత్నిక్ వేర్‌లుక్‌లను ఏభై శాతం తగ్గింపుతో అందిస్తుంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ రెడ్‌డాట్‌సేల్ నుండి చీరలు, సల్వార్ సూల్లు, కుర్తాలు, కుర్తాసెట్‌లు, డ్రెస్‌మెటీరియల్‌లు, ట్యూనిక్స్, కఫ్తాన్‌లతో సహా మీకు ఇష్టమై అని సోచ్‌లుక్‌లను ఎంపిక చేసుకోవడా నికి సిద్దంగా ఉండండి. భారతదేశపు ప్రముఖ ఈవెనింగ్, అకేషన్ వేర్‌బ్రాండ్ అయిన సోచ్, మిలియన్లకొద్ది తమ విశ్వసనీయ కస్టమర్లకు ఎత్నిక్ కలెక్షన్‌కు సంబంధించి సాటిలేని డీల్‌లను పొందే అవకాశంతో ద్వైవార్షిక విక్రయాన్ని ప్రకటించింది. ఇది వివాహానికి చీరఅయినా, మీ ఈవెనింగ్ సోయిరీకి స్టైలిష్ సల్వార్ సూట్ అయినా లేదా మీ శీతాకాలపు వార్డ్‌లోబ్‌లో గ్లామర్‌ను నింపేందుకు అధునాతన కుర్తాయినా, ప్రతి ప్రత్యేక సందర్భం కోసం రూపిందించిన అద్భుతమైన ఎంసెట్‌ల శ్రేణిని ఇక్కడ కనుగొనవచ్చు. విస్త్రత శ్రేణిలో ఏభై శాతం వరకు తగ్గింపును అందిస్తుంది. 749 నుండిఎంపికల శ్రేణిని అందచేస్తుంది.

## దస్తా వేజు లేఖలులో ఒకరోజు పెన్‌డౌన్

**నక్కపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త**

నక్కపల్లి సబ్‌రిజిస్టార్ కార్యాలయం పరిధిలో దస్థావేజు లేఖలులో ఒకరోజు పెన్‌డౌన్‌కార్యక్రమాన్ని తలపెట్టినట్లు గౌరవఅధ్యక్షులు కొంగరచిన్నకృష్ణమూర్తి, అధ్యక్షుడు జాతారాం మురళీకృష్ణ తెలియచేసారు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన కార్డుప్రెమ్ 2.0 విధానంవల్ల రిజిష్ట్రేషన్ చేసేందుకు కలిగే ఇబ్బందులకు నిరసనగా రాష్ట్ర న్యాయకత్వం విజయవాడలోని 16వతేదీ శనివారం ధర్నాచౌక్ వద్ద తెలియచేసి ఒకరోజు నిరసన కార్యక్రమానికి మద్దతుగా అన్ని సబ్‌రిజిష్టర్ కార్యాలయాలలోనూ పెన్‌డౌన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియచేసారు. క్రయవిక్రయదారులు సహకరించాలని విజ్ఞప్తిచేసారు. 16వతేదీన లేఖర్లు కార్యాలయాలు తెరవవని సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రమణ, డిఎంపి కుమార్, వైఎస్‌బాబు, బత్తులశ్రీను, నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## 20 నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె



**కశింకోట, డిసెంబరు 15 ప్రభాతవార్త**

ఈ నెల 20 నుండి సమ్మెబాట పడతామని సమగ్ర శిక్ష ఉద్యోగులు మండల విద్యాశాఖ అధికారులకు సమ్మె నోటీసు శుక్రవారం కశింకోట ఎంఈఓ 2కి అందించారు తమ సమస్యలు పరిష్కారం కోరుతూ మరియు తమ ఉద్యోగాలకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు సమ్మె నోటీసు ఎంఈఓ 2కే ఎస్.ఎన్ మూర్తికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీలు సత్తిబాబు, లక్ష్మణ, రామలక్ష్మి, ఝున్సీ, ఎం.ఐ.ఎస్ కోఆర్డినేటర్ తట్టా కృష్ణ, డాటా ఆపరేటర్ రవి పాల్గొన్నారు.

## జిజిఎంపి పనుల నిధుల కోసం అభ్యర్థన..!

- కలెక్టర్‌ను కలిసిన మండల సర్పంచ్‌ల ఫోరం



**కొయ్యూరు, డిసెంబర్15, ప్రభాతవార్త**

పంచాయితీల్లో చేపట్టిన జిజిఎంపిపనులకు సంభంధించి బిల్లులులేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నిధులను విడుదలచేసి ఆదుకోవాలని జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్‌ను మండల సర్పంచ్‌లఫోరం అభ్యర్థించింది. శుక్రవారం పాడేరుఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి నేతృత్వంలో జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిసిన మండలసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేగటి ముసిలినాయుడు (కొండగోకిరి), సర్పంచ్‌లు దడాలరమేష్ (యు.చీడిపాలెం), నత్తూరు సోమన్నదొర (చీడిపాలెం), రీమెలశ్రీను (కినపర్తి), సుర్లచంద్రరావు (అంతాడ), పొట్టికశ్రీను (బకులూరు), ఉపసర్పంచ్ కాళ్లవనంబాబు (కంఠారం) తదితరులు ఈమేరకు అభ్యర్థించారు. అయితే తమ అభ్యర్థనపై జిల్లాకలెక్టర్ సానుకూలంగా స్పందించినట్టు, జిజిఎంపి నిధుల విడుదలకు అంగీకరించినట్టు సర్పంచ్‌లఫోరం ఒకప్రకటనలో తెలియజేసింది.


వార్త CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, ALAVALLI VENKATA RAJU S/O Alavilli Shankar Tataji R/O 14-4-20 Kottapeta Gowda Street, Park Gate Junction, Vizianagaram changing my name from Alavalli Venkata Raju to Alavilli Venkata Raju S/O Alavilli Shankar Tataji henceforth being called as ALAVILLI VENKATA RAJU for all purposes. (Ro.No.40551)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకుసూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సబ్బవరం బ్రాంచి, బ్రాంచి కోడ్ (04816), విశాఖపట్నం జిల్లా

**సంక్షిప్త డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా : 1) శ్రీమతి అప్పలబాతుల అనుష, తండ్రి : ఆచారి, డి.నెం.14-1-15/34, నౌరోజ్ రోడ్డు, గ్రాండ్ బే హోటల్ దగ్గర, మహారాణిపేట, విశాఖపట్నం-530002, 2) శ్రీమతి అప్పలబాతుల అనుష, ఫ్లాట్ నెం.102, చోడపల్లి గ్రామం, చోడపల్లి పంచాయితీ పరిధి, అచ్యుతాపురం మండలం, విశాఖపట్నం జిల్లా.
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: హోమ్ లోన్ అకౌంట్ నెం.41086325082, సురక్ష లోన్ అకౌంట్ నెం.41088450930.
III) చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.29-11-2023 నాటికి రూ.5,86,630/- (అక్షరాల ఐదు లక్షల ఎనభై ఆరు వేల ఆరు వందల ముప్పై రూపాయలు మాత్రమే) + తేది.30-11-2023 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలైనవి.
IV) డిమాండ్ నోటీసు తేది : 06-12-2023, ఎన్‌పిఏ తేది : 29-11-2023
V) ఆస్తి వివరములు : విశాఖపట్నం జిల్లా, అచ్యుతాపురం మండలం, చోడపల్లి పంచాయితీ పరిధి, చోడపల్లి గ్రామం, ఆర్.ఎస్.నెం.266/15, 266/19, ప్లాటు నెం.373, ఎల్.పి.నెం.3/2010, సవరించబడిన ఎల్.పి.నెం.2/2018లో 160 చ॥గ॥లు లేదా 133.77 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 39.71 చ॥గ॥లు లేదా 33.20 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా విస్తీర్ణంతో "ఆర్ ఆర్ విహార్" క్రింద అంతస్తు నందు 1060 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో మరియు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.102 శ్రీమతి అప్పలబత్తుల అనుష గారికి చెందినది (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.3305/2022, తేది.02-07-2022 ప్రకారం). హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు సెట్ బ్యాక్ స్పేస్, ఉత్తరం : కామన్ కారిడార్.

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు / హామీదార్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సబ్బవరం బ్రాంచి ( కోడ్ - 04816), విశాఖపట్నం జిల్లా వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణములకు పైన పేర్కొన్న ఆస్తులను హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమనిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించిన డిమాండు నోటీసులు తిరిగి వచ్చినందున / తిరుగు రశీదులపై ఋణగ్రహీతలు/హామీదారులు/లీగల్ వారసుల సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీతలు/హామీదారులు/లీగల్ వారసులు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిలను రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 15-12-2023
ప్రదేశం : సబ్బవరం
అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda — బ్యాంక్ ఆఫ్ బరోడా
సీతమ్మధార బ్రాంచ్
డోర్ నెం.50-53-11/8, రవి ప్లాజా, సీతమ్మధార, విశాఖపట్నం, ఆం.ప్ర-530013.
ఫోన్ : 0891-2552472, 2726035. ఇ-మెయిల్ : savsee@bankofbaroda.com

**ఋణగ్రహీత కొరకు నోటీసు**

(SARFAESI ACT, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (2) క్రింద)

ఋణగ్రహీత : మెస్సర్స్ సంతోషి ఇంజనీరింగ్ యొక్క పార్టనర్స్ : 1) శ్రీ బొక్కా వెంకట లక్ష్మీ నరసింహా రావు, తండ్రి. బొక్కా కృష్ణా రావు, 2) శ్రీమతి బొక్కా వరలక్ష్మీ, భర్త. శ్రీ బొక్కా వెంకట లక్ష్మీ నరసింహా రావు, జయంతి ఎన్‌క్లేవ్, ఆరిలోవ రోడ్డు, సంజయ్ గాంధీ కాలనీ, హనుమంతవాక, విశాఖపట్నం-530040.

విషయము : మా బ్యాంక్ ఆఫ్ బరోడా, సీతమ్మధార బ్రాంచ్, విశాఖపట్నం నుండి మంజూరు చేయబడిన 1) వర్కింగ్ క్యాపిటల్ ఓవర్ డ్రాఫ్ట్ ఖాతా నెం.27470400002330, పరిధి : రూ.64,00,000/-, 2) బ్యాంక్ గ్యారంటీ, పరిధి : రూ.35,00,000/-, 3) BGECLS ఖాతా నెం.27470600007988, పరిధి : రూ.10,00,000/-

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-3 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా తేది.10.11.2023 న మీకు తిరుగు రశీదులతో కూడిన డిమాండ్ నోటీసు మీచే పొందుపరచబడిన చిరునామాకు జారీచేయడమైనది. మీరు చిరునామాలో లేనందున తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు వచ్చినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ తేది.30.10.2023 నుండి నిరర్ధక ఆస్తిగా (ఎన్.పి.ఎ) పరిగణించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తము రూ.83,46,351.21 పై (అక్షరాల ఎనభై మూడు లక్షల నలభై ఆరు వేల మూడు వందల యాభై ఒక్క వేల ఇరవై ఒక్క పైసలు మాత్రమే) + తేది.01.10.2023 నుండి వసూలు కాని తిరిగి వచ్చిన వడ్డీ & వర్తించని వడ్డీ + ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకము, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1 : విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కణితి గ్రామంలోని పట్టి నెం.99, సర్వే నెం.46/బి, రీ-సర్వే నెం.298/3 మరియు 298/4 ప్రకారం మొత్తం విస్తీర్ణం 779.975 చ॥గ॥లు లేదా 652.16 చ॥మీ॥లులోని 311.99 చ॥గ॥లు లేదా 260.863 చ॥మీ॥లు విస్తీర్ణం నందు అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న 39.400 చ॥గ॥లు లేదా 32.94 చ॥మీ॥లులోని "కెసి లీలా కృష్ణ రెసిడెన్సీ" నందు 1071.54 చ॥అ॥లు (ప్రతిపాదిత కామన్ ఏరియాలతో గల ప్లింత్ ఏరియా 857.23 చ॥అ॥లు) విస్తీర్ణంలోని మొదటి అంతస్తు నందు ఫ్లాట్ నెం.103 తో కలదు మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ గల శ్రీ బివిఎల్ నరసింహా రావు గారికి చెందినది. హద్దులు : తూర్పు : శ్రీ ఇందల సింహాచలం మరియు శ్రీ ఎమ్‌వి రత్నం గార్ల ఆస్తి, దక్షిణం : శ్రీ ఎమ్‌వి రత్నం గారి ఆస్తి, పడమర : స్టీల్ ప్లాంట్ అప్రోచ్ రోడ్డు, ఉత్తరం : శ్రీ నాగుబిల్లి పైడితల్లి గారి ఆస్తి. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.103 యొక్క హద్దులు : తూర్పు : మెట్లు మరియు కామన్ కారిడార్, దక్షిణం : సెట్‌బ్యాక్ ఓపెన్ స్పేస్, పడమర : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, ఉత్తరం : ఫ్లాట్ నెం.104 తరువాత ఓపెన్ స్పేస్.

ఆస్తి నెం.2 : విశాఖపట్నం జిల్లా, యలమంచిలి యొక్క రిజిస్ట్రేషన్ సబ్-జిల్లాలోని అచ్యుతాపురం మండలం, వెదురువాడ గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.27/పి ప్రకారం వైడ్ ఎల్.పి.నెం.25/2005/వి డిటిసిపి, హైదరాబాద్ ద్వారా ఆమోదం పొందిన లే-అవుట్‌లోని "సాయి ప్రియ గార్డెన్స్-II" నందు ప్లాట్ నెం.57 వద్ద గల 200 చ॥గ॥లు లేదా 167 చ॥మీ॥లు విస్తీర్ణంలోని స్థలం. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.58, దక్షిణం : ప్లాట్ నెం.76, పడమర : ప్లాట్ నెం.56, ఉత్తరం : 33 అ॥ల వెడల్పు రోడ్డు.

ఆస్తి నెం.3 : విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం యొక్క రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, కాపులుప్పాడ గ్రామం యొక్క సర్వే నెం.312/భాగం లోని కాపులుప్పాడ కేటగిరి నందు 87.22 చ॥గ॥లు లేదా 72.96 చ॥మీ॥లు లేదా 785 చ॥అ॥లులోని ప్లింత్ ఏరియా 785 చ॥అ॥లుతో గల 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం.LIG-II-209 తో కలదు. హద్దులు : తూర్పు : కామన్ ఓపెన్ స్పేస్, దక్షిణం : కామన్ కారిడార్ / ఫ్లాట్ నెం.206, పడమర : కామన్ కారిడార్ / ఫ్లాట్ నెం.208, ఉత్తరం : ఫ్లాట్ నెం.201 & 209 యొక్క సాధారణ గోడ / కామన్ ఓపెన్ స్పేస్. బ్లాక్ హద్దులు : తూర్పు : 40'-0" ఇప్పటికే ఉన్న వెడల్పు రోడ్డు, దక్షిణం : 33'-0" ఇప్పటికే ఉన్న వెడల్పు రోడ్డు, పడమర : బ్లాక్-సి, ఉత్తరం : బ్లాక్-ఎ.

ఆస్తి నెం.4 : గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌లోని గోపాలపట్నం యొక్క రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, అడవివరం గ్రామం యొక్క సర్వే నెం.275/భాగం ప్రకారం చినగదిలి మండలం యొక్క సంజయ్ గాంధీ కాలనీ ఏరియా వద్ద గల మొత్తం 392.57 చ॥గ॥లు లేదా 328.23 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో గల 33 చ॥గ॥లు లేదా 27.59 చ॥మీ॥లు విస్తీర్ణం గల భూమి నందు "జయంత్ ఎన్‌క్లేవ్" యొక్క రెండవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 965 చ॥అ॥లుతో గల (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి) ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-1 తో కలదు. హద్దులు : తూర్పు : భవనం, దక్షిణం : నడక దారి, పడమర : భవనం, ఉత్తరం : ముడసర్లోవ రోడ్డు. 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-1 యొక్క హద్దులు : తూర్పు : ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-2, దక్షిణం : ఓపెన్ స్పేస్, పడమర : ఓపెన్ స్పేస్, ఉత్తరం : కారిడార్ మరియు మెట్లు.

తేది : 15.12.2023
ప్రదేశం : విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

## ఆప్ట్రోనిక్స్ దేశ వ్యాప్తంగా 60 స్టోర్లతో యాపిల్ ప్రీమియం పునఃవిక్రేతగా అవతరణ

విశాఖపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఆప్ట్రోనిక్స్ భారతదేశ స్థానిక యాపిల్ నిపుణుడు యాపిల్ అతిపిన్న వయస్సుడైన వేగంగా అభివృద్ధి చెందుతున్నభాగస్వామి ఈ మోనోబ్రాండ్ భాగస్వామి దేశం అంతటా 60స్టోర్లతో అతిపెద్ద యాపిల్ భాగస్వామిగా అవతరించడంలో దాని ముఖ్యమైన మైలురాయిని జరుపుకుంటున్నారు. దాని రిటైల్ పాయముద్రను వేగవంతమైన విస్తరణతో పెంచుదోంది ఎఫ్వై 24 చివరి నాటికి దాని స్టార్ ఉనికిని 100కి రెట్టింపు చేయాలనే లక్ష్యంతో ఉంది బేగంపేటలో ఒకే స్టోర్‌తో ప్రారంభమైన ఆప్ట్రానిక్స్ యాపిల్ కు సంబంధించిన ఏదైనా భాగస్వామిగా దేశవ్యాప్తంగా ఎదుగుతోంది. ప్రసుతతం 20నగరాల్లో 60రిటైల్ స్టోర్లు 16 సర్వీస్ సెంటర్లు ఉన్నాయి. ఈ అతిపెద్ద ఆపిల్ ప్రీమియం వారి మొదటి ఆపిల్ ప్రీమియం పార్టనర్ స్టోర్‌తో వారు తమ ఈ వ్యర్థాలను పారవేసేందుకు వినియోగదారులున ప్రోత్స హిస్తూ చెన్నై ఇ వేస్ట్ టవర్ ప్రారంభిస్తుంది ఫిట్‌నెస్, శ్రేయస్సు కు ప్రాధాన్యత ఇవ్వడానికి వ్యక్తులను ప్రోత్సహిస్తుంది. దేశవ్యాప్తంగా సిటీ మారథాన్‌లు సైక్లోథిన్‌లను నిర్వహించారు. విక్రయాల విచారణ కోసం ఆప్ట్రోనిక్స్ వెబ్‌సైట్ ను సందర్శించండి హెచ్‌టిటిపిఎస్://ఆప్ట్రోనిక్స్ ఇండియా.కమ్ ద్వారా ఓమ్మి ఛానెల్ షాపింగ్ అనుభవాన్ని కూడా అందిస్తారు. ప్రిమియం ఆపిల్ పునఃవిక్షేత ఆప్ట్రోనిక్స్ అనేది ప్రీమియం లైఫ్‌స్టైల్ ఫ్యాషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఉపసమితి ఇది మార్క్స్ కాల్విన్ క్లైన్ లూయిస్ ఫిలిప్ పీటర్ ఇంగ్లాండ్ రేబాన్, లక్నోటికా, ప్రాడా, ఫ్యాబిండియా జాకీ వంటి బ్రాండ్‌లను తీసుకురావడానికి ప్రసిద్ధి చెందింది. మ్యాంగో ఐకానిక్ , శాంసంగ్, రియల్‌మే, వివో, రిలయన్స్ వంటి హౌస్ ఆఫ్ పటౌడి కేఫ్ ఢిల్లీ హైట్స్ దేశానికి మనెన్నో

## 23 లక్షలకు పైగా స్టైళ్లలో ఉత్పత్తులను తీసుకొస్తున్న మింత్రా ఈరోస్ 19

విశాఖపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద ఫ్యాషన్ షాపింగ్ మహోత్సవాలలో ఒకటైన మింత్రా ఎండ్ ఆఫ్ రీజన్ సేల్ 19వ ఏడిషన్ వివాహాలు పార్టీలు హాలిడే సీజన్‌లో లక్షలాది మంది ఫ్యాషన్ ఫార్వర్ట్ షాపర్ లను ఆకర్షించేలా దేశంలో ప్రారంభమైంది. ఫ్యాషన్ , బ్యూటి జీవనశైలి 23లక్షలకుపైగా ఉత్పత్తులను కలిగి ఉన్న ఈ ఏడిషన్ అసమానమైన స్థాయిలో ఉన్నతమైన సాఫింగ్ అనుభవాన్ని అందిస్తుంది. తన వివాహ ఆఫర్‌లను పెంచింది. టాప్ డిజైనర్ బ్రాండ్‌ల నుంచి కలలు కనేలాంటి కలెక్షన్‌లు ఉన్నాయి. వివిధ రకాలలైయిన లెహంగాలు రెటీ టు వేర్ చీరలు లేయర్డ్ కోఆర్డ్‌లు తదితరాలున్నాయి. దుకాణ దారులు విస్తృతమైన యాక్సెస్ కోసం ఎదురుచూడవచ్చు అనూక్ బిబా, డబ్ల్యు వంటి బ్రాండ్‌లు కొస్కి సుతా వంటి డిజైనర్ లేబుళ్ల నుంచి మింత్రాలో వేర్ కేటగిరీలో 4.5లక్షల స్టైల్‌ల శ్రేణి ఇందులో ఉన్నాయి. మింత్రా గ్రోత్ ,రెవెన్యూ హెడ్ నేహా వాలి మాట్లాడుతూ మింత్రా ఎండ్ ఆఫ్ రీజన్ సేల్ శాశ్వతమైన ప్రజాదరణతో ఈరోస్ ప్రతి ఎడిషన్‌తో మా వినియోగదారులు తమ స్టైళ్లను మెరుగు పరుచుకుంటారని ఆసక్తిగా ఎందురుచేస్తున్నాము దేశంలో ట్రెండ్ ఫస్ట్ వినియోగదారులకు షాపింగ్ అనుభవాన్ని అందించింది. ఈవెంట్‌లో ఇండియన్ వేర్, బ్యూటి ట్రావెల్ ఫుట్‌వేర్ హోమ్ వెస్ట్రన్ వేర్, పార్టీతో ఆఫర్‌లు కస్టమర్ల షాపింగ్ అనుభవాన్ని మరో మెట్టు పైకి తీసుకువెళుతుంది అని ధీమా వ్యక్తం చేశారు.

## దేశంలో కొత్త శ్రేణి మల్టీ విటమిన్, ప్రొటీన్‌ల శ్రేణి విడుదల

### -బ్రాండ్ అంబాసిడర్‌గా నటి కాజుల్ అగర్వాల్

విశాఖపట్నం. డిసెంబర్ 15, ప్రభాతవార్త

మల్టీ విటమిన్ బ్రాండ్ సెంట్రమ్ భారతదేశంలో తన కొత్త శ్రేణి మల్టీ విటమిన్ , ప్రొటీన్ ల శ్రేణి ని విడుదల చేసేందుకు బ్రాండ్ అంబాసిడర్ గా నటి, ఎంటర్‌ప్యూనర్ కాజల్ అగర్వాల్‌ను ప్రకటించింది. నిజానికి 10మంది భారతీయులలో 8మంది మల్టీవిటమిన్ లోపంతో సమస్యలు ఎదుర్కొంటూ ఉండేందుకు అవకాశం ఉంది కాజల్‌తో కలిసి సెంట్రమ్ క్యాంపెయిన్ సమతుల్య ఆహారం ప్రాముఖ్యత ను పోషకాహార అంతరాలను భర్తీ చేసేందుకు ఆహారంతో పాటు మల్టీవిటమిన్‌లను చేర్చడాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది సెంట్రమ్ మద్దతుతో కాజుల్ తమ బహుళ పాత్రలను అంతరాయం లేకుండా నిర్వహించడాన్ని హైలెట్ చేస్తుంది. గమ్మీస్ ప్రజల విభిన్న అవసరాలను తీర్చేందుకు ప్రతిరోజూ వారి పూర్తి సామర్థ్యాన్ని అన్‌లాక్ చేసేందుకు ప్రత్యేకంగా సెంట్రమ్ అందుబాటులోకి తీసుకు వచ్చింది.ప్రతిరోజూ వారి పూర్తి సామర్థ్యాం ఆన్‌లాక్ చేసేందుకు ప్రత్యేకంగా సెంట్రమ్ అందుబాటులో కి తీసుకువచ్చింది. సెంట్రమ్ పురుషులు మహిళలు పిల్లలకు అందుబాటులో ఉంది. స్త్రీలు పురుషులు వేరియంట్ మొత్తం ఆరోగ్యానికి 24 ముఖ్యమైన విటమిన్లు ఖనిజాలు ,ప్లాంట్ ప్రోటీన్‌లను అందిస్తాయి కిడ్ వేరియంట్ 24ముఖ్యమైన విటమిన్లు, మినరల్స్, ప్రోబయోటిక్స్‌తో పాటు ప్లాంట్, పాల ఆధారిత ప్రొటీన్‌లను సంపూర్ణ వృద్ధికి అందిస్తుంది. అత్యంత వైద్యపరంగా అధ్యయనం చేయబడిన మల్టీవిట మిన్ బ్రాండ్‌గా ప్రజలు ఆరోగ్యవంతమైన బహుముఖ జీవితాలను గడపడం అప్రయత్నంగా చేయడమే సెంట్రమ్ లక్ష్య

## అంతర్జాతీయ సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం

విశాఖపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త



డా.కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సాహిత్యసంస్థ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో తాడేపల్లి గూడెంలో ఈనెల 16,17 రెండు రోజుల పాటూ నిర్వహించిన తలపెట్టిన కవి సమ్మేళనంకి సంబంధించిన పోస్టర్‌ను సిరిపురంలో సాహితే వేత్త డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ శుక్రవారం ఆవిష్కరించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష కోసం శ్రీ కళావేదిక చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. కవులకు ఆదరణ ఉంటే తెలుగు భాష సజీవంగా ఉంటుందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాల లోనూ విరివిగా సాహిత్య సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం మూలానా ఎందరో కళాకారులను ఆసంస్థ కొనియాడారు. శ్రీ కళావేదిక విశాఖ జిల్లా గౌరవ అధ్యక్షులు సత్తివాడ శ్రీకాంత్ ప్రముఖ సంఘ సేవకులు బాబయ్య ఇమంది నందకిషోర్ పాల్గొన్నారు.

## 350 గిరిజన కుటుంబాలకు రగ్గుల పంపిణీ



రాజవొమ్మంగి, ప్రభాతవార్త, డిసెంబరు 15,

అల్లూరి సీతారామరాజు రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చినరెల్లంగిపాడు, కొమరాపురం ప్రాంతాల్లో శుక్రవారం వనవాసీ కళ్యాణ్ ఆశ్రమ్ రాజమహేంద్రవరం నగరీయ కార్యకర్తలు పద్మావతి, చెరుకూరి రాధాకృష్ణలు 13 గ్రామాలకు చెందిన 350 గిరిజన కుటుంబాలకు రగ్గులను పంపిణీ చేసారు. రంపచోడవరం డివిజన్ ధర్మప్రచారక్ చలుమర్తి విశ్వనాథ్‌రెడ్డి ఆద్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో పద్మావతి, చెరుకూరి రాధాకృష్ణ,సమరసత డివిజన్ ధర్మప్రచారక్ చలుమర్తి విశ్వనాద్‌రెడ్డి,మండల కన్వీనర్ చోడి శివకృష్ణ, పాశం శేషగిరి (చలమయ్య), అర్చకులు రాంబాబు, కాకర శంకురమయ్య, కోసూరి పండబ్బాయి, చినరెల్లంగిపాడు, బడదనాంపల్లి,అమ్మిరేకుల కొత్తవీధి, కొమరాపురం, బోనంగిపాలెం, గొబ్బిలమదుగు, దోనెలపాలెం, చిన్నయ్యపాలెం, వాతంగి, ఒకుర్తి గ్రామాలకు చెందిన గిరిజనులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ నైపుణ్యంతో ప్రజలకు వైద్యసేవలు

### - జాతీయ సదస్సులో గీతం అధ్యక్షుడు ఎం. శ్రీభరత్



విశాఖపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి అవసరమైన అంతర్జాతీయ నైపుణ్యా లను భారతీయ వైద్యులు సాధించాలని గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ పిలుపునిచ్చారు. సొసైటీ ఫర్ హెల్త్ కేర్ సిమ్యులేషన్ ఆధ్వ ర్యంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) వైద్య కళాశాల మరియు జిఎస్‌ఎల్ వైద్య కళాశాల సంయుక్తంగా నిర్వహిస్తున్న ఐదవ జాతీయ సిమ్యులేషన్ సమావేశాలను శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. శాస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించడానికి మెడికల్ సిమ్యులేషన్ పరిజ్ఞానం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. వైద్యులు దీనిపై పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. గీతం వైద్య కళాశాల, ఆసుపత్రి ద్వారా నూతన వైద్య విధానాలపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశాలకు దేశం నలుమూల నుంచి 140మందికి పైగా వైద్యులు హాజరయ్యారు. సొసైటీ ఫర్ హెల్త్ కేర్ సిమ్యులేషన్ జాతీయ అధ్యక్షుడు ప్రముఖ శాస్త్ర చికిత్స నిపుణుడు డాక్టర్ ఎన్ శ్రీరామ చంద్రమూర్తి జిమ్‌సర్ ప్రొవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి గీతాంజలి జిఎస్‌ఎల్ వైద్య కళాశాల చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గనిన సందీప్ జిమ్‌సర్ డీన్ డాక్టర్ ఎస్ పి రావు డాక్టర్ ఆర్ రమణరావు, తదితరులు పాల్గొన్నారు. మెడికల్ సిమ్యులేషన్ నిపుణులు డాక్టర మహాలక్ష్మి, డాక్టర రితేజ్, డాక్టర్ ఎమ్ ఆనంద, డాక్టర్ గరిమెళ్ళ వీరభద్రం, హాజరై వైద్యులకు దిశ నిర్ధేశం చేశారు.

## వైవీ సుబ్బారెడ్డిని కలిసిన సత్తి మందారెడ్డి

ఆరిలోవ, డిసెంబర్ 15, ప్రభాతవార్త :



ఆరిలోవ సుందరయ్యనగర్‌కు చెందిన వైసీపీ సీనియర్ నాయకులు సత్తిమందారెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వైల్డ్ లైఫ్ వార్డెన్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వైఎస్సాఆర్‌సీపీ మూడు జిల్లాల ఇంచార్జ్ వైవీ సుబ్బారెడ్డి నివాసం వద్ద శుక్రవారం వైవీ సుబ్బారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను సాలువాతో మందారెడ్డిని సత్కరించి అభినందనలు తెలియజేశారు. పార్టీ అధిష్టానం తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చేందకు తనకు అన్ని విధాలుగా సహకరించాలని, సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.

## వెన్నుముఖ ఆరోగ్య సంరక్షణలో అపోలో వైద్యసేవలు



ఆరిలోవ, డిసెంబర్ 15, ప్రభాతవార్త

వెన్నెముక ఆరోగ్య సంరక్షణలో అద్భుతమైన పురోగతిని సూచిస్తూ ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీ మరియు మినిమల్లీ ఇన్వాసివ్ స్పైన్ సర్జరీని ఆరిలోవ అపోలో ఆసుపత్రిలో ప్రారంభిస్తున్నట్లు వైద్యనిపుణులు డాక్టర్ ఎమ్. సతీష్ తెలిపారు. ఈ మేరకు ఆరిలోవ అపోలో ఆసుప్రతిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యుబిఇ ఎండోస్కోపిక్ వెన్నెముక శస్త్ర చికిత్స వేగవంతంమైన రికవరీ, కండరాల నష్టం లేకపోవడం, అతితక్కువ రక్త నష్టం, కుట్టులేని పద్దతులు, కనిష్ట ఎముక తొలగింపు, తక్కువ సమయం ఆసుపత్రిలో ఉండడం వంటి అనేక ప్రయోజనాలున్నాయని తెలిపారు. ఈ నెల 17 ఆదివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత యుబిఇ ఎండోస్కోపిక్ వెన్నెముక శస్త్ర చికిత్స అవగాహన శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో ఎముకల వైద్య నిపుణులు ఎం. సతీష్, సతీష్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వ్యాపారులకు వ్యాపార అవకాశాలు విస్తరణ

ఆరిలోవ, డిసెంబర్ 15, ప్రభాతవార్త

మీషో ఇ-కామర్స్ లక్షలాది మంది చిన్న వ్యాపారులకు వ్యాపార అవకాశాలను విస్తరిస్తున్నాదని అక్టోబర్ -2023 నుంచి కేవలం రెండు నెలల కాలంలో సుమారు 25వేల మంది నాన్ -జిఎస్‌టి విక్రేతలను చేర్చుకోవటం జరిగినదని మీడియా ప్రతినిధి తెలిపారు. జిఎస్‌టి కౌన్సిల్ వారు రూ.40 లక్షల వరకు టర్నోవర్ కలిగిన నాన్-జి ఎస్ టీ వ్యాపారులను ఇ-కామర్స్ వేదికలకు అనుమతించిన ప్రకటన వలన ఈ స్పందన రావటం సంభవించినదన్నారు. ఈ చర్య కారణంగా లక్షలాది మంది కొత్త వ్యాపారులు తలుపులు తెరచి డిజిటల్ వ్యాపార రంగంలోనికి అడుగుపెట్టే అవకాశం కలిగినదని నుతనగా మీషోలో చేరిన ఈ చిరు వ్యాపారులు 1.3 లక్షలకు పైబడిన తమ ఉత్పత్తుల జాబితాను అందించారు. ఈ ఉత్పత్తులలో 80 శాతం మీషోకు కొత్తవి కావటం ప్రత్యేకత. వీటిలో గృహూపకరణాలు, వంటింటి సామాగ్రి, హస్తకళా నైపుణ్యతతో తయారు చేసిన ఆభరణాలు, చీరలు, నార సించులు వగైరా విభిన్న రకాల ఉత్పత్తులు చోటుచేసుకున్నాయన్నారు.

## పది ఏళ్లు పూర్తి చేసుకున్న ఓంకారం

ఆరిలోవ, డిసెంబర్ 15, ప్రభాతవార్త

జీ తెలుగు అత్యంత ప్రసిద్ధ ఆధ్యాత్మిక, భక్తి కార్యక్రమాలలో ఒకటైన ఓంకారం విజయవంతంగా పదేళ్లు పూర్తి చేసుకుందని మీడియా ప్రతినిధి తెలిపారు. ప్రేక్షకుల్లో భక్తిభావం నింపే ఓంకారం ప్రతి రోజు ఉదయం 8 గంటలకు జీ తెలుగులో 2003 డిసెంబర్ 12న ప్రారంభమైన ఈ కార్యక్రమంలో దేవిశ్రీ గురూజీ భక్తులక ఆధ్యాత్మిక సమాచారాన్ని అందిస్తున్నారన్నారు. ఓంకారం జ్యోతిషం ఆధ్యాత్మికత గురించి సమాచారాన్ని అందించే ఆధ్యాత్మిక కార్యక్రమంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటోందని ఈ షోలో గురూజీ రామల శాస్త్రం ఆధారంగా జ్యోతిష్య పరిష్కారాలను అందిస్తున్నారన్నారు అదే విధంగా యాంకర్ ప్రియ ఈ కార్యక్రమానికి 10 సంవత్సరాల నుంచి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారని, పీసీ ఆర్, కెమెరా విభాగంలోని టెక్నీషియన్లు ఆరంభం నుంచి ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. తెలుగు ప్రేక్షకులు కార్యక్రమాన్ని అమితంగా ఆదరిస్తూ విజయవంతం కొనసాగడంలో తోడ్పడ్డారన్నారు.

## 200 మంది టిబి వ్యాధిగ్రస్తులకు డ్రై రేషన్

### డిటిసిఒ డాక్టర్ డా.విశ్వేశ్వరనాయుడు

పాడేరు,డిసెంబర్15,ప్రభాతవార్త:



క్షయ వ్యాధి గ్రస్తులకు (టి.బి) ఆరు నెలలకు సరిపడే డ్రై రేషన్ సరఫరా చేసినట్టు డిటిసిఒ డాక్టర్ టి.విశ్వేశ్వరనాయుడు పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక పిహెచ్‌సిలో రెండు వందల మంది టిబి వ్యాధి గ్రస్తులకు ఏడు రకాల డ్రై రేషన్‌ను అందజేసినట్టు ఆయన తెలిపారు.ఇందులో ప్రోటీన్ పౌడర్,రాగి,డాల్,ఆయిల్,అట్టా,పొల్లీలు,ఖర్జురం వంటి డ్రై రేషన్ అందజేసామని డా.విశ్వేశ్వరనాయుడు తెలిపారు.అల్లూరి జిల్లాలో 11 మండలాల్లో 200 మంది టిబి రోగులు ఉన్నారన్నారు. కార్యక్రమంలో వైద్యులు,వైద్యసిబ్బంది,టిబి రోగులు పాల్గొన్నారు.

## పాడేరులో పొదుపుపై నాటకోత్సవంపై ప్రజల్లో అవగాహన



పాడేరు,డిసెంబర్15,ప్రభాతవార్త:

జాతీయ ఇందన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ అల్లూరిసీతారామరాజు జిల్లాలో తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ పాడేరు డివిజన్ ఆధ్వర్యంలో ఇందన పొదుపు వారోత్సవాలు నిర్వహిస్తుమన్నామని పాడేరు ఎడిఈ మల్లేశ్వరరావు తెలిపారు.జాతీయ ఇందన పొదుపువారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పాడేరు జిల్లా కేంద్రం అంబేద్కర్ జంక్షన్ వద్ద వర్మకళాజాత బృందంచే ఇందన పొదుపుపై ప్రజల్లో నాటకోత్సవం ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎడిఈ మల్లేశ్వరరావు,లైన్‌ఇన్‌స్పెక్టర్ సిహెచ్ త్రిమూర్తులు,లైన్‌మేన్ సిహెచ్ కొండలరావు,గ్రేడ్2 జూనియర్ లైన్‌మేన్లు ఫ్రాంఛైజింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా పోలీసు 5వ విడతలో రికవరీ

### -346 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన ఎస్పీ మురళికృష్ణ



అనకాపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పోలీసు విలువగల మొబైల్ ఫోన్లను బాధితులకు జిల్లా ఎస్పీ మురళీకృష్ణ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 346మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మంచి సేవలందించేందుకు గట్టిగా ప్రయత్నిస్తున్నామన్నారు. మొబైల్ మిస్సింగ్ గురించి ప్రజలు పోలీసు స్టేసన్ లకు వెళ్ళడం పై అసౌకర్యంగా ఉందని ఫీడ్ బ్యాక్ రావడంతో సులభతరమైన పద్ధతిలో మొబైల్ ట్రాకింగ్ సర్వీస్ వెబ్ సైట్ ను ఏర్పాటు చేసామన్నారు. మొబైల్ మిస్సింగ్ కేసులలో త్వరితగతిన రికవరీ అవుతున్నందువలన ప్రజలు మొబైల్ మిస్సింగ్ పై ఫిర్యాదులు చేయుటకు ముందుకు వస్తున్నారు. సెల్ ఫోన్లు పొగోట్టుకున్న చోరి అయిన వాటి పరిష్కారం పై అనకాపల్లి జిల్లా పోలీసు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. ఈ మొబైల్ రికవరీ మేళా కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి విజయభాస్కర్, అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి సత్యనారాయణరావు, ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ లక్ష్మణ్‌మూర్తి, పైడపు నాయుడు, అప్పలనాయుడు, ఐటి కోర్ ఎస్సై రఘు వర్మ , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకు శిక్షణలు ఎంతో ఉపయోగకరం

రాజవొమ్మంగి, డిసెంబరు 15, ప్రభాతవార్త



సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు సమిష్ఠిగా పనిచేయడానికి ప్రత్యేక శిక్షణలు దోహదపడతాయని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖల శిక్షణ డైరక్టర్ జె.మురళి అన్నారు. శుక్రవారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయం వద్ద యంపిపి గోము వెంకటలక్ష్మి అద్యక్షతన జరుగుతున్న శిక్షణా కార్యక్రమానికి వచ్చారు. శిక్షణ ఇవ్వడానికి ముఖ్య లక్ష్యాన్ని వివరించారు. ఒత్తిడి, భయాన్ని విడనాడాలని అన్నారు. వ్యాధులు, లక్షణాలపై అవగాహన కల్పించారు. అనంతరం పాత్రికేయులుతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అల్లూరి, మన్యం జిల్లాలో గల 43 మండలాల్లో 20 వేల మంది సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లకు 500 శిక్షణ పొందిన వారితో సచివాలయ సేవలు మరింత సమర్ధవంతంగా పనిచేస్తూ ప్రజలకు సేవలను అందించడానికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వారి ప్రత్యేక సూచనలతో మొట్టమొదటిగా అల్లూరి, మన్యం జిల్లాలో శిక్షణ ఇవ్వడం మొట్టమొదటిగా జరుగుతుందన్నారు. సమయపాలన, విధులు, సెలవులకు నిబందనలు, ఒత్తిడిని అధిగమించి విధుల నిర్వహణ పట్ల యోగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈనెల 17 తేదీ నుండి ఆదుదాం ఆంద్ర పోటీలకు రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చునన్నారు. ఈనెల 19 తేదీ నుండి కులగణన సర్వే ప్రారంభమవుతుందన్నారు. డైరక్టర్ జె.మురళి, యంపిపి గోము వెంకటలక్ష్మి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, శిక్షకులు జె.సుబ్రమణ్యం, యు.దేవప్రియుడు, కె.సుధారాణి, ఎస్,వి.వి.ఎస్. నాగేశ్వరరావు, యు.శ్రీనివాస సుబ్రమణ్యం, చెక్కా రమేష్, అన్వర్, 114 మంది సచివాలయ సిబ్బంది, 254 మంది వలంటీర్లు పాల్గొన్నారు.

## నేడు వైకాపా వాహనయాత్ర : మండల వైసిపి కన్వీనర్

రాజవొమ్మంగి, డిసెంబరు 15, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో శనివారం వైకాపా వాహన యాత్ర మారేడుబాక, వంచంగి, చికిలింత, వాతంగి, లోదొడిఅమీనాబాద్, జెడ్డంగి పంచాయతీల ప్రధాన రహదారి ప్రాంతాల్లో జరుగుతుందని మండల వైకాపా కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. ఈకార్యక్రమానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వస్తున్నారని, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని రామకృష్ణ కోరుచున్నారు.

## నేడు రాజవొమ్మంగి జడ్పీ పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలు

రాజవొమ్మంగి, డిసెంబరు 15, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జడ్పీ పాఠశాల ఏర్పడి 75 సం. పూర్తయిన సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో స్వర్ణోత్సవ వేడుకలు రెండురోజుల పాటు నిర్వహి స్తున్నట్టు కమిటీ అధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, ఉపాధ్యక్షులు చీడిపల్లి అప్పారావు తెలిపారు.

## నేడు దుర్గాదేవి రథయాత్ర : గురుభవాని

రాజవొమ్మంగి, డిసెంబరు 15, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో శనివారం విజయవాడ నుంచి వస్తున్న దుర్గామల్లేశ్వరస్వామి రథయాత్ర కార్యక్రమం జరుగుతుందని గురుభవాని తోట సూరిబాబు తెలిపారు. మద్యాహ్నం రెండు గంటలకు బోర్నగూడెంలో ప్రారంభమై, ఉర్లాకులపాడు, చెరుకుంపాలెం, జెడ్డంగి, రేవటిపాలెం, కొత్తవెలగలపాలెం, పాతవెలగలపాలెం, దోనెలపాలెం గ్రామంతో ముగిసి రాత్రి జెడ్డంగి గ్రామానికి రథం చేరుకుంటుందని సూరిబాబు వివరించారు. 17 తేదీ ఆదివారం అమీనాబాద్ కాలనీ, కొమరాపురం, వాతంగి, ఒగిపాలెం, బట్టావారివీధి, లోదొడ్డి, పూదేడు గ్రామాల్లో యాత్ర జరుగుతుందని సూరిబాబు వివరించారు. ఇంద్రకీలాద్రి నుండి అమ్మవారు మన ప్రాంతానికి తరలివస్తునారని అన్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని పండితులు ఆశీర్వచనాలను పొందాలన్నారు.

## బర్లీ పొగాకు గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకోవాలి



### మండల టిడిపి అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు

రాజవొమ్మంగి, డిసెంబరు 15, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో ఈఏడాది అకాల వర్షాలు వల్ల బర్లీ పొగాకు రైతుకు తీరని నష్టం ఏర్పడిందని మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్ధిరాజు అన్నారు. కిలో రూ.150 వంతున వాణిజ్య కంపెనీలు మద్ధత్తు ధర ఇచ్చి కొనుగోలు చేసి ఆదుకోవాలన్నారు. పొగాకు పంట సాగు అయిన పెట్టుబడి కూడా రాని స్థితిలో రైతు ఉన్నాడని పెద్ధిరాజు అన్నారు.

## విశాఖలో అపూర్వ సమ్మేళనం

విశాఖపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త



సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్) దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన (డి డి యూ జి కె వై) ద్వారా శిక్షణ పొందిన బహుళ జాతీయ కంపెనీల్లో అత్యున్నతమైన ఉద్యోగాలు పొందిన యువతతో విశాఖలో డిసెంబర్ 21న పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఏపీ ప్రభుత్వ సలహాదారుడు (స్కిల్ ట్రైనింగ్, జాబ్ ఫెయిర్) గాది శ్రీధర్‌రెడ్డి అన్నారు. దీనిలో భాగంగానే శుక్రవారం సీడాప్ సీఈవో ఎం కె వి శ్రీనివాసులతో కలిసి విశాఖ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చిల్డ్రన్స్ ఏరియాలో నిర్వహించే ప్రాంతాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కలలను సాకారం చేయుటకు ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ని సద్వినియోగం చేసుకుని ఆయా రంగాల్లో స్థిరపడటం హర్షనీయమన్నారు. అనంతరం సీఈవో ఎం కె వి శ్రీనివాసులు మాట్లాడుతూ 2019నుంచి 2024 ఆర్థిక సంవత్సరానికి 31రంగాల్లో 66,125మంది శిక్షణ పొందితే 44,749 మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారని వెల్లడించారు. అదేవిధంగా 2023-2024 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటి వరకు 17,242మంది శిక్షణ పొందితే 13,681మంది 24రంగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. విశాఖలో డిసెంబర్ 21న నిర్వహించే కార్యక్రమం విధి విధానాలపై ఆయా జిల్లాల అధికారులతో సమీక్షా నిర్వహించారు ఈకార్యక్రమంలో సీడ్యాప్ ఈ డి కె శ్యాంప్రసాద్, డిఆర్‌డిఏపిడి ఎం ఎస్ శోభారాణి స్టేట్ మిషన్ మేనేజర్ ఎం విజయకుమార్ ఆయా జిల్లాల జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్లు ప్రాజెక్టు ఇమ్మిమేంటేషన్ ఏజెన్సీలు తదితరులు పాల్గొన్నారు.

## 24న హనుమత్ వ్రతం ఉత్సవం



విశాఖపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

విశాఖ మెయిన్‌రోడ్డు లో వేంచేసిన శ్రీ ఆంజనేయస్వామివారి దేవాలయం లో ఈనెల 24వ తారీఖున శ్రీ హనుమత్ వ్రతం నిర్వహిం చనున్నారని తెలిపారు. ఆరోజు ఉదయం శ్రీస్వామివారికి ప్రభాత సేవ, ఉదయం 6 గంటలకు పంచా మృతాభిషేకం, సహస్రనామార్చన నిర్వహిస్తారని తెలిపారు. ఆరోజు ఉదయం నుంచి శ్రీ ఆంజనేయస్వామి దర్శనములు సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 9గంటల వరకు స్వామి వారి దర్శనాలు అని, సాయంత్రం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నామని, గోత్రనామాలు చెప్పి రూ. 216లు దేవస్థానం కౌంటరు వద్ద చెల్లించాలని రశీదు పొందాలని దేవాలయం కార్యనిర్వహాణాధికారి అల్లు జగన్నాధరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## పొట్టి శ్రీరాములకు ఘన నివాళి

జగదాంబ, డిసెంబర్ 15, ప్రభాతవార్త



అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్థానిక వన్‌టౌన్‌లో గల వాసవిభవన్ ప్రాంగణంలో పొట్టిశ్రీరాములు శిలావిగ్రహానికి ఆర్యవైశ్య యువజన సంఘం ప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రతినిధుల సమావేశంలో ఆర్య వైశ్య యువజ సంఘం కార్యదర్శి పూసర్ల సురేష్‌కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాల ఆవిర్భావానికి ఆధ్యుడు, ఎపి రాష్ట్ర అవతరణకు బాధ్యుడు,నిష్కలంక దేశభక్తుడు అఇన పొట్టి ఎరాములు ఆర్యవైశ్య కులానికి చెందిన వారు కావడం మన అదృష్టం అన్నారు. పొటి శ్రీరాములు 58 రోజులు ఆమరణ దీక్ష చేసి ఆంధ్రరాష్ట్ర ప్రజలకోసం అసువులు బాసిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య యువజన సంఘం మాజీ అద్యక్షుడు, కన్యకాప రమేశ్వరీదేవస్థానం సంఘం కార్యదర్శిగ్రంధి రామకృష్ణారావు , కోశాధికారి గ్రంధి దుర్గాప్రసాద్, సుగ్గుశివకుఆమార్, సిబిఎన్ రామకృష్ణ తదితరులు పాల్గొని పొట్టిశ్రీరాములు విగ్రహానికి నివాళులర్పించారు.

emtpy file:Layout 1 1/1/02 7:20 AM Page 1



## సత్య కళాశాల విద్యార్థుల ప్రతిభ



మాధవధార, డిసెంబర్ 15, ప్రభాతవార్త

స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు అయిన కుమారి. ఎస్.పల్లవి, బిఎ ద్వితీయ సంవత్సరం, కుమారి. సిహెచ్ శ్రీలక్ష్మి, బిఎ ప్రథమ సంవత్సరం వీరిద్దరూ 2023 డిసెంబర్ 7వ తారీఖు నుంచి 9వ తారీఖు వరకు రాజమండ్రీ నన్నయ్య యూనివర్సిటీలో జరిగిన సౌత్, వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో వివిధ విభాగాల్లో పతకాలు సాధించారు. కుమారి ఎస్ పల్లవి 64కేజీల విభాగములో బంగారు పతకం, కుమారి సిహెచ్ శ్రీలక్ష్మి 81 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించారు. ఫెన్సింగ్‌లో బిఎ ప్రథమ సంవత్సరం చదువుతున్న కుమారి శ్రీరూప్య ఆంధ్ర యూనివర్సిటీ గేమ్స్, స్పోర్ట్స్ 2023-24లో అంతర్ కళాశాలల పోటీలో ప్రథమ స్థానాన్ని పొంది, జోన్ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సంచాలకులు డా.ఎం శశి భూషణ రావు, కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.వి సాయి దేవమణి, కళాశాల ఎన్ సి సి ఆఫీసర్ కెప్టెన్ ఎం.సత్య వేణి వెయిట్ లిఫ్టింగ్ కోచ్ చల్లా రాము, అధ్యాపకలు, విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలియజేశారు. విజేతలకు నగదు బహుమతిని కూడా అందజేశారు.

## ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణి

నక్కపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త



ఎస్.రాయవరం మండలం రేవుపోలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టెన్త్ విద్యార్థులకు ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్స్ పంపిణి చేశారు. ముప్పై మంది విద్యార్థులకు ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు బంగారు చిట్టి చేతుల మీదగా అందజేశారు. మార్చి నెలలో జరిగే పబ్లిక్ పరీక్షలకు ప్రతి విద్యార్థి ప్రణాళిక, పట్టుదలతో చదవాలని బంగారు చిట్టి పిలుపునిచ్చారు. స్టడీ మెటీరియల్‌ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అత్యధిక మార్కులు సాధించాలని సూచించారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉజ్వల భవిత సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎరిపల్లి ముసిలి,ధోని వెంకన్న,పిక్కి గంగరాజు, బుజ్జి, గోపి, నూకరాజు, రాజు, అనిల్ పాల్గొన్నారు.

## ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక పొట్టి శ్రీరాములు: జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి



అనకాపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

పొట్టి శ్రీరాములు ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రత్యేకగా నిలిచారని జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి చెప్పారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ రాష్ట్రాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి సందర్భంగా డిఆర్ఓ స్వర్గీయ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. డిఆర్ఓ మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడటానికి మూల కారకులు పొట్టి శ్రీరాములేనని చెప్పారు. అంటరానితనం నివారణ కొరకు పొట్టి శ్రీరాములు ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. అస్పృశ్యత, కుల వివక్ష నిర్మూలించాలని చిన్న వయస్సులోనే కంకణ బద్ధులయ్యారన్నారు. ఆలయాలలోకి అన్ని సామాజిక వర్గీయులను అనుమతించక పోవడం ఆయనను ఉద్యమాల వైపు నడిపించిందని చెప్పారు. ఉప్పు సత్యాగ్రహం ఉద్యమంలో మూడుసార్లు జైలుకు వెళ్లారన్నారు. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని గాంధీజీ మార్గంలో శాంతియుతంగా 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి స్వర్గస్తులయ్యారని తెలిపారు. ఆయన పోరాటం, ఆశయ సాధనతోనే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీసంక్షేమశాఖ డిడి కే.రాజేశ్వరి, ఏబిసిడబ్ల్యుఓ సంఘం అధ్యక్షులు ఎస్.సత్యనారాయణ సహాయ సంక్షేమ అధికారులు జి.నాగేశ్వరరావు ఎం.నరసింహులు వి.గోపీనాథరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీ : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



నర్సీపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

జిల్లాలో స్వచ్ఛమైన పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి తెలిపారు. శుక్రవారం భారత ఎన్నికల కమిషన్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో ఎన్నికల కమిషన్ అధికారులు అరవింద్ ఆనంద్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, లవకుశ్ యాదవ్ అండర్ సెక్రెటరీలు కూడా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కమిషన్ అధికారులు ఈరోజు ఓటర్ల జాబితా 2024 ప్రత్యేక సవరణ (స్పెషల్ సమ్మరీ రివిజన్-2024) జిల్లాలో జరిగిన తీరును పరిశీలించారన్నారు. ఓటర్ల చేర్పులు మార్పులు తొలగింపులు చేసేందుకు చేపట్టిన చర్యలు సంబంధిత దరఖాస్తులు పంపిణీ, పరిశీలించి తీసుకున్న చర్యలు గూర్చి చర్చించారన్నారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా (హెల్తి ఎలక్ట్రోరల్ రోల్) రూపొందించేందుకు ఎన్నికల కమిషన్ కఠినమైన నియమ నిబంధనలు ఏర్పాటు చేశారన్నారు. ఓట్ల తొలగింపునకు ఖచ్చితమైన విచారణ చేయాలన్నారు. కమిషన్ ప్రతినిధులు తెలిపిన విధంగా జిల్లా యంత్రాంగం ప్రజలకు పార్టీలకు ఎప్పటికప్పుడు పారదర్శకంగా ఓటర్ల జాబితా ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

## టీడీపీలో అయ్యన్న జీరో...

### జగనన్నని విమర్శించడం కోసం వాడుకుంటున్నారు : కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం



నక్కపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీలో అయ్యాన్న పాత్రుడు హీరో అనుకుంటున్నారని అక్కడ మాత్రం జీరో అని కామెడియన్ పాత్ర అని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్, దక్షిణ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ విమర్శించారు. శుక్రవారం నక్కపల్లి వైఎస్ఆర్ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ అయ్యన్న మందు తాగితేనే తప్ప సభల్లో మాట్లాడలేని వ్యక్తి జగన్‌ని విమర్శించడం సిగ్గుచేటన్నారు. పాసు పుస్తకాలపై జగనన్న ఫోటో వేసుకున్నారని జగన్‌ని విమర్శిస్తున్నారు గతంలో మీ ప్రభుత్వం ఉన్నప్పుడు చంద్రబాబు సొమ్ము ఇచ్చినట్లు చంద్రన్న బీమా, ఆరోగ్య శ్రీ, రేషన్ కార్డుల పై చంద్రబాబు ఫోటో వేయించు కున్నాడని దీనికి ఏమి సమాధానం చెప్తారో అయ్యన్న చెప్పాలని వీసం ప్రశ్నించారు. అడ్డదారుల్లో కోట్లు సంపాదించిన అయ్యన్న కూడా అవినీతి గురించి మాట్లాడటం సిగ్గుగాలేదని అన్నారు. జగన్‌ను చూసి అయ్యన్న భయపడుతున్నారని రామకృష్ణ అన్నారు. అందుకే పిచ్చి పేలా పనులు పిచ్చి మాటలు తప్ప మరొక పనిలేదని అన్నారు. స్వయంగా తమ్ముడే అన్న అయ్యన్న ఎటువంటి వాడో బహిరంగ చెప్పారని దీన్ని బట్టి ఆయన పాత్ర ఏంటో ఆయన తెలుసుకోవాలని అన్నారు..ఒకసారి మహిళ చేతిలో మరో సారి అతని శిష్యుడైనా గణేష్ చేతిలో ఓడిపోయాడన్నారు.ఇపుడు టీడీపీ లో టికెట్ వస్తుందో రాదో వచ్చిన గెలుస్తానో గెలవనో అన్న బెంగ పట్టుకుందన్నారు. టిడిపిలో అయ్యన్న పాత్రుడి ప్రభావం తగ్గి పోయిందన్నారు. చంద్రబాబు లోకేష్‌లు పట్టించుకోవడం మానేసారన్నారు. గంటా శ్రీనివాస్‌కి ప్రాధాన్యత ఇవ్వడాన్ని జీర్ణించు కోలేక అభివృద్ధికి ప్రదాత ప్రజల మన్ననలను పొందుతున్న జగన్‌పై విమర్శలు చేస్తున్నారని ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. జగన్‌ని తిడితే కనీసం తనకు కొడుక్కి కూడా టికెట్ ఇస్తాడని ఆశతో అయ్యన్న ఎదురు చూస్తున్నాడని అది సాధ్యం కాదని తెలుసుకోకపోతే ఇటువంటి మాటలు వస్తున్నాయని రామకృష్ణ అన్నారు. ఆయన్న పాత్రుడిని టిడిపి ఒక కమెడియన్‌గా చూస్తున్నారని విమర్శించారు. నోటి అదుపులో పెట్టుకోకపోతే తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందన్నారు. యువగళం పేరుతో నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర ఇప్పటివరకు ఎక్కడ స్పందన పెద్దగా లేదని ఆ సభలు ఈ సభలు అంటూ జనాలను సమీకరించుకుంటున్నారని అన్నారు. ఎవరైనా సాయంత్రం వరకు పాదయాత్ర చేస్తారే తప్ప రాత్రిపూట చేయరని అటువంటిది నారా లోకేష్ రాత్రి సమయంలో కూడా పాదయాత్ర చేస్తున్నారని విమర్శించారు. ఉత్తరాంధ్రకు 14సం.లో తండ్రి ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు ఏం చేశారు. అని పాదయాత్రలో ప్రజల వద్దకు వెళ్తున్నారు ప్రజలు మిమ్మల్ని నమ్మడం లేదని అన్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచులు సురేష్ వర్మ, అల్లురమణ, తల్లా భార్గవ్ సాదిరెడ్డి శ్రీను, మాజీ సర్పంచ్ మన బాల తాతారావు ఉన్నారు.

## ఎం.ఎల్.సి షేక్ సాబ్జి హఠాన్మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

### సిఐటియూ జిల్లా నేత సత్యనారాయణ

వి.ఆర్.పురం, డిసెంబర్ 15, ప్రభాతవార్త



ఉపాధ్యాయ ఎం.ఎల్.సి, యూటిఎఫ్ ఉద్యమ నేత షేక్ సాబ్జి హఠాన్మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని, సిఐటియూ జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా, ఆకువీడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎదురెదురుగా కార్లు ఢీకొన్న దుర్ఘటనలో ఎం.ఎల్.సి సాబ్జి దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. సాబ్జి మరణ వార్త తెలుసుకున్న సిఐటియూ, యూటిఫ్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నేతలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మండల కేంద్రం రేఖపల్లిలోని అమరవీరుల స్థూపం వద్ద 3.వ రోజు తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం నల్ల దుస్తులతో, నిరసన చేస్తున్న అంగన్వాడీలు ఎం.ఎల్.సి సాబ్జి అకాల మరణాన్ని చింతిస్తూ, రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. సాబ్జి చిత్ర పటానికి పూల మాలలువేసి ఘనంగా నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతపాన్ని వ్యక్తం చేశారు. ఉద్యమాలే ఊపిరిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన సాబ్జి, చివరకు భీమవరం లోని ఆకివీడులో జరుగుతున్న అంగన్వాడీ నిరవధిక దీక్షలను సందర్శించి వెళ్తూ, ఉద్యమ బాటలోనే తుది శ్వాస విడిచారాని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పార్స్ యూనియన్ నాయకులు రాజేశ్వరి, రంగమ్మలు విచారం వ్యక్తం చేశారు. ఎం.ఎల్.సి సాబ్జి హఠామ్మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసిన వారిలో యూటిఎఫ్ నాయకులు సోడి నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, సిపిఎం సీనియర్ నాయకులు సి.హెచ్ సుబ్బారావు, రైతు సంఘం నాయకులు వడ్లాది రమేష్, పంకు సత్తిబాబు, తదితరులు తదితరులు ఉన్నారు.

## 4వ రోజుకు చేరిన అంగన్వాడీల నిరసన



పెదబయులు, డిసెంబర్ 15, ప్రభాతవార్త

1 అంగన్వాడీల నిరసన 2 మూతపడిన పన్నెడా అంగన్వాడీ కేంద్రం మండల కేంద్రంలో అంగన్వాడీ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేతనం పెంపు జగనన్న హామీ నేర్చక పోవడంతో అంగన్వాడీల నిరసన మండల కేంద్రంలో 4వ రోజుకు చేరింది. అంగన్వాడీలు ఆందోళన నీరసనల్లో పాల్గొనడంతో 193 కేంద్రాలు మూతపడ్డాయి. దీంతో ఫ్రీ స్కూల్ తెరవలేదు సున్నా నుండి 5 ఏళ్ల చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు చేరవలసిన సంక్షేమ ఫలాలు దూరంగాయ్యాయి. దీంతో జిల్లా యంత్రాంగం వాలంటీర్ల ద్వారా అంగన్వాడీలు కొనసాగాలని ఫ్రీ స్కూల్ నడవాలని సత్తవిధాలుగా ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం గంపరాయి అంగనవాడి కేందమ్ తలలు పగుల గొట్టి పిల్లలకు మధ్యాహ్న భోజనం అందించాలని స్థానిక ఐసిడిఎస్ సిబ్బంది ప్రత్నించారు. సీకారి పంచాయతీ పన్నెడా అంగనవాడి కేంద్రసం నాలుగు రోజులుగా మూతపడిందని గ్రామస్తులు తెలిపారు. మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి జంక్షన్ వద్ద అంగన్వాడీ లందరు మానవహారంగా నిలబడి నినాదాలు చేశారు. ట్రాఫిక్ గంటసేపు అంతరాయం ఏర్పడింది. ఈ సమ్మెకు సీఐటీయూ సిపిఎం గిరిజన సంఘం సంపూర్ణ మద్దతుగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో సీతాగుంట పంచాయతీ వైస్ సర్పంచ్ బొండ గంగాధరం సీఐటీయూ నాయకులు కె శరబన్న గిరిజన సంఘం నాయకులు జె సునీల్ టి రాజమ్మ సిహెచ్ పద్మ లొట్టి మంగ కూడా కొండమ్మ అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## కనకమహాలక్ష్మి అమ్మవారికి బోనాలు

యలమంచిలి, డిసెంబర్ 15, ప్రభాతవార్త



మార్గశిర మహోత్సవాల్లో భాగంగా యలమంచిలి పట్టణంలో ధర్మవరంలో వేంచేసి ఉన్న కనకమహాలక్ష్మి అమ్మవారికి శుక్రవారం బోనాలు సమర్పించారు. మహిళలు ఈ కార్యక్రమంలో భారీ ఎత్తులో పాల్గొని బోనాలను ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. సుమారు నాలుగు రోజులు పాటు జరిగే ఈ ఉత్సవాలలో తొలి శుక్రవారం అమ్మవారికి బోనాలు సమర్పించడం ఇదే మొదటిసారి. కనకమాలక్ష్మి మార్గశిర మహోత్సవాలను కొటారి సాంబ ఆధ్వర్యంలో మడుగుల సత్యనారాయణ కొటారు కొండబాబు రాము కోటి పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

## షేక్ సాబ్జి మృతి ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటు



ముంచంగిపుట్టు, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ షేక్ షాబ్జి ఈరోజు మధ్యాహ్నం రోడ్డు ప్రమాదంలో అకాల మృతి ఉపాధ్యాయ ఉద్యమానికి తీరనిలోటని ముంచంగిపుట్ మండల కేంద్రంలో స్థానిక యుటిఎఫ్ నాయకులు జిల్లా కార్యదర్శి ఎం.ధర్మారావు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సమరెడ్డి. రాజు, సీసా గోపి తదితరులు ఘన నివాళులు అర్పించారు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి యుటిఎఫ్‌కు మరియు ప్రజాతంత్ర ఉద్యమాలకు ఆయన చేసిన సేవలను కొనియాడుతూ జ్ఞప్తికి తెచ్చుకోవడం జరిగింది. అదేవిధంగా వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని జోహార్ షేక్ సాబ్జి జోహార్ అంటూ నివాళులు ఘటించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతొపాటు యుటిఎఫ్ మండల కార్యవర్గం శ్రీనివాసమూర్తి, తిరుపతిరావు, సూర్యనారాయణలతో పాటు ఎంఆర్‌సి స్టాఫ్ అనిల్ కుమార్, హరి, సురేష్, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యశ్రీ అవగాహన సదస్సు

పీఎంపాలెం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, మాధవధార సచివాలయం, మురళినగర్-02 సచివాలయం, చంద్రానగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంను సందర్శించి ఆరోగ్యశ్రీ అవగాహన సదస్సు ఆర్‌సిహెచ్ ఇండికేటర్స్‌పై సమీక్ష చేశారు. మిషన్ ఇంద్ర ధనుష్ గురించి, వ్యాధి నిరోధక టీకాలు అందరికి శతశాతం అందేటట్లు ప్రణాళికబద్ధంగా ప్రణాళిక ఏర్పరచుకుని అంద చేయాలని వైద్యులకు, ఎంఎన్ఎంఎస్‌కు ఆదేశించారు. చంద్రానగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో పిల్లలకు వ్యాధి నిరోధక టీకాల మీద సమీక్ష, ఫార్మసిని పరిశీలించి వాక్సిన్ పోటేన్సీ మైంటైన్ చెయ్యాలని సూచిం చారు. పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులకు, ఎఎంఎన్ఎంఎస్‌కు, స్టాఫ్ నర్సులకు, ఆశాలకు డ్రెస్ కోడ్ పాటించాలని ఆదేశించారు. గర్భిణులను గుర్తించి టి.టి. అందచేయాలని, హైరిస్క్ గర్భిణీలను గుర్తించి డాక్టర్స్ సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు, పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలి. క్షేత్ర స్థాయి సిబ్బంది సందర్శనకి వెళ్ళినప్పుడు మూవ్మెంట్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేసి వెళ్ళవలెను అని ఆదేశించారు. డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కరించాలంటూ..ఆశా వర్కర్లు ర్యాలీ....మానవహారం...

### పాడేరులో 36 గంటల మహా ధర్నాకు భారీగా తరలివచ్చిన ఆశా వర్కర్లు, సిహెచ్డబ్ల్యూలు...





పాడేరు,డిసెంబర్15, ప్రభాతవార్త

తమకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఐటిడిఏ ఎదుట ఆశా వర్కర్లు సిహెచ్డబ్ల్యూలు చేపట్టిన 36 గంటల మహా ధర్నా రెండవ రోజు శుక్రవారం కొనసాగింది. అన్ని మండలాల నుంచి పెద్దఎత్తున ఆశా వర్కర్లు సిహెచ్డబ్ల్యూలు ఈ ఆందోళన కార్యక్రమానికి తరలివచ్చారు. ఈ మహా ధర్నాలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం పాడేరులో భారీ ర్యాలీ మరియు అంబేద్కర్ సెంటర్లో మానవహారం నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సన్నీ బాబు జిల్లా కమిటీ సభ్యులు సుందర్రావు సిహెచ్డబ్ల్యుల ఆశా వర్కర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వై.మంగమ్మ మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం అలక్ష్యం వహించిందని అన్నారు. ఆశా వర్కర్లకు పని భారం తగ్గించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగాయని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. సిహెచ్ డబ్ల్యూలను ఆశా వర్కర్లుగా మార్పు చేయాలని డిమాండ్ చేశారు ఆశా వర్కర్ల సమస్యల పరిష్కరించుకుంటే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం నాయకులు పార్వతీ దాసమ్మ లక్ష్మిలతోపాటు 11 మండలాల్లో నుంచి సుమారు 500 మంది ఆశా వర్కర్లు సిహెచ్ డబ్ల్యూ పాల్గొన్నారు.

## పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి

### -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు,డిసెంబర్15, ప్రభాతవార్త



పెండింగ్‌లో ఉన్న ఫారం 6,7,8 దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లాలోని సహాయ ఎలెక్టోరల్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ, మరణించిన వారి పేర్లు తొలగింపులో అత్యంత జాగ్రత్త వహించాలని, అవసరమైతే కుటుంభ సభ్యులతో పంచనామా నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. వారం రోజులు పైబడి, 15 రోజుల పైబడి దరఖాస్తులు అధిక సంఖ్యలో పెండింగ్ ఉండటం పట్ల అసంతృప్తి వ్యక్త పరిచిన కలెక్టర్ ఆదివారం తిరిగి సమీక్ష నిర్వహిస్తానని చెప్పారు. పోలింగ్ కేంద్రాలు త్వరగా పరిశీలించిలోటుపాట్లు తెలియజేయాలని ఆదేశించినప్పటికీ కేవలం తొమ్మిది మండలాల నుండి మాత్రమె నివేదికలు అందాయని, మిగిలిన మండలాల నుండి త్వరగా నివేదికలు అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రానికి రహదారి, పోలింగ్ కేంద్రానికి ర్యాంప్, విద్యుత్, తదితర సదుపాయాలు పరిశీలించి నివేదికలు అందిం చాలని ఆదేశించారు. జేసి శివ శ్రీనివాసు మాట్లాడుతూ, డబుల్ ఎంట్రీ, శాశ్వత వలసలు, జీరో డోర్ నంబర్లతో ఓటర్లు, ఒకే ఇంట్లో పది కంటే ఎక్కువ ఓటర్లను గుర్తించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జేసి, పాడేరు ఎలెక్టోరల్ అధికారి జే.శివ శ్రీనివాసు, డిఆర్ఓ పి.అంబేద్కర్, అరకు నుండి ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి, అరకు ఎలెక్టోరల్ అధికారి వి.అభిషేక్, రంపచోడవరం నుండి సబ్ కలెక్టర్, ఎలెక్టోరల్ అధికారి శుభం బన్సాల్, మండలాల నుండి తహశీల్దార్లు (ఎఇఆర్ఓలు) పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి అండర్ సెవంటిన్ హైజంప్‌లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక





పాడేరు, డిసెంబర్15, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి అండర్ సెవంటిన్ హైజంప్‌లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. పాడేరు హైస్కూల్ విద్యార్థి కిల్లో ప్రశాంత్ కుమార్ ఇటీవల నరసరావుపేటలో జరిగిన స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అండర్ సెవంటిన్ హైజంప్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించి జాతీయ పోటీలకు మన రాష్ట్రం నుండి ఎంపికయ్యాడు. హుకుంపేట మండలం ములియాపుట్టు పంచాయతీ, జోగులపుట్టు గ్రామానికి చెందిన కిల్లో ప్రశాంత్ కుమార్ చిన్న తనంలోనే తండ్రిని కోల్పోయాడు. తాత సంరక్షణ చదువుతో బాటుగా క్రీడల్లోనూ రాణిస్తూ గతంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించాడు. హైజంప్‌కు సంబంధించి ఎటువంటి సౌకర్యాలు లేనప్పటికీ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి.సత్యవతి శిక్షణలో కఠోర శ్రమ చేసి ఈనెల 12, 13 తేదీల్లో నరసరావుపేటలో జరిగిన అండర్ సెవంటిన్ హైజంప్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించాడు. ఈ నేపథ్యంలో రాష్ట్ర స్థాయిలో పతకం సాధించి, జాతీయ స్థాయి హైజంప్ పోటీలకు ఎంపికైన కిల్లో విద్యార్థి ప్రశాంత్ కుమార్ ను పాడేరు హైస్కూల్ హెచ్.ఎం, పీడి ఇతర ఉపాధ్యాయ సిబ్బంది అభినందించి జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మరణం యుటిఎఫ్‌కి తీరని లోటు



అడ్డతీగల,డిసెంబర్15, ప్రభాతవార్త

పశ్చిమగోదావరి జిల్లా ఉండి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతి చెందడం చాలా బాధాకరమని ఆయన మృతి యుటిఎఫ్‌కి తీరనిలోటని అల్లూరి సీతారామరాజు జిల్లా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.తేజోరావు అన్నారు. అంగన్వాడీలు తలపెట్టిన సమ్మెకు మద్దతు తెలిపి తిరిగి వస్తుండగా కారు ప్రమాదానికి గురై అకాల మరణం చెందడం జరిగిందన్నారు. గొప్ప పోరాట యోధుడని, నిస్వార్థ నాయకుడని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపారు. అడ్డతీగల మండల యుటిఎఫ్ మండల అధ్యక్షుడు కుంజం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాఘవులు, జిల్లా ఆడిట్ మెంబర్ మంగరాజు, మహిళా కార్యదర్శి జెవిబి రమణమ్మ, కమలరత్నం, నాగ ప్రసాద్, బొంకు దొరబాబు, పాల్గొని సంతాపం తెలిపారు.

## పాత మల్లంపేటతో ముగిసిన మళ్ళీ జగనే కావాలి కార్యక్రమాలు..



గొలుగొండ, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే కావాలి కార్యక్రమం పాత మల్లంపేట పంచాయతీలో శుక్రవారం ఏర్పాటు చేశారు. మండలంలో 20 గ్రామ సచివాలయాలు పరిధిలో విజయవంతంగా మళ్లీ జగనే ఎందుకు కావాలో వివరిస్తూ కార్యక్రమాలను పూర్తి చేసామని లెక్కల సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ పంచాయతీలో ముగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, ఎంపీపీ గజ్జల మణికుమారి పాల్గొని ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్‌కు మళ్లీ జగనే ముఖ్యమంత్రి అయితే ప్రజా సంక్షేమం మరింత ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉంటుందని, దోపిడీకి అవకాశం ఉండదని, ప్రజలకే నేరుగా పథకాలు అందే అవకాశం మరింత మెరుగ్గా ఉంటుందన్నారు. ఈ నాలుగున్నర ఏళ్లలో నవరత్నాలతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో కార్యక్రమాలు ప్రభుత్వం ఏర్పడ్డాక నిర్వహిస్తూ వచ్చారని అన్నారు. ప్రజలు గమనించి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలో తీసుకొచ్చేందుకు జగన్మోహన్ రెడ్డికి పద్ధతిగా నిలవాలని కోరారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్‌ను మరల రెండవసారి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ప్రజలంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంట నడవాలని సూచించారు. ఇటువంటి సిఫార్సులు లేకుండా అర్హత ఒక్కటే కొలమానంగా సంక్షేమాన్ని అమలు చేసిన ఘనత వైసీపీదే అన్నారు. పాత మల్లంపేట పంచాయతీలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం ఇప్పటికే నిర్మాణాలు పూర్తి చేసుకునే అన్నారు. సచివాలయాల వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన చేరేలా కృషి చేశారన్నారు. మరొకసారి అధికారం వస్తే మరింత ప్రజా రంజికమైన పాలనతో పాటు అభివృద్ధి కూడా జరుగుతుందని వివరించారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో కార్యక్రమాలు జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేసేందుకు బలంగా వినిపించవచ్చని చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచుల సుజాత, సచివాలయాల కన్వీనర్ కొరుప్రోలుఫణి శాంతారాం, ఎంపీడీవో ఎస్ దేవిడ్ రాజు, పిఓపిఆర్డి రఘురాం, కార్యదర్శి టీవీ రమణ, పంచాయతీ వైసీపీ ముఖ్య నాయకులు, సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుపై సమావేశం



చింతూరు, డిసెంబరు 15, ప్రభాతవార్త

కావూరి చైతన్య ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు వారు చింతూరు మండలం పెగ పంచాయతీ, అల్లిగుడెం గ్రామంలో అగ్రికల్చర్ డిపార్టెంట్ వారు నిర్వహించిన ధాన్యం కొనుగోలు సంబంధించిన మీటింగ్‌కి హాజరు కావటం జరిగినది. ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం వారు ఒక క్వింటాల్ వరికి రూ.2183 గిట్టుబాటు ధర నిర్ణయించబడిందని పేర్కొన్నారు. అదేవిధంగా ధాన్యంను దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దు అని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే సదరు రైతుకు ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రిసిప్ట్ అగ్రికల్చర్ అసిస్టంట్ ద్వారా ఇవ్వబడుతుంది. ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి అవకవతలకు అవకాశం లేకుండా తగ్గు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాజెక్ట్ అధికారి అగ్రికల్చర్ డిపార్టెంట్ వారికి సూచించారు. అలాగే పేగ సర్పంచ్ చంద్రయ్య, అల్లిగుడేం గ్రామస్థులు పల్లు గ్రామ సమస్యలను ప్రాజెక్ట్ అధికారి వారి దృష్టికి తీసుకురావటం జరిగినది. ఈ సమస్యలను వీలు అయినంత త్వరగా పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తాను అని పేర్కొన్నారు. చింతూరు మండల అగ్రికల్చర్ అధికారి, చింతూరు ఎస్సై, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## క్రైస్తవుల కుటుంబాల్లో మొదలైన క్రిస్మస్ సంబరాలు

హుకుంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త

డిసెంబర్ నెల ఆరంభం అయిందంటనే.. క్రైస్తవుల కుటుంబాల్లో క్రిస్మస్ సంబరాలు మొదలవుతాయి. షాపింగ్స్, కేక్ కటింగ్, ఇంటి డెకరేషన్స్, చర్చిలన్నీ విద్యుత్ కాంతులతో కళకళలాడుతుంటాయి. ఇంకా కొంత మంది ముందస్తుగా క్రిస్మస్ సెలబ్రేషన్స్ చేస్తూ ఉంటారు. ఇందులో భాగంగా ఏజెన్సీ ప్రాంతమైన అల్లూరి జిల్లాలోని హుకుంపేట మండల కేంద్రంలో క్రీస్తు ప్రేమ సువార్తిక సహవాసము చర్చ్ వ్యవస్థాపకులు పాస్టర్ కె.నెహెమ్యా ఆధ్వర్యంలో సిఎల్ఈఎఫ్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు వైజాగ్ నుంచి రెవరెండ్ వై.ఎలీషారాజు పాస్టర్ సువర్ణరాజ్, పాస్టర్ పిలిప్ పాల్గొని వేడుకలో భాగంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా రెవరెండ్ ఎలీషారాజు దేవుని వర్తమానం అందించారు క్రిస్మస్ అంటే క్రీస్తును పోలి వుండుట, తోటి వారికి క్రీస్తు ప్రేమను పంచి, క్షమ గుణం, జాలి, కనికరం, దయ కలిగి జీవించుటఏ క్రైస్తవ్యం అని ఆయన అన్నారు. అనంతరం స్థానిక పాస్టర్ కే.నెహెమ్యా మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా ప్రతి సంవత్సరం మందిరంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకుంటామని ఈ సంవత్సరం కూడా ముందుగానే క్రిస్మస్ వేడుకలు ప్రారంభించామని తెలిపారు. 300 మందికి పైగా పాల్గొని క్రిస్మస్ పండుగను విజయవంతం చేశారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు లకే.చిట్టమ్మ, తాటికొండ పౌలు, ఎమ్. భాస్కర్ రావు, ఐ. జోసెఫ్ రాజు, ఆయా చర్చిల పాస్టర్లు విశ్వాసులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మునగపాక పి.ఎ.సి.ఎస్ శతవసంతాల వార్షికోత్సవ వేడుకలు

సమావేశంలో మాట్లాడుతున్న అనకాపల్లి ఎంపీ డా.భీశెట్టి వెంకట సత్యవతి -శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు రాజు



మునగపాక, డిసెంబర్ 15, ప్రభాతవార్త

మండల కేంద్రమైన మునగపాక పి.ఎ.సి.ఎస్ వంద సంవ త్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం సంస్థ కార్యా లయం ఆవరణలో శతవసంతాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా స్థానిక ఎమ్మెల్యే కన్నబాబురాజు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా జరిగిన సభలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డా.భీశెట్టి వెంకట సత్యవతి మాట్లాడుతూ జిల్లాలోని ఆదర్శంగా నిలుస్తూ, ప్రగతి వైపు పరుగులు తీస్తూ, రైతులకు విశేషమైన సేవలు అందిస్తూ ముందుకు సాగుతున్న మునగపాక పి.ఎ.సి.ఎస్ ఈ వేడుకలను నిర్వహించుకోవడం ఎంతో అభినందనీయమని అన్నారు. సహకార వ్యవస్థ బలోపేతానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తున్నారని, దీనిలో భాగంగా రైతులను ఆదుకోవడానికి రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఆమె గుర్తు చేశారు. ఇటీవల సంబంధించిన తుఫానులో పంట నష్టపోయిన రైతులుకు త్వరలోనే పంట నష్టపరిహారంతో పాటు పంటల బీమా పథకం నుండి పెద్ద ఎత్తున సహకారం అందుతుందని,వ్యవసాయ అధికారులు గుర్తింపులో ఏమైనా లోటుపాట్లు ఉంటే తనకు వెంటనే సమాచారం అందించాలని వారికి తగు న్యాయం చేస్తానని ఆయన రైతులకు భరోసా ఇచ్చారు. జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ మునగపాక మండలంలో ఉన్న మూడు సొసైటీలు రైతులకు సేవలు అందించడంలో పోటీ పడుతూ జిల్లాకే ఆదర్శంగా నిలుస్తున్నాయని,సొసైటీల ద్వారా తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లించడం వల్ల వలన సొసైటీలు నేటికీ ఆర్థికంగా నిలదుక్కుపోతున్నాయని అన్నారు. రాష్ట్ర సహకార బ్యాంకు ఎండి శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ రెండు కోట్ల వరకు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని భరోసా పలికారు. ఈ నిధులతో రైతులకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలు చేపట్టవచ్చని ఆయన అన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు కోలా గురువులు,మాజీ అధ్యక్షులు సుకుమార్ వర్మ, డాక్టర్ విష్ణుమూర్తి, స్థానిక ఎంపీపీ మళ్ళ జయలక్ష్మి, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, జడ్పిటిసి సభ్యులు పెంటకోట స్వామి సత్యనారాయణ,పిఎసిఎస్ చైర్పర్సన్ కోనపల్లి రామ్మోహన్ రావు,గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఎంపీటీసీ సభ్యులు సూరిశెట్టి రాము,బొడకుర్తి గణేష్, పిఎసిఎస్ పర్సన్స్ ఆడారి గణేష్, కొయ్య వెంకట అప్పారావు, సొసైటీ సీఈవో ఆడారి వేణుగోపాలరావు పెద్ద ఎత్తున రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సజ్జలను మర్యాదపూర్వకంగా కలిసిన మోరి సింహాచలం

అరకులోయ, డిసెంబర్ 15, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని శుక్రవారం గిరి జాగృతి అసోసియేషన్ అధ్యక్షులు మోరి సింహాచలం విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిసి దుశాల్వతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతంలో నెలకొన్న సమస్యలను సజ్జల రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించమని కోరారు. గిరిజన ప్రాంతంలో మెడికల్ కళాశాల మంజూరు చేసినందుకు ఈ సందర్భంగా మోరి సింహాచలం ధన్యవాదాలు తెలియజేశారు. కాగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో, కేజీబీవీ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని, గిరిజన ప్రాంతంలో జీవో నెం.3 పునరుద్ధరించే కార్యక్రమం చేపట్టాలని కోరినట్లు ఆయన విలేకరులకు తెలియజేశారు. సజ్జలను కలిసిన వారిలో పెద్దలు గణేష్ రెడ్డి, అడ్వకేట్ వి మోహన్ రావు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల ట్రోఫీని ఆవిష్కరణ



గాజువాకడిసెంబర్ 15,ప్రభాతవార్త

గాజువాక పాత కర్నవానిపాలెం బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింహారావు కార్యాలయంలో 13వ రాష్ట్రస్థాయి కిక్ భాక్సింగ్ పోటీల ట్రోఫీని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ డిసెంబర్ 17వ తేదీ ఆదివారం గాజువాక జగ్గు జంక్షన్ వద్ద అమరావతి పార్కులో రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు జరగనున్నాయని అన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారు జనవరి మూడు నుండి ఆరవ తేదీ వరకు న్యూఢిల్లీ తల్కటోరా ఇండోర్ స్టేడియంలో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కిక్ బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంట నూకరాజు, ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షులు వెంకట్, సీనియర్ కోచ్ ప్రేమ్, బాటా శ్రీను, కోచ్ కరణం సన్నీ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దువ్వాడ రైల్వే స్టేషన్ ఎస్.సి.సి మెంబర్లులకు నియామకం పత్రాలు అందజేత



గాజువాక డిసెంబర్ 15,ప్రభాతవార్త

గాజువాక పాత కర్నవానిపాలెం బీజేపీ కార్యాలయంలో కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆద్వర్యంలో దువ్వాడ రైల్వే స్టేషన్లో స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యులుగా నూతనంగా నియమితులైన బిజెపి సీనియర్ నాయకులు బాటా శ్రీనివాస్, శశిధరన్ పిల్లై, మంత్రి పట్నాయక్, సియ్యాద్రి అప్పలరాజులకు శుక్రవారం నియామకపత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ బీజేపీ పార్టీలో కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. దువ్వాడ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు ప్రదాని మోదీ ఇటీవలె ఇరవై ఆరు కోట్ల రూపాయలు నిధులు కేటాయించారని అన్నారు. విశాఖ రైల్వే జోన్‌కి కేంద్రం కట్టుబడి వుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించకపోవడం వల్లే రైల్వే జోన్ పనులు ఇంకా ప్రారంభం కాలేదని అన్నారు. అనంతరం నూతనంగా నామినేటెడ్ పదవులు పొందిన నాయకులు మాట్లాడుతూ తమ సేవలను పార్టీ పెద్దలు గుర్తించి దువ్వాడ రైల్వే స్టేషన్లో కన్సల్టేటివ్ కమిటీలో నామినేటెడ్ పదవి ఇచ్చినందుకు రైల్వే శాఖ మంత్రికి, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావుకి, రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరికి, జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటికి, గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావుకి ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా శ్రీ మహేశ్వరి దేవి విజయోత్సవం



గాజువాక, డిసెంబర్ 15,ప్రభాతవార్త

స్టీల్‌ప్లాంట్ సెక్టార్-6 శివాలయ ప్రాంగణంలో గల శ్రీ మహేశ్వరి దేవి విజయోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా గణపతి ఆరాధన, విశేష శ్రీచక్ర నవావర్ణార్చన, సామూహిక లక్ష కుంకుమార్చన, పరివారదేవతా మూలమంత్ర సహిత నవావర్ణార్చనా దేవాతా హెూమములు, మహాపూర్ణాహుతి, అనంతరం మహా ప్రసాద వితరణ చేపట్టారు. సాయంత్రం ఆధ్యాత్మిక ప్రసంగాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గౌరీ పరమేశ్వర్ల అనుపు మహెూత్సవ ఏర్పాట్లు పరిశీలన



గాజువాక డిసెంబర్ 15, ప్రభాతవార్త

జీవీఎంసీ 60వ వార్డు ఇందిరా కాలనీ అశోక్ నగర్‌లో గౌరీ పరమేశ్వరుల మహెూత్సవ సందర్భంగా శనివారం జరగనున్న అనుపు కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో మల్కాపురం లా అండ్ ఆర్డర్ విభాగ ఎస్సై దేవుడమ్మ ఏఎస్ఐఎం ఎం నాయుడు కలిసి గౌరీ పరమేశ్వరుల ఆలయ కమిటీ సభ్యులతో మహెూత్సవాల ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఈ మహెూత్సవంలో ఏ ఏ ప్రాంతాలలో ఊరేగింపుతో పాటు సాంస్కృత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రాంతాలను పరిశీలించారు. ఈ పర్యవేక్షణలో ఆలయ గౌరవ అధ్యక్షులు నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్ని రావు పోలీసులకు మహెూత్సవాల ప్రక్రియను వివరించారు. ఈ సందర్భంగా సరగడం పత్ని రావు మాట్లాడుతూ ఈ మహెూత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేశామని దీనికి స్థానిక పోలీసులు కూడా సహకారం ఎంతో అవసరమని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దాడి నాగరాజు ఆడారి కృష్ణ అప్పారావు భీశెట్టి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు



చోడవరం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ వనితా క్లబ్ ఆధ్వర్యంలో మాడుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అమరజీవి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను తెలుగువారి కోసం ఆయన చేసిన త్యాగాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వనిత క్లబ్ ప్రతినిధులు పాలకుర్తి సర్వారావు, పుట్ట మాధవి, పుట్ట సప్తగిరి, పి స్వాతి, కే సంతోషి, పి.పద్మ పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి యూత్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు



చోడవరం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్ర అవతరణానికి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు శుక్రవారం చోడవరం ఆర్యవైశ్య సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చోడవరం ఆర్యవైశ్య సంఘ భవనం (చిన్న సత్రం) దగ్గర ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య సంఘ భవనం చైర్మన్ కొల్లూరు మంగరాజు హాజరవ్వగా, యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కొల్లూరు మణికుమార్, సెక్రటరీ కేతవరపు రామకృష్ణ, ట్రెజరర్ పూసర్ల కిరణ్, యూత్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ సత్యవరపు శ్రీనివాసరావు, క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్స్ క్లబ్ డైరెక్టర్లు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## నాలుగవ రోజుకు చేరుకున్న అంగన్వాడీల సమ్మె.. పలువురు మద్దతు



చోడవరం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు చేస్తున్న సమ్మె శుక్రవారం నాటికి నాలుగో రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నాలుగు రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మెలో భాగంగా మాడుగుల బస్ కాంప్లెక్స్ వద్ద ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు అంగన్వాడీలు చేస్తున్న దీక్షా శిబిరంలో చీడికాడ మాడుగుల ప్రాజెక్ట్ యూనియన్ నాయకులు మేడపు రెడ్డి జానకి బేతా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ దేశంలో మాతృ మరణాలు, శిశు మరణాలు తగ్గించడానికి, పోషకాహారాన్ని అందించడానికి పిల్లల సమగ్ర అభివృద్ధి పథకం (ఐసిడిఎస్) మంచి కృషిచేస్తుందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఐసిడిఎస్‌కు తగిన నిధులు కేటాయించకపోవడంతో మన దేశంలో ఇంకా పోషకాహార లోపం కొనసాగుతుందని, ఆకలితో అలమటించే వారి సంఖ్య పెరిగి మన దేశ స్థానం ప్రపంచంలో దిగజారిందన్నారు. రకరకాల పథకాల పేర్లతో ముఖ్యపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు నాణ్యమైన సరుకులను సరఫరా చెయ్య డం లేదన్నారు. గర్భిణీలు, బాలింతల ముఖాలను ఫోటో గుర్తించిన తరువాతే పోషకాహారం ఇవ్వాలని ప్రభుత్వం షరతు విధించిందని వీటితో పాటు అనేక యాప్‌లు పెట్టి తీవ్ర పనివత్తిడికి, ఫ్రీ స్కూల్ నిర్వహణకు కూడా ఆటంకంగా ఈ యాప్‌లుంటున్నాయన్నారు. పాదయాత్ర సందర్భంగా జగన్మోహ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అదనంగా వేతనాలు పెంచుతామని చెప్పి నేటికి 5ఏళ్ళు కావస్తున్న అంగన్వాడీలకు వేతనాలు పెంచకుండా మోసం చేయడం సరికా దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ, పదవీ విరమణ పథకాలను అమలు చెయ్యమన్న సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘం సిఐటియు నాయకులు ఇరట నరసింహమూర్తి ఆర్ దేముడు నాయ డు మద్దతు తెలియజేశారు. చీడికాడ మాడుగుల మండలాల అంగన్వాడీ హెల్పర్ వర్కర్స్ పాల్గొన్నారు.

### భారత రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ పునర్నిర్మాణం

## కమిటీ మెంబర్‌గా రవికుమార్ పెనుమాక నియామకం

పాడేరు, డిసెంబర్15, ప్రభాతవార్త



భారత రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ పునర్నిర్మాణం మెంబర్‌గా అరకు పార్లమెంటు పరిధిలోని ప్రముఖ వ్యక్తులు, సాధారణ ప్రజలు కేటగిరి కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ఎస్సీఏ స్టేషన్లలో నామినేటెడ్ చేయబడ్డ వ్యక్తుల జాబితాలో అరకు నుంచి పెనుమాక రవికుమార్, కృష్ణా రావు, బి.డొంబి నాయుడు, బిసైయి మూర్తి, జన్ని చినతల్లిని నియామకం చేసినట్టు రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ మనోహా రైల్వే బోర్డు నుండి ఉత్తర్వులు అందినట్టు రవికుమార్ పెనుమాక ఒక ప్రకటనలో తెలిపారు. తమకు ఈ అవకాశం ఇచ్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావుకి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావుకి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## గొప్ప త్యాగమూర్తి. అమరజీవి పొట్టి శ్రీరాములు

### విశాఖ నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

గొప్ప త్యాగమూర్తి అమరజీవి పొట్టి శ్రీరాములని విశాఖ నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా నగర పోలీస్ కమిషనరేట్‌లో శుక్రవారం పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఒక గొప్ప త్యాగమూర్తి, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడు, మహనీయుడని కొనియాడారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం జీవితాంతం కృషి చేసిన మహా వ్యక్తి అన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాల ద్వారా వారి జీవితం నుంచి స్ఫూర్తి పొంది యువత సన్మార్గంలో దేశభక్తితో మెలగాలని కోరారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. ఆయన చేసిన త్యాగాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించి, స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.సీ.పి-2 కే.ఆనంద రెడ్డి, ఎ.డి.సి.పిలు, ఎ.సి.పిలు, ట్రాఫిక్ ఎ.డి.సి.పిలు, ఎ.సి.పిలు, ఏ.ఓ, డిపో సిబ్బంది, ఆర్మడ్ రిజర్వ్ ఎ.డి.సి.పి, ఎ.సి.పి లు, ఆర్.ఐలూ, పి.ఆర్.ఓ ఇతర పోలీసు అధికారులూ, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది గ్రీవెన్స్‌కి 21 వినతులు

### -వినతులను పరిశీలించిన సీపీ రవిశంకర్ అయ్యనార్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నగర పోలీస్ కమిషనర్ డా.ఏ.రవి శంకర్ తమ కార్యాలయంలో నగర పోలీసు సిబ్బందికి గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. నగర ఎల్ అండ్ ఓ, ట్రాఫిక్, క్రైమ్, ఆర్మడ్ రిజర్వు సిబ్బంది శాఖా పరంగా ఉన్న తమ సమస్యలను నేరుగా సిపి రవిశంకర్‌కి వినతులగా ఇచ్చేందుకు ప్రతీ నెలా మూడవ శుక్రవారం ఈ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.తాజాగా శుక్రవారం జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో 21 మంది సిబ్బంది తమ వినతులను సిపి రవిశంకర్‌కి తెలియజేశారు. 12 మంది అనకాపల్లి నుండి సిటీకి బదిలీ చేయమని, ప్రమోషన్లకు సంబంధించిన, ఇంక్రిమెంట్స్‌కు సంబంధించిన, ఏఆర్ ఎస్సై ప్రమోషన్ కోటా పెంచమని, అనారోగ్య సమస్యల వల్ల సిటీ పరిధిలో బదిలీలకు సంబందించి, సరెండర్ డబ్బులు తక్కువగా వచ్చాయని వాటిని తిరిగి ఇప్పించమని వినతులు అందజేశారు. ఈ సందర్భంగా సి.పి రవిశంకర్ వినతులను పరిశీలించి అవసరమైన వాటికి తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను అదేశించారు. ఇదిలా ఉండగా గత నెల నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో వచ్చిన 19 వినతలకు గానూ 16 పరిష్కరించబడ్డాయని పోలీస్ అధికారులు పేర్కొన్నారు. కాగా వీటిలో 2 వినతులు పరిగణలోనికి తీసుకోబడేవి కావనీ,మిగిలిన ఒక వినతి పరిష్కరించే దశలో ఉన్నట్టు తెలిపారు.

## డయల్ యువర్ పోలీస్ కమిషనర్‌కు 18 ఫిర్యాదులు

### -వృద్ధుల ఫిర్యాదుల కోసం అదనంగా 30ని.లు కేటాయించిన సీపీ రవిశంకర్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా.ఏ.రవిశంకర్ శుక్రవారం డయల్ యువర్ సీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి నెల 1, 15వ తేదీల్లో ఉదయం 11గం.ల నుండి 12గం.ల వరకూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ 0891-2523408 నంబరులో అందుబాటులో ఉండి 18 మంది కాలర్స్‌తో ఫోన్ మాట్లాడి, తమ సమస్యలను తెలుసుకొన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలకు చట్టపరమైన చర్యలు తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు.

### వృద్ధుల నుండి వెల్లువెత్తిన ఫిర్యాదులు..

దయాల్ యువర్ పోలీస్ కమిషనర్ కార్యాలక్రమంలో వృద్ధుల ఫిర్యాదుల కోసం సీపీ అదనంగా 30ని.లు కేటాయించారు. దీంతో పలువురు వృద్ధులు తమ సమస్యలను సీపీకి వెల్లడించుకొన్నారు.

### వృద్ధులు ఇచ్చిన ఫిర్యాదులు ఇవే..

ఆరిలోవకి చెందిన 65 ఏళ్ల వృద్ధురాలు తన ఇల్లు సరిహద్దు గోడను పక్కింటి వాళ్ళు పగలగొట్టి వారిని పరివిధాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని తనకు న్యాయం చెయ్యమని ఫిర్యాదు చేశారు. పీఎం పాలెంకి చెందిన 73 ఏళ్ల వృద్ధురాలు తమ ఇండ్ల స్థలం ఒప్పందం ప్రకారం అభివృద్ధి కొరకు ఒకరికి ఇవ్వటం జరిగిందని. అతను అభివృద్ధి చేయకుండా వారికీ అద్దె చెల్లించకుండా ఇబ్బంది పెడుతున్నారని ఫిర్యాదు చేశారు. ఎంవిపికి చెందిన 77 ఏళ్ల వ్యక్తిని నమ్మించి బ్యాంకు అకౌంట్ వివరాలు చెప్పమని, రూ.27 లక్షలు ట్రాన్స్‌ఫర్ చేసుకొని మోసం చేసారని తనకు న్యాయం చెయ్యమని ఫిర్యాదు చేశారు. ఫోర్త్‌టౌన్‌కి చెందిన 76 ఏళ్ల వృద్ధురాలు తను నివసిస్తున్న అపార్ట్మెంట్‌లో వారు ఇబ్బంది పెడుతున్నారని ఆమె ఒక్కరే ఉంటున్నారని న్యాయం చెయ్యమని ఫిర్యాదు చేశారు. తగరపువలస కు చెందిన 55 ఏళ్ల వృద్ధురాలు తన భర్త చనిపోయిన తర్వాత నుంచి తన కుమారుడు తనని పట్టించుకోవటం లేదని తనని వదిలేసి వేరొక ఇంటిలో ఉంటున్నారని న్యాయం చెయ్యమని ఫిర్యాదు చేశారు. వృద్ధుల ఫిర్యాదులు కాల్స్ ద్వారా అందుకున్న సీపీ రవిశంకర్ తక్షణం సంబంధిత అధికారులకు వృద్ధుల నివాసాలు చేరుకొని వారి సమస్యలను నేరుగా పరిష్కరించ వలసినదిగా ఆదేశాలు జారీచేశారు. ఇప్పటికే అరిలోవ, పీఎం పాలెం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్లు సదరు వృద్ధుల వద్దకు చేరుకొని వారి సమస్యలను పరిష్కరించే దిశగా సత్వర చర్యలు తీసుకోగా, ఒకరి ఫిర్యాదు సైబర్ క్రైమ్‌కు చెందినది కావడంతో వారికి బదలాయించారు. మిగిలిన రెండు ఫిర్యాదులు కూడా అత్యంత వేగముగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నారు. గడిచిన డిసెంబర్ 2న జరిగిన డయల్ యువర్ సి.పి కార్యక్రమానికి 23 ఫిర్యాదులు రాగా, వాటిలో ట్రాఫిక్ సమస్యలకు సంబంధించి రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్‌లో వస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలగిస్తున్నారని, ఫుట్ పాత్‌లు ఆక్రమించి దుకాణాలు నడుపుతున్నారని వచ్చిన ఫిర్యాదులకు ఏ.సి.పి స్థాయి అధికారితో దర్యాప్తు చేయించి, ఆయా ప్రాంతాలను ప్రత్యేకముగా సందర్శించి, ప్రత్యామ్నాయ మార్గాలపై పలు ఆదేశాలు జారీ చేసి ఫిర్యాధులను పరిష్కరించారు, గత డయల్ యువర్ సి.పి కార్యక్రమానికి వచ్చిన 23 ఫిర్యాదులలో 20 ఫిర్యాదులు పరిష్కారం కాగా, 1 ఫిర్యాదుదారుని ఫిర్యాదు జీవీఎంసీ వారికీ తెలియజేశారు., మిగిలిన 2 ఫిర్యాదుదారుల ఫిర్యాదులు పరిష్కారం చేశారు. డయల్ యువర్ సి.పి కార్యక్రమానికి ఈ 0891-2523408 నంబరుకు కాల్ చేసి నేరుగా మీ సమస్యలను నగర పోలీస్ కమిషనర్ డా.ఏ.రవి శంకర్‌కి తెలియజేయవచ్చు. అదేవిధంగా సిపి రవిశంకర్‌కి వాట్సాప్ ద్వారా ఫొటోస్, వీడియోస్‌తో కూడిన ఫిర్యాధులు 9493336633 నంబరుకు ఇవ్వవచ్చు, అలాగే ప్రతీ సోమవారం జరిగే స్పందన కార్యక్రమం ద్వారా కూడా ప్రజలు పోలీస్ కమిషనర్‌కి ఫిర్యాదులు ఇవ్వవచ్చు అని తెలిపారు. డీ.సీ.పీ-1(ఎల్ అండ్ ఓ) కే.శ్రీనివాసరావు,డీ.సీ.పీ-2(ఎల్అండ్ ఓ) కె.ఆనంద రెడ్డి, ఏ.డీ.సీ.పీ (అడ్మిన్) ఎం.ఆర్.కే రాజు, ఏ-సెక్షన్ సూపరింటెండెంట్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పెందుర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన డీసీపీ-2 ఆనందరెడ్డి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో గల పెందుర్తి పోలీస్ స్టేషన్‌ను శాంతి డీ.సి.పి-2 ఆనందరెడ్డి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ మొత్తం ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ, పోలీస్ స్టేషన్ అవరణలో గల సీజ్ చేయబడిన, వినియోగంలో లేని వాహనాలను పాడవకుండా తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన తెలిపారు. అధికారులు, సిబ్బందితో వారి విధులు నిర్వహిస్తున్న తీరు పరిశీలించి పలు సూచనలు చేశారు.పెందుర్తి స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, పై తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు, స్టేషన్ పరిధిలలో పోలీసింగ్ కనబడేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీపీ ఆదేశాలను అనుసరిస్తూ క్రైమ్ ప్రివెన్షన్, డిటెక్షన్, ప్రాసీక్యూషన్‌కు ఎంతో ఉపయోగపడే సీసీటీవీ కెమెరాలు మరిన్ని వినియోగించు విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్, ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలించాలనీ, గంజాయి రవాణాదారులను అరెస్టు చేయాలనీ, స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన అదేశాలు జారీ చేశారు. విధులలో ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడతాయని కావునా ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భముగా తెలియజేశారు. ఈ సందర్శనలో స్టేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుదాం

### వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించండి -అవసరమైన మరుగుదొడ్ల గుర్తింపు బాధ్యత తీసుకోండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ



పాడేరు,డిసెంబర్15, ప్రభాతవార్త

జిల్లాలో పంచాయతీలను బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దటానికి అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. స్వచ్ఛ భారత్ మిషన్ సూచనల మేరకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నునిడ్ జిల్లాలోని 22 మండలాల ఎంపిడిఓలు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో సుమారు పది వేల మరుగుదొడ్ల అవసరం ఉనట్లు అంచనా వేయటం జరిగిందని, సచివాలయ ఇంజినీరింగ్ సహాయకులు, పంచాయతీ కార్యదర్శి, వాలంటీర్ సర్వే చేసి మరుగుదొడ్ల అవసరాన్ని గుర్తించాలని ఆదేశించారు. అవసరమైన మరుగుదొడ్ల వివరాలను స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ వెబ్ సైట్‌లో నమోదు చేయటం ద్వారా ఎంపిడిఓ డౌన్ లోడ్ చేసుకుని ఆర్ డబ్ల్యుఎస్‌కు పంపించటం జరుగుతుందని, వాటికి జిల్లా కలెక్టర్ పరిపాలనా పరమైన మంజూరులు జారీ చేయటం జరుగుతుందని వివరించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల లబ్దిదారుల వివరాలు బ్యాంకు ఖాతా వివరాలు తీసుకొని, మంజూరు అనంతరం జియో టాగింగ్ చేయాలని ఆదేశించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని లబ్దిదారులు రెండు సైజులలో నిర్మించుకోవచ్చని, మరుగుదొడ్ల నిర్మాణ సైజును బట్టి వారికి చెల్లింపులను రెండు దశాలలో నేరుగా లబ్దిదారు ఖాతాకు జమ చేయటం జరుగుతుందన్నారు. 4/3 అడుగుల సైజులో నిర్మిస్తే రూ.12.000లు, 6/4 సైజులో నిర్మిస్తే రూ.15,000లు రెండు దశలలో చెల్లించటం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ నుండి ఆర్ డబ్ల్యు ఎస్ పర్యవేక్షక ఇంజినీర్ లీలా కృష్ణ, మండలాల నుండి ఎంపిడిఓలు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం



అరకులోయ, డిసెంబర్ 15, ప్రభాతవార్త

అరకలోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకు ఏ బి చారిటబుల్ ట్రస్ట్ డా.స్వరూప్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. ఈ శిబిరంలో 18 మంది విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ, మహిళా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు, కో ఎడ్యుకేషన్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుష్ప రాజు, ఎన్ఎస్ఎస్ పిఓలు పసుపులేటి నాగబాబు, వై విజయలక్ష్మి, అనిత కుమారి, బోయి లచ్చన్న దొర, విద్యార్థి సంఘం వైస్ చైర్మన్ బలరాం పాల్గొన్నారు.

## అహల్య భాయ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



అరకులోయ, డిసెంబర్ 15, ప్రభాతవార్త

అరకులోయ మండలం పద్మాపురం పంచాయతీ పద్మాపురం గ్రామంలో శుక్రవారం అహల్య బాయ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం, విశాఖకు చెందిన అనిల్ నీరుకొండ ఆసుపత్రి వర్గాల అనుసంధానంతో రక్తదాన శిబిరం జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శిబిరంలో ఎమ్మెల్యే బిపి, షుగర్, ఈసీజీ, వివిధ వైద్య పరీక్షలు నిర్వహించుకుని, ఉచిత వైద్య శిబిరానికి విచ్చేసిన వారికి అవగాహన కల్పించారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహణ అనంతరం వృద్ధులు, వికలాంగులు తదితరులకు రగ్గులు మరియు చీరలు అరకు నియోజకవర్గం ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరానికి అహల్య భాయ్ ట్రస్ట్ చొరవ చూపడం సంతోషదాయకమన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించిన అహల్య భాయ్ ట్రస్ట్ నిర్వాహకులకు అలాగే అనిల్ నీరుకొండ ఆసుపత్రి వర్గాలకు తన అభినందనలు, ధన్యవాదములు తెలియజేశారు. ఈ విధమైనటువంటి ఉచిత వైద్య శిబిరాలు గిరిజనులు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చిచ్చారు. వైద్య శిబిర కార్యక్రమంలో అహల్య భాయ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్రీ శాంతి స్వరూప్, వారి బృందం, పద్మాపురం పంచాయతీ సర్పంచ్ పెట్టేలి సుస్మిత, వైసిపి పార్టీ మండల సీనియర్ నాయకుడు పెట్టేలి శుక్ర, వైసీపీ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చిక్కుడు సుధీర్ కుమార్, మండల ఎంపిపి రంజపల్లి ఉషారాణి, వైస్ ఎంపీపీ కిల్లో రామన్న పాల్గొన్నారు.

## న్యాయం జరిగే వరకూ తోడుగా ఉంటాం

అరకులోయ, డిసెంబర్ 15, ప్రభాతవార్త



టిడిపిలో సివేరి అబ్రహంకు న్యాయం జరిగే వరకు తోడుగా ఉంటామని ఆ పార్టీకి చెందిన 6 మండలాల నాయకులు అబ్రహం కు భరోసా ఇచ్చారు. శుక్రవారం అరకులోయలో అబ్రహం మద్దతు దారులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అబ్రహం మాట్లాడుతూ టిడిపిలో తనకు న్యాయం జరిగే వరకూ అరకు నియోజకవర్గం చెందిన ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు తోడుగా ఉంటామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో 6 మండలాల నాయకులు బుజ్జిబాబు, బాకూరు వెంకటరమణ రాజు, కె అప్పారావు, సాగర సత్యవతి, కమిడి సుబ్బారావు. ధన్నేరావు తేడబారి ఆనందరావు, సూర్యకాంతం. అండిబ సర్పంచ్ సత్యనారాయణ, శశిభూషన్, కామేశ్వరరావు, త్రినాధ్, కూడా వెంకటరావు, కుడా భూషణం కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## 18న మెగా ఆరోగ్య శ్రీ కార్యక్రమం ప్రారంభం

నక్కపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఈనెల 18న ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం, తాడేపల్లి నుండి మధ్యాహ్నం 12:00 గంటలకు మెగా ఆరోగ్యశ్రీ అవగాహన కార్యక్రమాన్ని వర్చువల్‌గా ప్రారంభించనున్నారని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎండిఓ వీ. శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి మండల స్థాయిలో ఎంపిడిఓలు, అదనపు డిఎంహెచ్ఓలు, డిప్యూటీ డిఎంహెచ్ఓలు, సిహెచ్‌సి సూపరింటెండెంట్లు, ఏపి స్వాన్, పిహెచ్‌సి ఎంఓఎస్, ఎంపిపి, ఎంపిటిసి, స్థానిక ప్రజాప్రతినిధులు సచివాలయం స్థాయిలో (యూట్యూబ్ స్ట్రీమింగ్ ద్వారా) పంచాయతీ కార్యదర్శులు, ఎఎన్ఎంలు ఆరోగ్యం, కార్యదర్శులు, మహిళా పోలీసులు, ఆశాలు, ఇతర సెక్రటేరియట్ సిబ్బంది సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పని ప్రదేశాల నుండి (యూట్యూబ్ స్ట్రీమింగాద్వారా) ఆరోగ్యశ్రీలోని ఇతర ఫీల్డ్ సిబ్బందితో పాటు ఆరోగ్య మిత్రలు వారి కార్యాలయాల నుండి ప్రారంభ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.18న మండల ప్రజా పరిషత్ నక్కపల్లి కార్యాలయము నందు వీడియో కాన్ఫిరేన్స్ నాకు హాజరు కావలసిందిగా కోరారు.

## వైద్య సిబ్బంది శ్రమదానం..



నక్కపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

స్థానిక 50 పడకల ఆస్పత్రిలో ఎయిడ్స్ కంట్రోల్ నివారణా సంస్థ, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీమ్, సమిధ స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో శుక్రవారం శ్రమదానం చేశారు. ఆస్పత్రి ఆవరణలో వున్న అనేక వ్యర్థాలు, పిచ్చిమొక్కలను ఈ సిబ్బంది తొలగించారు. ఆస్పత్రి ప్రవేశ ద్వారం, ఆస్పత్రి ఆవరణ, వాటర్ ప్లాంట్ పరిసరాల్లో శ్రమదానం చేసి శుభ్రం చేశారు. వారిని ఆస్పత్రి సూపరిటెండెంట్ డాక్టర్ ఈశ్వర ప్రసాద్ అభినందించారు.

## హాకీ క్రీడాకారులకు అభినందనలు...



నక్కపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం కేంద్రం నక్కపల్లి గ్రామంలో బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ అండర్ 19టోర్నమెంట్ లో భాగంగా వారి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడేటి శంకర్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్ హాజరై క్రీడాకారులను అభినందించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఇటువంటి క్రీడాకారులు గ్రామీణ ప్రాంతంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలు ద్వారా ఆడేందుకు రావడం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అవుతాయని అన్నారు. క్రీడాకారులను కలిసిన వారిలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కోసూరి శ్రీను, అనకాపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయుకులు ఐ ఆర్ గంగాధర్, అనకాపల్లి పట్టణ అధ్యక్షులు దాసరి సంతోష్, సబ్బవరం మండలం కాంగ్రెస్ నాయకులు బైలపూడి రాంబాబు, లను హాకీ క్లబ్ అధ్యక్షులు బలిరెడ్డి సూరిబాబు ,ప్రధాన కార్యదర్శి కొలనాటి తాతాజీ, కొస్ రాంబాబు, కొలనాటి నానాజీలు అభినందించారు.

## ఆ గ్రామాలకు తీరని రహదారి సమస్య...


నక్కపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త



దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వలేదన్న చందంగా నక్కపల్లి మండలం కొర్రవానిపాలెం గ్రామస్థుల పరిస్థితి. నాలుగు దశాబ్దాల నుంచి ఉపమాక, ఎన్. నర్సాపురం గ్రామాల జంక్షన్ నుంచి కొర్రవానిపాలెం గ్రామానికి వెళ్లే రహదారిని నిర్మించలేదు. దీంతో వర్షం వస్తే ఈ గ్రామ విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేక పోయేవారు. అయితే ఎమ్మెల్యే బాబూరావు సిఫార్సు మేరకు పంచాయతీరాజ్శాఖ ద్వారా ఈ రహదారి నిర్మాణానికి ప్రభుత్వం రూ84.60లక్షలు నిధులు మంజూరు చేసింది. 2023 ఫిబ్రవరి4న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు రహదారి పనులకు శంకుస్థాపన చేశారు.టెండరు నిబంధనల ప్రకారం 2023 మార్చి 26 నాటికి ఈ రహదారి పనులను కాంట్రాక్టరు పూర్తి చేయాల్సివుంది. ఈ రహదారితో పాటు సమీప గ్రామాల్లో మరికొన్ని రహదాయల నిర్మాణ పనులకు సంబంధించి రూ.2.71కోట్లతో రావులపాలెంకు చెందిన కల్యాణి కనస్ట్రక్షన్ సంస్థకు అప్పగించారు. ఇందులో రూ.84.60ల క్షల వ్యయంతో కి.మీ పొడవునా కొర్రవానిపాలెం గ్రామానికి తారు రోడ్డు నిర్మించవల్సివుంది. కానీ ఇప్పటి వరకూ రహదారి నిర్మాణం పూర్తి చేయకపోవడం, రోడ్డుపై కంకర చిప్స్, వేసి వదిలేయడం వల్ల ఏ మాత్రం బైక్పై వేగంగా వెళ్లినా బోల్తాపడుతున్నారు. వర్షం వస్తే ఈ రోడ్డుపై ప్రయాణించేవారి బాధ వర్ణణాతీమని చెప్పాలి. గడువు దాటి 9 నెలలు పూర్తయినా ఈ రహదారి నిర్మాణ పనులు అంసపూర్తిగా వదిలేయడం వల్ల గ్రామస్థులు మండిపడుతున్నారు. ఇందుకు సంబంధించి అధికారుల పర్యవేక్షణ కూడా లేకపోవడం, కాంట్రాక్టరు పట్టించుకోకపోవడం తమ గ్రామానికి శాపంగా మారిందని గ్రామస్థులు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. ఇప్పటికైనా ఎన్నికల నోటిఫికేషన్ రాకుండా రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరుచున్నారు.

## నక్కపల్లిలో రాష్ట్ర స్థాయి అండర్-19

### బాల, బాలికల హాకీ పోటీలు... హెూరా హెూరీగా సాగుతున్నాయి...



నక్కపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

నక్కపల్లి కేంద్రంగా 13 జిల్లాల నుంచి సుమారు 600 మంది క్రీడాకారులు హెట్టిరో హాకీ క్లబ్ ప్రాంగణంలో పోటీలకు సిద్ధమయ్యారు. రెండోరోజైన శుక్రవారం బాలుర విభాగంలో అనంతపురం జట్టుపై కడప జట్టు, కృష్ణా జిల్లా జట్టుపై చిత్తూరు, ప్రకాశం జట్టుపై నెల్లూరు, తూ.గోదావరిపై విశాఖ జిల్లా జట్లు విజయం సాదించాయని నిర్వాహకులు చెప్పారు. బాలికల విభాగంలో గుంటూరుపై ప్రకాశం, అనంతపురంపై విశాఖ, కడపపై చిత్తూరు, కృష్ణాజిల్లాపై ప్రకాశం, కర్నూలుపై తూగో జిల్లా, ప్రకాశంపై చిత్తూరు జట్లు విజయం సాధించాయి. బాలబాలికల విభాగానికి సంబందించి సెకండ్ సెమీఫైన్లో ఈస్ట్ గోదావరిపై విశాఖ విజయం సాధించి ఫైనల్కు, ప్రకాశం జట్టు పై విజయం సాధించి చిత్తూరు ఫైనల్కు చేరాయి. బాలుర విభాగంలో విశాఖ, కడప జట్లు ఫైనల్కు చేరినట్టు నిర్వాహకులు చెప్పారు. ఈ పోటీలను టోర్నమెంట్ అబ్జర్వర్ సుధీర్, ఎసీఎఫ్ జిల్లా సెక్రటరీ రాంబాబు, బీఎస్ హాకీ క్లబ్ వ్యవస్థాపకుడు బలిరెడ్డి సూరిబాబు, సెక్రటరీ తాతాజీ పర్యవేక్షిస్తున్నారు.

## వితరణ



విజయనగరం అర్బన్, డిసెంబర్ 16, ప్రభాతవార్త

జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జిశ్రీనివాసరావు (చిన్నశ్రీను) ఇంట్లో పని చేస్తున్న పొదిలాపు పద్మ కుమార్తె వివాహ మహోత్సవం సందర్భంగా శుక్రవారం ఆమె కుమార్తె వివాహం సందర్భంగా చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ సాయి, సంతోష్‌లను ఆశీర్వదించి వారికి పసుపు,కుంకుమలు, చీర, సారె, ఆర్థిక సాయం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. పెళ్ళి కూతురు, పెళ్ళి కొడుకు ఆయురోగ్యాలతో ఉండాలని మనసార కోరుకుంటున్నానని సిరిసహస్ర ఆకాంక్షించారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములకు ఘన నివాళి



విజయనగరం అర్బన్, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ఆంధ్రరాష్ట్ర సాధన కోసం అమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు 71వ వర్థంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో పొట్టి శ్రీరాముల చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర నాగలక్ష్మి ఘనంగా నివాళులు అర్పించారు. పొట్టి శ్రీరాములు ప్రాణాన్ని త్యాగం చేయడం వల్ల మద్రాసు నుంచి వేరై ఆంధ్రప్రదేశ్‌గా అవతరించిందన్నారు. ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేసినప్పుడే ఆయనకు ఘనమైన నివాళి అర్పించిన వారవుతారని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. నేటి యువత పొటి శ్రీరాముల్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్ఒ అనిత, డిఆర్‌డిఎ పిడి చక్రవర్తి, డిసిహెచ్ఎస్ డాక్టర్ గౌరీశంకరరావు, జిల్లా బీసీ సంక్షేమాధికారి కె.సందీప్ వివిధ శాఖాధికారులు కలెక్టర్ ఏఓ దేవీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డీవీఎల్ స్కూల్లో వార్షికోత్సవ వేడుకలు



శృంగవరపుకోట, డిసెంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని భవానీనగర్ డీవీఎల్ స్కూల్లో శుక్రవారం పాఠశాల వార్షికోత్సవ ప్రారంభం వేడుకలలో భాగంగా పాఠశాలలో వ్యవస్థాపకులు డాక్టర్ వరలక్ష్మి క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వరలక్ష్మి మాట్లాడుతూ క్రీడలు వలన శారీరక, మానసిక దృఢత్వం పెరుగుతుందని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కండిపల్లి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు గెలుపు ఓటములను సమాన స్థాయిలో స్వీకరించాలని, క్రీడలు వల్ల మానసిక స్థైర్యం పెరుగుతుందన్నారు. వ్యాయామ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బార్గవ్‌రామ్ పాల్గొన్నారు. రన్నింగ్ త్రోబాల్, వాలీబాల్ వంటి వివిధ రకాల ఆటల పోటలను నిర్వహించారు. స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా జగన్మోహన్ రెడ్డి



గుర్ల, డిసెంబర్ 16, ప్రభాతవార్త

రైతులకు అండగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఉంటుందని పలాసా నియోజకవర్గం పరిశీల కులు కె.వి.సూర్యనారాయణ రాజు తెలిపారు. శుక్రవారం తెట్టంగి రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అండగా వెఎస్సార్ ప్రభుత్వం ఉంటుందన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో తడసిన దాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ జిల్లా కార్యవర్గ సభ్యడు పొట్నూరు సన్యాసినాయుడు, తెట్టంగి సొసైటీ చైర్మన్ రవిబాబు, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు మధుసూదనరావు, మండల పార్టీ అధ్యఓఉడు జమ్ము స్వామినాయుడు, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరావు, గ్రామ పెద్దలు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉపాధ్యాయుల చేయూత

బాడంగి, డిసెంబర్ 16, ప్రభాతవార్త



స్థానిక బాడంగి జడ్పీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఆరుగురు దివ్యాంగ విద్యార్థులకు టెన్త్ స్టడీ మెటీరీయల్ ఇదే పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయి నులుగా పని చేస్తున్న కిలపర్తి నారమ్మ, జి.విజయమ్మలు హెచ్.ఎం సత్యనారా యణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భం గా ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారని ఈ ఏడాది కూడా ఆరుగురు విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు హాజరవుతున్నారు. వీరు కూడా శతశాతం ఉత్తీర్ణత సాధించడానికి ఉపాధ్యాయులు స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందించదగ్గ విషయమని, ఇలా మనసున్న దాతలు దివ్యాంగుల అభివృద్ధికి సాయపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యు.రామారావు దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అగ్ని అస్త్రంతో చీడపీడ నివారణకు ఎంతో దోహదపడుతుంది...

పాచిపెంట, డిసెంబర్ 16, ప్రభాతవార్త



అగ్నిస్త్రం అన్ని రకాల పంటలలో అన్ని రకాల కాయ తోలుచు, ఆకు తినే పురుగుల నివారణకు ఎంతో దోహద పడుతుందని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలో శుక్రవారం పి.కోవలస గ్రామంలో రైతు కె.సత్య నారాయణ మొక్కజొన్న పొలంలో కత్తెర పురుగు ఉధృతిని గమనించడం జరిగిందని దానిని నివారించడానికి ప్రకృతి సేద్యం పిఆర్‌పి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో యాభై లీటర్ల అగ్నిస్త్రం తయారు చేయడం జరిగిందని తెలిపారు.

**తయారీ విధానం ...**

15 లీటర్ల అగ్ని అస్త్రం తయారీకి ముందుగా ఒక కిలో పచ్చిమిర్చి అరకిలో వెల్లుల్లి మూడు కిలోల వేపాకు రెండు కిలోల జామాకు, రెండు కిలోల జిల్లేడు ఆకులను ముద్దుగా తయారు చేసుకుని 15 లీటర్ల ఆవు మూత్రంలో కలిపి నాలుగు పొంగులు వచ్చినంత వరకు మరిగించిన తరువాత 24 గంటలు చల్లార్చి వడగట్టిన ద్రావణాన్ని ట్యాంకుకు ఆర లీటర్లు చొప్పున కలుపుకుని పిచికారి చేసుకోవడం ద్వారా అన్ని పంటలలో ఆకు చుట్టూ లేదా కాయ తొలుచు పురుగులను నివారించుకోవచ్చునని తెలిపారు. ఆర లీటర్లు కుంకుడు రకం కలపడం ద్వారా ఈ కషాయం పంటకు బాగా పట్టి కత్తెర పురుగును సమర్థవంతంగా నివారిస్తుందని తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో పర్యావరణానికి హాని జరగకుండా పురుగులను నివారిస్తూ ఆరోగ్యవంతమైన పంట పండించడానికి ఈ కషాయం ప్రకృతి సేద్యంకి ఎంతగానో ఉపకరిస్తుందని వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పి కుమార్, రైతులు పాల్గొన్నారు.

## నా వ్యక్తిత్వం గురించి అందరికీ తెలుసు : ఎమ్మెల్యే

రామభద్రపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త



బొబ్బిలి నియోజకవర్గం ప్రజలకే కాక జిల్లాలోనే నేను ఎటువంటి వాడిని, నా వ్యక్తిత్వం ఏమిటి అన్నది అందరికీ తెలుసని, ముఖ్యంగా నియోజకవర్గం లో అంగన్వాడీ మహిళలందరికీ నాపై నామాట తీరు బాగా తెలుసునని స్థానిక ఎమ్మెల్యే వెంకట చినప్పల నాయుడు అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక శాసనసభ్యుడు శంబంగి వెంకట చినప్పలనాయుడు అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక పిఎసిఎస్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొన ఒన కొట్టక్కి పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మహిళలపై అనుచిత వాఖ్యానాలు చేశానని పత్రికల్లో రావడం నన్ను బాదించిందన్నారు. రాజకీయ పార్టీలు నా వ్యక్తిత్వంపై దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ నేను అడిన మాటలను వక్రీకరించి ప్రచురించిన ఒక దినపత్రిక యాజమాన్యానికి లీగల్ నోటీసు ఇస్తున్నాని తెలిపారు. నియోజకవర్గంలో అంగన్వాడీ కార్యకర్తలు అందరికీ, వాళ్ల నాయకులకు కూడా నా గురించి నా ప్రవర్తన మాటతీరు తెలుసునని ఈ చిన్న విషయంపై స్పందించాల్సిన అవసరం లేక పోయినా అక్కడ జరిగిన విషయాలన్నీ మీకే తెలుసు కాబట్టి మీ ద్వారానే నా వివరణ ప్రజలకు తెలియాలిస ఉందన్నారు. ఈ సమావేశంలో స్థానిక మండల పరిషత అధ్యక్షుడు చొక్కాపు లక్ష్మణరావు, జడ్పీటీసీ అప్పికొండ సరస్వమ్మ, బాడంగి జడ్పీటీసీ పెద్దింటి రామారావు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బెల్లాన ప్రసాద , స్థానిక పిఎసిఎస్ చైర్మన్ కిర్ల చంద్రశేఖర్, జెసిఎస్ కన్వీనర్ చింత సింహచలంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడిల వినూత్న నిరసన : ఎంపిపిడిఓకి వినతిపత్రం



గజపతినగరం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

అంగన్వాడీలు తమ నిరవధిక సమ్మెల్లో భాగంగా నాలుగో రోజైన శుక్రవారం వినూత్నంగా తమ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద కళ్లకు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన చేపట్టారు. అనంతరం ఎంపిడివో కిశోర్‌కుమార్‌కి తమ వినతి పత్రాన్ని అందజేశారు. అంతకుముందు అంగన్వాఈలు జాతీయ రహదారి కూడలి నుంచి ఎంపిడివో కార్యాలయం వరకు బారీ ర్యాలీ చేపట్టారు ఈ సందర్భంగా అంగన్వాడీల జిల్లా గౌరవాధ్యక్షుడురాలు వి.లక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ల తాళాలు బద్దలు కొట్టడం దురా ౣర్గపు చర్య అన్నారు. కేంద్రాల్లో సామాన్లు పోతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించే వరకు ఈ ఉద్యమాన్ని విరమించేది లేదన్నారు. ప్రాజెక్టు అధ్యఓఉరాలు ఎం.సుభాషిని, కార్యదర్శి పి.జ్యోతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తాను ఇచ్చిన మాటు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలు కనుగుణంగా జీతాలు పెరగకపోవడం వల్ల ఇబ్బందులు గురవుతన్నామన్నారు. చాలీచాలని జీతాలతో కుటుంబ పోషన కష్టంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ నాయకులు రాములమ్మ, నాగమణి, సన్యాసమ్మ, అనురాధ, వై.పద్మావతి, నారాయణమ ్మ, నరసమ్మ, దమయంతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్



మక్కువ, డిసెంబర్ 16, ప్రభాతవార్త

స్థానిక జిల్లాపరిషత్ పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ శుక్రవారం నిర్వహించారు. సైన్స్ ఎగ్జిబిషన్లో మండలంలో వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు వారు తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మావుడి రంగునాయుడు హాజరై విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులు చేసిన ప్రాజెక్టు చూసి హర్షం వ్యక్తం చేశారు. మండలంలో చేసిన మూడు ప్రాజెక్టులు ఎంపిక చేసి జిల్లాలో జరిగే ఎగ్జిబిషన్ 23వ తేదీన పార్వతీపురం డివిఎంఎం హైస్కూల్‌లో ప్రదరి ్శంచనున్నారు. మండల విద్యాశాఖాధికారులు పెంట సత్యనారాయణ, శ్యామ్‌సుందరరావు, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు హేమలత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల నాలుగో రోజు సమ్మె ఉధృతం



సాలూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త

సాలూరు అంగన్వాడీల కార్యకర్తలు తమ సమస్యలు పరిష్కరించాలంటూ చేపట్టిన నిరవధిక సమ్మె నాలుగో రోజుకు చేరుకోవడంతో మరింత ఉదృతం చేశారు. శుక్రవారం ఉదయం పట్టణ రామాథియేటర్ నిరవధిక సమ్మె శిబిరం నుంచి అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు బలగ రాధ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.వై.నాయుడు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు జాతీయ రహదారి గుండా బయలుదేరి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తహశీల్దార్ కార్యాలయం చేరుకున్నారు. తమ సమస్యలతో కూడిన వినతి పత్రం తహశీల్దార్ బాల మురళీకృష్ణకు అందించారు. అనంతరం రాధ, నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల పట్ల రెచ్చ గొట్టే దోరణిని మానుకోవాలన్నారు. అంతేకాకుండా ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం 26 వేలు పెంచాలని తదితర డిమాండ్లతో ప్రభుత్వం తీర్చాలన్నారు. నాయకులు శ్యామల, వరలక్ష్మీ, సత్యసూర్యకళ, విజయ,. నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నారాలోకేష్ యువగళం సభని జయప్రదం చేయాలి

విజయనగరం, డిసెంబర్ 16, ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేస్ పాదయాత్రను జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్ ీ నాయకులు, ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం విజయనగరం పార్టీ కార్యాలయం నటువంటి అశోక్‌బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయనతో పాటు మాజీ కేంద్రమంత్రి, తెలుగుదేశంపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్‌గజపతిరాజు కూడా పాల్గొన్నారు. అనంతరం పట్టాభిరామ్ మాట్లాడుతూ ఎంతో శ్రమకోర్చి యువగళం పాదయాత్రను విజయవంతం చేసిన జాతీయ తెలుగుదేశం పార్టీ నారా లోకేస్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ పాదయాత్ర సందర్భంగా ప్రజలను కలిసి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. అనంతరం ఈ నెల 20వ తేదీన భోగాపురం మండలం పోలిపల్లి వద్ద ముగింపు సభను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణుల్ని ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుతో పాటు జనసేన అధినేత పవన్‌కల్యాణ్ కూడా హాజరవుతారని తెలియజేశారు. కాగా ఈ సమావేశానికి పార్టీ నాయకుడు పోలిపల్లిలో జరిగే నారా లోకేష్ యువగళం ముగింపు సభకు సంబంధించిన అంశాలను చర్చించారు. ఈ సమావేశంలో పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, విజయనగరం నియోజకవర్గ ఇన్‌చార్జి అతిది గజపతిరాజు పాల్గొన్నారు.


## మంత్రి బొత్స వ్యాఖ్యలను ఖండించిన కిమిడి నాగార్జున

విజయనగరం అర్బన్, డిసెంబర్ 16, ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలు ఆయన గౌరవాన్ని తగ్గించే విధంగా ఉన్నాయని విజయనగరం జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ భవిష్యత్‌కోసం బొత్స భయపడాల్సిన పనిలేదన్నారు. తెలుగుభాష ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీ ఉంటుందన్నారు. వైసిపిలా టీడీపీ కాదన్నారు. బెయిల్ రద్దయి జగన్ తిరిగి జైలుకు వెళితే ఆ పార్టీలో ఒక్కరూ కూడా ఉండరని మిగిలిన వైసిపిని కాంగ్రెస్‌లో విలీనం చేస్తారన్నారు. ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొన్న తెలుగుదేశంపార్టీకి కార్యకర్తలకే బలమని వెల్లడించారు. 42 సీట్లను మార్చిన తరువాత బొత్స సమర్థించుకోవడం తగదన్నారు. అసలు సీట్లు మార్చాల్సిన అవసరం ఏమొచ్చింది. మీరు పెట్టిన ఎమ్మెల్యేలు ప్రజల వద్ద నుంచి డబ్బులు దోచేస్తున్నారని నివేదిక రావడం వల్లే మారుస్తున్నారన్నారు. ఆంధ్రరాష్ట్ర ప్రజల తెలివైన వారన్నారు. మీరు తీసుకున్న మద్యం పాలసీ వల్ల ప్రజలల్లో పరివర్తనం తెస్తున్నారని హాస్యస్పదంగా ఉందన్నారు. మునిస్పల్ మాజీ వైస్ చైర్మన్ కనకల మురళీమోహన్, నెల్లిమర్ల తెలుగుదేశంపార్టీ నాయకులు గేదెల రాజారావు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెకు పూసపాటి అతిధి గజపతిరాజు మద్దతు

విజయనగరం అర్బన్, డిసెంబర్ 16, ప్రభాతవార్త



గత రెండు రోజులు నుంచి కలెక్టరేట్ వద్ద అంగన్వాడీలు, ఆశావర్కర్లు తమ న్యాయ పరమైన హక్కుల కోసం పోరాడుతుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని విజయనగరం నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి పూసపాటి అతిది గజపతిరాజు అన్నారు. శుక్రవారం తమ వంతు మద్దతును ఆమె వారికి తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నాటి ప్రతిపక్షనేత నేటి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చమని అంగన్వాడీలు, ఆశలు నిరసన తెలియజేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా వీరిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మైలపల్లి పైడిరాజు, పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్ష,కార్యదర్శి లక్ష్మీప్రసాద్, బంగారు బాబు, బేగం, బేవరభరత్ పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెకు మాజీ ఎమ్మెల్యే మద్దతు

విజయనగరం అర్బన్, డిసెంబర్ 16, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చమని శాంతి యుతంగా దర్నా నిర్వహిస్తుంటే ప్రభు త్వానికి చీమ కుట్టినట్లయినా లేదని విజయ నగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వద్ద అంగ న్వాడీ, ఆశలు నిర్వహించిన దర్నాలో పాల్గొని తమవంతు మద్దతును తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ వర్గానికి నిద్రలేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రంగాల్లో ఈ ప్రభుత్వం విఫలమైందన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని, శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే వీరిపై ప్రజాప్రతినిధులు అనుచిత వ్యాఖ్యానాలు ఏ మేరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆమ్‌ద్మీ పార్టీ మద్దతు తెలియజేసింది.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## కలెక్టరేట్ వద్ద స్వల్ప ఉద్రిక్తత



పార్వతీపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

గత 36 గంటల నుంచి ఆశా వర్కర్లు సమ్మె శుక్రవారం నాడు ముగించారు. ఈ సందర్భంగా బెలగాం ప్రధాన రహదారిలో ప్రదర్శన ఏసి కలెక్టర్ కార్యాలయం గేటు వద్ద బైఠాయించారు. తమ సమస్యలు వినడానికి రెవెన్యూ అధికారులు నిరాకరించడంతో ఆశా వర్కర్లు నినాదాలు చేయటంతో పోలీసులకు ఆశా వర్కర్స్‌కు తోపులాట జరిగింది. ఈ తోపులాటలో సిఐటియు నాయకులను ఇందిరా మన్మధ పట్టణ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు సందాన ఉమాను పోలీసులు వ్యాన్‌లో తీసుకెళ్ళారు. నాయకులు విడిచి పెట్టాలని ఆశ్వా వర్కర్లు నినాదాలు చేశారు. అనంతరం డిఎస్పీ మురళీధర్, సిఐ కృష్ణారావు ఆయకులను విడిచిపెట్టి, సమ్వయం చేసి డిప్యూటీ కలెక్టర్ వారి అనుమతితో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఆశా వర్కర్ల వద్దకు డిఎంఅండ్‌హెచ ఒ జగన్నాథరాజు వచ్చి మీ సమస్యలు పరిష్కారం చేయడానికి జాయింట్ కమిటీ వేస్తానని మీ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి మీ వినతులు తెలియజేస్తానని హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమాన్ని ముగించడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ హామీలు నెరవేర్చకపోతే చలో ముఖ్యమంత్రి కార్యక్రమం చేపడతామని అన్నారు. ఈ శిబిరంలో ఐద్వా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి, ఎస్ఎఫ్ఐ నాయకులు, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు, సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లె వెంకటరమణ మద్దతు తెలిపి ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు, సీపీఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

## ఎంపిడివో కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీ కార్యకర్తలు

వేపాడ, డిసెంబర్ 16, ప్రభాతవార్త



న్యాయపరమైనే తమ సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ అంగన్వాడీ వర్కరు్ల శుక్రవారం వేపాడ మండల పరిషత్ కార్యాలయాన్ని ముట్టడిం చారు. అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసన తెలియజేస్తున్న తమను ప్రభుత్వం పట్టించుకోలేదు సరికదా వేదింపుల కు దిగుతోందని, అంగన్వాఈ కేంద్రాల తాళాలను పగులగొట్టి స్వాదీనం చేసుకోవడం విచారకరమని వారంతా ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ డిమాండ్లను పరిష్కరించాలని లేదంటే ఉద్యమాన్ని మరిత ఉదృతం చేస్తామని వారంతా హెచ్చరించారు. అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులు ఎంపిడిఒ పట్నాయక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సమస్యలను జిల్లా అధికారులకు తెలియజేస్తానని ఎంపిడిఒ హామీ ఇచ్చారు.



## ధాన్యం కేంద్రం ప్రారంభం

భోగాపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో సుందర హరీష్, నాయులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వీరేష్ దేవ్ పెళ్లి రిసెప్షన్

కురుపాం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

కురుపాం చినరాజ ప్రదీప్ దేవ్ తనయుడు తెలుగుదేశంపార్టీ యువ నాయకులు వైరిచర్ల వీరేష్‌దేవ్ ఇటీవల మద్రాసులో వివాహం జరిగింది. శుక్రవారం తన సొంత గ్రామం కురుపాం చినరాజు నివాసముందు ఘనంగా తన పెళ్ళి విందును ఇచ్చారు. ఇందులో కురుపాం నియోజకవర్గ ప్రజలే కాకుండా జిల్లాలో నాయ కులు, పలు గ్రామాల ప్రజలు విందుకు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, పరీక్షత్‌రాజు దంపతులు వధూవరులను ఆశీర్వదించారు. కురుపాం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి జగదీశ్వరి, కురుపాం, జియ్యమ్మవల, గుమ్మలక్ష్మీపురం, గరుగుబిల్లి, కొమరాడ మండలాల నుంచి పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి వీరేష్‌దేవ్ దంపతులను ఆశీర్వదిం చారు. తనతండ్రి మాజీ ఎంపి వైరుచర్ల ప్రదీప్‌దేవ్ దంపతులు సమక్షంలో కార్యక్రమం ఘనంగా జరిగింది.

## యువగళం పాదయాత్ర ముగింపు సభకు తరలిరావాలి



గరివిడి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సభకు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని జిల్లా టీడీపీ అధ్యక్షుడు చీపురుపల్లి నియెఓజవర్గ ఇన్‌చార్జి కిమిడి నాగార్జున పిలుపునిచ్చారు. భోగాపురం మండలం పోలిపల్లిలో జరిగే సభ విజయవంతం చేయాలని ఆయన కోరారు. శుక్రవారం సాయంత్రం నిర్వహించిన చీపురుపల్లి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత ఆకాంక్షలను నెరవేర్చే విధంగా చేపట్టిన యువగళం పాదయాత్ర దిగ్విజయంగా సాగిందన్నారు. అధికార పార్టీ ఎన్ని ఆటంకాలు కలిగించినా తమ యువనేత సంకల్పంతో ముందుకు సాగి చరిత్ర సృష్టించారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ దేశం నాయకులు పైల బలరాం, రౌతు కామునాయుడు, వెన్నె సన్యాసినాయుడు, తిరుమలరాజు కిరణ్‌కుమార్‌రాజు, దన్నాన రామచంద్రుడు, సారిపాక సురేష్, తాడ్డే సన్యాసినాయుడు, బలగం వెంకటరావు, మహంతి అప్పలనాయుడు, పిల్లా అప్పలనాయుడు, మహంతి రమణమూర్తి, కెంగువ దనుంజయ ముల్లు రమణ, మండల చంటి తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీల భారీ ర్యాలీ

లక్కవరపుకోట, డిసెంబర్ 16, ప్రభాతవార్త

మండలంలో తమ సమస్యలు పరిష్కారం కోసం నిరవధిక సమ్మెకు దిగిన అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్ల సమ్మె శుక్రవారం నాల్గొరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో అన్ని గ్రామాల ఉన్న అంగన్వాడీలు, ఆయాలు బారీ ర్యాలీ నిర్వహించి ఎంపిడిఒ ఆఫీస్ వద్ద శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో దర్నా నిర్వహించారు. ఎంపిడిఓ రూపేష్‌కి సీటు నాయకులు తరిని వెంకటరమణ గాడి అప్పారావుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. వీరి సమ్మెకు శుక్రవారం ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌చార్జి కోళ్ళ లలితకుమారి, ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి ఒబ్బిన సత్యనారాయణ, జనసేన పార్టీ నాయకులు కలిసి అంగన్వాడీలకు మద్దతుగా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు అంగన్వాడీల న్యాయపరమైన సమ్మెకు తెలుగుదేశంపార్టీ అండగా ఉటుందన్నారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రాగానే అంగన్వాడీల సమస్యలు తీరేవిధంగా నావంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎల .కోట మండల మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, జామి మండల మాజీ జడ్పీటీసీ బండారు పెదబాబు, ఎల్.కోట మండల పార్టీ అద్యక్షుడు చొక్కాకుల మల్లునాయుడు, జామి మండల జనసేన పార్ీ అధయక్షుడు పి.వి.వి.వర్మరాజు, రామయ్యపాలెం, గ్రామ మాజీ సర్పంచ్ మాకిరెడ్డి శ్రీలక్ష్మి, తదతరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకి కంటి అద్దాలు పంపిణీ

కొత్తవలస, డిసెంబర్ 16, ప్రభాతవార్త



జగనన్న సురక్షలో భాగంగా కంటి తనిఖీల్లో కొత్తవలస మండలంలో ఏడు ప్రభుత్వ పాఠశాలలో 161 మంది విద్యార్థులుకి కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు అప్తాలమిక్ ఆఫీసర్ సి.హెచ్ ఈశ్వరరావు తెలిపారు. వియ్యంపేట జడ్పీ హైస్కూల్‌లో హెచ్.ఎం జి.సాంబశివరావు ఆధ్వర్యంలో 25 మంది విద్యార్థులుకి డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గురుకులంలో ప్రిన్సిపాల్ టి.జయశ్రీ ఆధ్వర్యంలో 30 మంది విద్యార్థులుకి, కేజీబీవీ స్కూల్‌లో కె.విజయకుమారి ఆధ్వర్యంలో 20 మంది విదాయర్థులుకి జడ్పీ హైస్కూల్‌లో హెచ్ఎం ఈశ్వరరావు ఆద్వర్యంలో 26 మంది విద్యార్థులకి ఏపీ మెడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో 31 మంది విద్యార్థులుకి జడ్పీ హైస్కూల్ హెచ్ఎం సునీత ఆధ్వర్యంలో 13 విద్యార్థులు కంటి అద్దాలు అదించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆసిస్టెంట్స్ జె.వి ప్రసాద్, సత్యారావు, స్టాప్ నర్స్ దీప, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్‌షిప్‌కు ఇంపార్టెన్స్

కింగ్ నాగార్జున అక్కినేని రొమాన్స్,ఫ్యామిలీ డ్రామా ఎమోషన్స్‌తో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ'తో రాబోతున్నారు. ఫస్ట్-టైమర్ విజయ్ బిన్నీ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈచిత్రంలో ఫ్రెండ్‌షిప్‌కు కూడ ఇంపార్టెన్స్ ఉంటుంది. సినిమాలోని ఆ లేయర్‌ను ఒక గ్లింప్స్



ద్వారా రివీల్ చేశారు.. అల్లరి నరేష్ కీలక పాత్రలో నటిస్తున్నారు. అంజి పాత్రను ఒక గ్లింప్స్ ద్వారా పరిచయం చేశారు.. ఇది కేవలం పాత్రను పరిచయం చేయటానికి కాదు, అల్లరి నరేష్‌తో నాగార్జునకు ఉన్న రిలేషన్‌ను చాలా అద్భుతంగా చూపించింది.. గ్లింప్స్ నుచూస్తే నరేష్, నాగార్జునతో స్నేహపూర్వక సంబంధాన్ని పంచుకునే సరదా వ్యక్తిగా కన్పించారు. నాగార్జున, అల్లరి నరేష్‌ను కలిసి చూడటం కనులపండువగా ఉంది.. అల్లరి నరేష్ సినిమాకు పెద్ద వాల్యూ అడిషన్.. శివేంద్ర దాశరధి పల్లెటూరి వాతావరణాన్ని అద్భుతంగా చూపించగా, ఎంఎం కీరవాణి తన ఆకర్షణీయమైన సంగీతంతో విజువల్స్‌కు మరింత అందాన్ని తీసుకొచ్చారు. ఈసినిమా టీజర్‌ను త్వరలో విడుదల చేస్తామని గ్లింప్స్ ద్వారా ప్రకటించారు. ఈచిత్రంలో ఆషికా రంగానంద్ హీరోయిన్‌గా నటిస్తోంది..ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై నిర్మాత శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని హై బడ్జెట్‌లో భారీస్థాయిలో నిర్మిస్తున్నారు.. పవన్ కుమార్ సమర్పిస్తున్నారు. ఆస్కార్ విజేత చంద్రబోస్ లిరిక్స్ అందిస్తున్నారు. ఈచిత్రం వచ్చేఏడాది జనవరిలోసంక్రాంతికి రిలీజ్ కానుంది.

# ఆర్జీవీ పొలిటికల్ డ్రామా 'వ్యూహం'

ఎపి సిఎం జగన్ రాజకీయ జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలను ప్రతిబింబించేలా ప్రముఖ దర్శకుడు రాంగోపాల్‌వర్మ 'వ్యూహం' సినిమాను రూపొందించారు.. ఈసినిమాను రామదూత క్రియేషన్స్ బ్యానర్‌లో నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ నిర్మించారు.. ఈసినిమాలో వైఎస్ జగన్ పాత్రలో అబ్దుల్ నటించారు,, వైఎస్‌భారతి పాత్రలో మానస కన్పించింది.. సెన్సార్ అడ్డంకులను దాటుకుని వ్యూహం సినిమా క్లీన్‌యుసర్టిఫికెట్ అందుకుంది.. ఈనెల 29న గ్రాండ్‌గా విడుదల కానుందని మేకర్స్ తెలిపారు.. కాగా శుక్రవారం ఈచిత్రానికి సంబంధించి ట్రైలర్-2ను విడుదల చేశారు. ఈసందర్భంగా రామ్‌గోపాల్‌వర్మ మాట్లాడారు.. సెన్సార్ అడ్డంకులతో మా వ్యూహం సినిమా ఆగిపోయినపుడే చెప్పానని, అరచేతిని అడ్డుపెట్టి సూర్యుడిని ఆపలేనట్టే.. మా సినిమా థియేటర్లలోకి రావటాన్ని అడ్డుకోలేరని ..అది ఇవాళ జరిగిందన్నారు. కథలో వైఎస్ఆర్ మరణం



మొదలై జగన్ అరెస్ట్, ఆయన పార్టీ పెట్టి సిఎం అవటం వంటి అంశాలను ప్రేక్షకులకునచ్చేలా రూపొందించటం జరిగిందన్నారు.నాకు అర్థమైన కోణంలో రూపొందించిన చిత్రమన్నారు. వ్యక్తిగతంగా తనకు రాజకీయాల్లోకి రావాలనే ఆలోచన లేదన్నారు. నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ, దేవుడు కొందరిచేత కొన్ని పనులను లోకకళ్యాణం కోసం చేయిస్తుంటాడని, అలా నాతో ఈసినిమా చేయించాడని భావిస్తున్నానని అన్నారు. ఆర్జీవీ అనే వ్యక్తిని ఎవరూ డబ్బుతో కొనలేరనేది నా అభిప్రాయం అని అన్నారు. ఆయనది వెలకట్టలేని మనస్థత్వం అని అన్నారు. వంగవీటి తర్వావత నేను వర్మగారితో చేస్తున్న సినిమా ఇది అన్నారు. కలిసి సినిమా చేయాలని అనుకున్నామని అలా వ్యూహం, శపథం మొదలయ్యాయని చెప్పారు. వీలైనన్ని ఎక్కవ థియేటర్లలో వ్యూహంను విడుదల చేస్తున్నామని తెలిపారు.


# ఆది సాయికుమార్ 'రుధిరాక్ష'

యంగ్ డైనమిక్ ఆది సాయికుమార్ హీరోగా, వెర్సటైల్ యాక్టర్స్ జెడి చక్రవర్తి, సత్యరాజ్ ప్రధాన పాత్రల్లో 9 స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో తెరకెక్కుతున్న పాన్‌ఇండియా చిత్రం 'రుధిరాక్ష' . శివశంకర్ దేవ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని రాజు జువ్వల నిర్మిస్తున్నారు. డార్క్ థ్రిల్లర్ నేపథ్యలో రూపొందనున్న ఈచిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమం



రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా జరిగింది. తొలి సన్నివేశానికి సముద్రఖని క్లాప్ ఇచ్చారు.. రామ్ తాళ్లూరి కెమెరా స్విచ్చాన్‌చేశారు. తొలి సన్నివేశానికి దర్శకుడు దేవ్ దర్శకత్వం వహించారు. హైటెక్నికల్ వాల్యూస్‌తో తెరకెక్కించనున్నారు. హర్షవర్ధన్‌రామేశ్వర్ సంగీతం అందిస్తున్నారు.. రెగ్యులర్ షూటింగ్ రామోజీ ఫిల్మ్‌సిటీలో ప్రారంభం కానుందని మేకర్స్ తెలిపారు.

## విజయ్ దేవరకొండపై అసభ్యకరంగా ప్రసారం చేసిన వ్యక్తి అరెస్టు



ప్రముఖ హీరో విజయ్‌దేవరకొండ వరుసగా సినిమాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఆయనపై అసభ్యకర కథనాలు ప్రసారం చేసిన ఓవ్యక్తిని పోలీసులు అరెస్టుచేశారు.. యూట్యూబ్ చానల్ వేదికగా ఆయనపై అవమానకరంగా ప్రసారం చేశాడని పోలీసులు తెలిపారు..దీంతో సైబర్‌క్రైమ్‌పోలీసులకు అందిన ఫిర్యాదుమేరకు నిందితుడికి కౌన్సెలింగ్ ఇచ్చి, వీడియోలను, ఛానల్‌ను డిలీట్ చేయించారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.



లేటెస్ట్ ఫోటో షూట్: మానుషీ చిల్లర్

# 'బబుల్‌గమ్' సూపర్‌హిట్ అవుతుంది: రాఘవేంద్రరావు


రవికాంత్ పేరేపు దర్శకత్వంలో యంగ్ హీరో రోషన్ కనకాల తొలిచిత్రం బబుల్‌గమ్.. ప్రమోషనల్ కంటెంట్‌కు ఇప్పటికే మంచిస్పందన వచ్చింది.. ఈసినిమా టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్సస్ వచ్చింది. డిసెంబర్ 29న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. శుక్రవారం థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదలచేశారు.. దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు, ప్రముఖ దర్శకుడు



అనిల్ రావిపూడి, హీరో రానా దగ్గుబాటి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ట్రైలర్‌లో చూపించిన కథాంశం ఆకట్టుకుంది.. సన్నివేశాలు ప్రేక్షకులను కట్టిపడేశాయి. రాఘవేంద్రరావు మాట్లాడుతూ, సుమ మొహం ఆనందంతో ఇపుడే వెలిగిపోతోందని అన్నారు.బబుల్‌గమ్ లో సూపర్‌హిట్ కళ కన్పిస్తోందన్నారు. బబుల్‌గమ్ మాదిరిగానే ఈసినిమా మెల్లగా స్టార్ట్ అయి సూపర్‌హిట్ టాక్‌తో ఎండ్ అవుతుందన్నారు.. రోషన్,మానస కెమిస్ట్రీ చాలా బాగుందన్నారు.. సినిమా కచ్చితంగా చాలా బాగా ఆడుతుందన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని తెలిపారు. కచ్చితంగా ఘన విజయం సాధిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అనిల్ రావిపూడి, రాగా దగ్గుబాటి, రోషన్, చిత్ర దర్శకుడు రవికాంత్ పేరేపు, మానస చౌదరి, వివేక్ కూచిభొట్ల, శ్రీచరణ్ పాకాల మాట్లాడారు.

# నానిచే 'శబ్దం' ఫస్ట్‌లుక్ రిలీజ్

వైశాలి ఊవీతో సూపర్‌హిట్‌ను అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్‌లు రెండోసారి మరో ఇంట్రెస్టింగ్ సూపర్ నాచురల్ క్రైమ్ థ్రిల్లర్ శబ్దం కోసం చేతులు కలిపారు.. 7జి ఫిల్మ్స్ శివ, అల్ఫా ఫ్రేమ్స్ కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎస్.భాను ప్రియ శివ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఆది పినిశెట్టికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఈసినిమా ఫస్ట్‌లుక్‌ను విడుదలచేశారు. నాచురల్ స్టార్ నాని చేతులమీదుగా పోస్టర్‌ను లాంచ్ చేశారు. హీరో కొన్ని విచిత్రమైన శబ్దాలను రికార్డు చేస్తూ కన్పిస్తుండగా, అనేక పక్షులు ఆకాశంలో ఎగురుతాయి.. స్పోర్ట్స్ కళ్లజోడు ధరించి ఆది స్పాట్‌లో కెమెరా , ఫ్లాష్‌లైట్‌లను గమనించటం ఫస్ట్‌లుక్‌లో ఆకస్తికరంగా ఉంది.. ఈ టెర్రిఫిక్ ఫస్ట్‌లుక్ పోస్టర్ సినిమాపై ఆసక్తిపెంచుతోంది. వైశాలి చిత్రంలో చాలా రైన్ బేస్డ్ సన్ని వేశాలు ఉండగా, శబ్దం మూవీలో చాలా సన్ని వేశాలు పర్వతాలు, పర్యాటక ప్రదేశాల్లో చిత్రీకరించారు.. అలాగే ఈసినిమాలో సౌండనకు సంబంధించి ప్రత్యేక సన్ని వేశాలు ఉంటాయని మేకర్స్ తెలిపారు. సిమ్రాన్, లైలా, లక్ష్మీమీనన్,రెడిన్‌కింగ్స్లీ, ఎంఎస్ భాస్కర్, రాజీవ్ మీనన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.



# న్యూఇయర్ రోజున 'సర్కారు నౌకరి'

ప్రముఖ సింగర్ సునీత కుమారుడు ఆకాష్ హీరోగా పరిచయం అవుతున్న చిత్రం సర్కారు నౌకరి... ఈచిత్రంలో భావన హీరోయిన్‌గా నటిస్తోంది.. ఆర్కే టెలీ షో బ్యానర్‌పై దర్శ కేంద్రుడు కె.రాఘ వేంద్రరావు నిర్మిస్తున్నారు.. గంగన మోని శేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు.. తాజాగా ఈచిత్రం రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఈచిత్రం న్యూఇయర్ రోజున వచ్చేఏడాది జనవరి 1వ తేదీన థియేటర్లలో ఘనంగా విడుదల కానుందని మేకర్స్ తెలిపారు. సోషల్ డ్రామా కథతో ఆద్యంతం ఆకట్టు కునేలా ఈచిత్రాన్ని రూపొందించినట్టు తెలిపారు. ఈసినిమా రాఘవేంద్రరావు శైలికి భిన్నంగా ఉంటూనే ఇప్పటి జనరేషన్ అభిరుచులకు తగ్గట్టు ఉంటుందని తెలిపారు. ఇప్పటికే రిలీజ్ చేసిన సాంగ్స్‌తోపాటు టీజర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. సినిమా ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుందని యూనిట్ పేర్కొంది.



# 'సలార్'లో పాత్రల మధ్య భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి: ప్రభాస్

ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ప్రెస్టీజియస్ సినిమాను రూపొందిస్తూ తనదైనస్టైల్‌లో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న భారీ నిర్మాణ సంస్థ హోంబలే ఫిలిమ్స్... ఈసంస్థనుంచి భారీ బడ్జెట్ చిత్రంగా రూపొందిన సలార్ సీజ్‌ఫైర్.. డిసెంబర్22న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది.. పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్‌నీల్ రూపొందించారు. దీంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. రీసెంట్‌గా ప్రభాస్ తన లేటెస్ట్ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ సలార్ సీజ్‌ఫైర్ గురించి మాట్లాడారు.. సలార్ చిత్రంలో పాత్ర మధ్య చక్కటి ఎమోషన్స్ ఉంటాయని తెలిపారు. ప్రేక్షకులు ఇప్పటి వరకుచూడని పాత్రలో నన్ను చూస్తారన్నారు. నేను, ప్రశాంత్



నీల్‌కలిసి చేయాలనకున్నపుడు సినిమా ఎలాం ఉంటే అందరినీ ఆకట్టుకుంటుందనే విషయాలపై కలిసి బాగా చర్చించామన్నారు.. నా మైండ్‌లో ఉన్న ఆలోచనలను ఆయన ముందు పెట్టానని తెలిపారు.. ఇద్దరం కలిసి వర్క్ షాప్స్ చేశామని, సరదాగా సాగేసినిమాగా పూర్తిచేశామని తెలిపారు. నేను సినీ జర్నీ ప్రారంభించి 21 ఏళ్లు అవుతున్నాయని, తనతో ఎపుడు షూటింగ్ చేస్తానా? అని ఆసక్తిగా ఎదురుచూసినట్టు తెలిపారు. షూటింగ్ ప్రారంభమైన నెలరోజుల్లోనే ఇద్దరం మంచి స్నేహితులమయ్యామని తెలిపారు. సలార్‌సినిమాలో నా పాత్ర కోసం తానేమీ ప్రత్యేకంగా కష్టపడలేదని, క్యారెక్టర్ డిమాండ్ మేరకు కండలు పెంచాలని ప్రశాంత్ ముందే చెప్పారని అన్నారు. ఆయన చెప్పినట్టే నేను మారాను అని అన్నారు.ఇది నాకు సాధారణమైన విషయం మాత్రమే అని ప్రభాస్‌చెప్పుకొచ్చారు.సలార్ సీజ్ ఫైర్‌లో రెండు ప్రధాన పాత్రల మధ్య చక్కటి సోదర భావాన్ని ప్రేక్షకులు చూసానతరని, ఇప్పటికే సెన్సార్ కార్యక్రమాలుపూర్తయ్యాయని వెల్లడించారు.. సినిమా వ్యవధి 2 గంటల 55 నిముషలుగా ఖరారైందని వెల్లడించారు. డిసెంబర్22న హోంబలే సంస్థ ఇపుడు ఆడియెన్స్‌ను అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియనన్స ఇచ్చేందుకు రెడీగా ఉందన్నారు. క్రిస్మస్ సీజన్‌లోసలార్ సినిమాను రిలీజ్ చేయటంతో ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయని తెలిపారు. ఈచిత్రంలో పృధ్వీరాజ్ సుకుమారన్, శ్రుతిహాసన్,జగపతిబాబు వంటివారు ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు.

# 'మట్కా' రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్



మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్,పలాస శ్రీదేవి సోడా సెండర్ ఫేమ్ కరుణకుమార్ దర్శకత్వంలో మట్కా చిత్రంతో పాన్‌ఇండియన్ అరంగేట్రం చేస్తున్నారు.. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల, మోహన్ చెరుకూరి భారీ కాన్వాయ్‌పై హైబడ్జెట్, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతోఈచిత్రాని నిర్మిస్తున్నారు.. ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ శుక్రవారం హైదరా బాద్‌లో ప్రారంభమైంది.. ప్రస్తుతం జరుపుకుంటున్న షూటింగ్ కోసం ఓ భారీసెట్‌ను నిర్మించారు.. ఈ కథ 1958, 1982 మధ్య జరిగినందున, యూనిట్ 50,80ల నాటి పరిసరాలను అద్భుతంగా రీ క్రియేట్ చేస్తున్నారు.. యావత్ దేశాన్ని కదలించిన యదార్థ సంఘటన ఆధారంఆ, మట్కా కథను రూపొందించారు.. 24 ఏళ్ల స్పాన్ కలిగిన కథలో వరుణ్‌తేజ్ నాలుగు విభిన్నమైన గెటప్‌ల్లో కన్పించనున్నారు. వరుణ్‌తేజ్‌కు హయ్యస్ట్ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌గాఉండే ఈసినిమా కోసం ఆయన పూర్తి మేకోవర్ అవుతున్నారు. నోరా ఫతేహి, మీనాక్షిచౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. నవీన్‌చంద్ర,కన్నడ కిశోర్ కీలకపాత్రల్లో కన్పించనున్నారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.

# విరాజ్ అశ్విన్‌కు అంత గొప్ప చిత్రమవుతుంది...

యూత్ఫుల్ హీరో విరాజ్ అశ్విన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం జోరుగా హుషారుగా... పూజిత పొన్నాడ హారోయిన్.అనుప్రసాద్ దర్శకుడు.. శిఖర అండ్ అక్షర ఆర్ట్స్ ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై నిరీష్ తిరువీధుల నిర్మించిన ఈచిత్రం శుక్రవారం విడుదలై సూపర్‌హిట్ టాక్ అందుకుంది. ఈనేపథ్యంలో చిత్ర దర్శకుడు అనుప్రసాద్ మాట్లాడారు.ఆయన మాటల్లోనే..



దర్శకుడిగా పరిచయం కావటం నా ఎనిమిదేళ్ల కల.. ఈ రోజు కోసంఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నాను... తప్పకుండా ఈచిత్రం అందరినీ అలరిస్తుందని నమ్ముతున్నా.. ఈస్ట్ గోదావరి జిల్లాలోని పెద్దాపురం మా ఊరు.. చిన్నప్పటి నుంచి సినిమాలంటే ఇష్టం... అందుకే చదువుకు పూర్తికాగానే తర్వాత జాబ్ వదిలేసి సినిమా రంగంలోకి వచ్చాను... అవకాశం కోసం లైట్‌మెన్‌గా, జూనియర్ ఆర్టిస్టుగా కూడ పనిచేశాను. షార్ట్‌ఫిలింస్‌లో నా ప్రతిభ చూసి దర్శకుడిగా నిరీష్‌గారు నాకు అవకాశం ఇచ్చారు. ఇది కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.. ఎమోషన్ కామెడీతోపాటు మంచి సంగీతంతో కూడిన సినిమా ఇది.. సాధారణ జీవితంలో ఒక మిడిల్‌క్లాస్ అబ్బాయికి జరిగే అన్ని సంఘట నలు ఈచిత్రంలో ఉటాయి.. విలేజ్ నుంచి సిటీకి వచ్చిన సంతోష్ అనేకుర్రాడు ఎలాంటి సంఘటనలు ఎదుర్కొంటాడు.. దాని వల్ల అతని జీవితంలో జరిగే మార్పులేంటి అనేది ఆసక్తికరంగా చూపించటం జరిగింది.. సాయికుమార్ ఇందులో సూర్యనారాయణ అనే చేనేతకార్మికుడి పాత్రలో అలరించారు.. ప్రేమను మనసులో దాచుకుంటారు. చిత్రంలో ఈ పాత్ర కీలకంగా ఉంటుంది.. విరాజ్ తండ్రిపాత్రలో ఆయన నటించారు.. ఇందులో ఓ యూనిక్ పాయింట్ కూడ ఉంది. ప్రతి మిడిల్ క్లాస్ అబ్బాయికి కనెక్ట్ అవుతుంది... ఇప్పటి వరకు ఏ సినిమాలో టచ్‌చేయని ఓ పాయింట్‌ను ఇందులో టచ్ చేశాం.. ప్రేక్షకులకు కావాల్సి న ఎంటర్‌టైన్‌మెంట్ ఎమోషన్ ఈచిత్రంలో ఉంది.. సినిమా చూసిన వారు నవ్వుతూ థియేటర్ నుంచి బయటకొస్తారు. సినిమాలో పాత్రలన్నీ సరదాగా ఉంటాయి. ప్రేక్షకులు హ్యాపీగా ఫీలవుతారు.. అందుకే ఈ టైటిల్ పెట్టాం. విజయ్ దేవరకొండకు అర్జున్‌రెడ్డి మూవీ తర్వాత గీత గోవిందం సినిమా ఎలాంటి ఇమేజ్ తెచ్చిందో. విరాజ్‌కు బేబి తర్వాత జోరుగా హుషారుగా అలాంటి చిత్రమిది.

## జగన్ గప్పాలెవరూ నమ్మరు....! : కూన రవికుమార్



శ్రీకాకుళం, డిసెంబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి

ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌కు సంబంధించి సీఎం జగన్ కొట్టిన గప్పాలు నమ్మేందుకు శ్రీకాకుళం జిల్లా ప్రజలెవరూ నమ్మేందుకు సిద్ధంగా లేరని జిల్లా టీడీపీ అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా పర్యటనలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్డ్‌కు సంబంధించి సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై రవికుమార్ తీవ్రంగా స్పందించారు. ఈమేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజానికి కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేసిన ఘనత టీడీపీదేనన్నారు. టీడీపీ అధికారంలో ఉండగా చేసిన దానిని వైసీపీ ప్రభుత్వం ఏవేవో పేర్లతో మార్చేసిందని విమర్శించారు. ఆర్నెల్లలో పూర్తి చేయాల్సిన కిడ్నీ రీసెర్చ్ సెంటర్ నిర్మాణాన్ని వైసీపీ ప్రభుత్వం తాత్సారం చేసిందని, ఇప్పటికీ అక్కడ కనీసం డాక్టర్లు గానీ ప్రొఫెసర్లు గానీ నెఫ్రాలజిస్టులు గానీ ఆఖరికి పరికరాలు గానీ లేవన్నారు. కానీ రేపటి నుంచే శస్త్ర చికిత్సలు చేస్తామని జగన్ చెప్పడాన్ని రవికుమార్ ఈ సందర్భంగా అపహాస్యం చేశారు. వైసీపీ ప్రభుత్వం వల్ల ఉద్దానానికి గానీ కిడ్నీ వ్యాధిగ్రస్తులకు గానీ ఒరిగిందేమీ లేదని విమర్శించారు. నిజం చెప్పాలంటే కిడ్నీ రీసెర్చ్ సెంటర్ పేరిట రెండు వందల కోట్ల అవినీతికి పాల్పడేందుకు వైసీపీ ప్రభుత్వానికి పరిష్కార మార్గం దొరికిందని ఆరోపించారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా ఉద్దానానికి నీరందకుండా చేసిన పాపంద జగన్‌దేనని కూడా ఆరోపించారు. మంత్రి సీదిరి అప్పల రాజుని కుహనా డాక్టర్ గానూ స్పీకర్ తమ్మినేనిని పిచ్చి పుల్లయ్య గానూ రవికుమార్ ఈ సందర్భంగా అభివర్ణించారు. టీడీపీ అధికారంలో ఉండగా ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్లు తప్ప వైసీపీ అధికారంలోకి వచ్చాక జిల్లాలో కనీసం ఒక్క డయాలసిస్ సెంటరైనా పెట్టారా అని ప్రశ్నించారు. పలువురు టీడీపీ నాయకులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## వారం రోజుల పాటు సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

పాతపట్నం/మెళియాపుట్టు, డిసెంబర్ 16, ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గంలో వారం రోజుల పాటు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు ఆధ్వర్యంలో మొదటి రోజు మెళియాపుట్టి మండలం హెడ్‌క్వార్టర్‌లోని క్రిస్టియన్ ప్రార్ధన మందిరం చర్చ్‌లో యేసు ప్రభు సన్నిధిలో జగన్మోహన్‌రెడ్డి పేరిట ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. చర్చి ఫాస్టర్ బిచిత్రో లోతుగెడ్డ తులసివరప్రసాదరావును శాలువతో సన్మానించారు. చాపర గ్రామంలో శివాలయంలో ఆ పరమేశ్వరుని సన్నిధిలో జగన్మోహన్‌రెడ్డి పేరిట ప్రత్యేకపూజలు జరిపించారు. ఆలయ పురోహితులు, మహిళలు, స్థానికులు తులసి వరప్రసాదరావును ఘనంగా సన్మానించారు. పట్టుపురంలో ముస్లిం ప్రార్ధన మందిరం మసీదులో అల్లా సమక్షంలో జగన్మోహన్‌రెడ్డి పేరుతో ప్రార్ధన చేయడం జరిగింది. జగనన్న నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగనన్న మళ్లీ రావాలని లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మెళియాపుట్టి మండలం ముల్లేటి శ్రీనివాసరావు, రతన్‌రెడ్డి, పాడి వెంకటేష్ పాడి కృష్ణారావు, రట్టిని సర్పంచ్ శామాల్‌బాబు, బి.శ్రీను, రమణమూర్తి, గంగువాసు, మజ్జి భుజంగరావు, కోయిలాపు సంజీవరావు, ఆగతముడి నాగేశ్వరరావు, లోతుగెడ్డ ఇందిరారామ్, ఆనందరావు, రేగాన తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## రియల్మీ ఛాంపియన్ సిరీస్ మొదటి 5జీ స్మార్ట్ ఫోన్ ఆవిష్కరణ

సరుబుజ్జిలి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

అత్యంత విశ్వసనీయ స్మార్ట్ ఫోన్ సర్వీస్ ప్రొవైడర్ అయిన రియల్‌మీ, ఈరోజు తన ఛాంపియన్ సిరీస్‌లో మొదటి 5జి స్మార్ట్ ఫోన్ విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. రియల్‌మీ సి67 5జి. రియల్‌మీ సి67 5జి, 5జి ఛార్జింగ్ ఛాంపియన్ 5జి కనెక్టివిటీతో వస్తుంది. మరియు శక్తివంతమైన కెమెరా, ఫాస్ట్ ఛార్జింగ్, భారీ బ్యాటరీ, ఆకర్షణీయమైన డిజైన్, శక్తివంతమైన 5జి చిప్‌సెట్, మల్టీ టాస్కింగ్‌కు తగిన ర్యామ్ మరియు ఉదారమైన నిల్వ సామర్థ్యాన్ని మిళితం చేస్తుంది. రియల్‌మీ సి67 5జి, యువ వినియోగదారులకు గొప్ప ప్రైస్‌కు అద్భుతమైన ప్రొడక్ట్ అనుభవాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

## కొనసాగుతున్న అంగన్వాడీ వర్కర్ల నిరసన



టెక్కలి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా జరుగుతున్న అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్లకు జరిగిన నష్టాలపై చేస్తున్న నిరసనకు మద్ధతుగా శుక్రవారం టెక్కలి తహశీల్దార్ కార్యాలయంలో టెక్కలి, నందిగాం మండల అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న నిరసనకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు టెక్కలి, నందిగాం మండల నాయకులు, కార్యకర్తలు వారి నిరసన దీక్షకు తెలుగుదేశం పార్టీ తరపున సంపూర్ణ మద్ధతు లెఇపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు, నందిగాం మండల అధ్యక్షులు పినకాన అజయ్‌కుమార్, జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షులు హనుమంతు రామకృష్ణ, మామిడి రాము, మట్టా పురుషోత్తం, సుందరమ్మ, కోళ్ల లవకుమార్, ఇప్పిలి జగదీష్, బసవల అప్పలస్వామి, పోలాకి షన్ముఖరావు, దల్లి ప్రసాద్‌రెడ్డి, మురళి, సోదుముడి శివకిరణ్, మల్లిపెద్ది మధు, ప్రఫుల్ల పరిడ, పంగ మన్మధరావు, పోలాకి ఢిల్లేశ్వరరావు, దాసరి వాసు, అన్నెపు వాసు, బల్ల యోగి, గేదెల జగదీష్, ఎర్రబ్బాయి, బమ్మిడి మురళి, బొడ్డేపల్లి రామారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు వర్ధంతి



సంతకవిటి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

మండలంలో ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓ రఘునాథ ఆచారి అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి దీపారాధన చేయడం జరిగింది. ఆయన మన దేశానికి చేసిన సేవలు గురించి చెప్పడం జరిగింది. మండలంలో గల కృష్ణంవలస, కొండగూడెం, శ్రీహరినాయుడుపేట తదితర పాఠశాలలో పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## వైభవంగా మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన



పాతపట్నం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని ఆం ధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంకు ప్రిన్సిపాల్ రత్నకుమారి అధ్యక్షత వహించగా జిల్లా సైన్స్ అధికారి కుమారస్వామి, మండల విద్యాశాఖ అధికారులు బి.శ్రీధర్, సిహెచ్.తిరుమలరావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పదం పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని మన చుట్టూ ఉన్న సమస్యలకు విద్యార్థి దశ నుంచే పరిష్కారాలు కనుగొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంకు మండలంలోని వివిధ పాఠశాలల నుంచి 30 సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శనలో పాల్గొన్నాయి. ఈ వైజ్ఞానిక ప్రదర్శన పోటీలలో గ్రూప్ విభాగంలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు రోహిత్ శ్రీసాయి, ప్రీతం ప్రదర్శించిన ఆర్గానిక్ ఫార్మింగ్ ఏ హోలిస్టిక్ అప్రోచ్, వ్యక్తిగత ప్రాజెక్ట్ విభాగంలో బి.ఆర్.ఎ గురుకులం విద్యార్థిని కె.రేష్మ ప్రదర్శించిన ఈ టాయిలెట్, ఉపాధ్యాయ విభాగంలో జిహెచ్ఎస్ పాతపట్నం జీవశాస్త్ర ఉపాధ్యాయుడు ఎన్.తారకరామారావు ప్రదర్శించిన ప్లాస్టిక్ ఇటుకలు, జిల్లాస్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యాయి. విజేతలకు జిల్లా సైన్స్ అధికారి కుమారస్వామి, మండల విద్యాశాఖాధికారులు శ్రీధర్, తిరుమలరావు, ప్రిన్సిపాల్ రత్నకుమారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## యువగళం పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయండి

పాతపట్నం, డిసెంబర్ 16, ప్రభాతవార్త




పాతపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో ఎంజీఆర్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఎంజీఆర్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు యువగళం పాదయాత్ర ముగింపు సభ మరియు ఎన్నికల శంఖారావం సభకు అధికసంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పాతపట్నం నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు పిలుపునిచ్చారు. ఆయనతో పాటు పాతపట్నం టీడీపీ మండల అధ్యక్షులు పైల బాబ్జి, హిరమండలం టీడీపీ మండల అధ్యక్షులు యాళ్ల నాగేశ్వరరావు, ఎల్ఎన్‌పేట మాజీ టీడీపీ మండల అధ్యక్షులు వెలమల గోవిందరావు, కొత్తూరు మాజీ టీడీపీ మండల అధ్యక్షులు ఎద్దు దాసునాయుడు, ఎల్.ఎన్.పేట మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాగాన మన్మధరావు, ఎల్ఎన్‌పేట టీడీపీ ప్రధాన కార్యదర్శి కొవిలాపు కృష్ణమాచార్య, మెళియాపుట్టి మండల నాయకులు నంబాల వెంకటరావు, కొత్తూరు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఆరుబోలు దశరధరావు, మాజీ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ దుర్గాప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంజీఆర్ శ్రేణులు పాల్గొన్నారు.

## తక్షణమే అంగన్వాడీ కేంద్రాలు తెరిచే విధంగా చూడాలి

మెళియాపుట్టు,, డిసెంబర్ 16, ప్రభాతవార్త



తక్షణమే అంగన్వాడీ కేంద్రాలు తెరిచే విధంగా చూడాలని సచివాలయం సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం గర్భిణీలకు, బాలింతలకు చిన్నారు లకు పౌష్టికాహారం విషయంలో చాలా నిబద్ధతతో ఉందని తెలిపారు. శనివారం ఉదయం అన్ని అంగన్వాడీ కేంద్రాలు గ్రామ రెవెన్యూ అధికారులు ద్వారా ఓపెన్ చేసి పాలు, గుడ్లు, రైస్ బాలామృతం హక్కుదారులకు పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలనాధికారి తిరుపతి పట్నాయక్, పంచాయతీ విస్తరణాధికారి తారకేశ్వరి మండల విద్యాశాఖాధికారులు దేవేంద్రరావు, పద్మనాభం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

### సమావేశంలో పాల్గొన్న ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి





టెక్కలి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

టెక్కలి ఆదిత్య కళ్యాణమండపంలో శుక్రవారం నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు, ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ పాల్గొన్నారు. అలాగే నాలుగు మండలాలు టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం, పిఏసిఎస్ అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల జెసిఎస్ కన్వీనర్లు, వివిధ హోదాల్లో గల డైరెక్టర్లు, గృహసారధులు, వైఎస్సార్ కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## కేన్సర్ బాధితునికి లక్ష రూపాయలు అందజేత



రణస్థలం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం కొచ్చర్ల పంచాయతీ పరిధిలో గల కొమరవానిపేట గ్రామంలో ఇటీవల కాలం నుంచి క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్న కొమర పోలిరాజు అనే సామాన్య కార్యకర్త బాధను చుక్క లక్ష్మణరెడ్డి, చేక్క రమణారెడ్డి, మూగి సన్యాసిలు సిఎం జగన్మోహన్‌రెడ్డికి వివరిచారు. ఈ మేరకు సిఎం జగన్ తక్షణమే స్పందించి కలెక్టర్‌ను పిలిచి క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన మెడిసిన్స్ ఏర్పాటు చేయమని లక్ష రూపాయలు ఖర్చులకు ఏర్పాటు చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## కరువు, వరి, జీడి గిట్టుబాటుపై సీఎం ఎందుకు ప్రకటన చేయలేదు



కాశీబుగ్గ, డిసెంబర్ 16, ప్రభాతవార్త

గత మూడేళ్ల నుంచి ఈ ఏడాది వంశధార నది నీరు రాక తీవ్ర అనావృష్టి వలన రైతులు, కౌలు రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలకు గురైన వారికి ఆదుకునే చర్యలు గురువారం జరిగిన సిఎం సభలో ప్రకటన చేయకపోవడం తీవ్ర ఆందోళన కలిగించిన విషయమని లిబరేషన్ నాయకులు బి.వాసు, సిపిఎం నాయకులు బి.ఆనందరావు అన్నారు. పలాసలో వీరు పత్రికలతో మాట్లాడుతూ మాది రైతు ప్రభుత్వమని చెప్పే వైసీపీ దానికి భిన్నంగా వ్యవహరిస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన వరి, జీడి, కొబ్బరి తదితర పంటలకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వంపై ఎందుకు ప్రశ్నించడం లేదని వారు అన్నారు. తిత్లీ తుపాన్ పెంచిన నష్టపరిహారం ఇంకా ఏడు వేలు మంది రైతులకు అందక ఎదురు చూస్తున్న వారికి సిఎం ప్రకటన చేయకపోవడం తీవ్ర నిరాశ మిగిల్చిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మహాసభ నాయకులు వి.అప్పయ్య, సిపిఎం నాయకులు ఎస్.మోహనరావు, రైతు సంఘం జిల్లా నాయకులు బి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సువ్వారి గాంధీ



శ్రీకాకుళం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పలాస నియోజకవర్గంలో 200 పడకల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, త్రాగునీటి ప్రాజెక్టు, కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంకు విచ్చేసిన సందర్భంగా ఆమదాలవలస నియోజకవర్గం సీనియర్ నాయకులు మరియు రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీ మర్యాదపూర్వకంగా కలిసి ఆమదాలవలస నియోజకవర్గంలోని గల పలు సమస్యలపై వినతిపత్రం అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడం జరిగింది.

## అంగన్వాడీలకు అండగా ఉంటాం...

బూర్జ డిసెంబర్ 16, ప్రభాతవార్త



అంగన్వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారం అయ్యేంత వరకు వారికి అండగా ఉంటూ ప్రభుత్వంతో పోరాటం చేస్తామని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ భరోసా ఇచ్చారు. బూర్జ ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట గత నాలుగు రోజులుగా న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు ఆయన శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలతో వెట్టి చాకిరి చేయించుకుంటూ కనీస వేతనం కూడా చెల్లించకుండా వారి జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతుందని ఆయన ప్రభుత్వ పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాడ్యూటీ, వేతనంలో సగం పెన్షన్, నూతన జాతీయ విద్యావిధానం రద్దు చేయాలని, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం సరఫరా వంటి డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. మండల టీడీపీ అధ్యక్షులు వావిలపల్లి రాంజీ, తెలుగుదేశం పార్టీ నాయకులు లంక జగన్నాధనాయుడు, పీరుకట్ల ప్రభాకరరావు, హనుమంతు గోపి, బగాది శ్రీరామ్మూర్తి, పోలినాయుడు, రాంబాబు, పార్టీ కార్యకర్తలు, బూర్జ, సరుబుజ్జిలి అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే సీఎం ఎందుకు కావాలి

### టెక్కలి ఇన్‌చార్జి దువ్వాడ వాణి

సంతబొమ్మాళి, డిసెంబర్ 16, ప్రభాతవార్త



రాజకీయాలకు అతీతంగా బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనే మళ్లీ ఆంధ్రప్రదేశ్‌కు సిఎం కావాలని టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి అన్నారు. మండలంలోని ఉమిలాడ పంచాయతీలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ కెల్లి లక్ష్మి ఆధ్వర్యంలో వైసీపీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డును దువ్వాడ వాణి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు రాజేశ్వరి అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలోనే ప్రతి కుటుంబం అభివృద్ధి చెందిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి జగనన్నను ముఖ్యమంత్రినిచేయాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కోత సతీష్, మార్పు నాగభూషణరావు, ఎన్ని మన్మధరావు, ఉప్పాడ లోకనాధం, పీస పాపారావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త

## ఎం.మరువాడలో డ్రోన్ ద్వారా రీసర్వే

సంతబొమ్మాళి, డిసెంబర్ 16, ప్రభాతవార్త



మండలంలో మరువాడ పంచాయతీ ఎం.మరువాడలో జగనన్న సమగ్ర భూహక్కుల కోసం డ్రోన్ ద్వారా రీసర్వే శుక్రవారం ప్రారంభమైంది. ఈ సర్వేను మరువాడ పంచాయతీ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు ప్రారంభించారు. సమగ్ర బూహక్కుల కోసం ఈ సర్వే జరుగుతుందని వీఆర్వో తెలిపారు. డ్రోన్ కెమెరా ద్వారా గ్రౌండ్ కంట్రోల్ పాయింట్ ఫోటోగ్రాఫికల్ సర్వే చేయడం జరుగుతుందన్నారు. గతంలో మాన్యువల్‌గా ప్రభుత్వ స్థలాలు, గ్రామ కంఠాలను కొల రాళ్లతో బౌండరీలు ఫిక్స్ చేయడం జరిగిందన్నారు. వాటిని డ్రోన్ కెమెరా ద్వారా గుర్తించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గంటా ఈశ్వరరావు, మేరుగు పాపారావు, జిల్లా తెలుగు యువత కార్యదర్శి దాసురాజు, గ్రామ పెద్దలు, రైతులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణిత ప్రతిభా పరీక్షలో సంతబొమ్మాళి విద్యార్థుల ప్రతిభ



సంతబొమ్మాళి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

సిక్కోలు గణిత ఉపాధ్యాయ వేదిక ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి గణిత పోటీల్లో సంతబొమ్మాళి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభను కనబర్చారు. మొదటిగా మండలస్థాయిలో జరిగిన గణిత ప్రతిభా పరీక్షలో సంతబొమ్మాళి ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి తంగి జగదీష్ మొదటి స్థానం కైవసం చేసుకున్నాడు. అలాగే 9వ తరగతికి చెందిన వసంత్ అనే విద్యార్థి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నాడు. వీళ్లందరికీ టెక్కలిలో జరిగిన జిల్లా స్థాయి గణిత ప్రతిభ పరీక్షలో ఈ ఇద్దరు విద్యార్థులు జిల్లాస్థాయిలో టాప్‌టెన్‌లో స్థానం సంపాదించారు.

## రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమ్మె

### ఆముదాలవలసలో మద్దతు తెలిపిన జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేడాడ రామ్మోహన్ రావు



ఆముదాలవలస, డిసెంబర్ 16, ప్రభాతవార్త

గతంలో జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో అంగన్వాడీ ఉద్యోగులకు చాలా హామీలు ఇచ్చి దాదాపు ఐదేళ్లు కావస్తున్నా ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలంతా సమ్మె నిర్వహించారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద తలపెట్టిన అంగన్వాడీల సమ్మెకు ఆముదాలవలస నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ నేటి రోజుల్లో పేద, ధనిక వర్గాల వారందరికీ పోషణ లోపం లేకుండా చూడడంతో అంగన్వాడీల పాత్ర ఎంతో కీలకమైనదని, అంతే కాకుండా ఒక స్త్రీ తన బిడ్డకు జన్మనివ్వడంతో ప్రారంభిస్తూ ఆ తల్లి, బిడ్డల సంరక్షణ ధ్యేయంగా ఎటువంటి వ్యాధుల బారిన పడకుండా కాపాడుకుంటూ వస్తున్నారని అంగన్వాడీ సేవలను కొనియాడారు. ముఖ్యమంత్రి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను సత్వరమే అమలు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్‌తో పాటు సరుబుజ్జిలి మండల అధ్యక్షుడు పైడి మురళిమోహన్, గంగు కోటేష్, దువ్వాడ కరుణాసాగర్, పప్పల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ హాస్పిటల్‌కు వెళ్లేందుకు బస్సు సౌకర్యం కల్పించండి



ఇచ్ఛాపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

పలాసలో నూతనంగా ప్రారంభించిన కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌కు వెళ్లేందుకు బస్సు సౌకర్యం కల్పించాలని జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మరెడ్డి కోరారు. పలాస ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసారు. అలాగే మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి సిఎంతో మర్యాద పూర్వకంగా కలిసారు. మహిళా డిగ్రీ కళాశాల నిర్మాణం చేయాలని, సురంగి రాజా మైదానంలో మున్సిపల్ మినీ స్టేడియం నిర్మాణం చేపట్టాలని, డైలీ మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా తీర్చి దిద్దేందుకు 5 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయాలని, బాహుదా గ్రోయిన్ల నిర్మాణం చేపట్టాలని, ఉద్దానం వాటర్ ప్రాజెక్ట్ పథకాన్ని పురుషోత్తపురం, రత్తకన్నకు అనుసంధానం చేయాలని కోరారు. డాక్టర్ కొనతాల గోవిందరెడ్డి సిఎంతో భేటి అయ్యారు. జిల్లా వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్ సిఎంతో బేటి అయ్యి నియోజకవర్గానికి కోటి రూపాయల క్రైస్తవ సంక్షేమ నిధి విడుదల చేయాలని కోరారు.

## రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ సంయుక్త కార్యదర్శిగా విజయ్‌కుమార్

ఇచ్ఛాపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త



రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ సంయుక్త కార్యదర్శిగా ప్రత్తి విజయ్‌కుమార్‌ను నియమిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర పార్టీ కార్యాలయం ఉత్తర్వులు విడుదల చేసింది. ప్రస్తుతం విజయ్‌కుమార్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యునిగా ఆంధ్ర బాపిస్ట్ చర్చి అధ్యక్షునిగా, రాష్ట్ర ఫాస్టర్స్ ఫెలోషిప్ కన్వీనర్‌గా ఉన్నారు. విజయ్‌కుమార్ తనయుడు ప్రత్తి అన్వేష్ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షునిగా పని చేస్తున్నారు. పదవి పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, మంత్రులు ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణప్రసాద్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, పార్టీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నంది అవార్డునకు ఎంపికైన ధనుంజయరెడ్డి



ఇచ్ఛాపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

మండలం టి.బరంపురం గ్రామానికి చెందిన జానపద కళాకారుడు తిప్పన ధనుంజయరెడ్డి తెలంగాణ హైదరాబాద్ కల్చరల్ మెగా ఎంటర్‌ప్రైజెస్ నంది అవార్డుకు ఎంపికయ్యారు. పాండురంగ భజన, కోలాటం, హార్మోనియం, కీబోర్డుప్లేయర్ తదితర కేటగిరిలలో ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆలిండియా కళారంగం కార్యవర్గ సభ్యునిగా పని చేస్తున్నారు. బిర్లా ఆడిటోరియంలో అవార్డు అందజేయనున్నారు. ఎంపిక పట్ల ఎంపిపి బోర పుష్ప, సర్పంచ్ కారంగి త్రినాధరెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, మండల పార్టీ అధ్యక్షులు పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, రంగాల జానకిరావు, రంగాల కృష్ణారెడ్డి, చలపరాయి రవికుమార్, వినోద్‌కుమార్, పెదిని ధనవతి, హర్షం వ్యక్తం చేశారు.

# పసికూనల చేతిలో పాక్, భారత్ ఓటమి



**న్యూఢిల్లీ:** అండర్19 ఆసియా కప్‌లో ఒకేరోజు రెండు రికార్డులు నమోదయ్యాయి. పసికూనలైన బంగ్లాదేశ్, యుఎఇల చేతుల్లో మాజీ ఛాంపియన్లు భారత్, పాకిస్థాన్‌లు ఓటమి పాలయ్యాయి. సెమీఫైనల్‌మ్యాచ్‌ల్లో తొలుత యుఎఇ పాకిస్థాన్‌ను మట్టికరిపించగా తర్వాత మ్యాచ్‌లో బంగ్లాదేశ్ టీమిండియాకు షాకిచ్చింది. ఫలితంగా యుఎఇ బంగ్లాదేశ్ జట్లు ఫైనల్‌కు చేరాయి. దుబాయి వేదికగా డిసెంబరు 17న ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. మ్యాచ్‌లపరంగాచూస్తే పాకిస్థాన్‌తోజరిగిన తొలిసెమీఫైనల్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన యుఎఇ 47.5 ఓవర్లలో 193 పరుగులుచేసి ఆలౌట్ అయింది. పాక్ పేసర్ ఉబెయిద్‌షా 43/4 వికెట్లు తీసాడు. యుఎఇ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ ఆయాన్‌ఖాన్ 55తోరాణించాడు. ఓపెనర్ ఆర్యాన్ష్‌శర్మ46, డిసౌజా 37 పరుగులుచేసారు. తర్వాత బరిలోకి దిగిన పాక్ యుఎఇ బౌలర్లు మూకుమ్మడిగా అటాకింగ్‌చేయడంతో 49.3 ఓవర్లలోనే 182 పరుగులకు ఆలౌట్ అయింది. పాక్ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ సాద్‌బేగ్ 50, ఆజాద్ అవైస్ 41పరుగులతో రాణించారు. యుఎఇ బౌలర్లలో అయ్యాన్ అహ్మద్,హార్ధిక్‌చెరో రెండు వికెట్లు తీస్తే రెహ్మాన్‌ధ్రువ్, బదామి తలో వికెట్ తీసారు. ఇక బంగ్లాతోజరిగిన రెండో సెమీఫైనల్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన యువభారత్ 42.4 ఓవర్లలో 188 పరుగులుచేసింది. భారత్ ఇన్నింగ్స్‌లో ముషపీర్‌ఖాన్ 50, మురుగన్ అభిషేక్ 62 పరుగులుచేసారు. బంగ్లా బౌలర్ మరూఫ్ నాలుగు వికెట్లుతీసాడు. అనంతరం లక్ష్యఛేదనలో బంగ్లాదేశ్ 42.5 ఓవర్లలో ఆరువికెట్ల నష్టంతో విజయ తీరాలకు చేరింది.



# ముంబయి ఇండియన్స్ కెప్టెన్‌గా హార్ధిక్ పాండ్యా

**ముంబయి:** గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్ధిక్ పాండ్యను ఆల్‌క్యాష్‌ట్రేడింగ్‌లో దక్కించుకున్న ముంబయి ఇండియన్స్ జట్టు మరోసంచలన నిర్ణయం తీసుకుంది. జట్టు కెప్టెన్‌ను కూడా మార్చింది. హార్ధిక్ పాండ్యాకు కెప్టెన్ బాధ్యతలను అప్పగించింది. దీనితో పదేళ్లుగా ఉన్న రోహిత్‌శర్మ ఇప్పటినుంచి కేవలం ప్లేయర్‌గా మాత్రమే కనిపిస్తాడు. ఐపిఎల్‌లో అత్యంత విజయవంతమైన జట్టుగా భారీ ఫ్యాన్‌ఫాలోయింగ్ ఉన్న జట్టుగా ముంబయి ఇండియన్స్‌కు పేరుంది. 2013లో ముంబయి ఇండియన్స్ జట్టుకు రోహిత్ కెప్టెన్‌గా వచ్చాడు. పదేళ్లుగా ముంబయి జట్టుకు అనేక విజయాలు తెచ్చాడు. రికార్డు స్థాయిలో ఐదుసార్లు ఐపిఎల్‌విజేతగా ముంబయి జట్టును నిలిపాడు. కెప్టెన్‌గా జట్టుపైనా, ఫ్యాన్స్‌పైనా తన ముద్రవేసాడు. ఈ క్రమంలో రోహిత్ కెప్టెన్‌గా లేని ముంబయి ఇండియన్స్‌జట్టును ఊహించడం ఫ్యాన్స్‌కు కొంత కష్టమే. పాండ్యా 2022 సీజన్‌ముందు జరిగిన వేలంలో గుజరాత్ టైటాన్స్ జట్టుకు మారిపోయాడు. తొలిసీజన్‌లో ఆజట్టును విజేతగా నిలిపి తన నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి చూపించాడు. 2023 సీజన్‌లోకూడా గుజరాత్ టైటాన్స్ జట్టుఫైనల్‌చేరింది. ఫైనల్‌లో చెన్నై జట్టుచేతిలో ఓటమి చవిచూసింది. 2024 వేలానికిముందు పాండ్యా మళ్లీ తన సొంతగూటికి చేరిపోయాడు. ఆల్‌క్యాష్‌ట్రేడ్‌లో భాగంగా ముంబయి ఇండియన్స్‌ను హార్ధిక్ సాధించింది. అందరి అంచనాలు తల్లకిందులుచేస్తూరోహిత్‌ను తప్పించి పాండ్యాకు పగ్గాలిచ్చింది.

# పేసర్ చేతన్ సకారియాకు బిసిసిఐ ఝలక్



**ముంబయి:** టీమిండియా యువ బౌలర్ ఢిల్లీ కేపిటల్స్ మాజీ పేసర్ చేతన్ సకారియాకు బిసిసిఐ ఊహించని షాక్ ఇచ్చింది. ఐపిఎల్ 2024 వేలానికి ముందు ఈసౌరాష్ట్ర బౌలర్‌ను అనుమానిత బౌలింగ్ యాక్షన్ కలిగిన బౌలర్ల జాబితాలోచేరినచంది. బిసిసిఐ సకారియాను పూర్తిగా నిషేధించకపోయినా ఆతని బౌలింగ్ యాక్షన్‌పై అనుమానాలున్నాయి. బిసిసిఐ చర్యతో 25 ఏళ్ల చేతన్ సకారియా భవిష్యత్తు ఇపుడు ప్రశ్నార్థకం అవుతోంది. సకారియాతో పాటు మరో ఆరుగురు బౌలర్లపేర్లను కూడా ఈజాబితాలోప్రకటించింది. కాగా ఐపిఎల్‌కు సంబంధించి ఆటగాళ్ల రిలీజ్‌ప్రక్రియలోభాగంగా ఢిల్లీకేపిటల్స్ ఇటీవలే సకారియాను రిలీజ్‌చేసింది. ఆతడు తిరిగి 2024 ఐపిఎల్ వేలంలో తనపేరును నమోదుచేసుకున్నాడు. ఈ వేలంలో సకారియా 50 లక్షల బేస్‌ప్రైస్ విభాగంలో 27 నంబరుతో రిజిస్టరు అయ్యాడు. సకారియా ఇప్పటివరకూ ఐపిఎల్‌లో 19 మానయచ్‌లు ఆడాడు.చ రెండు టి20లో, ఒక వన్డేలో టీమిండియాకు ప్రాతినిధ్యం వహిం చాడు. ఇకఇతర బౌలర్లపరంగాచూస్తే ముంబయి నుంచి తనుష్ కోటియన్, కేరళనుంచి రోహన్ కున్నుమనమల్, గుజరాత్‌నుంచి చిరాగ్ గాంధీ, కేరళనుంచి సల్మాన్ నిజార్, విదర్భ నుంచి సౌరభ్ దూబే, హిమాచల్‌నుంచి ఆర్పిత్ గులేరియా, కర్ణాటక నుంచి మనీశ్‌పాండే, కర్ణాటకనుంచే కెవెల్ శ్రీజిత్‌లు ఈ అనుమానిత బౌలర్ల జాబితాలో ఉన్నారు.



# న్యూయార్క్ స్టేడియంలో భారత్ పాక్ టి20 మ్యాచ్

**న్యూఢిల్లీ:** క్రికెట్‌ప్రపంచంలో భారత్ పాక్ జట్లమధ్య మ్యాచ్ అంటే ఆ క్రేజేవేరు. టోర్నీ ఏదైనా వేదిక ఏదైనా ఈ రెండుజట్లు పోటీపడుతున్నాయంటే మాత్రం స్టేడియం నిండిపోతుంది. తాజాగా వన్డే ప్రపంచకప్ 2023లోకూడా ఇదే కనిపించింది. మోతేరా స్టేడియం వేదికగా జరిగిన ఈ టోర్నీలో సుమారు లక్షా 30 వేలమందికిపైగా ఫ్యాన్స్ వీక్షించారు. వచ్చే ఏడాది జూన్ మొదటివారంలో వెస్టిండీస్,అమెరికా వేదికలుగా టి20 ప్రపంచకప్ 2024 ప్రారంభం అవుతుంది. టోర్నీలోభాగంగా లీగ్‌స్టేజ్‌లో భారత్ పాకిస్థాన్ జట్లు తలపడతాయి. దాయాదులమధ్య జరిగే పోరును అమెరికా వేదికనే నిర్వహించాలని అంతర్జాతీయ క్రికెట్‌కౌన్సిల్ ప్లాన్ చేస్తోంది. తమదేశంలోని 3 స్టేడియాల్లో టోర్నమెంట్ నిర్వహిస్తామని అమెరికా తెలిపింది. ఫ్లోరిడాలోని బ్రొవార్డ్‌పార్క్, టెక్సాస్‌లోని గ్రాండ ప్రైరీ స్టేడియం, న్యూయార్క్‌లో మాత్రం తాత్కాలికంగా స్టేడియంలు ఏర్పాటుచేస్తున్నారు. ఈ స్టేడియంలోనే భారత్ పాక్ మ్యాచ్ నిర్వహించాలని నిర్ణయించారు.

భారత్ జట్టుకున్న ఫ్యాన్ ఫాలోయింగ్‌వల్ల మ్యాచ్‌లు షెడ్యూలు చేస్తుందనితెలుస్తోంది. భారత్ అమెరికాలమధ్య పదిన్నరగంటల వ్యత్యాసం ఉంటుంది. భారత్‌లోని ప్రేక్షకులు వీక్షించేలా మ్యాచ్‌లు ప్రసారంచేయాలని నిర్ణయించారు. వచ్చే ఏడాది జూన్ నాలుగునుంచి 30వరకూ టి20 ప్రపంచకప్ జరుగుతుంది. 20 జట్లు పోటీ పడుతుంటే వీటిని నాలుగు గ్రూపులుచేసారు.

# టి20 తరహాలోనే టి10 లీగ్ నిర్వహణకు బిసిసిఐ యోచన!

**న్యూఢిల్లీ:** 16 సీజన్లపాటు ఐపిఎల్‌ను విజయవంతంగా నిర్వహించిన భారత క్రికెట్ నియంత్రణమండలి బిసిసిఐ మరో కొత్త లీగ్ నిర్వహించేందుకు యోచిస్తోంది. ఈ లీగ్‌ను కూడా ఐపిఎల్ తరహాలోనే భారీప్రణాళికలతో రూపొందిస్తోంది. అయితే ఈ లీగ్‌ను టి20 ఫార్మాట్‌లో కాకుండా టి10 ఫార్మాట్‌లో నిర్వహించాలని నిర్ణయించింది. ఈ లీగ్ నిర్వహణకు సెప్టెంబరు అక్టోబరు మాసాలను పరిశీలిస్తున్నారు. భారత్‌తోపాటు విదేశాల్లోనూ ఈ రెండునెలల్లో పెద్ద టోర్నీలేవీ లేకపోవడంతో సెప్టెంబరు అక్టోబరు మాసాలయితే కొత్త లీగ్ నిర్వహణకు అనువుగా ఉంటాయని బిసిసిఐ పెద్దలు చర్చించారు. ఆరంభదశలోనే ఉన్నా స్పాన్సర్‌చేసేందుకు బడా కంపెనీలు ఎగబడుతున్నాయి. కొత్త లీగ్‌ప్రతిపాదనను బిసిసిఐ కార్యదర్శి జైషా లేవనెత్తగా బిసిసిఐ పెద్దలందరూ సానుకూలంగానే స్పందించారు. బిసిసిఐ ఆధ్వర్యంలో ఐపిఎల్ 2008లో ప్రారంభించారు. అప్పటినుంచి క్యాష్‌రిచ్ లీగ్ నిరంతరాయంగడా 16 సీజన్లు కొనసాగింది. తదుపరి సీజన్ సన్నాహకాలు కూడా ప్రారంభం అయ్యాయి. ఈసీజన్‌కు సంబంధించిన వేలం ఈనెల 19న దుబాయిలోజరుగుతుంది.

## వాణిజ్యం

# రూ.లక్ష కోట్లకు పెరిగిన పిఎన్‌బి టర్నోవర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** పంజాబ్ నేషనల్ బ్యాంకు రికార్డు సృష్టించింది. ఈ అత్యుత్తమ పనితీరు శుక్రవారం ట్రేడింగ్‌లో రూ.లక్ష కోట్ల మైలురాయిని దాటి బ్యాంకు మార్కెట్ కేపిటలైజేషన్‌ను పెంచింది. ఈ ముఖ్యమైన ఘనతను సాధించిన మూడవ ప్రభుత్వ రంగ బ్యాంక్‌గా నిలిచింది. పిఎన్‌బి షేరు 2.33శాతం పెరిగి నాలుగున్నరేళ్ల గరిష్ట స్థాయి రూ.92కి చేరుకుంది. ఈ సంవత్సరం పిఎస్జీ స్టాక్ ఒక్కొక్కటి రూ.56.80 నుంచి ప్రస్తుత ట్రేడింగ్ రూ.90.50కి పెరిగింది. ఇది 59.33శాతం ఆకట్టుకునే లాభాన్ని సాధించింది. సెప్టెంబర్ త్రైమాసికంలో బ్యాంకు నికర వడ్డీ ఆదాయంలో 20శాతం, 4.4 శాతం క్యూఒక్యూ పెరుగుదల రూ.9,923 కోట్లుగా నివేదించింది. అయితే ఇది నికర వడ్డీ మార్జిన్‌ని 3.11శాతం నుంచి 3.24శాతం వద్ద పోస్ట్ చేసింది. 2023–24లో 3.21శాతం. సెప్టెంబరు 30, 2023తో ముగిసిన త్రైమాసికంలో బ్యాంకు ప్రీ–ప్రొవిజన్ ఆపరేటింగ్ లాభం 6,216 కోట్లకు చేరుకుంది. ఇది అంతకుముందు సంవత్సరం ఇదే త్రైమాసికం 5,567 కోట్ల రూపాయలతో పోలిస్తే 11.67శాతం వృద్ధిని నమోదు చేసింది. కేటాయింపులు సంవత్సరానికి 29.8శాతం తగ్గి రూ.3,444 కోట్లకు పడిపోయాయి. కేటాయింపులలో తగ్గుదల, నిర్వహణ లాభాల వృద్ధిలో మెరుగుదల కారణంగా బ్యాంకు రెండవ త్రైమాసికం 2024లో రూ.1,756 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. ఇది 14 త్రైమాసికాల్లో అత్యధికం, 327శాతం వైవైవై మెరుగుదల. గత యేడాది ఇదే కాలంలో బ్యాంకు రూ.411 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. అదే సమయంలో మరొక పిఎస్‌యు బ్యాంకు బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా జూన్ 19న రూ.లక్ష కోట్ల మార్కెట్ కేపిటలైజేషన్ క్లబ్‌లో చేరింది. దాని షేర్ విలువ ఒక్కొక్కటి 193.15 రూపాయలకి చేరుకుంది.



# జోరు తగ్గని సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, డిసెంబరు 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ అనుకూల పవనాలతో మార్కెట్లు గ్రీన్ స్థిరపడ్డాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 969 పాయింట్లు పెరిగి 71,483 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 273 పాయింట్లు పెరిగి 21,456 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టిసిఎస్, ఇన్ఫోసిస్, ఎస్‌బిఐఎన్, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, ఎన్‌టిపిసి, విప్రో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఏసియన్ పెయింట్స్, ఎల్‌అండ్‌టి, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా రిలయన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టైటాన్ కంపెనీ, హిందుస్థాన్ యూనిలీవర్, సన్‌ఫార్మా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐటిసి, మారుతి సుజుకి, భారతీ ఎయిర్‌టెల్, నెస్లే ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. యుఎస్ బాండ్ రాబడి తగ్గుదల, భారత్ అప్‌గ్రేడ్ చేసిన జిడిపి అంచనా, తగ్గుతున్న చమురు ధరలతో సహా అనుకూలమైన దేశీయ కారకాలతో స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా 3,70,644 షేర్లు లేదా పేపర్ ఆధారిత ప్యాకేజింగ్ సొల్యూషన్‌లను అందించే కాన్‌పాక్ ట్రెండ్స్‌లో 6.35శాతం వాటాను దాదాపు రూ.50 కోట్లకు కొనుగోలు చేయడానికి లావాదేవీల పత్రాలను ఒకే చేశాయి. డిసెంబరు 15న జెఎం ఫైనాన్షియల్ షేర్లు 11శాతం పెరిగాయి. భారీ బ్లాక్ డీల్ తర్వాత పవర్‌గ్రిడ్ కార్ప్ షేర్లు 1.3 శాతం లాభపడ్డాయి. రెండు బంచ్‌ల లో సుమారు 7 మిలియన్ షేర్లు చేతులు మారినట్లు తెలుస్తోంది.



# వేల కోట్ల అప్పులు తగ్గింపు బాటలో అదానీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** అదానీ గ్రూప్ ఎక్కువగా రుణాలను కలిగి ఉందని, వాస్తవ విలువ కంటే అధిక లెవరేజ్ పొందిందంటూ గతంలో అనేక వార్తలు వచ్చాయి. దాంతో పాటు హిండెన్‌బర్గ్ రిపోర్ట్‌తో షేర్ విలువ బాగా తగ్గిపోయింది. అయి తే ఆ సమయంలో చాలా రుణాలను కంపెనీ గడువు కంటే ముందే చెల్లించి తన పొటెన్షియల్‌ను నిరూపించుకుంది. వచ్చే యేడాది రూ.15వేల కోట్ల విదేశీ కరెన్సీ బాండ్‌లు మెచ్యూర్ అవుతుండడంతో అదానీ గ్రూప్ నగదు చెల్లింపులు, కొత్త బాండ్ విక్రయాల ద్వారా డెట్ రీఫైనాన్సింగ్ పూర్తి చేయాలని చూస్తోంది. ఇందుకోసం ప్రణాళికలను రూపొందిస్తోంది. 2019లో విక్రయించిన అదానీ గ్రీన్ హోల్డింగ్ కంపెనీ బాండ్లలో రూ.6200 కోట్లు తిరిగి చెల్లించడానికి, వచ్చే యేడాది సెప్టెంబర్‌లో మెచ్యూర్ అయ్యే నగదు, అందుకు సమానమైన లిక్విడిటీ పూల్‌ను రూపొందించడానికి కృషి చేస్తున్నట్లు గ్రూప్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. జులై నాటికి అదానీ పోర్ట్స్‌కి చెందిన రూ.5,400 కోట్ల రుణాలను నగదు రూపంలో చెల్లించడానికి సైతం అదానీ గ్రూప్ సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఇప్పటికే ఈ యేడాది రూ.2700 కోట్లు నగదును చెల్లించింది. మే నెలలో మెచ్యూర్ అయ్యే అదానీ గ్రీన్‌కు చెందిన రూ.4,100 కోట్ల బాండ్ రీఫైనాన్స్ కోసం రూ.3,400 కోట్లు సమీకరించడానికి రుణదాతలతో అదానీ గ్రూప్ చర్చలు ప్రారంభించింది. అయితే 20యేళ్ల కాలానికి దీర్ఘకాలిక నిధులను సమీకరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు గ్రూప్ వర్గాలు తెలిపాయి. మొత్తం అదానీ గ్రూప్ సంస్థలు సుమారు రూ.62 వేల కోట్లు రుణాలను కలిగి ఉన్నాయి. హోల్డింగ్ కంపెనీలతో పోలిస్తే, నగదు ప్రవాహాన్ని సృష్టించే ఆపరేటింగ్ కంపెనీల్లో రీఫైనాన్సింగ్ సులభం అవుతుందని తెలిసింది. దాంతో అదానీ గ్రూప్ రీపేమెంట్ వ్యూహంలో భాగంగా దీన్ని ఎంచుకున్నట్లు విశ్లేషకులు తెలిపారు. నాన్–కన్వర్టబుల్ డిబెంచర్ల విక్రయం ద్వారా రూ.5వేల కోట్లు, నాన్–క్యుములేటివ్ రెడీమబుల్ ప్రిఫరెన్స్ షేర్ల ద్వారా అదనంగా రూ.250 కోట్లు సమీకరించే ప్రణాళికలను కంపెనీ ఇటీవల ప్రకటించింది. కంపెనీ గుజరాత్‌లోని ముంద్ర పోర్ట్‌తో సహా భారతదేశం అంతటా 13 పోర్ట్‌లు, టెర్మినల్‌లను నిర్వహిస్తోంది. అలాగే అదానీ పోర్ట్స్ శ్రీలంకలోని ఒక కంటైనర్ టెర్మినల్ కోసం ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి 4600 కోట్ల రూపాయల రుణాన్ని పొందింది.

# 20.58 బిలియన్ డాలర్లకు వాణిజ్యలోటు

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** భారత వాణిజ్య లోటు నవంబరు నెలలో 20.58 బిలియన్ డాలర్లకు తగ్గిందని ప్రభుత్వ గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి. దిగుమతులు 4.3శాతం తగ్గి 54.48 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అదే గత ఏడాది ఇదేనెలలో 56.95 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు వాణిజ్యశాఖ వెల్లడించింది. ఎగుమతులపరంగా కూడా 2.8 శాతం తగ్గి 33.90 బిలియన్ డాలర్లకు తగ్గాయి. గత ఏడాది ఇదేనెలలో 34.89బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వాణిజ్య లోటు ఎగుమతులు, దిగుమతుల మధ్య ఉన్న తేడానే లోటుగా పరిగణిస్తారు. ఇక ఏప్రిల్–నవంబరు మధ్యకాలంలో ఎగుమతులు 6.51 శాతం తగ్గి 278.8 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. దిగుమతులుపరంగా ఎనిమిదినెలల కాలానికిగాను 8.67శాతం తగ్గి 445.15 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వాణిజ్యశాఖ కార్యదర్శి సునీల్ భర్త్వాల్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మందగమనం ఉన్నప్పటికీ భారత్ ఎగుమతులు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. వాణిజ్యలోటు మాత్రం 31.46 బిలియన్ డాలర్లకు పెరిగిందన్నారు. గత ఏడాది గణాంకాలను ఈ ఆర్థిక సంవత్సరం పూర్తయ్యేనాటికి అధిగమిస్తామని, ధరల తగ్గుదల కారణంగా కొంత మేర సానుకూల వృద్ధి కనిపిస్తోందని



ప్రస్తుతం స్థితిగతులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం భౌగోళిక స్థితిగతుల కారణంగా ఎగుమతులు కొంతమేర దెబ్బతిన్నాయి. ద్రవ్యోల్బణం పెరగడం, ఆర్థిక మందగమనం వంటివి అగ్రరాజ్యాల్లో కనిపిస్తున్నాయి. దీనికితోడు రష్యా ఉక్రెయిన్‌యుద్ధం, చైనా తైవాన్, చైనా అమెరికా, ఇజ్రాయిల్ పాలస్తీనా యుద్ధాలు కూడా కొంత ఎగుమతులపై ప్రభావం చూపిస్తున్నాయి. ఫిబ్రవరి నుంచి జులై వరకూ ఎగుమతులు ప్రతికూలంగా ఉన్నాయన్నారు. తదనంతరం వాణిజ్యశాఖ హేతుబద్ధీకరణ తర్వాతఎగుమతులు 3.88 శాతం వరకూ ఆగస్టునెలలో పెరిగాయి. మళ్లీ సెప్టెంబరు నెలలో 2.6శాతం తగ్గినట్లు వాణిజ్య శాఖ వివరించింది. ప్రపంచ వాణిజ్య సంస్థ అంచనాలప్రకారం చూస్తే విశ్వవ్యాప్త వాణిజ్యం 0.8శాతం పెరుగుతుందని అంచనా వేసింది.

# త్వరలో తగ్గనున్న పెట్రోడీజిల్ ధరలు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు యేడాది కాలంగా మారకుండా స్థిరంగా కొనసాగుతున్నాయి. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినా, దేశీయంగా మాత్రంపెట్రోల్, డీజిల్ ధరలు తగ్గడం లేదు. దీంతో పెట్రోలియం కంపెనీలు లాభాల్లో కొనసాగుతున్నాయి. కానీ సామాన్యుడి భారం కొనసాగుతోంది. అందుకే తగ్గిన ధరల ప్రయోజనం వినియోగదారులకు అందించేందుకు కేంద్రం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. తగ్గిన ముడి చమురుధరల కారణంగా పెట్రోల్‌పైలీటరుకు రూ.17, డీజిల్‌పై రూ.3–4 లాభాన్ని పొందుతున్నాయి. నివేదిక ప్రకారం చమురు మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఒఎంసిలతో ముడి, రిటైల్ ధరల పరిస్థితులపై చర్చించింది. చమురు మార్కెటింగ్ కంపెనీలు ఇప్పుడు లాభాలను ఆర్జిస్తున్నందున, ప్రజలకు కొంత ఉపశమనం కలిగించడానికి ప్రభుత్వం ఈ విషయంపై చర్చలు ప్రారంభించిందని నివేదిక పేర్కొంది. ప్రస్తుత ముడి చమురు ధరల పరిస్థితిపై ఆర్థిక మంత్రిత్వ శాఖ, చమురు మంత్రిత్వ శాఖ చర్చిస్తున్నాయి. గత మూడు త్రైమాసికాల్లో బలమైన లాభాల కారణంగా ఒఎంసిల మొత్తం నష్టాలు తగ్గాయి. ఐఒసి, బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్ అనే మూడు ఒఎంసిల ఉమ్మడి లాభం గత త్రైమాసికంలో రూ.28వేల కోట్లుగా ఉందని నివేదికపేర్కొంది. ఒఎంసిల అండర్ రికవరీ ముగిసిందున వినియోగదారులు కూడా ప్రయోజనాలను పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. ఒకవేళ పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గి నట్లయితే దేశంలో ద్రవ్యోల్బణం తగ్గే అవకాశం ఉంది.

# శాంసంగ్ స్మార్ట్‌ఫోన్ కస్టమర్లకు కేంద్రం హెచ్చరిక..

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** భారత ప్రభుత్వం స్మార్ట్‌ఫోన్లకు సంబంధించి భద్రతా హెచ్చరికలను జారీ చేసింది. ప్రత్యేకంగా శాంసంగ్ గెలాక్సీ ఫోన్లపై వినియోగదారులను అలర్ట్ చేసింది. శాంసంగ్ గెలాక్సీ ఫోన్‌లలో సెక్యూరిటీ లోపాలు ఉన్నాయని, వెంటనే తమ ఫోన్‌లను అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్‌నస టీమ్ (సిఇఆర్‌టి–ఇన్) నుంచి ఈ హెచ్చరికలు వచ్చాయి. శాంసంగ్ పాత, కొత్త మోడల్‌లలో భద్రత లోపాలున్నట్లు స్పష్టం చేసింది. శాంసంగ్ గెలాక్సీ ఫోన్లలో భద్రత లోపాలున్నట్లు పేర్కొంది. సైబర్ నేరస్తులు లక్షల మంది శాంసంగ్ ఫోన్‌లలోని వ్యక్తిగత డేటాను తస్కరించే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించింది. ఇప్పటికే ఉన్న శాంసంగ్ వినియోగదారులు తమ ఫోన్ ఆపరేటింగ్ సిస్టమ్ లేదా ఫర్మ్‌వేర్‌ను వెంటనే అప్‌డేట్ చేసుకోవాలని కోరింది. శాంసంగ్ ఫోన్‌లలో లోపాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో సైబర్ నేరస్తులు యూజర్ల వ్యక్తిగత డేటాను దొంగిలించే ప్రమాదం ఉందని పేర్కొంది. యూజర్లు శాంసంగ్ సంగ్ ఆండ్రాయిడ్ వెర్షన్ 11, 12, 13, 14లోని ఆపరేటింగ్ సిస్టంను అప్‌డేట్ చేసుకోవాలని వివరించింది. భారత ప్రభుత్వం ఈ వారంలో అదనపు భద్రతా హెచ్చరికలను జారీ చేసింది.



# బిసిసిఐకి భారీ రాబడులు

**ముంబై, డిసెంబర్ 15:** ప్రపంచంలో అత్యంత ధనికమైన క్రికెట్ బోర్డుగా భారత క్రికెట్ నియంత్రణ సంస్థ బోర్డు ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బిసిసిఐ)కు పేరుంది. గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో రూ.27,411 కోట్ల మొత్తం ఆదాయాన్ని ఆర్జించింది. క్రికెట్ రెగ్యులేటరీ బాడీకి మీడియా హక్కులు, స్పాన్సర్‌షిప్‌లు, ఇంటర్నేషన్ క్రికెట్ కౌన్సిల్ నుంచి ఆదాయం వస్తోంది. 2021-22 ఆర్థిక సంవత్సరానికి బిసిసిఐ రూ.1,159 కోట్ల ఆదాయపు పన్ను చెల్లించింది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో బిసిసిఐ ఆదాయపు పన్ను రూపంలో రూ.844.92 కోట్లు చెల్లించింది. 2019-20లో చెల్లించిన రూ.881.29 కోట్ల కంటే కొంచెం తక్కువగా ఉంది. 2019లో బోర్డు రూ.815.08 కోట్లను పన్నులుగా చెల్లించింది. 2017లో చెల్లించిన రూ.596.63 కోట్ల కంటే ఎక్కువ. 2021-22 ఆర్థిక సంవత్సరానికి బిసిసిఐ రూ.7,606 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.